ఈనాడు

కరీంనగర్ 25-2-2018 ఆదివారం సిటీ సంపుటి 44 సంచిక 196
THE LARGEST CIRCULATED TELUGU DAILY
రూ. 6-00. పేజీలు 18+16+32 www.eenadu.net
Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi



బాల్యంలోకి అడుగులేద్దాం!

చిన్ననాటి అలవాట్లను పునరావృతం చేస్తే ఒత్తిడి తగ్గుతుంది.. ఆరోగ్యానికీ మేలు

బాల్యం... ఓ మధుర జ్ఞాపకం. చిరకాలం నిలిచిపోయే శిలాక్షరం. కల్లాకపటం ఎరుగని మనస్తత్వం.. ఉన్నది ఉన్నట్లు బయటికి చెప్పేసే బోళాతనం.. కొత్తకొత్త విషయాల్ని తెలుసుకోవాలనే ఉత్సాహం.. ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేసే అమాయకత్వం.. ఆటలతో ఆరోగ్యాన్ని పెంచుకునే చలాకీతనం.. ఇవన్నీ బాల్యానికే సొంతం. చిన్ననాటి ఆ తీపి జ్ఞాపకాల్ని తలచుకుని పొంగిపోనివారుండరు. 'మళ్లీ ఆ రోజులొస్తే ఎంత బావుండు' అని ఆశపడని మనసుండదు. మరి ఆ రోజులు మళ్లీ రావాలంటే పెద్దయ్యాక ఏం చేయాలి? మన జీవన శైలిని కొద్దిగా మార్చుకుంటే.. ఎంచక్కా ఆ 'పాత మధురాల్ని' ఆస్వాదించొచ్చు, ఒత్తిడికి దూరం కావొచ్చని నిపుణులు విశ్లేషిస్తున్నారు. చిన్న నాటి అలవాట్లను పునరావృతం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రత్యేక కథనం..

2లో

పట్టా పాసుపుస్తకాల టెండర్లు రద్దు



- ముద్రణ సంస్థ తీరుపై ముఖ్యమంత్రి ఆగ్రహం
- కొత్తగా మళ్లీ టెండర్లు
- పంపిణీపై ప్రభావం!

ఈనాడు, హైదరాబాద్: పట్టాపాసుపుస్తకాల టెండర్లను ప్రభుత్వం రద్దుచేసింది. తిరిగి టెండర్లను ఆహ్వానించింది. టెండర్లు దక్కించుకున్న ప్రభుత్వ సెక్యూరిటీ ముద్రణా సంస్థ తీరుపట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ ఆగ్రహం వ్యక్తంచేయడంతో ఈ పరిణామాలు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. భూ దస్త్రాల ప్రక్షాళన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా రైతులకు పట్టాపాసుపుస్తకాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం జనవరిలో టెండర్లు పిలిచింది. పలు దఫాలు గడువు పొడిగించగా.. చివరకు ప్రభుత్వ సెక్యూరిటీ ముద్రణా సంస్థ టెండరు పొందిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆ సంస్థ ప్రభుత్వం నిర్దేశించిన భద్రతా ప్రమాణాలతో (మిగతా 2లో)

భూ ప్రక్షాళనకు ప్రోత్సాహకం

- రెవెన్యూ ఉద్యోగులకు నెల జీతం ఇవ్వండి
- అధికారులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశం
- వంద రోజుల్లో భూ రికార్డుల కార్యక్రమాన్ని విజయవంతం చేశారంటూ ప్రశంస

2లో

'భూ'నామీల గుండెల్లో దడ!

- అక్రమ సంపాదనతో భూములపై పెట్టుబడి
- బినామీల పేర్లతో నగరం చుట్టూ లక్షల ఎకరాలు
- ఆధార్‌తో అనుసంధానిస్తే గుట్టు రట్టే

పెట్టుబడుల వెల్లువ

తొలిరోజు రూ.41 వేల కోట్ల ఒప్పందాలు

- ఘనంగా భాగస్వామ్య సదస్సు ప్రారంభం
- ముఖ్య అతిథిగా ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు
- ఏపీలో పెట్టుబడి అవకాశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజంటేషన్

-17లో



ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులు సురేష్ ప్రభు, అశోక్‌గజపతిరాజు సమక్షంలో ఎంవోయూ పత్రాలు మార్చుకుంటున్న ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి సంఘం ప్రతినిధులు

బాల్యంలోకి అడుగులేద్దాం

చిన్న నాటి అలవాట్లతో.. ఒత్తిళ్లను దూరం చేసుకుందాం




పెద్దల్లో కంటే పిల్లల్లో విశ్వాసం, ధైర్య సాహసాలు ఎక్కువగా ఉండటానికి కారణాలు వారికి ఉండే అలవాట్లే. ఆరోగ్యంగా ఎదగడానికి, పనిలో వేగంగా నైపుణ్యం సాధించడానికీ బాలలకు ఈ అలవాట్లే ఉపకరిస్తున్నాయి. పెద్దయ్యాక ఇదే అలవాట్లను పునరావృతం చేస్తే జీవితంలో ఎన్నో అద్భుతాలు సాధించొచ్చు, మరెన్నో సమస్యలు, సవాళ్లు, ఒత్తిళ్లను అధిగమించొచ్చు.



త్వరగా నిద్రపోండి: రాత్రి 8 గంట కొట్టగానే నిద్రకు ఉపక్రమించి. . పొద్దున లేవగానే ఎంతో శక్తితో, చలాకీగా తిరిగే చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తున్నాయా!! ఆ రోజులు మళ్లీ రావాలంటే... రాత్రిపూట టీవీలు, నెట్ చూడటం, పార్టీలకు హాజరుకావడం.. ఇవన్నీ మానేసి త్వరగా నిద్రపోండి.



ఆటలు ఆడండి: చిన్నప్పుడు పాఠశాలలో, ఇంటికొచ్చాక ఒకటే ఆటలు!! ఆరోగ్యాన్ని, ఆహ్లాదాన్ని, ఆనందాన్ని పంచే బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, ఈత.. ఇలాంటి రకరకాల ఆటల్ని పెద్దయ్యాకా ఆడండి. మానసిక, శారీరకోల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం.



ఫోన్లలో కాదు.. మిత్రుల్ని స్వయంగా కలవండి: బాల్యంలో మిత్రుడికి ఏదైనా విషయం చెప్పాలంటే స్వయంగా కలుసుకునే వాళ్లం. ఇప్పుడు ప్రతిదానికీ సెల్‌ఫోన్‌నే వాడేస్తున్నాం. అలా కాకుండా కొన్ని గంటలు ఫోన్‌ను పక్కనపెట్టి.. మిత్రుణ్ని స్వయంగా కలుసుకుని మనసువిప్పి మాట్లాడుకోండి.




అనుభూతుల్ని పంచుకోండి: పాఠశాలలో ఉపాధ్యాయుడు చెప్పిన విషయాలు, మిత్రుడితో గొడవ.. ఇలా ప్రతి విషయాన్ని ఇంటికొచ్చాక తల్లిదండ్రులతో చెప్పుకునే వాళ్లం. పెద్దవాళ్లయ్యాక.. అది మానేసి. . తలుపులు బిడాయించుకుని సినిమా చూడటమో, సెల్‌ఫోన్‌లో మాట్లాడటమో చేసున్నాం. అలా కాకుండా తల్లిదండ్రులతో కూర్చుని కాసేపు ముచ్చట్లాడితే మనసు కుదుటపడుతుంది.



మరిన్ని ప్రశ్నలు అడగండి: కొత్త కొత్త విషయాలు తెలుసుకోవడం కోసం చిన్నప్పుడు తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, మిత్రుల్ని పదే పదే ప్రశ్నలతో ముంచెత్తేవాళ్లం.. గుర్తుందా!! నేర్చుకునే దానికి వయసు అడ్డుకాదు కాబట్టి పెద్దయ్యాకా .. ఇదే ధోరణి అనుసరించండి. ఇతరుల నుంచి తెలుసుకోవడానికి ప్రయత్నించండి.




కెఫిన్ వదిలేయండి: జ్యూస్ చిన్నప్పుడు ఎంతో ఇష్టమైన డ్రింక్. పండ్ల రసాల్లాంటి జ్యూస్ మన ఒత్తిళ్లను తగ్గించదని, కాఫీ తాగితే మంచిదని పెద్దయ్యాక అనుకుంటాం. ఆ ఆలోచన మానండి. మళ్లీ జ్యూస్ వైపు మళ్లండి.



మరిచిపోండి.. మన్నించండి: చిన్నప్పుడు ఎంతో మందితో గొడవపడుతుంటాం. దాన్ని మరిచిపోయి కొద్ది సేపటికే మళ్లీ స్నేహం చేసేస్తుంటాం. పెద్దయ్యాకా అలాంటి అలవాటే ఉంటే.. ఎన్నో సమస్యల నుంచి బయటపడొచ్చు. క్షమాగుణం అలవరచుకోవడం ముఖ్యం.



చదువుతూ నిద్రపోండి: నిద్రపోయే ముందు కాసేపు ఇంటర్నెట్‌ను ఆపేయండి. పుస్తకం చదవడం మొదలుపెట్టండి. కళ్లను ఒత్తిడికి గురిచేసే డిజిటల్ స్క్రీన్ కన్నా.. పుస్తకం చదవడం వల్ల త్వరగా, హాయిగా నిద్ర వస్తుంది.




ఎక్కువగా పట్టించుకోవద్దు: మన గురించి ఇతరులు ఎదో అనుకుంటున్నారని మరీ అతిగా ఆలోచించొద్దు. చిన్నపిల్లల మనస్తత్వంతో వ్యవహరించి...ఇతరులకు హాని చేయని రీతిలో.. మీకు ఏది మంచిది అనిపిస్తుందో అదే చేయండి.



అమ్మ చేతి వంటనే తినండి: చిన్నప్పుడు అమ్మచేసిన వంట తినడం వల్లే ఆరోగ్యంగా పెరిగాం. కాబట్టి పెద్దయ్యాకా... బయటి తిండిల జోలికి వెళ్లకుండా అమ్మ చేసిన ఆహారాన్నే తినండి.



ఉన్నది ఉన్నట్లు చెప్పండి: నిజమేందో, అబద్ధమేందో విశ్లేషించే సామర్థ్యంలేని బాల్యంలో మనసులో ఏది అనిపిస్తే దాన్ని బయటికి చెప్పేసేవాళ్లం. ఇప్పుడూ అలాంటి అలవాటే చేసుకోండి. అన్ని విషయాల్నీ మనసులో దాచేసుకుని మన శ్శాంతిని కోల్పోవద్దు.



ప్రేమిస్తున్నానని చెప్పండి: మీరు ఎవరినైనా అభిమానిస్తున్నా.. ప్రేమిస్తున్నా ఆ విషయాన్ని మనసులో దాచుకోకుండా వెంటనే చెప్పేయండి. బాల్యంలో అలా చెప్పడం వల్లే ఎందరో స్నేహితులు, అభిమానుల్ని సంపాదించుకోగలిగాం.



కావాల్సింది అడిగేయండి: చిన్నప్పుడు మనకు ఏదైనా కావాల్సి వస్తే నిర్భయంగా మన చుట్టూ ఉన్న వాళ్లను అడిగేసే వాళ్లం. పెద్దయ్యాక ఎందరం అలా అడుగుతున్నాం? అలా అడగకుండా ఎన్నిసార్లు నష్టపోలేదు? కాబట్టి అడగడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ సంకోచించొద్దు.







క్షమాపణ తప్పుకాదు: ఏదైనా తప్పుచేసినపుడు క్షమాపణ చెప్పడం తప్పుకాదు. అది మన గౌరవాన్ని పెంచుతుంది. అపోహల్ని తొలగిస్తుంది. ఇతరుల మనసు బాధపడిందని గుర్తించినపుడు చిన్నపిల్లలు క్షమాపణ చెబుతారని గుర్తించడం మరవకండి.



ఓటమికి వెరువద్దు: ఓ పనిలో వైఫల్యం చెందినా.. పిల్లలు పదేపదే ప్రయత్నించి విజయాలు సాధించిన సందర్భాలు అనేకం. అందువల్ల పెద్దయ్యాకా.. ఓడిపోయామని భయపడకుండా మళ్లీ మళ్లీ విజయం కోసం ప్రయత్నించండి.



ఆసక్తిని చంపుకోవద్దు: ఏదైనా కొత్త విషయాన్ని తెలుసుకోవడానికి చిన్నప్పుడు చూపే ఆసక్తి చాలా ఎక్కువ. పెద్దయ్యాకా ఇదే అలవాటును కొనసాగించండి.



ఏడవండి: బాధేసినపడు ఇతరులు చూస్తున్నా సరే చిన్నప్పుడు గట్టిగా ఏడ్చేవాళ్లం. ఇప్పుడు ఒంటరి ప్రదేశంలో ఉన్నా సరే.. బాధను మనసులోనే దిగమింగుకుంటున్నాం. కానీ ఏడవడం వల్ల మనలోని బాధ చాలావరకు తగ్గిపోతుంది. మనసు కుదుటపడుతుంది. ఆరోగ్యానికీ మంచిది.

–ఈనాడు ప్రత్యేక విభాగం

భూ ప్రక్షాళనకు ప్రోత్సాహకం

ఈనాడు – హైదరాబాద్

అత్యంత క్లిష్టమైన భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన రెవెన్యూ శాఖ ఉద్యోగులకు ప్రోత్సాహకంగా ఒక నెల మూలవేతనాన్ని ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. 10,809 మంది రెవెన్యూ ఉద్యోగులు, 24,410 మంది వీఆర్ఏలు, 530 మంది సర్వే విభాగం ఉద్యోగులు కలిపి మొత్తం 35,749 మంది ఉద్యోగులకు ఒక నెల మూలవేతనం అదనంగా అందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. దేశంలో మరెక్కడా లేని విధంగా తెలంగాణలో కేవలం వంద రోజుల వ్యవధిలోనే రెవెన్యూ ఉద్యోగులు రేయింబవళ్లు పనిచేసి భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని విజయవంతం చేశారని సీఎం అభివర్ణించారు. విధి నిర్వహణపై ఇంతటి చిత్తశుద్ధి, అంకిత భావం కలిగిన ఉద్యోగులు ఉండటం తెలంగాణ ప్రజలు, రైతుల అదృష్టంగా పేర్కొంటూ రెవెన్యూ ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. 80 ఏళ్లుగా భూ రికార్డుల నిర్వహణ సరిగా లేదనీ, భూమి క్రయవిక్రయాలు, యాజమాన్యంలో వచ్చిన మార్పులను ఎప్పటికప్పుడు నమోదు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించడంతో రికార్డులు గందరగోళంగా మారాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భూరికార్డుల ప్రక్షాళన, కొత్త పాసు పుస్తకాల ప్రగతిపై శనివారం సీఎం సమీక్ష నిర్వహించారు. ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, సలహాదారు జి.ఆర్.రెడ్డి, సీనియర్ అధికారులు నర్సింగరావు, రాజేశ్వర్ తివారి, రామకృష్ణారావు, శివశంకర్, వాకాటి కరుణ, స్మితా సభర్వాల్, కలెక్టర్లు రఘునందనరావు, ఎం.వి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో పంట పెట్టుబడి పథకం అమలు చేసేందుకు ఏ భూమికి ఎవరు యజమానో కచ్చితంగా తేల్చాల్సిన ఆవశ్యకత ఏర్పడిందనీ, రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు గ్రామాల్లో తిరిగి రైతులతో మాట్లాడి భూమి యాజమాన్య హక్కులపై స్పష్టత తెచ్చారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో 22.5 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచగా, 20 లక్షల ఎకరాల విషయంలో స్పష్టత వచ్చిందని, మిగతా భూమిపై స్పష్టత కోసం అధికారులు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇది సాధారణ విషయం కాదనీ, దేశంలో ఎవరూ సాధించలేని ఘనత రెవెన్యూ ఉద్యోగులు సాధించారని, వారికి ప్రోత్సాహకరంగా ఉండేందుకే ఒక నెల మూలవేతనాన్ని అదనంగా అందిస్తామని సీఎం ప్రకటించారు.

చిన్న జిల్లాల వల్లే భూ రికార్డుల ప్రక్షాళన

కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉంటుందో భూ రికార్డుల ప్రక్షాళన నిరూపించిందనీ, చిన్న జిల్లాలు ఉండటం వల్లే ఈ కార్యక్రమం నిర్వహించడం సాధ్యమైందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. కొత్త కలెక్టర్ల ప్రతిభకు, పనితీరుకు ఇది గీటురాయని, కలెక్టర్లు తమ బాధ్యతలను గొప్పగా నిర్వహించారని అభినందించారు. అధికారులు, ఉద్యోగులు నిజాయతీతో, చిత్తశుద్ధితో పని చేస్తున్నారని, గతంతో పోల్చితే ఉద్యోగుల పనితీరులో ఎంతో మార్పు వచ్చిందని, కష్టపడి పనిచేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చడానికి ఎంతో కృషి చేస్తున్నారని ముఖ్యమంత్రి కొనియాడారు. వైద్య సిబ్బంది ఎంతగానో కష్టపడటం వల్ల ప్రజారోగ్యం మెరుగుపడిందనీ, గతంలో రెండు లక్షల లోపే ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు జరిగేవనీ, ఇప్పుడా సంఖ్య ఎంతో పెరిగిందన్నారు. నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో ఇంజినీర్లు, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ ఇలా అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు కష్టపడి పని చేసి మంచి ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. అవినీతికి ఆస్కారం ఇవ్వని విధంగా ప్రభుత్వ పథకాలు అమలు జరుగుతున్నాయని, అందుకే తెలంగాణ వచ్చిన వెంటనే 42 శాతం ఫిట్‌మెంట్‌తో వేతన సవరణ ఇచ్చామనీ, తెలంగాణ ఇంక్రిమెంట్ ఇచ్చామనీ, భవిష్యత్తులో కూడా ఉద్యోగులకు మంచి జీతభత్యాలు ఇవ్వాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు ఆయన కార్యాలయం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది.

ముఖ్యమంత్రికి రెవెన్యూ సంఘాల కృతజ్ఞతలు

ఈనాడు, హైదరాబాద్: భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమంలో అందించిన సేవలకుగాను ప్రభుత్వం ఒక నెల మూలవేతనం ప్రకటించిన నేపథ్యంలో రెవెన్యూ సంఘాలు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు శనివారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపాయి. ముఖ్యమంత్రి నిర్ణయం పట్ల తెలంగాణ తహసిల్దార్ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు లచ్చిరెడ్డి, అధ్యక్షుడు గౌతంకుమార్, తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మఠం శివశంకర్ హర్షం వ్యక్తం చేశారు.

27న సీఎం సింగరేణి యాత్ర

ఈనాడు, హైదరాబాద్: ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 27న సింగరేణి యాత్ర చేపట్టనున్నారు. మంచిర్యాలలోని శ్రీరాంపూర్ గనుల ప్రాంతంలో ఆయన పర్యటిస్తారు. ఆ రోజు మధ్యాహ్నం జరిగే సమావేశంలో కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా రామగుండం 1, 2, 3 గనులు, బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్ గనులకు చెందిన కార్మికులకు సింగరేణి సెలవు ప్రకటించింది. సింగరేణి యాత్రపై సీఎం శనివారం రాత్రి ప్రగతి భవన్‌లో సమీక్ష నిర్వహించారు. మంత్రులు కేటీఆర్, ఈటల రాజేందర్, చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, ఎంపీలు కల్వకుంట్ల కవిత, బాల్కసుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కవిత వినతితో...: సింగరేణి కార్మిక సంఘాల ఎన్నికల అనంతరం సీఎం కేసీఆర్ అక్కడ పర్యటిస్తానని చెప్పారు. ఈ నేపథ్యంలో గనులను సందర్శించి, కార్మికులతో మాట్లాడాలని బొగ్గుగని కార్మికుల సంఘం గౌరవాధ్యక్షురాలు, ఎంపీ కవిత సీఎంను ఇటీవల కోరడంతో ఆయన అంగీకరించారు. కార్మికులతో ముఖాముఖి సందర్భంగా సీఎం మరిన్ని వరాలు ఇచ్చే అవకాశం ఉందని అధికారవర్గాల ద్వారా తెలిసింది. దీంతో పాటు బొగ్గుగని కార్మిక సంఘం నాయకుల పనితీరును సీఎం సమీక్షించనున్నారు.

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత జయంత్యుత్సవాల సందర్భంగా ఆమె నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి పళనిస్వామి ఆవిష్కరించారు. చెన్నైలోని ఆ పార్టీ ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో విగ్రహావిష్కరణ శనివారం జరిగింది.

'భూ'నామీల గుండెల్లో దడ!

ఈనాడు – హైదరాబాద్

రూ.కోట్లు విలువ చేసే వందలాది ఎకరాలు.. వాటిలో పెద్ద పెద్ద ఫాంహౌజ్‌లు.. ప్రహరీలు.. యజమాని ఎవరో తెలియదు.. హైదరాబాద్ శివారులో నలువైపులా ఇలాంటి భూములకు కొదవేలేదు.. కోట్ల రూపాయల అక్రమార్జనను పోగేసి భూములపై పెట్టుబడి పెట్టి నగర శివార్లలో ఇలా పాగావేసిన వారిలో ఇప్పుడు వణుకు ప్రారంభమైంది. భూ దస్త్రాలకు ఆధార్ సంఖ్యను అనుసంధానం చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం, ఆధార్ ఇవ్వని వారి భూములను బినామీలుగా ప్రకటిస్తామని హెచ్చరించడమే ఇందుకు కారణం.

హైదరాబాద్‌లో రూ.వేల కోట్ల వ్యాపారం నిర్వహించే కొందరు ఉత్తరాది వ్యాపారుల భూములు నగర శివార్లలో భారీగా ఉన్నాయి. ఇతర వ్యాపారులు, నేతలు, ఉన్నతాధికారులకు చెందిన భూములూ భారీ విస్తీర్ణంలోనే ఉన్నాయి. వీరిలో చాలా మంది అక్రమార్జనను పన్ను పరిధిలోకి రాకుండా చూసుకునేందుకు భూములపై భారీగా పెట్టుబడి పెట్టినట్లు అనుమానాలు ఉన్నాయి. ఆయా వ్యక్తులు బినామీల పేర్లతో భూములు కొనుగోలు చేసి ఇన్నాళ్లు అక్రమంగా పోగేసిన స్థిరాస్తులకు ఇప్పుడు బీటలు తప్పవన్న సంకేతాలు కనిపిస్తున్నాయి.

రూ.వేలకోట్ల సామ్రాజ్యానికి బీటలు: భూముల ధరలకు పెట్టింది పేరైన భాగ్యనగరం చాలా ఏళ్లుగా స్థిరాస్తికి చిరునామాగా నిలుస్తోంది. కొందరికి రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో స్థిరాస్తులు భారీగా ఉన్నాయి. సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లోని పారిశ్రామిక ప్రాంతాల్లో వందలాది ఎకరాలు కొందరి అధీనంలోనే ఉన్నట్లు రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. భూముల జోలికి ఎవరూ రారన్న అభిప్రాయంతో చాలా మంది బినామీల పేర్లతో పెట్టుబడి పెడుతున్నారు. రెవెన్యూ రికార్డుల నవీకరణ లేకపోవడంతో ఇన్నాళ్లు భూ యజమాని ఎవరన్నదానిపై పట్టింపులేకుండా పోయింది. ప్రస్తుతం దస్త్రాల నవీకరణ పూర్తి చేసి, భూ యజమాని ఎవరన్నది ప్రభుత్వం తేల్చుతోంది. దీనికితోడు ఇప్పుడు ఆధార్ సంఖ్యను అనుసంధానం చేస్తుండటం బినామీ పెట్టుబడి పెట్టిన వారికి గుబులు పుట్టిస్తోంది. బినామీలకు సంబంధించిన ఆధార్ సంఖ్యను ఇస్తే ఆ భూమి పూర్తిగా వారిపేరు పైకి వెళ్తుంది. లేదంటే ప్రభుత్వం పాలు కాకపోదు. దీంతో ఏం చేయాలో పాలుపోక ఆయా భూ యజమానులు కిందామీదా పడుతున్నట్లు తెలుస్తోంది.

ఆధార్ ఇవ్వడానికి వెనకడుగు...: భూ పరిమితి చట్టాల నేపథ్యంలో ఎంతో మంది తమ వివరాలు బహిర్గతం చేయడానికి ముందుకురావడం లేదు. 2008లో కేంద్రం డిజిటల్ ఇండియా భూ రికార్డుల నిర్వహణ కార్యక్రమంలో భాగంగా అన్ని రాష్ట్రాల్లో భూ దస్త్రాల ఆధునీకరణ ప్రారంభించింది. భూ సర్వే, రికార్డుల డిజిటలీకరణకు 50 శాతం నిధులను విడుదల చేసింది. అనంతరం శత శాతం నిధులను ఇస్తోంది. ఈ క్రమంలోనే ఉమ్మడి రాష్ట్రంలో భూ దస్త్రాలను ఆన్‌లైన్ చేశారు. ఆధార్ అనుసంధానం చేపట్టారు. అయినప్పటికీ తెలంగాణలో పది లక్షల మంది వరకు ఆధార్ సంఖ్యను ఇవ్వడానికి ముందుకు రానట్లు అంచనా.

- గతంలో ఉమ్మడి రంగారెడ్డి, నల్గొండ, కరీంనగర్, వరంగల్ జిల్లాల పరిధిలో చాలా మంది ఆధార్ సంఖ్యలను ఇవ్వలేదు.
- ప్రస్తుతం హైదరాబాద్ సరిహద్దుల్లోని మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, మెదక్, నల్గొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి జిల్లాల్లో విలువైన భూములు ఉన్న ప్రాంతాల్లో ఆధార్ సంఖ్యను ఇచ్చేందుకు ఎవరూ ముందుకురావడం లేదని రెవెన్యూ సిబ్బంది చెబుతున్నారు.
- తెలుగు రాష్ట్రాలకు చెందిన అనేక మంది ఉన్నతాధికారులు, ధనవంతులు, వ్యాపారులు, రాజకీయ నాయకులు కూడా ఆధార్ సంఖ్యను ఇవ్వనివారిలో ఉన్నట్లు సమాచారం.

రాయితీ వద్దంటూ...: భారీగా భూములు కొనుగోలు చేసిన వారు ప్రభుత్వ రాయితీలను ఆశించడం లేదు. ప్రభుత్వ సిబ్బంది కూడా ఆ భూముల జోలికి వెళ్లడం లేదు. దీంతో ఇన్నాళ్లు ఆయా భూముల వివరాలు దస్త్రాల్లో ఉన్నప్పటికీ ఎవరు సాగులో ఉంటున్నారనేది స్థానిక సిబ్బందికి తెలియడం లేదు. విలువైన భూములు ఉన్నచోట వాటి చుట్టూ రక్షణ కంచె, గోడ ఏర్పాటు చేసి లోపల సాగు లేదా ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భూ యజమానులకు పెట్టుబడి సాయం చేస్తామని చెప్పినప్పటికీ ఆ భూముల యజమానులు ఆధార్ సంఖ్యను ఇవ్వడానికి ఇష్టపడటం లేదు.

ఆధార్ అనుసంధానంతో ఏమవుతుందంటే..

రాష్ట్ర ప్రభుత్వం భూ దస్త్రాలకు ఆధార్ సంఖ్యను అనుసంధానం చేసే ప్రక్రియను చేపట్టనున్నట్లు ప్రకటించింది. దీంతో ఇప్పటి వరకు దస్త్రాలకే పరిమితమైన భూ యజమానుల వివరాలు(నవీకరించినవి) ఇక ఆన్‌లైన్‌లోనూ ప్రత్యక్షం కానున్నాయి.

- ఏదేని ఒక మండలంలోని గ్రామంలో ఓ యజమాని పేరిట ఉన్న భూములన్నీ (అన్ని సర్వే సంఖ్యలు) ఒకే ఖాతా కిందికి వస్తాయి. ఆ ఖాతా సంఖ్యను, యజమాని ఆధార్ సంఖ్యను ఆన్‌లైన్‌లో జతచేస్తారు.
- రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోని భూ యజమానుల ఖాతాలు ఆధార్‌తో అనుసంధానం పూర్తయితే ఎంతమందికి ఎక్కడెక్కడ భూములు ఉన్నాయన్నది వెలుగుచూస్తుంది.
- ఒక్కొక్కరి పేరున రాష్ట్రవ్యాప్తంగా ఎంతమేరకు భూ విస్తీర్ణం ఉందనేది స్పష్టత వస్తుంది.
- ఇప్పటికే ఆదాయపు పన్ను చెల్లిస్తున్న వారి భూముల దస్త్రాలకు ఆధార్‌ను అనుసంధానం చేస్తే అవి ఎలా వచ్చాయనేది కూడా స్పష్టం చేయాల్సి ఉంటుంది.

గ్రహం అనుగ్రహం

25–2–2018 ఆదివారం

శ్రీ హేవళంబి నామ సం॥రం॥ ఉత్తరాయణం
శిశిర రుతువు; ఫాల్గుణ మాసం; శుక్ల పక్షం
దశమి: సా. 5-35 తదుపరి ఏకాదశి
మృగశిర నక్షత్రం: ఉ. 7-37 తదుపరి ఆర్ద్ర
తె. 5-58 తదుపరి పునర్వసు
అమృత ఘడియలు: రా. 8-39 నుంచి 10-08 వరకు
వర్జ్యం: మ. 3-26 నుంచి 4-55 వరకు
దుర్ముహూర్తం: సా. 4-27 నుంచి 5-14 వరకు
రాహుకాలం: సా. 4-30 నుంచి 6-00 వరకు
సూర్యోదయం: ఉ.6-26; సూర్యాస్తమయం: సా.6-00

చలి - పులి

ప్రాంతం	కనిష్ఠ	గరిష్ఠ
గుంటూరు	15.5	32.9
తిరుపతి	16.8	32.9
మెదక్	17.2	37.5
నిజామాబాద్	18.0	34.0
హన్మకొండ	18.5	35.0
ఆదిలాబాద్	18.7	36.3
కరీంనగర్	19.0	33.0
మహబూబ్‌నగర్	19.5	35.5
హైదరాబాద్	19.8	32.6
రామగుండం	20.6	35.8
ఖమ్మం	21.0	35.0
సూర్యాపేట	25.0	35.0

నేటి నుంచి రైతు సమితి సదస్సులు

- రైతులతో నేరుగా సీఎం సంభాషణ

ఈనాడు, హైదరాబాద్: రైతు సమన్వయ మండల, జిల్లా సమితుల్లో నియమితులైన వారితో ఆది, సోమవారాల్లో సీఎం కేసీఆర్ నేరుగా సమావేశమవుతున్నారు. ఆదివారం తొలి సమావేశం రాజేంద్రనగర్‌లోని ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో, మలి సమావేశం సోమవారం కరీంనగర్‌లో జరగనుంది. రైతు సమితులు ఏర్పాటైన తరవాత అధికారికంగా జరుగుతున్న రాష్ట్రస్థాయి తొలి సమావేశాలు ఇవే. ఈ సమితులు ఏం చేయాలన్నదానిపై ఇంతవరకూ ఎవరికీ స్పష్టత లేదు. ఈ సమావేశాల్లో సీఎం నేరుగా దిశానిర్దేశం చేయనున్నారు. వీటికి హాజరయ్యేవారి నుంచి సలహాలు, ప్రశ్నలు రాతపూర్వకంగా తీసుకుని వాటికి సీఎం సమాధానాలు, వివరణ ఇస్తారు. ఆదివారం దక్షిణ తెలంగాణలోని 13 జిల్లాల సమితుల సభ్యులను పిలుస్తున్నారు. వీరిని తీసుకువచ్చేందుకు మండలస్థాయిలో బస్సులు ఏర్పాటు చేసి వ్యవసాయాధికారులను బాధ్యులుగా నియమించారు. రైతులకు రవాణా, భోజన సదుపాయాలన్నీ వ్యవసాయశాఖ ఏర్పాటుచేస్తోంది. వచ్చే ఏప్రిల్ 15 నుంచి పెట్టుబడి పథకం కింద ఎకరానికి రూ.4 వేల చొప్పున ఇచ్చే చెక్కులను పంపిణీ చేయడానికి ఈ సమితులే కీలక పాత్ర పోషించనున్నాయి. రాష్ట్రస్థాయి సమితి నియామకంపై ఇంతవరకూ ఉత్తర్వులు ఇవ్వలేదు. రాష్ట్ర సమితి ఛైర్మన్‌గా ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డిని నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై ఆదివారం సమావేశంలో సీఎం స్పష్టత ఇచ్చే అవకాశాలున్నాయి. రాష్ట్ర రైతు సమన్వయ సమితి సంస్థను కంపెనీ చట్టం కింద నమోదు చేసేందుకు వ్యవసాయశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఇది పూర్తయిన తరవాతే సంస్థ ఏర్పాటైనట్లవుతుందని, అప్పుడు రాష్ట్ర సమితికి ఛైర్మన్‌తో పాటు సభ్యులుగా రైతులను నియామిస్తూ ఉత్తర్వులిచ్చే అవకాశాలున్నాయని అధికార వర్గాలు తెలిపాయి. ఛైర్మన్‌తో పాటు మరో 10 మంది రైతులను సభ్యులుగా నియమిస్తారు. వీరిని జిల్లా సమితి సమన్వయకర్తలుగా నిమమితులైన వారినుంచే నియమిస్తారా లేక ఇతరులకు అవకాశమిస్తారా అన్నదానిపై ఇంకా స్పష్టత ఇవ్వలేదు. జిల్లా సమితుల్లో లేనివారిని కూడా నియమిస్తారని సమాచారం.

ఏఈఈ పోస్టుల రాతపరీక్ష వాయిదా

ఈనాడు, హైదరాబాద్: గ్రామీణ నీటిసరఫరా శాఖలో సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ) పోస్టుల భర్తీకి మార్చి 18న నిర్వహించ తలపెట్టిన కంప్యూటర్ ఆధారిత పరీక్షను ఉగాది పండగ దృష్ట్యా వాయిదా వేసినట్లు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి వాణిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షను ఏప్రిల్ ఒకటిన నిర్వహిస్తామని వెల్లడించారు.

పట్టా పాసుపుస్తకాల టెండర్లు రద్దు

(మొదటి పేజీ తరువాయి)

పుస్తకాలు ముద్రించి మార్చి 11వ తేదీలోగా మండలాలకు సరఫరా చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కొన్ని రోజుల క్రితం ముద్రణకు సంబంధించిన పలు అంశాలను పేర్కొని, పుస్తకం ముద్రణకు రూ.200లకు బదులు రూ.250 వరకు వ్యయం అవుతుందనని.. ఆ మేరకు చెల్లించాలంటూ టెండర్లు నిర్వహించిన ప్రభుత్వ సంస్థకు ముద్రణ సంస్థ తెలియజేసింది. ఈ విషయాన్ని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సీఎం కేసీఆర్ సమీక్షించి ఆ సంస్థ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. టెండర్లను రద్దు చేసి, కొత్తవారికి టెండర్లు అప్పగించాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. దీంతో తిరిగి తెలంగాణ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్(టీఎస్‌టీఎస్) కొత్తగా టెండర్లు పిలిచింది. వచ్చే నెల రెండో తేదీన టెండర్లు దాఖలుకు చివరి తేదీ కాగా.. అదే రోజు మధ్యాహ్నం 1.15 గంటలకు టెండర్లు తెరుస్తారు. తాజా పరిణామాల నేపథ్యంలో పాసుపుస్తకాల పంపిణీపై ప్రభావం పడే అవకాశం ఉంది.

నిబంధనలు సడలించి..: తాజాగా రెండో సారి పిలిచిన టెండర్లలో పలు మార్పులు చేశారు. ఇంతకు ముందు 13 అంకెల ప్రత్యేక సంఖ్యకు బదులు 12 అంకెల సంఖ్యను ఏర్పాటు చేస్తున్నారు. 18 రకాల భద్రతా ప్రమాణాలను 17 రకాలకు కుదించారు. 28 రోజుల్లోపు ముద్రణ ప్రక్రియను పూర్తిచేసి 72 లక్షల పుస్తకాలను అందించాలని నిబంధనల్లో నిర్దేశించారు.

పటిష్ఠంగా ధరణి వెబ్: పట్టాపాసుపుస్తకంలో అన్ని వివరాలు అవసరం లేదని ప్రభుత్వం నిర్ణయించింది. వివరాలన్నీ వెబ్‌సైట్‌లో ఉండాలని, భూమి హక్కు, ఇతర అంశాలు మాత్రం పుస్తకంలో ఉంటే చాలని భావిస్తోంది. ఈ మేరకు 'ధరణి' వెబ్‌సైట్‌ను పక్కాగా రూపొందించేలా చూస్తున్నారు. కోర్‌బ్యాంకింగ్ తరహాలో సేవలన్నీ ఆన్‌లైన్‌లో చేతివేళ్లపై ఉండేలా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. భూ క్రయవిక్రయాలు జరగగానే అన్నిమార్పులు వెబ్‌సైట్‌లో జరిగిపోయేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దానికి అనుగుణంగా రిజిస్ట్రేషన్, రెవెన్యూ కార్యాలయాల్లోనూ ఈ మార్పులు నమోదు అయ్యేలా చూస్తున్నారు.

ఆన్‌లైన్‌కు 28వ తేదీ తుది గడువు: భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమం అనంతరం ఆన్‌లైన్‌లో పట్టాపాసు పుస్తకం నమూనా తయారు చేసి, దానిపై తహసిల్దారు డిజిటల్ సంతకం చేసేందుకు తుది గడువును ఈ నెల 28 వరకు పొడిగించారు. డిసెంబర్ 31తో ముగిసిన ప్రక్షాళన అనంతరం ఆన్‌లైన్ ప్రక్రియ సాగుతోంది. ప్రభుత్వం రోజుకో మార్పు సూచిస్తుండటం, సర్వర్లు నెమ్మదిస్తుండటంతో ఆన్‌లైన్ ప్రక్రియలో ముందడుగు పడటం లేదు. ఈ ప్రభావం పరోక్షంగా పాసుపుస్తకాల ముద్రణకు, వెబ్‌సైట్ రూపకల్పనపైనా పడుతోంది. తాజాగా వ్యవసాయేతర భూములు, అసైన్డ్ భూముల్లోని రైతులకు కూడా పట్టాపాసుపుస్తకాలు ఇచ్చేలా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం ఆదేశించిడంతో రెవెన్యూ సిబ్బంది కొత్తగా ఈ అంశాలపైనా దృష్టిసారిస్తున్నారు.

ఇదీ సంగతి!



వద్దు మేడం, దయ్యాలను తరమటానికి యజ్ఞం చేస్తే అవి వెళ్లి విపక్షాలతో కలుస్తాయి.

ఔషధ రంగానికి ప్రోత్సాహం

- సమాజం మేలు కోసం చేస్తున్న ఖర్చే
- అందుకే ఆ దిశగా యోచన
- బయోఆసియా సదస్సులో కేంద్ర మంత్రి సురేష్ ప్రభు
- వ్యాక్సిన్ల తయారీకి ప్రపంచ రాజధాని హైదరాబాద్: కేటీఆర్

ఈనాడు - హైదరాబాద్

ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలలో కీలక భూమిక పోషిస్తున్న ఔషధ తయారీ (ఫార్మా) రంగం చాలా పరిణితి చెందిన పరిశ్రమ అని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి సురేష్ ప్రభు అన్నారు. ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న దృష్ట్యా ఈ పరిశ్రమ మరింత కీలకమనటంలో సందేహం లేదని చెప్పారు. బయోఆసియా- 2018 సదస్సు చివరి రోజైన శనివారం జరిగిన కేటీఆర్- సురేష్‌ప్రభు జుగల్‌బందీ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఫార్మా పరిశ్రమను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అయితే ఈ ప్రోత్సాహకాలను పరిశ్రమలకు ఇచ్చే ప్యాకేజీలుగా కాక సమాజ బాగోగుల కోసం చేసే కేటాయింపులుగానే కేంద్రం భావిస్తుందని సురేష్ ప్రభు చెప్పారు. తెలంగాణ పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ హైదరాబాద్ బల్క్ డ్రగ్ రాజధానే కాదు, వ్యాక్సిన్ల తయారీకి ప్రపంచ రాజధాని అన్నారు. 'ప్రపంచంలో తయారవుతున్న వ్యాక్సిన్లల్లో 35 శాతం ఇక్కడివే. దేశంలో 35 శాతం ఔషధాలు ఇక్కడే తయారవుతున్నాయి. ఈ సదస్సు సందర్భంగా చాలా మంది పారిశ్రామికవేత్తలతో మాట్లాడాను. డిమాండ్ ఎలా ఉంది, వారి అవసరాలు, ఇబ్బందులు ఏమిటో కూడా తెలుసుకున్నాను. పరిశ్రమ ప్రోత్సాహానికి కావాల్సిన అంశాలు, సదస్సులో చేసిన తీర్మానాల నివేదిక పత్రాన్ని నేనే దిల్లీ వచ్చి మీకు అందజేస్తాను. వారి నుంచి తెలుసుకున్న వాటిల్లో కొన్ని అంశాలను ప్రశ్నల రూపంలో ప్రస్తుతం మీ ముందుంచుతాను' అంటూ కేటీఆర్ జుగల్‌బందీని ప్రారంభించారు.



బయోఆసియా సదస్సు-2018 ముగింపును పురస్కరించుకొని శనివారం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రశ్నలకు సమాధానమిస్తున్న కేంద్ర మంత్రి సురేశ్‌ప్రభు

కేటీఆర్: గడిచిన రెండేళ్లలో ఫార్మా వృద్ధి 5.5 శాతానికి పడిపోయింది. ఇది దేశ జీడీపీకన్నా తక్కువ. ఉత్పత్తుల ధరల నిర్ణయంలో సమతుల్యత కొరవడింది. ధర నిర్ణయంలో పరిశ్రమను పరిగణనలోకి తీసుకునే ఆలోచనేమైనా ఉందా?

సురేష్ ప్రభు: ఆరోగ్యం కోసం వెచ్చించే మొత్తంలో ఔషధాల (మెడిసిన్) వ్యయం పది శాతమే. అయినప్పటికీ అవి ప్రజలకు అందుబాటు ధరలో ఉంచాలన్నది కేంద్రం ఆలోచన. ధర నిర్ణయంలో పరిశ్రమ వర్గాల వాదన నా దృష్టికీ వచ్చింది. రసాయనాలు, ఎరువులు మంత్రిత్వ శాఖ పరిధిలోని నేషనల్ ఫార్మా ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పీపీఏ) ఔషధ ధరలను నిర్ణయిస్తుంది. పరిశ్రమ అభిప్రాయాన్ని సహచర మంత్రి దృష్టికి తీసుకెళతా. ప్రజలకు అందుబాటులో ఉండటంతోపాటు, పరిశ్రమలకు ఉపయుక్తంగా ఉండేలా ధరలు నిర్ణయించటంలో సమతుల్యాన్ని పాటించాలి. గత 20 ఏళ్లల్లో ఫార్మా పరిశ్రమ అనూహ్యంగా విస్తరించడంతో పోటీ పెరిగింది. ధరల తగ్గుదలకు అది కూడా ఒక కారణం. మన అవసరాలకు తగిన మాలిక్యూల్స్‌ను తయారు చేసేందుకు పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టాలి. ఈ పరిస్థితుల్లో వారికి ప్రోత్సాహకాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది.

కేటీఆర్: ఫార్మా రంగంలో కీలకమైన పరిశోధన, అభివృద్ధి(ఆర్అండ్‌డీ)కి.. కేంద్రం బడ్జెట్‌లో ఒక శాతం నిధులు కేటాయించింది. దేశంలోని కానీ, విదేశాల్లో కానీ పరిశోధనలు చేసే భారతీయ కంపెనీలకు ప్రోత్సాహకాలు ఇస్తారా?

సురేష్ ప్రభు: పరిశోధనలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం 1999లో రూ.50 కోట్లతో నిధిని ఏర్పాటు చేసి సీఎస్ఐఆర్ మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రఘునాథ్ అనంత్ మషేల్కర్ ఆధ్వర్యంలో కమిటీ వేసింది. పరిశోధనలు చేసే వారిని గుర్తించి చేయూతనిచ్చేందుకు ప్రయత్నాలు జరిగాయి. పరిశోధనలను ప్రోత్సహించేందుకు ఏం చేయాలనేదానిపై కసరత్తు జరుగుతోంది.

కేటీఆర్: పది కోట్ల కుటుంబాలకు ఆరోగ్య బీమా కల్పించేందుకు కేంద్రం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో దేశీయంగా ఔషధ తయారీదారులకు ప్రాధాన్యం ఇవ్వటంతోపాటు బైబ్యాక్ విధానమేమైనా ఉందా?

సురేష్ ప్రభు: ఈ అంశాన్ని పరిశ్రమకు ఇచ్చే ప్యాకేజీగా భావించకూడదు. సమాజానికి ఇస్తున్న చేయూతగానే భావించాలి. ఔషధ తయారీ కంపెనీలకు సమాజ ఆరోగ్య అవసరాలే అజెండా. ఈ విషయంలో కొంత అవగాహన కల్పించాలి. పరిశ్రమలు పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెడతాయి. కొంతైనా వారు తిరిగి రాబట్టుకోవాలి.

కేటీఆర్: ఎగుమతులు- దిగుమతుల ప్రోత్సాహకాల విధానానికి 2020లో గడువు ముగిసిపోనుంది. ఫార్మా పరిశ్రమ ఇబ్బందుల్లో ఉన్న నేపథ్యంలో ఈ పథకాన్ని తర్వాత కూడా కొనసాగించే వీలుందా?

సురేష్ ప్రభు: ప్రభుత్వం ఆ అంశాన్ని పరిశీలిస్తుంది. ఎగుమతులు- దిగుమతులు డబ్ల్యూటీవో నిబంధనలకు అనుగుణంగా ఉండాలి. ఔషధ ఉత్పత్తులు ఆ నిబంధనలకు అనుగుణంగా ఉంటే డిమాండు బాగుంటుంది. ప్రోత్సాహకాలు కూడా అందుతాయి. ప్రోత్సాహకాలు, ప్రమాణాలు నాణేనికి రెండు ముఖాలు. ఎగుమతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

కేటీఆర్: ఫార్మా, బయోసైన్స్, ఇంక్యుబేటర్స్, నానో సెల్, ఇమ్యునోథెరపీ తదితర స్టార్టప్ కంపెనీలకు మీ శాఖ ఏమైనా ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తుందా?

సురేష్ ప్రభు: ఈ పరిశ్రమ ఇప్పుడే పుట్టిన పసికందు కాదు. ప్రపంచ పోకడలు, అవసరాలు, సవాళ్లు అన్నీ తెలిసిన, పరిణితి చెందిన పరిశ్రమ. ఇటీవల పుట్టుకొచ్చిన పరిశ్రమైతే ఇతరులు ఆలోచించాలి. చిన్నపిల్లాడికి తల్లిదండ్రుల ప్రోత్సాహం అవసరం, పెద్దవాడయ్యాక అతనే తల్లిదండ్రులకు మార్గదర్శకుడవుతాడు కదా. ఎక్కడెక్కడ సహకారం అవసరమన్నది ఫార్మా పరిశ్రమే గుర్తించి ముందుకొస్తే సహకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది.

న్యూస్‌టుడే మాజీ ఎండీ రమేష్‌బాబు కన్నుమూత

- నలభై ఏళ్లపాటు మీడియా రంగానికి సేవలు
- 26న ఎర్రగడ్డ శ్మశానవాటికలో అంత్యక్రియలు



సంజీవరెడ్డినగర్, పంజాగుట్ట, న్యూస్‌టుడే: 'ఈనాడు' పత్రికకు వార్తలందించే 'న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్' మాజీ మేనేజింగ్ డైరెక్టర్ గుత్తికొండ రమేష్‌బాబు (68) కన్నుమూశారు. కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఎర్రగడ్డ సుందర్‌నగర్ కాలనీలోని స్వగృహంలో శనివారం ఉదయం నిద్రలోనే తుది శ్వాస విడిచారు. నలభై ఏళ్ల పాటు మీడియా రంగంలో వివిధ హోదాల్లో రమేష్‌బాబు పని చేశారు. ప్రకాశం జిల్లా దుద్దుకూరు గ్రామంలో 1950 ఫిబ్రవరి 16వ తేదీన జన్మించారు. ఎంఏ సైకాలజీ చదివారు. 1976లో పాత్రికేయ రంగంలో ప్రవేశించారు. 1984లో 'న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్'లో చేరారు. కొన్నాళ్లకు మేనేజింగ్ డైరెక్టర్ స్థాయికి ఎదిగారు. 2003లో పదవీ విరమణ చేశారు. అనంతరం ఐల్యాబ్స్ ఛైర్మన్‌కు ప్రధాన సలహాదారుగా పనిచేశారు. ఏడాది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శనివారం ఉదయం ఆయన భార్య విజయలక్ష్మి నిద్రలేపినా స్పందించకపోవడంతో 108కు ఫోన్ చేశారు. వైద్యసిబ్బంది పరీక్షించి, అప్పటికే రమేష్‌బాబు మరణించినట్లు నిర్ధారించారు.

పలువురి నివాళి: రమేష్‌బాబు భౌతిక కాయాన్ని నిమ్స్ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. సోమవారం ఉదయం ఎర్రగడ్డ శ్మశానవాటికలో అంత్యక్రియలు జరుగుతాయని ఆయన మేనల్లుడు సతీష్ తెలిపారు. సోమాజీగూడ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజమౌళిచారి, విజయ్‌కుమార్ రెడ్డి, పలువురు సీనియర్ పాత్రికేయులు, పత్రికలు, చానళ్లలో పనిచేస్తున్న సిబ్బంది నిమ్స్ ఆసుపత్రిలో రమేష్‌బాబు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

జీవనశైలి మార్పులే వ్యాపార వనరులు

- ఊహాత్మక ఔషధాలకు గిరాకీ
- ప్రపంచం అంతా భారత్ వైపు చూస్తోంది
- కేంద్ర మంత్రి సురేష్ ప్రభు వెల్లడి

ఈనాడు, హైదరాబాద్: జీవనశైలి జబ్బుల చికిత్సకు ఉపయోగించే ఔషధాలకు రానున్న రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరుగుతుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి సురేష్ ప్రభాకర్ ప్రభు చెప్పారు. ఔషధ తయారీ (ఫార్మా) రంగానికి భారతదేశం చిరునామాగా మారిందని, ఈ విషయంలో ప్రపంచమంతా మనవైపే చూస్తోందని అన్నారు. భారతదేశం వచ్చే విదేశీ ప్రతినిధుల బృందాలు ఫార్మా రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయని చెప్పారు. రెడ్డి ల్యాబ్స్ వంటి దార్శనిక సంస్థలు ఈ రంగంలో సేవలందిస్తున్నాయన్నారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన బయో ఆసియా సదస్సు ముగింపు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశానికి తెలంగాణ పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అధ్యక్షత వహించారు. సురేష్ ప్రభు మాట్లాడుతూ 'ఫార్మా రంగాన్ని మరింత ప్రోత్సహించాలని నిర్ణయించాం. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తున్నాం. ఫార్మా రంగానికి మంచి భవిష్యత్తు ఉంది. ప్రజల జీవనశైలిలో మార్పులతో కొత్తకొత్త జబ్బులు వస్తున్నాయి. దానికితోడు ఎక్కువ కాలం జీవించాలని, ఆరోగ్యంగా, యవ్వనంగా ఉండాలని భావించేవారి సంఖ్య పెరుగుతోంది. వీటిపై ఫార్మా రంగం దృష్టి సారించాలి. ఔషధ రాజధానిగా హైదరాబాద్ గుర్తింపు పొందింది. వైద్య పరికరాల పరిశ్రమలకు మంచి అవకాశాలున్నాయి. ఆయుర్వేద, సిద్ధ సాంప్రదాయ ఔషధాలపై కూడా పారిశ్రామికవేత్తలు దృష్టి పెట్టాలి. ఆరోగ్య రంగంపై కేంద్ర ప్రభుత్వం అధిక శ్రద్ధ చూపుతోంది. అందుకే పది కోట్ల కుటుంబాలకు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని నిర్ణయించింది. ప్రతి ఆరేడు గ్రామాలకు ఒక ఆరోగ్య కేంద్రాన్ని (వెల్‌నెస్ సెంటర్) ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

ఊహాత్మక వైద్యం

వైద్య రంగంలో నూతన పోకడగా ఉన్న ఊహాత్మక ఔషధాల (ప్రిడిక్టివ్ మెడిసిన్)కు డిమాండ్ పెరుగుతోంది. మూలకణాలను భద్రపరుచుకోవటం ద్వారా భవిష్యత్తు తరాల వారికి వచ్చే వ్యాధుల గురించి అంచనా వేసుకుని వీటిని తయారుచేస్తున్నారు. రానున్న రోజుల్లో ప్రపంచ జనాభా మొత్తం ఈ వ్యాపారానికి వేదికే. స్థానిక ఉత్పత్తులకు భౌగోళిక సూచీలు రూపొందించడం వల్ల వాణిజ్యం పెరిగి తయారీదారులకు చేయూత అందుతుంది' అని కేంద్ర మంత్రి వివరించారు.

పెట్టుబడుల పర్యవేక్షణకు 'వార్ రూమ్'

- జిల్లాలకు సులభతర వాణిజ్య నిర్వహణ ప్రమాణాలు
- కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి సురేష్ ప్రభు వెల్లడి

ఈనాడు, హైదరాబాద్: దేశంలో పెట్టుబడులను పర్యవేక్షించేందుకు 'వార్ రూమ్'ను ఏర్పాటు చేసేందుకు యోచిస్తున్నామని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి సురేష్ ప్రభాకర్ ప్రభు వెల్లడించారు. విదేశీ పెట్టుబడులతోపాటు దేశీయంగా వచ్చే పెట్టుబడులను కూడా వార్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తామన్నారు. బయో ఆసియా సదస్సులో పాల్గొనేందుకు శనివారం హైదరాబాద్ వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'ఎలాంటి పెట్టుబడులు వస్తున్నాయి. అవి ఏ దశలో ఉన్నాయి. పెట్టుబడుల విషయంలో పారిశ్రామికవేత్తలు ఎదుర్కొంటున్న సమస్యలేమిటి? వాటిని ఎలా పరిష్కరించాలి? తదితర అంశాలను వార్ రూమ్ పర్యవేక్షిస్తుంది. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి తన కార్యాలయంలోనే నివేష్ మిత్ర పేరుతో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. దేశంలోకి పెట్టుబడులు భారీగానే వస్తున్నాయి. చాలా దేశాలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ)కు అనుమతులు అక్కర్లేకుండా నేరుగానే వచ్చేలా నిబంధనలను సరళతరం చేశాం. వాణిజ్య లోటు పెరుగుతున్నా అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వాణిజ్య లోటు వేరు, ఆర్థిక లోటు వేరు. ప్రపంచవ్యాప్తంగా అస్థిరత (గ్లోబల్ వోలటాలిటీ) కనిపిస్తుంది. ఫలితంగా పెట్టుబడులు భారీగా అటూఇటూ కదలాడుతున్నాయి. అమెరికా ఆర్థిక పరిస్థితి బాగున్నా అక్కడి మార్కెట్లు ఒడుదొడుకులు ఎదుర్కొంటున్నాయి. ఆ ప్రభావం భారత్ సహా అన్ని దేశీయ మార్కెట్లపైనా కనిపిస్తోంది. ఆటోమొబైల్ రంగంలో పరస్పర పన్ను (రెసిప్రోకల్ ట్యాక్స్) విషయంలో అమెరికా అభ్యంతరాలను పరిశీలిస్తున్నాం. వారితో సంప్రదిస్తున్నాం. పరస్పరం అభ్యంతరాలు వ్యక్తం చేయడం, పరిష్కరించుకోవడం వ్యాపారంలో సహజం.



జిల్లాలు కేంద్ర బిందువుగా అభివృద్ధి: జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఉన్న సులభతర వాణిజ్య నిర్వహణ (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) ప్రమాణాలను జిల్లా స్థాయికి కూడా తీసుకురావాలని నిర్ణయించాం. దీనివల్ల పెట్టుబడులు ఏయే జిల్లాలకు వెళుతున్నాయో పర్యవేక్షించేందుకు వీలవుతుంది. జిల్లాలు కేంద్ర బిందువుగా అభివృద్ధి చేయాలని, వాటి మధ్య పోటీతత్వాన్ని పెంచి అభివృద్ధికి బాటలు వేయాలన్నది వ్యూహం. ఆ మేరకు ప్రమాణాలు రూపొందిస్తున్నాం. జిల్లాల్లో వారికి అవసరమైన శిక్షణ ఇస్తాం. ఈ విధానంతో ప్రతి జిల్లాలో మూడు శాతం అభివృద్ధిని నమోదు చేసినా అది దేశ జీడీపీపై అనూహ్య ప్రభావాన్ని చూపుతుంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను పరిగణనలోకి తీసుకుంటే అభివృద్ధి ఏ స్థాయిలో నమోదవుతుందో అంచనా వేయొచ్చు. జిల్లాలకు భౌగోళిక సూచీలు (జియోగ్రాఫికల్ ఇండికేటర్స్)ను తయారు చేస్తున్నాం. ఫలితంగా స్థానికంగా గుర్తింపు పొందిన ఉత్పత్తులు, కళాకారులకు ఉపయుక్తంగా ఉంటుంది. ప్రతి ప్రాంతానికి ఒక చిరునామా (ఐపీ అడ్రస్) ఏర్పడుతుంది. ప్రజలందరికీ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలన్నది ప్రభుత్వ నిర్ణయం. ఆ విషయంలో రాజీ పడేది లేదు' అని కేంద్ర మంత్రి సురేష్ ప్రభు వివరించారు. విలేకర్ల సమావేశంలో తెలంగాణ పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఐర్లాండ్‌లో జై తెలంగాణ

- మీ విధానాలనే మేం చేపడతాం
- 'ఈనాడు'తో ఐర్లాండ్ పెట్టుబడులు, అభివృద్ధి శాఖాధిపతి అండ్రూ వొగెలార్



ఈనాడు, హైదరాబాద్: ఔషధ, బయోటెక్ రంగంలో తెలంగాణే మాకు మార్గదర్శకం. ఇక్కడి పారిశ్రామిక విధానాలను మేం అవలంభిస్తాం. ఈ రంగాల్లో పురోగమిస్తామని ఐర్లాండ్ ప్రతినిధులు తెలిపారు. తెలంగాణతో పరస్పర సహకారంతో జీవశాస్త్రాల రంగంలో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తామని చెప్పారు. బయో ఆసియా సదస్సుకు హాజరైన ఐర్లాండ్ పెట్టుబడులు, అభివృద్ధి సంస్థ అధిపతి ఆండ్రూ వొగెలార్ శనివారం 'ఈనాడు'తో ప్రత్యేకంగా మాట్లాడారు. 'ఔషధ, బయోటెక్ రంగాలు ప్రస్తుతం ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఐర్లాండ్ ప్రభుత్వం దీన్ని అందిపుచ్చుకోవాలని భావిస్తోంది. ఈ రంగాల్లో ప్రపంచ వ్యాప్త విధానాలను పరిశీలించాం. తెలంగాణ విధానం మాకు బాగా నచ్చింది. మంత్రి కేటీఆర్, అధికారుల బృందం గత ఏడాది ఐర్లాండ్‌లో పర్యటించి, ఇక్కడి విధానాలను తెలియజెప్పారు. మా బృందం తెలంగాణకు వచ్చి పరిశీలన అనంతరం ఇక్కడి ప్రాజెక్టుల బ్లూప్రింట్ తీసుకుని వాటిని అమలు చేయాలని నిర్ణయించాం. తెలంగాణలో జినోమ్ వ్యాలీ, ఔషధనగరి తరహాలో ఐర్లాండ్‌లో పెద్ద ఎత్తున బయోఫార్మాస్యూటికల్ సమూహాలను చేపడుతున్నాం. ఇందులో వెయ్యి కోట్ల పెట్టుబడులు పెట్టాం. మా ప్రాజెక్టులను సందర్శించాలని మంత్రి కేటీఆర్‌ను కోరాం. ఐర్లాండ్‌లోని నిపుణులను, పారిశ్రామికవేత్తలను తెలంగాణకు పంపించి, శిక్షణ ఇప్పిస్తాం. తెలంగాణ పారిశ్రామికవేత్తలను మా దేశానికి ఆహ్వానిస్తున్నాం. తెలంగాణ తరహాలో రాయితీలు, ప్రోత్సాహకాలు అందిస్తాం. మా దేశంలోని నిపుణుల్లో ఎక్కువ మంది భారతీయులే. తెలంగాణ నిపుణులకు అవకాశాలు కల్పిస్తాం'' అని అండ్రూ తెలిపారు.

మలేసియాలో తెలంగాణ నమూనా

- ఆ ఒప్పందం మాకు వరం
- 'ఈనాడు'తో మలేసియాలోని సెంట్రల్ స్పెక్ట్రమ్ ప్రావిన్స్ సీఈవో డాటో మహ్మద్ అబ్బాస్



ఈనాడు, హైదరాబాద్: తెలంగాణతో అవగాహన ఒప్పందం మలేసియాలో పారిశ్రామికాభివృద్ధికి కొత్తదారి చూపిందని మలేసియాలోని సెంట్రల్ స్పెక్ట్రమ్ రాష్ట్ర సీఈవో డాటో మహ్మద్ అబ్బాస్ తెలిపారు. ఇక్కడి మాదిరే తమ రాష్ట్రంలోనూ ఔషధ పరిశ్రమను అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. శనివారం హెచ్ఐసీసీలో ఆయన 'ఈనాడు'తో మాట్లాడారు. 'మలేసియా పలు రంగాల్లో అభివృద్ధి చెందింది. ఇప్పటి వరకు మా ప్రాజెక్టులు తెలంగాణలో కనిపించాయి. ఇకపై మీ ప్రాజెక్టులు మా దగ్గర చూస్తారు. జీవశాస్త్రాల రంగంలో కొత్త ప్రాజెక్టుల స్థాపన కోసం తెలంగాణతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాం. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు మలేసియా వచ్చినప్పుడు ఇచ్చిన హామీ మేరకు దీనికి అంగీకారం తెలిపారు. వారికి మా దేశం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఈ ఒప్పందం మాకు వరం. ప్రపంచ దేశాలకు తెలంగాణ తరహా విధానం అని చెబుతాం. ఒప్పందంలో భాగంగా పరస్పర సహకారంతో పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. ప్రాజెక్టులు ప్రారంభిస్తాం. శిక్షణ, పరిశోధన, అభివృద్ధిలోనూ తెలంగాణ విధానాలను ఆచరిస్తాం. తెలంగాణ ఉత్పత్తులను మార్కెటింగ్ చేస్తాం' అన్నారు.

ముగిసిన బయో ఆసియా సదస్సు

- ఆరు అంకురాలకు బహుమతులు

ఈనాడు - హైదరాబాద్

హైదరాబాద్ హెచ్ఐసీసీలో మూడు రోజుల పాటు జరిగిన బయో ఆసియా సదస్సు శనివారం రాత్రి ముగిసింది. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి సురేశ్ ప్రభు, తెలంగాణ పరిశ్రమల మంత్రి కేటీఆర్ పాల్గొన్న సమావేశం ప్రధానాకర్షణగా నిలిచింది. ముఖాముఖి సందర్భంగా పారిశ్రామికవేత్తల నుంచి భారీ స్పందన వచ్చింది. చివరి రోజు అంకురాల పోటీలు నిర్వహించారు. మొత్తం 200 వరకు దరఖాస్తులు వచ్చాయి. వీటిలో నుంచి 30 అంకురాలను ఎంపిక చేశారు. వేదికపై ఆయా సంస్థల ప్రతినిధుల తమ ఉత్పత్తులు, ఆలోచనలను వివరించారు. వాటి ఆధారంగా ఏటీజీసీ బయోటెక్, నెక్ట్ బిగ్ ఇన్నోవేషన్ ల్యాబ్స్, టెస్ట్‌రైట్, పెరిగ్రిన్ ఇన్నోవేషన్స్, డాక్టర్నల్ ప్రైవేట్ లిమిటెడ్, ట్రూకేర్ సంస్థలకు పురస్కారాలు అందజేశారు. గత బయోఆసియా సదస్సులతో పోలిస్తే ఈసారి భారీ స్పందన లభించింది. దాదాపు 55 దేశాలకు చెందిన 1700 మంది ప్రతినిధులతో పాటు జీవశాస్త్రాలు, ఔషధ సంస్థల దిగ్గజాలు, సీఈవోలు హాజరయ్యారు. మనిషి ఆరోగ్యానికి సంబంధించి నూతన ఆవిష్కరణలు, వ్యాధులకు కొత్త ఔషధాలు, పరిశోధనలు, తక్కువ వ్యయంతో కూడిన మందుల తయారీ, నూతన



తమ వ్యాపార ఆలోచనలను బయోఆసియా సదస్సు–2018కి విచ్చేసిన పారిశ్రామికవేత్తలతో పంచుకున్న అంకుర సంస్థల ప్రతినిధులు

సాంకేతికత వినియోగం- ఫార్మాతో అనుసంధానం, నియంత్రణలు, ఔషధ రంగంలో పెట్టుబడులు తదితర విషయాలపై చర్చించారు. పెట్టుబడులు, నూతన ఆవిష్కరణలకు సదస్సు వేదికయింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం రెండు ఒప్పందాలను కుదుర్చుకుంది. బయోకాన్ సంస్థ తెలంగాణలో కొత్త పరిశోధన, అభివృద్ధి కేంద్రం ఏర్పాటును ప్రకటించింది. మొత్తంగా ఇప్పటివరకు జరిగిన 15 బయో ఆసియా సదస్సుల ద్వారా తెలంగాణలో రూ.15 వేల కోట్ల మేరకు పెట్టుబడులు సమకూరాయని తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది. వచ్చే ఏడాది ఇదే నెలలో కొత్త బయో ఆసియాను నిర్వహిస్తామని ప్రకటించింది.

మార్చి 5న మూడు నియోజకవర్గాల్లో సీఎం పర్యటన

ఈనాడు, హైదరాబాద్: సీఎం కేసీఆర్ వచ్చే నెల అయిదున ధర్మపురి, ముథోల్, నిర్మల్ నియోజకవర్గాల్లో పర్యటించాలని నిర్ణయించారు. ఆ రోజు ఉదయం ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మపురి నియోజకవర్గంలో పర్యటిస్తారు. ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఆ నియోజకవర్గ ప్రజాప్రతినిధులతో సమావేశమై, అక్కడి సమస్యలపై చర్చిస్తారు. అనంతరం ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించే ముథోల్ నియోజకవర్గానికి వెళతారు. బాసర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అక్కడ ప్రజాప్రతినిధులతో సమావేశమవుతారు. తర్వాత మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించే నిర్మల్ నియోజకవర్గానికి వెళతారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో అధికారుల కార్యాలయాల సముదాయానికి, పోలీసు కార్యాలయానికి శంకుస్థాపన చేసి, అక్కడ జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు.



నిర్మాణాలను తిలకిస్తున్న బృందం సభ్యులు

బ్యారేజీ నిర్మాణాలు బాగున్నాయి

అధికారులతో మండలి ఛైర్మన్, ఉప ముఖ్యమంత్రి

కాళేశ్వరం, న్యూస్‌టుడే: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా అన్నారం బ్యారేజీ నిర్మాణాలు బాగున్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, శాసనమండలి ఛైర్మన్ కె.స్వామిగౌడ్ అన్నారు. వారు ఎమ్మెల్సీల బృందంతో కలిసి శనివారం ఉదయం అన్నారం బ్యారేజీ నిర్మాణాలను పరిశీలించారు. వేదికవద్ద ఏర్పాటు చేసిన చిత్రప్రదర్శనను తిలకించారు. పనుల వివరాలను కాళేశ్వరం బ్యారేజీ చీఫ్ ఇంజినీరు నల్లా వెంకటేశ్వర్లు పటం ద్వారా వివరించారు. పనులు 65 శాతం పూర్తయ్యాయన్నారు. అనంతరం బృందం సభ్యులు వేదిక నుంచి బ్యారేజీ నిర్మాణాలను చూసి, చాలా బాగున్నాయని అధికారులకు కితాబునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ భాస్కరన్, ఆఫ్కాన్ ప్రతినిధులు శేఖర్‌దాస్, భార్గవ, ఈఈ రమణారెడ్డి, డీఈ యాదగిరి, శ్రావణ్, డీఎస్పీ కిరణ్, సర్పంచి రాజబాపు పాల్గొన్నారు.

కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో బాంబు కలకలం

ఈనాడు, ఖమ్మం, మధిర పట్టణం, న్యూస్‌టుడే: కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో బాంబు పెట్టారన్న అంశం స్థానికంగా కలకలం రేపింది. భువనేశ్వర్ నుంచి ముంబయికి వెళ్తున్న రైలు విజయవాడ దాటిన తరువాత సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వే కంట్రోల్ బోర్డు నుంచి డ్రైవర్‌కు ఫోన్ వచ్చింది. రైలులో బాంబు ఉందని, అప్రమత్తం కావాలని ఆదేశించారు. దీంతో రైలును ఖమ్మం జిల్లా మధిర రైల్వేస్టేషన్‌లో శనివారం ఉదయం 6.30 గంటల ప్రాంతంలో నిలిపివేశారు. అప్పటికే ఖమ్మం నుంచి డాగ్‌స్క్వాడ్‌ను పిలిపించారు. ఎస్-11 బోగీలోని సీటు నంబరు 57 కింది భాగంలో సంచి గుర్తించి బయటకు తెచ్చి రైలును పంపించి వేశారు. అందులో నీలి రంగులో ఉన్న రెండు డబ్బాలను కనుగొన్నారు. ఇవి బాంబులని అనుమానించి మధిర చెరువు ప్రాంతానికి తీసుకెళ్లి జాగిలాలతో పరిశీలించారు. బాంబులా? కావా? నిర్ధరించడానికి నిపుణులను హైదరాబాద్ నుంచి పిలిపించారు. రాత్రి 9.30 గంటల ప్రాంతంలో హైదరాబాద్ నుంచి వచ్చిన డాగ్‌స్క్వాడ్ డీఎస్పీ సత్యనారాయణ, రైల్వే సీఐ చంద్రభాను, రైల్వే ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం రాత్రి 10.45 గంటల ప్రాంతంలో అందులో నాలుగు రాళ్లు ఉన్నట్లు వెల్లడించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే బాంబులు తరలించడానికి ముందు రెక్కీ లాగా ఇలా రాళ్లు తరలిస్తారని, అంతా సవ్యంగా ఉంటే బాంబులు తీసుకెళ్తారని పోలీసులు అనుమానిస్తున్నారు.



రైలులో లభ్యమైన డబ్బాలు

గృహనిర్మాణ సంస్థకు హడ్కో అవార్డు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో రెండుపడక గదుల గృహాల ఆకృతి, విపత్తులను ఎదుర్కొనేలా ఇళ్లను నిర్మిస్తున్నందున తెలంగాణ గృహనిర్మాణ సంస్థకు 'హడ్కో డిజైన్ అవార్డు -2017' లభించింది. పట్టణ, గ్రామీణ పేదలకు ప్రభుత్వమే పూర్తి ఖర్చుతో గృహాలు నిర్మిస్తున్నందున అభినందించింది. ఈ మేరకు ఏప్రిల్ చివరి వారంలో దిల్లీలో జరిగే హడ్కో వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అవార్డు ప్రదానం చేయనుంది. సిరిసిల్ల, గజ్వేల్, సిద్దిపేట, ఖమ్మం, సూర్యాపేటలో రెండు పడక గదుల గృహాలను హడ్కో ప్రతినిధి బృందం పరిశీలించి అవార్డుకు ఎంపిక చేసింది. హడ్కో పురస్కారానికి గృహనిర్మాణ సంస్థ ఎంపికవడం పట్ల ఆ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఛైర్మన్ మడుపు భూంరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రెండు పడక గదుల గృహాల నిర్మాణంలో నాణ్యతకు పెద్దపీట వేస్తున్నామని గృహనిర్మాణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చిత్రా రామచంద్రన్ తెలిపారు. బహిరంగ మార్కెట్‌తో పోలిస్తే పథకానికి తక్కువ ధరకే ఉక్కును విక్రయించేలా ఆ కంపెనీలను ఒప్పించినందుకు కేంద్ర ప్రభుత్వం అభినందించిందని చెప్పారు.

ప్రజల ఆత్మాభిమానాన్ని కాపాడుదాం..

ఎస్ఐఓ జాతీయ సమావేశంలో పిలుపు

ఈనాడు, దిల్లీ: దేశంలో అన్ని వర్గాల ప్రజల ఆత్మాభిమానాన్ని కాపాడడానికి ప్రజాస్వామ్య వాదులు, మేధావులు, విద్యార్థులు, మానవ హక్కుల ప్రతినిధులు ముందుకు రావాలని భారత స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (ఎస్ఐఓ) జాతీయ అధ్యక్షుడు నహస్‌మాలా పిలుపునిచ్చారు. ఎస్ఐఓ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన - 'ఆత్మగౌరవాన్ని తిరిగి పొందుదాం.. బంగారు భవిష్యత్తు నిర్మించుకుందాం' అనే జాతీయస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీలు అసదుద్దీన్, రెహమాన్‌ఖాన్, మహమ్మద్ బషీర్‌లు మాట్లాడుతూ.. యువత భావోద్రేకాలకు లోనుకాకుండా సన్మార్గంలో పయనించేలా ఇలాంటి జాతీయస్థాయి సమావేశాలు అవసరమని అభిప్రాయపడ్డారు. మతోన్మాదం, జాతితత్వం దేశానికి ప్రమాదకరంగా పరిణమించాయని ఆవేదన వ్యక్తం చేశారు. జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు జలాలుద్దీన్ ఉమ్రి, దిల్లీ మైనార్టీ కమిషన్ ఛైర్మన్ జఫరుల్ ఇస్లాం, ఎస్ఐఓ జాతీయ కార్యదర్శి అజహరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు

మనసున మనసై...

మనిషి ప్రపంచాన్ని దూరం పెడితే- అది ఏకాంతం! ప్రపంచమే మనిషిని దూరంగా ఉంచితే- అది ఏకాకితనం. ఏకాంతం వసంత రుతువు లాంటిది. కృష్ణశాస్త్రిలా తనలో తాను, తనతో తాను 'ఒదిగిన మనసున పొదిగిన భావము కదిపేదెవరో... కదలని తీగకు కరగిన రాగము కరపేదెవరో' తరహాలో ఊసులాడుకుంటూ, తనదైన ప్రపంచంలో హాయిగా విహరిస్తూ ఉంటుంది. ఒంటరితనం శిశిరం లాంటిది. రాలిపోతున్న ఆకుల్ని చూస్తూ కుమిలిపోతున్న చెట్టులా, భగ్నమయ్యే ఆశలను నెమరేస్తూ, శ్రీశ్రీ చెప్పినట్లు 'నిద్రకు వెలియై నేనొంటరినై... నా గది లోపల చీకటిలో, చీకటి లోపల నా గదిలో' వేదనతో సతమతమవుతూ ఉంటుంది. 'లేదు సుఖం, లేదు రసం, చేదు విషం జీవఫలం జీవఫలం చేదువిషం' అని పదేపదే నిట్టూరుస్తూ ఉంటుంది. ఆ ఏకాంతాన్నికైనా, ఈ ఒంటరితనాన్నికైనా మనసే కారణం అంటుంది వేదాంతం. 'మన యేవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః - బంధానికీ బంధ విముక్తికీ మనసే మూలం' అంది ఉపనిషత్తు. కాబట్టే, మనిషికి బలమూ బలహీనతా- మనసే అంటారు అనుభవజ్ఞులు. అది ఎక్కడుందో, ఎలా ఉంటుందో మాత్రం మనిషికి తెలియదు. 'ఉండటం అయితే ఉంది' అంది ఐతరేయ బ్రాహ్మణం. 'శరీరం కన్నా భిన్నమైనది... అది అపూర్వమైనది... ప్రజాపతి దాన్ని మనిషిలోనే నిక్షిప్తం చేశాడు' అని వివరణ ఇచ్చింది. 'మనసనేది ప్రజ్వలించే ఒక మహాజ్వాల! అది ఆవిర్భవించింది- మనిషిని సృజించేవేళ' అన్నాడు ఖలీల్ జిబ్రాన్. అది దేనికి ఉప్పొంగిపోతుందో, ఎందుకని కుంగిపోతుందో మాత్రం చెప్పలేదు. ప్రేమకు కరిగిపోతుంది. క్షణాల్లో పెరిగిపోతుంది. అంతలోనే ఒక్క మాటతో విరిగి పోతుంది. 'ఇనుము విరిగెనేని ఇనుమారు ముమ్మారు కాల్చి' ఎలాగో అతికించవచ్చు. 'మనసు విరిగెనేని మరి కూర్పలేమురా' అని వేమన హెచ్చరించింది- దాని గురించే!

'మనసే మనిషి ప్రత్యేకత' అని యోగ వాసిష్ఠం స్పష్టంగా చెప్పింది. 'చెట్లు మృగాలు పశు పక్ష్యాదులు అన్నీ బతుకుతూనే ఉన్నా 'సజీవుడు' అనే మాట మనిషికి మాత్రమే వర్తిస్తుంది... ఎందుకంటే 'మనసే వహి జీవతి'... మనసుతో జీవిస్తాడు కాబట్టి' అని బోధించింది. కనుక మనసుతో కలిసి ప్రయాణించడం మనిషికి తప్పనిసరి. ఆ ప్రయాణం సజావుగా సాగడానికే బుద్ధి అనే ఆయుధాన్ని మనిషికి దేవుడిచ్చాడు. 'మెదడన్నది మనకున్నది అది సరిగా పనిచేస్తే విశ్వరహః పేటిక విపాటన జరగక తప్పదు' అన్న మహాకవి పలుకులను మనం బుద్ధికి అన్వయించుకోవాలి. మనసు మదగజం లాంటిది. అది తన (మానస) సరోవరాన్ని అల్లకల్లోలం చేస్తుంటే, మొసలి 'పవనున్ బంధించి పంచేంద్రియ ఉన్మాదంబు పరిమార్చి బుద్ధిలతకున్ మారాకు హత్తించె' అని భాగవతంలోని గజేంద్ర మోక్షం వర్ణించింది. ఇక్కడ మనసును ఏనుగుగా, మొసలిని బుద్ధిగా అన్వయించుకుంటే 'అక్రమ (మొసలి) విక్రమించె కరి పాదాక్రాంత నిర్వక్రమై...' అన్న పోతన వర్ణనలోని ఆంతర్యం మన బుద్ధికి తోస్తుంది. తప్పులు చేసేది మనసయితే మన పెద్దలు 'బుద్ధిలేదా' అంటూ ఎందుకు నిలదీస్తారో తెలుస్తుంది. 'ఉదయం కానే కాదనుకోవడం నిరాశ, ఉదయించి అట్లానే ఉండాలనుకోవడం దురాశ' అన్నారు ప్రజాకవి కాళోజీ. జీవితం శిశిరం నుంచి వసంతానికి సాగిపోయే ప్రయాణం. అదొక కాలచక్ర భ్రమణం. దీనిలో శిశిరం శాశ్వతం అనుకోవడం నిరాశ. వసంతం శాశ్వతం కావాలనడం దురాశ. ఈ రెండింటిమధ్యా కొట్టుమిట్టాడే మనసును ఓదార్చి, దానికి వాస్తవాన్ని ఎరుకపరచే మార్గదర్శి బుద్ధి! బుద్ధి చెప్పిన హితవును మనసు పట్టించుకోకపోతే 'మనసు ఎరియంగనప్పుడు అవమానము, కీడు ధరిత్రియందు ఏ అనువుననైన తప్పవు' అని భాస్కర శతకకారుడు చేసిన హెచ్చరిక జీవితంలో నిజమై వెక్కిరిస్తుంది.

నిరాశలో, ఒంటరితనంలో కుంగిపోతున్న మనసుకు- బుద్ధి గొప్ప ఔషధం. ప్రేమ దివ్యౌషధం. భర్తృహరి చెప్పిన 'ఆపదలందు ధైర్యగుణము, అంచిత సంపదలందు తాల్మి(సహనం)' బుద్ధి మూలంగానే సమకూరతాయి. ధీ అంటే బుద్ధి, మతి అంటే ఆలోచన. ధీమంతులంటే మనసును వశపరచుకొన్న బుద్ధిమంతులని అర్థం. మానసిక బలహీనుల్ని వేధించే కుంగుబాట్లు, ఒత్తిళ్లు ధీమంతులను పెద్దగా ప్రభావితం చేయవు. ప్రేమదీ అలాంటి స్వభావమే! 'ఆర్ద్ర భావనల్ శుష్కించి అంతరించి సారహీనమై సాగు సంసారమందు...' ఎడారిగా మారిపోయిన మనిషి హృదయానికి జీవం పోసే చిరునీటి చెలమ- ప్రేమ! బుద్ధి, ప్రేమ రెండూ దన్నుగా నిలిస్తే మనిషికి మానసిక స్థైర్యం విశేషంగా లభిస్తుంది. ఒంటరితనం ఆ మనిషి జోలికిపోదు. ఇది ఎంత అవసరమో తాజాగా నిరూపణ అయింది. రోజుకు 15 సిగరెట్లు కాల్చడం వల్ల ఏపాటి హాని కలుగుతుందో, ఒంటరితనం వల్ల అంత హానీ జరుగుతుందట. ఇది తెలియగానే బ్రిటన్ ప్రభుత్వం ఒంటరితనపు సమస్యల పరిష్కారం కోసం ఒక ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పరచి, ట్రేసీ క్రోచ్‌ను దానికి మంత్రిగా నియమించింది. వినడానికి బాగానే ఉన్నా, సౌభద్రుని ప్రణయయాత్రలో నాయని సుబ్బారావు కోరిన 'ప్రేమ పరిపూర్ణమైన నా హృదయపాత్ర ఈ దినము నీ పెదవులకు అందింతు నేను' అనే ఒకానొక అమృత భావనను ప్రభుత్వాలు ఎలా అందించగలవనేది ప్రశ్న! 'తనలోని ప్రేమను తానుగా గుర్తించి దృఢచిత్త చాతుర్య ధృతినెరింగి' తనను తాను ప్రేమించడం, గౌరవించడం నేర్చినవాడే- ప్రేమను ఇవ్వడానికైనా తీసుకోవడానికైనా యోగ్యుడవుతాడు. కనుక మనిషి తానే తనలో ప్రేమను కనుగొనాలి. తన బుద్ధికి తానే పదును పెట్టుకోవాలి. బుద్ధికి మనసును జతపరచి ప్రేమను సాధించాలి. ఒంటరితనాన్ని జయించాలి.


బ్యాంకులకు ఛత్రం దివాలా చట్టం




డాక్టర్ ఎస్.అనంత్

నరేంద్ర మోదీ ప్రభుత్వం సాధించిన ఒక అతి పెద్ద విజయం గురించి చాలామందికి అవగాహన కొరవడి దానికి రావాల్సినంత ప్రాముఖ్యం రాలేదు. 2016లో తీసుకొచ్చిన దివాలా చట్టం ఇంతవరకు మోదీ సర్కారు కిరీటంలో కలికితురాయిగా నిలుస్తోంది. వస్తుసేవల పన్ను, పెద్ద నోట్ల రద్దు మాదిరిగా ఈ చట్టం దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం ప్రసరించలేదు. దీనికింద ఏర్పాటు చేసిన భారత దివాలా వ్యవహారాల బోర్డు (ఐబీబీఐ) 2016 నవంబరుకల్లా క్రియాశీలమైంది. ఆర్థికంగా చిక్కుల్లో ఉన్న సంస్థల ఆస్తుల వేలంలో పాల్గొనడానికి పెట్టుబడిదారులు రూ.20,000 కోట్ల మేర నిధులను ప్రత్యేకంగా సిద్ధం చేసుకున్నారంటే అదంతా దివాలా చట్టం ఘనతే. ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాదిలోనే ఇంత మొత్తాలను మోహరించారంటే వేలాలు మొదలయ్యాక మరిన్ని నిధులు రానున్నాయని ఆశించవచ్చు. దివాలా తీసిన కంపెనీల ఆస్తులు బ్యాంకుల అధీనంలో ఉంటాయి. సదరు ఆస్తుల వేలంలో పాల్గొనడానికి ముందుకొచ్చే సంస్థలు అందుకోసం తాము డిపాజిట్ చేసిన మొత్తాలకు ఎనిమిది రెట్లు ఎక్కువ నిధులను బ్యాంకుల నుంచి, ఇతర ఆర్థిక సంస్థల నుంచి రుణంగా పొందవచ్చు. దివాలా తీసిన సంస్థల ఆస్తులను వేలం వేసి, సమర్థవంతమైన కంపెనీలకు అప్పగించడం బ్యాంకుల నిరర్థక ఆస్తుల సమస్య పరిష్కారానికి తొలి అడుగు. భారత ఆర్థిక వ్యవస్థకు ప్రైవేటు రంగం చోదక శక్తిగా పని చేయాలంటే అందుకు అనుకూల వాతావరణం కల్పించాలి. రంగంలో పోటీపడుతున్న సంస్థలన్నింటినీ సమానులుగా చట్టం పరిగణించాలి. వ్యాపారం ప్రారంభించదలచిన సమర్థ కంపెనీలకు సులువుగా రుణాలు లభించాలి. అవి సులభంగా ఒప్పందాలు కుదుర్చుకోగలగాలి. వివాదాలను తేలిగ్గా పరిష్కరించుకునే వీలుండాలి. ఒకవేళ ఏ కంపెనీ అయినా వ్యాపారంలో విఫలమైతే, సంస్థ తీసుకున్న రుణాలను సాధ్యమైనంత ఎక్కువగా త్వరగా తీర్చి కంపెనీని మూసివేసే వెసులుబాటు కల్పించాలి. ఇలాంటి వాతావరణం ఉన్నప్పుడు ఆర్థిక కార్యకలాపాలు వేగంగా సాగుతాయి.

నిరర్థక ఆస్తులకు పరిష్కార మార్గం



సుదీర్ఘ ప్రక్రియ

ఇప్పుడున్న చట్టాల ప్రకారం భారతదేశంలో వ్యాపార సంస్థను ప్రారంభించడం సులువే కానీ, మూసివేయడం మహాకష్టం. అందుకే చాలామంది అసలు వ్యాపారం చేయాలంటే వెనకాడతారు. ఒకవేళ ప్రారంభించినా అడ్డతోవల్లో పైకి రావాలనుకుంటారు. దివాలా చట్టం రాకముందు భారతదేశంలో నష్టాల్లో పడిన కంపెనీని మూసేయాలంటే కనీసం నాలుగేళ్లుపడుతుందన్నది ప్రపంచ బ్యాంకు అంచనా. మూసివేతకు ఒప్పుకోని వాటాదారులు ఎక్కువ సంఖ్యలో ఉంటే వ్యవహారం ఎంతకూ తెమలదు. అదే అమెరికా, చైనా, బ్రిటన్‌లలో రెండేళ్లలోనే కంపెనీని మూసివేయవచ్చు. మూతపడిన కంపెనీ రుణదాతలకు చైనాలో 36 శాతం, అమెరికాలో 80 శాతం బకాయిలు వాపసు వస్తున్నాయి. భారత్‌లో 25 శాతం బకాయిలు మాత్రమే తీరుతున్నాయి. ఫలితంగా వ్యాపార సంస్థలకు రుణమివ్వడానికి పెట్టుబడిదారులు వెనకాడుతున్నారు. మరి పెట్టుబడులు లేకుండా ఆర్థిక వ్యవస్థ ఎలా ముందుకు కదులుతుంది? ఇంతవరకు దేశంలో అమలులో ఉన్న అనేక చట్టాల్లోని లొసుగులను దివాలా చట్టం భర్తీచేసి, ఆర్థిక రథం జోరు పెంచుతుంది. ఒక వ్యాపార సంస్థ బకాయిలు తీర్చలేక దివాలాకు సిద్ధపడినప్పుడు, మొత్తం ప్రక్రియ 180 రోజుల్లో పూర్తికావాలని కొత్త చట్టం నిర్దేశిస్తోంది. 75 శాతం రుణదాతలు ఒప్పుకొంటే మరి 90 రోజుల వ్యవధి ఇవ్వచ్చునంటోంది. అంతకుమించి గడువును పొడిగించే ప్రసక్తి లేదు. తాజా దివాలా చట్టం చలవతో రుణదాతలు తమ బకాయిలను సులువుగా వసూలు చేసుకోగలుగుతారు. నష్టాల బారిన పడిన కంపెనీలను త్వరగా మూసివేయడానికి లేదా కొత్త యాజమాన్యం కింద పునర్ వ్యవస్థీకరించడానికి దేశంలో వేర్వేరుచోట్ల జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)ని ఏర్పరచాలని దివాలా చట్టం నిర్దేశించింది. ఒక కంపెనీకి కనీసం 12 నెలల నుంచి రుణాలిచ్చి వాటిని వసూలు చేసుకోలేకపోయినవారు దానిమీద దివాలా పిటిషన్ వేయవచ్చు. ఏదైనా కంపెనీ తనకు రుణాలిచ్చినవారిలో కొంతమందికి బకాయిలు కడుతూ, మరికొందరికి ఎగవేసి ఉండవచ్చు. అయినా బకాయిలు అందుకుంటున్నవారు సైతం సదరు కంపెనీ మూసివేతకు దరఖాస్తు చేయవచ్చునని చట్టం సూచిస్తోంది. అంటే ఒకరికి అప్పు ఎగ్గొడితే మిగతావాళ్లు వచ్చి మీదపడిపోతారన్న మాట. ఈ లెక్కన ముున్ముందు ఏ ఒక్కరికి అప్పులు ఎగవేసినా మొదటికే మోసం వస్తుంది. కోర్టు ఒకసారి దివాలా ప్రక్రియ ప్రారంభిస్తే 180 రోజులపాటు విలంబ వ్యవధి ఇతర న్యాయపరమైన కార్యకలాపాలకు విలంబ కాలం (మారటోరియం) వర్తిస్తుంది. ఎన్‌సీఎల్‌టీ నియమించే ప్రత్యేక నిపుణుడు దివాలా తీసిన కంపెనీ రుణదాతల బకాయిలు తీర్చి, కంపెనీని మూసివేసే ప్రక్రియకు శ్రీకారం చుడతారు. రుణదాతల్లో ఎవరికైనా నిపుణుడు సూచించిన పరిష్కార ప్రణాళిక నచ్చకపోతే ఎన్‌సీఎల్‌టీకి దరఖాస్తు చేయవచ్చు. అప్పుడు అది దివాలా ప్రక్రియ పరిసమాప్తి (లిక్విడేషన్) ఉత్తర్వులిస్తుంది. ప్రత్యేక నిపుణుడి ప్రతిపాదనలను రుణదాతలు తిరస్కరించిన పక్షంలో వారితో ఒక కమిటీ ఏర్పాటుచేసి 90 రోజుల్లో ప్రత్యామ్నాయ రుణ పునర్వ్యవస్థీకరణ పథకాన్ని సూచించాల్సిందిగా ఎన్‌సీఎల్‌టీ ఆదేశిస్తుంది. ఈ వ్యవధిలో రుణదాతలు, రుణగ్రహీత కలిసి ఒక పరిష్కారాన్ని కనుగొనకుంటే దివాలా చట్టం తన పని తాను చేసుకుపోతుంది. ఈ రకంగా దివాలా ప్రక్రియలో వివిధ అంచెలను పూర్తి చేయడానికి నిర్దిష్ట కాలావధులను నిర్ణయించినందువల్ల వ్యవహారం చాలా వేగంగా ముగిసిపోతుంది. గతంలో మాదిరి రుణదాతలు కాని, రుణగ్రహీత కాని, దివాలా ప్రక్రియను ఏళ్లూపూళ్లూ సాగదీసే అవకాశం ఉండదు. మొత్తం ప్రక్రియను పర్యవేక్షించడానికి స్వతంత్ర నిపుణుడిని నియమించడం వల్ల ఇది సాధ్యపడనుంది. లోగడ ఎగవేతదారులు తమ కంపెనీ ఆస్తులను వెల్లడించినా, ఆదాయాన్ని బయటపెట్టకుండా గోల్‌మాల్ చేసేవారు. ఇకపై వారి ఆటలు సాగవు. దివాలా చట్టం వల్ల రుణాల వసూలు వేగవంతం కావడంతో క్రమేణా బాండ్ (రుణ పత్ర) విపణి ఒకటి రూపుదిద్దుకొని బ్యాంకేతర ఆర్థిక సంస్థల ప్రమేయం పెరగనుంది. ప్రస్తుతం ఇలాంటి బాండ్ విపణి లేకపోవడంవల్లనే ప్రమోటర్లు నిధులకోసం కేవలం బ్యాంకులపై ఆధారపడవలసి వస్తోంది. బ్యాంకులు ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నందున వివిధ రకాల ఒత్తిళ్ల వల్ల ఆర్థికేతర ప్రాతిపదికపై రుణాలు ఇవ్వాల్సివస్తోంది. రాజకీయ ఒత్తిళ్ల వల్ల బ్యాంకులు లాభదాయకం కావని తెలిసి కూడా అనేక ప్రభుత్వ, ప్రైవేటు ప్రాజెక్టులకు నిధులిచ్చిన సందర్భాలు గడచిన 20 ఏళ్లలో కోకొల్లలు. ఇచ్చిన అప్పులు రాబట్టుకోవడానికి బ్యాంకులు గట్టిగా ప్రయత్నించలేకపోయాయంటే కారణం- రాజకీయ ప్రమేయమే! నేడు బ్యాంకులు లక్షల కోట్ల రూపాయల నిరర్థక ఆస్తుల(ఎన్‌పీఏ) సమస్యతో సతమతం కావడం వెనక ఇంతకథ ఉంది. వాటిని బయటకు లాగడానికి ప్రభుత్వం మళ్ళీ ప్రజాధనాన్ని ధారపోయడం షరా మామూలైపోయింది.

నాణానికి రెండోవైపు...


దివాలా చట్టంతో ఈ అస్తవ్యస్తత సమసిపోతుందని ఆశించలేం. సమాజం, ఆర్థిక వ్యవస్థల్లో ఎప్పటికప్పుడు వచ్చే మార్పులకు ఈ చట్టం స్పందించే తీరు ఎప్పుడూ ఒకేలా ఉంటే కుదరదు. కాలానుగుణ మార్పులకు అది దీటుగా స్పందించగలగాలి. ఉద్దేశపూర్వక ఎగవేతదారులు దివాలా ప్రక్రియలో కాని, కంపెనీల వేలంపాటలో కాని పాల్గొనడానికి వీల్లేదంటూ ఇటీవల తెచ్చిన ఓ శాసనం వివాదగ్రస్తమైంది. శాసన ఉద్దేశం మంచిదే కావచ్చు కాని, దానివల్ల విపణిలో చిక్కు పరిస్థితులు ఏర్పడతాయి. ఉదాహరణకు దివాలా తీసిన కంపెనీని వేలంలో కొనడానికి ఎవరైనా మాజీ ప్రమోటర్ ముందుకొస్తే ఆయన ఉద్దేశపూర్వకంగా బకాయిలు ఎగవేశారని బ్యాంకు ఎలా రుజువు చేయగలుగుతుంది? బ్యాంకులు అన్ని వేళలా తార్కికంగా నిర్ణయాలు తీసుకోలేవని పదేపదే నిరూపితమైంది. లేదంటే బ్యాంకుల పరిస్థితి ఇంత అధ్వానంగా ఉండేదా? దానాదీనా తాజా శాసనం వల్ల బయటి వ్యక్తులు, సంస్థలు చాలా తక్కువ ధరకే దివాలా కంపెనీని కొనుగోలు చేసే సౌలభ్యమేర్పడుతోంది. దీంతో బ్యాంకులు తమ బకాయిలను పూర్తిగా రాబట్టుకోలేకపోతాయి. దివాలా తీసిన కంపెనీ స్థితిగతులు తెలిసిన మాజీ ప్రమోటర్లు వేలంలో పాల్గొనలేకపోతే పోటీ కొరవడి తక్కువ ధరకే కంపెనీని అమ్ముకోవలసి రావచ్చు. మోసకారి ప్రమోటర్లు వేలంలో పాల్గొనకుండా నిరోధించడానికి ఈ శాసనం అవసరమని ప్రభుత్వ వాదన. అలాంటివారి విషయంలో జాగరూకత పాటిస్తూనే నిజాయతీపరులైన ప్రమోటర్లు వేలంలో పాల్గొనే వీలు కల్పించాలి. దివాలా తీసిన కంపెనీ బలాల గురించి వారికి పూర్తిగా తెలుసు కాబట్టి బ్యాంకులు నిధులిస్తే దాన్ని మళ్ళీ గాడిన పెట్టగలుగుతారు. కొత్త ప్రమోటర్లకు ఇలాంటి నైపుణ్యం, అనుభవం ఉండకపోవచ్చు. ఇలాంటి అనుభవశూన్యుల చేతిలోపడే చిన్నచిన్న కంపెనీలకు మళ్ళీ నిధులిస్తే బ్యాంకులు తిరిగి నష్టాల పాలయ్యే ప్రమాదం ఉంటుంది. ప్రధానంగా చిన్న, మధ్యతరహా కంపెనీలే చేసిన అప్పులు తీర్చలేక కష్టాల బారిన పడతాయి. వీటిని దివాలా చట్టం కింద కోర్టుకు ఈడ్వటం తేలికే కానీ, అది సమస్యకు పరిష్కారం కాబోదు. వేలానికి వచ్చే చిన్న, మధ్యతరహా కంపెనీలకు కొనుగోలుదారులూ తేలిగ్గా దొరకరు. అలాంటప్పుడు మాజీ ప్రమోటర్ల సాధకబాధకాలను గమనించి మెలగడం వివేకమనిపించుకొంటుంది. మార్కెట్ పరిస్థితులు బాగాలేకనో, టెక్నాలజీ మారిపోవడం వల్లనో గిరాకీ పడిపోయి దివాలా తీసిన చిన్న కంపెనీలకు బ్యాంకులు చేయూతనిస్తే అవి మళ్ళీ పుంజుకోగలుగుతాయి. ఏది ఏమైనా చట్టాలు, నిబంధనలు దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలి. గతంలో బ్యాంకులు అనర్హ ప్రమోటర్లకు, కంపెనీలకు ఒక పద్ధతి లేకుండా ఎడాపెడా రుణాలివ్వడం వల్లనే నిరర్థక ఆస్తుల సమస్య దాపురించింది. కొత్త దివాలా చట్టాన్ని అడ్డుపెట్టుకుని వాటిని అడ్డగోలు ధరకు చౌకగా అమ్మడం అటు బ్యాంకులకు కాని, దేశ ఆర్థిక వ్యవస్థకు కాని మంచిది కాదు. కాబట్టి దివాలా చట్టం ముసుగులో కొత్త కుంభకోణాలు తలెత్తకుండా చూడటం ప్రభుత్వ విధి!

సంవేదనా సరస్సులో కథా సుమం

ఉత్తమ రచయితలందరూ మంచిమనుషులు కాకపోవచ్చు. వ్యక్తిగా సౌజన్యం, రచనలో ఉన్నతశ్రేణి కలగలసిన అరుదైన మూర్తిమత్వాల్లో మునిపల్లె రాజు పేరు అందరికన్నా ముందు స్ఫురిస్తుంది. స్వాతంత్ర్యం రావడానికి 22 ఏళ్ల ముందు (మార్చి 16, 1925) జన్మించిన మునిపల్లె రాజు స్వాతంత్ర్యం తరవాత ఆరు దశాబ్దాలకు పైగా (మరణం- ఫిబ్రవరి 24, 2018) జీవించారు. గుంటూరు జిల్లా తెనాలి సమీపంలోని గరికపాడులో జన్మించిన రాజు ఉద్యోగరీత్యా దేశంలోని అనేక ప్రాంతాల్లో గడిపారు. అందువల్ల ఆయన అనేక రకాల మనుషుల్ని చూశారు. అనేక భాషల సాహిత్యం చదివారు. విదేశీ సినిమాలూ చాలా చూశారు. పిన్న వయసులో ఉండగానే తండ్రి మరణించడంతో ఉద్యోగాన్వేషణ తప్పలేదు. 'అన్నయ్య ప్రజల కోసం పనిచేస్తున్నాడు. నేను కుటుంబం కోసం ఎన్ని కష్టాలైనా పడతానమ్మా' అని విశాఖపట్నం వెళ్లి ఓ మిలిటరీ హోటల్లో ఉద్యోగం చేశారు. ఆయన జ్ఞానాన్ని గ్రహించి మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీసులో ఉద్యోగం ఇచ్చారు. 1983లో పదవీ విరమణ చేసే దాకా అనేక ప్రాంతాల్లో జీవితం గడపాల్సి వచ్చింది.

మునిపల్లె రాజు కథకుడిగా ప్రసిద్ధులైనా కవిత్వం, ఒక నవల, వ్యాసాలు కూడా రాశారు. ఆయన రాసిన పూజారి నవలను బి.ఎన్.రెడ్డి పూజాఫలంగా వెండితెరకెక్కించారు. ఆయన చిన్నతనంలో సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమాలు సాగుతుండేవి. చదువుకన్నా ఆయనకు వాటిపై దృష్టి ఎక్కువైంది. ఆయన కుటుంబం అభ్యుదయ భావాలుగలది. ఆ కుటుంబం వితంతు పునర్వివాహాలను, కళావంతుల సంస్కరణ కార్యకలాపాలను సమర్థించేది. అన్నయ్య కమ్యూనిస్టు కార్యకర్తగా పనిచేస్తూ జైలుకెళ్లాడు. తండ్రి మరణం రాజును బాగా కుంగదీసింది. ఆయనను ఒంటరితనం ఆవహించింది. నలుగురిలో ఉన్నా ఒంటరితనమే వేధించేది. అందుకే మునిపల్లె రాజు కథల్లో ఒంటరితనం జాడలు ఎక్కువ. మరోవైపు దివ్యజ్ఞాన సమాజం, బ్రహ్మసమాజం, గాంధీ బోధనలు, మార్క్సిజం, చార్వాకం, బౌద్ధం, పురాణ ప్రవచనాలు ఆయన ఆలోచనా పరిధిని ముప్పిరిగొన్నాయి. వాటి గురించి వినడం, ఆలోచించడం, అధ్యయనం చేయడం, ఏకాంతంలో విశ్లేషించడం ఆయన ప్రధాన వ్యాపకంగా ఉండేది.

రాజు తండ్రి సోదరుడి కుమారుడు మునిపల్లె రామారావు బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో చదువుకోవడానికి వెళ్లారు. అలా వెళ్లిన చాలామందిలాగానే కమ్యూనిస్టుగా తిరిగివచ్చారు. రామారావు కమ్యూనిజం కోసం సంసారాన్ని త్యజించారు. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో జపాన్ యుద్ధవిమానాలు మనదేశం చుట్టూ చక్కర్లు కొట్టేవి. విశాఖపట్నంలో బాంబులు కూడా వేశాయి. అప్పుడు మన దేశాన్ని పరిపాలిస్తున్న బ్రిటన్, మిత్రరాజ్యాల తరపున రెండో ప్రపంచయుద్ధంలో ముందుకు ఉరికింది. హిట్లర్ ఫాసిజాన్ని వ్యతిరేకిస్తున్న బ్రిటన్ సహా, వైరి పక్షంలోని జపాన్ సైతం సామ్రాజ్యవాద దేశాలే అని రామారావు చేసిన విశ్లేషణ మునిపల్లె రాజు ఆలోచనా పరిధిని విస్తృతం చేసింది. రాజకీయ అవగాహనకు పునాదులు వేసింది. ఒంటరితనాన్ని అధిగమించడానికి రాజు పుస్తకాల పురుగుగా మారారు. తిండికి నోచుకోలేని రోజుల్లో కూడా పుస్తకం కొనుక్కొచ్చేవారు. నిరంతర అధ్యయనం ఆయన వ్యాపకం అయింది. అదే ఆయనను కలం చేతబట్టేలా చేసింది. ఆయన జీవితంలో, జనసామాన్యం జీవితాల్లో ఉన్న కష్టాలే ఆయనను రచయిత చేశాయి. అందుకే 'విషాదం నుంచి సాహిత్యం వస్తుంది. నాన్న మరణం తరవాత ఒంటరితనం ఆహ్వానించింది. నాలో నేను ముడుచుకుపోయాను' అనేవారు. ఆయన తొలి రచనల్లో ఇవే ప్రధానాంశాలుగా కనిపిస్తాయి. మొదట కొంతకాలం రాసి ఆ తరవాత రాయడం ఆపేశారు. ఉద్యోగ విరమణానంతరం మళ్ళీ కలానికి పని చెప్పారు. రచనా వ్యాసంగంలో తీసుకున్న వ్యవధి ప్రభావం ఆయన రచనా రీతిలో కూడా మార్పు తీసుకొచ్చింది. ముందురాసిన రచనల్లో మార్క్సిజం ప్రభావం కనిపిస్తుంది. అయితే మార్క్సిజాన్ని నినాదప్రాయంగా దిగజార్చకుండా కళాత్మకతను అద్దడమే రాజు విశిష్టత!


మునిపల్లె రాజు (1925–2018)

క్విట్ ఇండియా ఉద్యమ సందర్భంగా తెనాలిలో ఏడుగురు అమరులయ్యారు. వారికి నివాళిగా ఏడు స్థూపాలు నిర్మించారు. ఆ శిలాఫలకంపై రాజు రాసిన కవితా పాదాలున్నాయి. అవి-

సరస్వతి స్వర్ణశాల
సత్కథకుల పర్ణశాల
ఘనకవీంద్రుల విశ్రాంతి భూమి
గత వైభవ రంగభూమి
ఇది నీళ్లు వీస్తున్న నేల
తేలుతున్న రంగుల దీపం
మట్టంతా మనిషి పరిమళం
గాలంతా పంటల వాసన
వందేమాతరం మా తెనాలిపురం

అధ్యయనం విస్తృతం అయిన తరవాత, జీవితానుభవం గడించిన తరవాత ఆయన భారతీయ తత్వసారాన్ని ప్రతిబింబించారు. మునిపల్లె రాజు మాజిక్ రియలిజాన్ని (మార్మిక వాస్తవికత) ప్రతిఫలింపజేయడంలో సిద్ధహస్తులు. మనకంటికి కనిపించే భౌతిక వాస్తవాల వెనక నిగూఢమైన రహస్యాలు ఉంటాయి అనే ప్రతిపాదన 'మాజిక్ రియలిజా'నికి ప్రాతిపదిక. భౌతిక వాస్తవికత వెనకుండే రహస్యాలను ఛేదించడానికి రాజు ఈ విధానాన్ని సమర్థంగా వినియోగించుకుని నిజమైన మానసిక స్థితిని ఆవిష్కరించారు. అంతర్గత ఆలోచనలకు సాహిత్యరూపం ఇచ్చారు. ఈ తరహా రచనలకు ఆయన పేరు చెప్పిన తరవాతే మరెవరి పేరైనా చెప్పాలి. ఆయన వివిధ ప్రాంతాల్లో గడిపారు కనక ఆయన కథా వస్తువు నిర్దిష్ట ప్రాంతానికి పరిమితమైంది కాదు. అందుకే 'వీరకుంకుమ చదివి రాజు రాయలసీమ వారనుకున్నాను. అరణ్యంలో మానవ యంత్రం చదివి గోదావరి ప్రాంతంవాడని, బిచ్చగాళ్లజెండా చదివి పుణె నివాసి అనుకున్నాను' అని మధురాంతకం రాజారాం వ్యాఖ్యానించారు. మునిపల్లె రాజు రచనలు పాఠకుడిని సంపూర్ణ భారత యాత్ర చేయిస్తాయి. మధురాంతకం దృష్టిలో మునిపల్లె ఓ ప్రవక్త.

'సాహిత్యమే నాకు అండగా నిలబడకపోయినట్టయితే నేను గజదొంగనయ్యే వాడిని, జేబుదొంగను, దేనికీ పనికిరానివాడిని, సంఘ విద్రోహిని అయ్యేవాడిని. సాహిత్యం నాకు చేసిన గొప్పమేలేమిటంటే మంచి మానవుడిగా బతకడానికి, మంచి ఆలోచనలు చేయడానికి మార్గం సులువు చేసింది' అనేవారు మునిపల్లె రాజు. ఎనభైల తరవాత ప్రపంచంలో అనేక మార్పులు వచ్చాయి. వివిధ వాదాలను నమ్మలేని స్థితి ఏర్పడింది. రెండో దఫా కలం పట్టి 90ల తరవాత రాజు కథల్లో తనమార్గం ఏమిటో ఎంచుకుని మానవతావాద రచనలు చేశారు. ఆయన కవిత్వంలో అస్తిత్వ వేదన నిండుగా ఉంటుంది.

భిన్న సాహితీ ప్రక్రియల్లో తనదైన ముద్రవేసిన విలక్షణ రచయిత మునిపల్లె రాజు. ఆయన కలంకారీతనానికి గుర్తింపుగా 2006 కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం సహా అనేక అవార్డులు కోరివరించాయి!

– ఆర్వీ రామారావ్

కలి-కల్కి

లోకంలో ధర్మం గాడి తప్పినప్పుడు, తిరిగి దాని ప్రతిష్ఠాపన కోసం భగవానుడు అవతారం ధరిస్తాడు. తాను సృజించినది (సృష్టి) ధర్మనియతితో క్రమపద్ధతిలో సాగేలా చేస్తాడు. ధర్మసంస్థాపనే ధ్యేయంగా గల ఆయన, అందుకు భిన్నమైన పరిస్థితులు ఏర్పడినప్పుడు మళ్లీ పరిక్రమ (విహారం) ప్రారంభిస్తాడు.

అనంతమైన కాలప్రవాహాన్ని రుషిప్రపంచం- కృత, త్రేత, ద్వాపర, కలియుగాలుగా విభజించింది. ఇది కలియుగంలోని ప్రథమపాదం. యుగానికి నాలుగు పాదాలుంటాయి. శ్రీకృష్ణ అవతార పరిసమాప్తి రోజు నుంచి కలియుగం ప్రారంభమైందని చెబుతారు. అందరూ అభిలషించేది సత్యయుగం. ఇందులో మనుషుల మధ్య మధుర బంధాలుంటాయి. శీలసంపదతో భాసించడం, యజ్ఞయాగాదులతో పాటు పలు ఆధ్యాత్మిక ధార్మిక కార్యాలు నిర్వహించడం- సత్యయుగ లక్షణాలు. ప్రకృతిని పరమాత్మగా పూజిస్తారు. ఈ గుణాలన్నింటినీ పురాణ వాంగ్మయం వర్ణించింది. ఇటువంటి గుణాలు పరిఢవిల్లే కాలమంతా స్వర్ణయుగం. ఈ సద్గుణాలు అన్ని కాలాలకూ వర్తించేవిగా ఉండాలి. వేదోపనిషత్తుల సంగ్రహసారమూ ఇదే! కాలం మార్పులకు గురవుతుంటుంది. మానవ చిత్తప్రవృత్తులు మారుతుంటాయి. నిలకడ లేని విధివిధానాలు, భ్రమలు, ఆరాటాలు చుట్టుముడుతుంటాయి. తాపత్రయాలతో మనిషి సతమతమవుతుంటాడు. దీనికి కారణం కలి ప్రభావం అంటారు.

మహావిష్ణువు దశావతారాల్లో చివరిది కల్కి. లోకంలో సద్గుణాలు లోపిస్తే, వక్రగతుల జీవన విధానాలు వ్యాపిస్తే, శారీరక మానసిక సామాజిక రుగ్మతలు ఏర్పడితే- అది కలి ప్రభావమేనని గ్రహించాలి. ధర్మ ప్రామాణికాలు మృగ్యమవుతాయి. అలజడులు, ఆరళ్లతో అసలు ఉనికే ప్రశ్నార్థకమవుతుంది. ఇదంతా 'కలి రాజ్యం' కాక మరేమిటి! దీనికి సంబంధించి, జనబాహుళ్యంలో ఒక నానుడి ఉంది. ఎక్కడైనా అన్యాయమో, అఘాయిత్యమో జరిగితే 'కలికాలం-చెడు బుద్ధులు' అంటుంటారు.

కలి ప్రవేశం ఎలా జరుగుతుంది? అశుచి, దుష్ట సంస్కృతి పట్ల మనిషి మనసు ఆకర్షితం కావడం, అతడిలో దుర్మార్గపూరిత ఆలోచనలు రేగడమే కలి ప్రవేశంగా భావిస్తారు. నిషధ దేశానికి రాజు నలుడు. అతడు సదాచార సంపన్నుడు. ఒకసారి అశౌచం కారణంగా, అతడిలో కలి ప్రవేశించింది. వెంటనే తన మార్గాన్ని విస్తృతం చేసుకుంది. అంటే- ఒక్క దుర్లక్షణం ఏర్పడితే, వరసగా ఒకదాని వెంట మరొకటి చేరతాయి. అలా నలమహారాజు జూద వ్యసనానికి లోనై, రాజ్యాన్ని పోగొట్టుకొని, ధర్మపత్ని దమయంతితో అరణ్యాల పాలయ్యాడు. ఆ జూద వ్యసనమే మహాభారతంలో కురుపాండవుల మధ్య ఘర్షణ రాజేసింది. కురుక్షేత్ర మహాసంగ్రామానికి దారితీసింది.



అంతర్యామి

పరీక్షిన్మహారాజు ధర్మబద్ధంగా పాలన సాగించి, కలిని తన రాజ్యంలో లేకుండా చేస్తాడు. కలియుగంలో కలి ప్రభావాన్ని అంతమొందించేందుకు శ్రీమహావిష్ణువు కల్కి అవతారం ధరిస్తాడు. ఆయన శంబల గ్రామవాసి విష్ణుయశుడికి తనయుడై జన్మిస్తాడంటుంది దశావతార గాథ! దేవదత్తం అనే గుర్రాన్ని అధిరోహించి, ఖడ్గాన్ని చేత ధరించి, కలి ప్రభావాన్ని రూపుమాపుతాడని చెబుతుంది. అశ్వం వేగానికి చిహ్నం. తెలుపు శాంతికి, స్వచ్ఛతకు, సత్వగుణానికి ప్రతీక. ఖడ్గం- చెడును ఖండించే ఆయుధం.

మానసిక కాలుష్యం మనుషుల మధ్య అగాధాన్ని సృష్టిస్తోంది. మనిషి తనకు తానే సమస్యగా మారుతున్నాడు. కలి ప్రభావం మానవాళిపై పడకుండా, వారిని జాగృతపరచడమే మహాపురుషులు చేసే కృషి. సత్పురుషులు, సత్వగుణ సంపన్నులే నారాయణ స్వరూపులు. తనలోని చెడును, అహాన్ని, అసూయాద్వేషాల్ని తొలగించుకొని అంతరంగ శుద్ధితో పరిశ్రమించే ప్రతి మనిషీ జ్ఞానసిద్ధుడు.

మీన రూపుడైన మహావిష్ణువు వేదాల్ని రక్షించడంతో దశావతారాలు మొదలయ్యాయి. ఇందులో మానవ జీవన పరిణతిని గ్రహించవచ్చు. మనిషి తాను సముపార్జించిన జ్ఞానంతో ఎదుగుతూ, చెడును నిర్జించే శక్తిగా వెలుగొందాలి. దశావతారాల్లోని అంతరార్థాన్ని గ్రహించడం ద్వారా అతడు తన జీవితాన్ని సుసంపన్నం చేసుకోవాలి!

– దానం శివప్రసాదరావు

చూచిరాతలకు కళ్లెం..!

- ఇంటర్ పరీక్షల్లో పకడ్బందీ ఏర్పాట్లు
- సిబ్బందీ పరీక్షాకేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు తీసుకెళ్లడం నిషేధం
- ప్రశ్నపత్రాలు తెరిచే చోట సీసీ కెమెరాలు
- రేపటి నుంచి హాల్‌టికెట్ల డౌన్‌లోడ్‌కు అవకాశం
- పరీక్షలకు 9,63,546 మంది హాజరు
- తెలంగాణ ఇంటర్‌బోర్డు కార్యదర్శి అశోక్

ఈనాడు, హైదరాబాద్: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో చూచిరాతలకు, అక్రమాలకు అవకాశం లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలంగాణ ఇంటర్‌బోర్డు కార్యదర్శి అశోక్ తెలిపారు. జిల్లా స్థాయుల్లో కూడా కలెక్టర్ల ఆధ్వర్యంలో పరీక్షల నిర్వహణపై బృందాలను నియమించినట్లు చెప్పారు. ఈనెల 28వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఏర్పాట్లపై పరీక్షల నియంత్రణ అధికారి సుశీల్‌కుమార్, సంయుక్త కార్యదర్శులు ప్రభాకర్, నారాయణరెడ్డి, భీమ్‌సింగ్, ఖాలిక్ తదితరులతో కలిసి ఆయన శనివారం విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పరీక్ష విధుల్లో పాల్గొనే వారు కూడా పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లను తీసుకెళ్లడం నిషేధించామన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారుల సమక్షంలో ప్రశ్నపత్రాలను తెరుస్తారని, ఆ ప్రక్రియ అంతా సీసీ కెమెరాల నిఘాలో జరుగుతుందని చెప్పారు. ప్రశ్నపత్రాల గోప్యతను కాపాడేందుకు జీపీఆర్ఎస్ విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాల్లో కలెక్టర్ ఛైర్మన్ ఉన్నత స్థాయి కమిటీ పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తుందన్నారు. ఇక సిట్టింగ్, ఫ్లైయింగ్ స్క్వాడ్లు చూచిరాతలకు ఆస్కారం లేకుండా తనిఖీలు నిర్వహిస్తాయని తెలిపారు. కొన్ని చోట్ల కళాశాలలు అందుబాటులో లేనందున 40 ప్రభుత్వ కళాశాలల్లో సెల్ఫ్ సెంటర్లు (ఆ కళాశాల విద్యార్థులు అక్కడే పరీక్షలు రాసేలా) కేటాయించామని, అలాంటి చోట్ల సిట్టింగ్ స్క్వాడ్లు ఉంటాయని చెప్పారు. ఈనెల 26 నుంచి హాల్‌టికెట్లను tsbie.cgg.gov.in, admi.tsbie.cgg.gov.in ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కళాశాలలు హాల్‌టికెట్లు ఇచ్చేందుకు నిరాకరిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పరీక్షలు ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతాయని, విద్యార్థులు 8.45 గంటలకే పరీక్షాకేంద్రంలోనికి ప్రవేశిస్తే మంచిదని అశోక్ సూచించారు. విద్యార్థులకు ఓఎంఆర్ బార్‌కోడ్ పత్రం ఇస్తారని, దానిపై విద్యార్థి పేరు, సబ్జెక్టు, పరీక్షా కేంద్రం తదితర వివరాలు ముద్రించి ఉంటాయని, వాటిని సరిచూసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. పొరపాటున వేరే విద్యార్థి ఓఎంఆర్ పత్రం వస్తే పర్యవేక్షణ అధికారికి తెలిపి మార్చుకోవాలన్నారు. 9 తర్వాత విద్యార్థులను అనుమతించరని చెప్పారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఉన్నా ఇంటర్‌బోర్డు కార్యాలయంలోని 040-246010110, 24732369కు ఫోన్ చేయవచ్చు. ఆయా జిల్లాల్లోని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి కార్యాలయంలోనూ సహాయ కేంద్రాలకు ఫోన్ చేసి పరిష్కరించుకోవచ్చు.



మాట్లాడుతున్న అశోక్. పక్కన ప్రభాకర్, సుశీల్‌కుమార్, భీమ్‌సింగ్, ఖాలిక్

రేపు 3 ప్రవేశ పరీక్షల దరఖాస్తుల కాలపట్టిక విడుదల

ఈనాడు, హైదరాబాద్: ఎంసెట్, ఈసెట్, పీజీఈ సెట్‌లకు సంబంధించి దరఖాస్తుల ప్రక్రియ కాలపట్టికను ఈనెల 26న విడుదల చేయనున్నారు. ఇప్పటి వరకు ఐసెట్, పీఈసెట్‌లకు మాత్రమే దరఖాస్తుల షెడ్యూల్‌ను వెల్లడించారు. ఎంసెట్‌ను మే 2 నుంచి 7వరకు నిర్వహిస్తారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు కాలేదు. ఎంసెట్‌తోపాటు పీజీఈ సెట్, ఈసెట్ కమిటీల సమావేశం సోమవారం జేఎన్‌టీయూ ప్రాంగణంలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కాలపట్టికను ఖరారు చేస్తారు. ఈసారి ఆన్‌లైన్‌లో పరీక్షలు ఉన్నందున దరఖాస్తు రుసుం పెరగనుంది.

ఇంటిగ్రేటెడ్ బీఈడీ కోర్సులపై మీరేమంటారు?

ఈనాడు, హైదరాబాద్: ఇంటిగ్రేటెడ్ బీఈడీ కోర్సులు ప్రవేశపెట్టడంపై అభిప్రాయం చెప్పాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆయా విశ్వవిద్యాలయాలకు లేఖలు రాయనుంది. ఉపాధ్యాయ విద్యలో నాణ్యత మెరుగు పరిచేందుకు నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఈడీ కోర్సులను ప్రవేశపెట్టాలని జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి(ఎన్‌సీటీఈ) నిర్ణయించింది. దీనిపై 2014లోనే నిబంధనలను రూపొందించింది. ఇటీవల కేంద్ర బడ్జెట్ సందర్భంగా ఆర్థికశాఖ మంత్రి ఈ కోర్సులను తీసుకొస్తామని ప్రకటించారు. ఈక్రమంలోనే ఆయా విశ్వవిద్యాలయాల అభిప్రాయాలు తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తెలియజేయనుంది.

టీఆర్‌టీ ప్రశాంతంగా ప్రారంభం

- ఎప్పటికప్పుడు కమాండ్ కంట్రోల్‌తో సమీక్ష
- త్వరలోనే ప్రాథమిక కీ విడుదల : చక్రపాణి

ఈనాడు, హైదరాబాద్: ఉపాధ్యాయ నియామక పరీక్షలు (టీఆర్‌టీ) శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. కంప్యూటర్ ఆధారితంగా (సీబీఆర్‌టీ) నిర్వహించిన పరీక్షలకు ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు ఎదురుకాలేదని టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ ఘంటా చక్రపాణి తెలిపారు. ఉదయం నిర్వహించిన భాషాపండితులు తెలుగు పరీక్షకు 17,333 మంది (92.8%), మధ్యాహ్నం జరిగిన స్కూల్ అసిస్టెంట్ తెలుగు పరీక్షకు 15,473 మంది (85.43%) అభ్యర్థులు హాజరయ్యారు. దాదాపు 60 కేంద్రాల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్షల స్థితిగతులను ఉదయం నుంచి కమాండ్ కంట్రోల్ ద్వారా ఎప్పటికప్పుడు గమనించామని తెలిపారు. పరీక్షకు ఎంతమంది హాజరయ్యారు? సూచనలు ఎందరు చదువుతున్నారు? సమాధానమిచ్చేందుకు తీసుకున్న సమయం.. ఇలా ప్రతివిషయం కంప్యూటర్లో నిక్షిప్తమై పటిష్ఠమైన భద్రతా ప్రమాణాలతో ఎన్‌క్రిప్ట్ అయి క్లౌడ్‌లోకి వెళతాయని చెప్పారు. పరీక్షలు ముగిసిన వెంటనే ప్రాథమిక కీ విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరిస్తామన్నారు. సామాజిక మాధ్యమంలో కమిషన్‌పై ఎవరెవరు ఏయే దుష్ప్రచారం చేశారన్న విషయాన్ని పరిశీలించి చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించారు. అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున ఆదివారం జరిగే ఎస్జీటీ పరీక్షలు కాగిత రూపంలో ఉంటాయని వివరించారు. కొన్నిచోట్ల పది నిమిషాలు ఆలస్యమైనా మానవతా దృక్పథంతో పరీక్ష రాసేందుకు అనుమతించారు. స్వల్ప సంఖ్యలో అభ్యర్థులు కొత్త హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోకుండా పాత హాల్‌టికెట్లతో పూర్వ పరీక్ష కేంద్రాలకు వచ్చారు. ఈ పరిస్థితిని పరీక్ష నిర్వహణ సిబ్బంది టీఎస్‌పీఎస్సీ దృష్టికి తీసుకువచ్చారు. వాళ్ల పరీక్ష రాసేందుకు అదనపు ఏర్పాట్లు కల్పించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో 10 శాతం అదనపు కంప్యూటర్లు ఏర్పాటు చేయడంతో ఇలాంటి పరిస్థితులను అధిగమించినట్లు కమిషన్ తెలిపింది.

నేడు 4,695 ఎస్జీటీ పోస్టులకు..

ఆదివారం కాగితరూప పద్ధతిలో (ఓఎంఆర్) సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్జీటీ) తెలుగు, ఇంగ్లిష్ మాధ్యమం పోస్టులకు పరీక్షలు జరగనున్నాయి. ఈ కేటగిరీలో మొత్తం 4,695 పోస్టులకు దాదాపు 86,798 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. ఉదయం, మధ్యాహ్నం వేళల్లో జరగనున్న ఈ పరీక్షలకు హాజరయ్యేవారికి ఒకేచోట పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. హెచ్‌ఎండీఏ పరిధిలో ఎస్జీటీ పరీక్ష కేంద్రాలున్నాయి. పరీక్షల నిర్వహణకు జోనల్ సమన్వయకర్తలతో పాటు నాలుగు ప్రత్యేక బృందాలను నియమించామని టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి వాణిప్రసాద్ తెలిపారు. ఈనెల 27 వరకు జరగనున్న పరీక్షల హాల్‌టికెట్లు అందుబాటులో పెట్టారు.

ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యప్రణాళిక సగానికి తగ్గింపు

- కేంద్ర మంత్రి జావడేకర్ వెల్లడి

దిల్లీ: విద్యార్థులపై భారాన్ని తగ్గిస్తూ 2019 విద్యా సంవత్సరం నుంచి ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యప్రణాళిక (సిలబస్)ను సగానికి తగ్గిస్తున్నట్లు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ప్రకాశ్ జావడేకర్ వెల్లడించారు. పాఠశాల పాఠ్యప్రణాళిక బీఏ, బీకాం కోర్సుల కంటే ఎక్కువగా ఉండటంతో దీన్ని తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యసభ టీవీ ముఖాముఖిలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే ఇతర కార్యకలాపాలకు కూడా వారికి సమయం ఇవ్వాలని పేర్కొన్నారు. మేధోపరమైన నైపుణ్యాలు పెంచుకునే సమయంలో వారికి స్వేచ్ఛనివ్వాలని.. ఈమేరకు పాఠ్యప్రణాళికను తగ్గించాల్సిందిగా ఎన్‌సీఈఆర్‌టీకి సూచించినట్లు వివరించారు. పాఠశాల విద్య సంస్కరణలకు సంబంధించి.. పరీక్షలు, పై తరగతులకు పంపించకపోవడం(డిటెన్షన్) వంటి విధానాలను ప్రవేశపెట్టే అంశం పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. పరీక్ష లేకుండా పోటీ, లక్ష్యాలు ఉండవని.. మంచి ఫలితాలు రావాలంటే పోటీ తప్పనిసరని పేర్కొన్నారు. పలువురు ఉపాధ్యాయుల్లో సరైన నాణ్యత లేకపోవడం వల్ల కూడా మంచి ఫలితాలు రావడం లేదని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల బలాలు, బలహీనతలను అంచనా వేసి.. తదనుగుణంగా వారిని నడిపించడమే ఉపాధ్యాయుల మౌలిక బాధ్యతగా పేర్కొన్నారు. విద్యాహక్కు చట్టం కింద 2015 నాటికి 20 లక్షల మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాల్సి ఉండగా.. 5 లక్షల మంది మాత్రమే పొందినట్లు తెలిపారు. 14 లక్షల మందికి నైపుణ్యాల పెంపు శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. నూతన విద్యావిధానానికి సంబంధించి నివేదిక వచ్చే నెలాఖరు నాటికి అందుతుందని.. వివిధ అనుమతుల అనంతరం అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

28న ధ్రువపత్రాల పరిశీలన

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలోని పాఠశాలలకు టీఎస్‌పీఎస్సీ ద్వారా ఎంపికైన పీజీటీ గణితం, సాంఘికశాస్త్రం అభ్యర్థులు తమ అసలు ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు ఈ నెల 28న సంస్థ ప్రధాన కార్యాలయానికి రావాలని కార్యదర్శి సత్యనారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నాంపల్లి ఎంజే రోడ్డు గగన్‌విహార్ 4వ అంతస్తులోని కార్యాలయంలో పరిశీలన జరుగుతుందని పేర్కొన్నారు.

దరఖాస్తు గడువు పొడిగింపు

ల్యాబ్‌టెక్నీషియన్ గ్రేడ్-2 పోస్టులకు దరఖాస్తు గడువు పొడిగించినట్లు టీఎస్‌పీఎస్సీ తెలిపింది. అభ్యర్థులు మార్చి 10 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది.

మార్చి 2 నుంచి ధ్రువపత్రాల పరిశీలన

వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రేడ్-2 పోస్టులకు సంబంధించి మార్చి 2 నుంచి ధ్రువీకరణ పత్రాల పరిశీలన నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి వాణిప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు 1:3 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేశామన్నారు. ఫలితాలు, మరిన్ని వివరాలకు టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఆమె సూచించారు.

ఉద్యోగ క్రమబద్ధీకరణ కోసం వినతి

ప్రత్యక్ష నియామక పద్ధతిలో ఉద్యోగాలు పొందిన తమను క్రమబద్ధీకరించాలని కోరుతూ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా 29 జిల్లాల కలెక్టరేట్లలో గ్రామ రెవెన్యూ సహాయకులు(వీఆర్ఏ) వినతిపత్రాలు సమర్పించారు. తమ సమస్యల పరిష్కారానికి గతేడాది సీఎం హామీ ఇచ్చినా అధికారులు అమలు చేయడం లేదంటూ చేపడుతున్న ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్లకు వినతిపత్రాల అందజేశామని వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వింజమూరి ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.

మార్చి 31న సనాతన ధార్మిక విజ్ఞాన పరీక్షలు

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: సనాతన ధార్మిక విజ్ఞాన పరీక్షలు మార్చి 31న నిర్వహించనున్నట్లు తితిదే హిందూ ధర్మప్రచార పరిషత్ కార్యదర్శి ఎ.రామకృష్ణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. ఇప్పటివరకు 34విడతలుగా ఈ పరీక్షలు నిర్వహించామన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు చెన్నై నగరంలో మొత్తం 660 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

ఈనాడు పెళ్లిపందిరి

అనువైన సంబంధాల ఎంపికలో మీ ఆత్మీయ బంధువు

TG

వధువు కావలెను

Kapu 27 5'11" BE MS 140k 20Cr ★ 27 6' MBBS MD (Ped) ★ 28 6' B.E. (IIT) MBA (IIM) 37L P.A. ★ 30 6' B.E (Bits) MNC 28L PA ★ 5'6" MS 120k 10cr ★ 9989019945 (A)

CNB/ గౌడ/ 43 Yrs/ 5'11"/ Fair/ 2nd/ USA గ్రీన్‌కార్డ్ SWE గల అబ్బాయికి USA వీసా ఉన్నవారు మాత్రమే బయోడేటా పంపగలరు. ✆ 9440085923, ramaprasad_59@yahoo.co.in (A)

కమ్మ: 39, BA, 5'.3", కన్వర్టెడ్ క్రిస్టియన్, డైవర్స్, 10 కోట్ల ఆస్తి, ప్రైవేట్ సర్వీస్ చేస్తున్న వరుడుకి తగిన వధువు కావలెను. ✆ 94917 31801. (B)

SC (హిందూ) 28/5'8"/MBBS/MS/ జనరల్ సర్జన్ చేస్తున్న వరునికి తగిన వధువు కావలెను. Ph: 9494038601 (A)

కాపు: 27/5'10"/ MBBS/ MS/ జనరల్ సర్జన్ చేసిన మంచి ప్రాపర్టీ గల వరునికి తగిన వధువు కావలెను. Ph: 8125210344 (A)

క్షత్రియ: 29/ 5'10"/ B.Tech/ IAS సబ్‌కలెక్టర్‌గా చేస్తున్న సెటిల్డ్ వరునికి తగిన డాక్టర్స్ వధువు కావలెను. (కులపట్టింపు లేదు) 9581635726 (A)

బ్రాహ్మిణ్ VV హరితస 34 Y. 5'5" MA., B.Ed అసిస్టెంట్ ప్రొఫెసర్. PM 30,000 గల వరునకు తగిన వధువు కావలెను. శాఖ పట్టింపు లేదు. (బ్లైండ్) సెల్. 94949 62929. చదవటం, వ్రాయటం వస్తే చాలు. (M).

కాపు 2వపెళ్ళి విడోవర్, 54 సం॥లు H: 5'7". C.Govt (ONGC) PM 1 లక్ష. పిల్లలు ఇద్దరు (పిల్లలు లేని హిందు కులం వధువు కావలెను). డైరెక్ట్ ★ నో బ్రోకర్స్. కొట్టు త్రినాథరావు, విద్యానగర్, ఏలూరు, ప॥గో॥జిల్లా, వాట్సాప్: ✆ 94910 68035 (M).

6000 నియోగి బ్రాహ్మణ M.Tech/ MBA బ్యాంకు ఆఫీసర్/ 50,000 PM/ 31 సం॥ 5'8"/ డైవర్సీ వరునకు మొదటి పెళ్ళి వధువు కావలెను. శాఖ పట్టింపులేదు. Ph: 9490189728/ 9398503718 (A)

Madiga/ B.Tech/ 5'.7"/ 27/ BSNL ★ M.Tech/ 5'.7"/ 28/ DRDO ★ B.Tech, IIT/ 5'.11"/ 27/ IOCL ★ B.Tech/ 5'.8"/ 26/ LIC ★ MS, Genl/ 5'.8"/ 28. కస్తూరి మ్యారేజెస్, ✆ 98482 17771. (B)

Mala/ B.Tech/ 5'.11"/ 26/ SBI, 10 Cr. ★ B.Tech/ 5'.8"/ 27/ Andhra Bank/ 2 Cr. ★ Group-II/ 5'.10"/ 30 ★ IRS/ 5'.11"/ 32 ★ MD, Radio/ 5'.7"/ 30. కస్తూరి మ్యారేజెస్, ✆ 99632 32758. (B)

Velama/ B.Tech/ 5'.9"/ 28/ MNC/ 14L PA ★ B.Tech/ 6'/ 27/ Bank, PO ★ B.Tech/ 5'.10"/ 29/ AE/ Govt. ★ MD, Genl/ 5'.8"/ 27. కస్తూరి మ్యారేజెస్, ✆ 81217 95786, 0866- 2438222. (B)

Padmasali/ B.Tech/ 5'.9"/ 28/ BSNL/ 70,000/-/ 10 Cr. ★ B.Tech/ 5'.10"/ 26/ Railway/ 4 Cr. ★ B.Tech, IIT, MS/ 5'.7"/ 26/ 120K/ 15 Cr. కస్తూరి మ్యారేజెస్, ✆ 98482 17771. (B)

Vysya/ B.Tech/ 5'.8"/ 27/ Infosis/ 10 Cr. ★ BEMS/ 5'.7"/ 28/ 130K/ 6 Cr. ★ B.Tech/ 5'.9"/ 27/ 12L PA/ 5 Cr. ★ MBA/ 5'.7"/ 28/ Busin./ 200 Cr. కస్తూరి మ్యారేజెస్, ✆ 99632 32758. (B)

Kapu/ B.Tech, BITS/ 6'/ 29/ 36L PA/ 10 Cr. ★ B.Tech, IIT, MBA, IIM/ 5'.8"/ 26/ 24L PA/ 20 Cr. ★ M.Tech/ 5'.11"/ 25/ BEL, Govt./ 10 Cr. కస్తూరి మ్యారేజెస్, ✆ 81217 95786. (B)

మాల: MBBS, MD (Gen. Medicine)/ 5'.10"/ 28Y/ V.Fair/ 5 Cr/ 1 లక్ష జీతంతో డాక్టర్‌గా చేస్తున్న వరునికొరకు (అర్జెంట్)గా సంప్ర: ✆ 92484 94810 ★ 92485 37764. (B)

Brahmin/ V.V/ 32/ 5'8" Phd CSE/ California Seeks Good Family Traditional. Values with B.Tech/ M.Tech, with MBA 9490233268 (Direct) (A)

భట్రాజు, 30/ 5'7" MBA డెవలప్‌మెంట్ ఆఫీసర్ (LIC) 40K-PM V.Fair వరునికి తగిన వధువు కావలెను. ✆: 9553387094 (P).

వైశ్య 27 5'7" B.Tech C.Govt Job Indian Airforce 1Lakh PM వరునికి సాంప్రదాయక కుటుంబపు వధువు కావలెను. ✆ 9618483383. (A)

రెడ్డి 27/ 5'10" B.Tech (మెకానికల్/ బిజినెస్ 40L PA 25Cr ప్రాపర్టీ గల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. (కట్నం ముఖ్యం కాదు) ✆ 8019864386 (A)

గమనిక

పెళ్ళిపందిరి ప్రకటనలకు ప్రతిస్పందించేముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. వధువు/వరుడి హోదా, వయస్సు, ఆదాయం గురించిన వివరాలకు సంబంధించి ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మరియు మీరు చేసుకునే ఆర్థిక లావాదేవీలతో (వధువు/వరుడు పూర్తి వివరాల కోసం డబ్బు డిపాజిట్ చేయడం/ట్రాన్స్‌ఫర్ చేయడం వగైరా) ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధంలేదు. "భవిష్యత్‌లో కలగబోయే సంతానానికి ఎలాంటి జన్యుపరమైన వైకల్యాలు లేకుండా నివారించుకునేందుకు జీవిత భాగస్వామిని ఎంచుకునే ముందు ఆరోగ్యపరీక్ష చేయించవలసినదిగా కూడా సూచించడమైనది". పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కులపట్టింపులేదు 28Y, 5'10", B.Tech, MBA, Govt Irrigation Dept in A.E. 60,000/- PM వెల్‌సెటిల్డ్ అయిన వరుడుకి వధువు కావలెను. ✆ 8142220817 (A)

కమ్మ 32 Y/s. 5'9", MCA, జీతం: 93,000/- PM Sr.SWE, Hyd సొంత ఇల్లు, వెల్‌సెటిల్డ్ వరునికి తగిన వధువు కావలెను. Direct: 8121232121, 9948098180. (A)

Wanted Bride for 28 Yrs, 5'8", Central Govt Engineer, 13 Lacs PA, Posting.Vskp, Caste Nobar, Ph: 07000029868. (A)

రజక వయస్సు: 38, 5'5", Qly: M.Com/ M.B.A. సంవత్సర ఆదాయం 18 లక్షలు, మొదటిపెళ్ళి గల వరుడుకు డిగ్రీ/ M.B.A చదివిన వధువు కావలెను. ✆ 9885171562/ 9885222017 (A)

Yadava MBBS MD, 30Yrs 5'11" Fair, Only Son, Well Settled @ Hyd, Good Job, Seeks Suitable Bride Direct Contact: 9866113128 (A)

Kamma Handsome 27 5'10" BE IIT MS Amazon $ 160K 25Cr ★ 26 5'9" BE, MBA IIM Bank 22L ★ 28 5'10" MS BITS MNC 18L. 10Cr ✆ 9866971155 (A)

Reddy/ Suryapet/ 29/ 5'9"/ SAP/ SWE/ 10 Lakhs. P.A. Seeks Suitable Bride. Send Photo & Biodata to "asreddy2k9@gmail.com" (A)

క్రిస్టియన్ మాల/ 28/ 5'10"/ B.Tech, IIT, MBA IIM/ SWE/ Hyd/ 1Lakh. P.M/ చాలా అందమైన వరుడికి తగిన వధువు కావలెను. ✆ 9948136776 (A)

గౌడ/ M.Tech/ C.Govt సైంటిస్ట్ (DRDL)/ 80,000/-PM/ 5'9" ఎత్తు/ 28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. ✆ 9885299854 (A)

వెలమ/ M.Tech, IIT/ C.Govt Asst. కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ (ACTO)/ 9 Lakhs. P.A/ 5'10" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. ✆ 9985395014 (A)

బెస్త/ కట్న ప్రసక్తి లేదు/ B.Tech/ Govt. A.E (R&B)/ 65000/-PM. 5'10" ఎత్తు/ 28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. ✆ 7288048678 (A)

కమ్మ/ M.Tech/ C.Govt A.E (రైల్వే)/ 72000/-PM/ 5'10" ఎత్తు/ 28 సం॥ల వరుడికి తగిన వధువు కావలెను. ✆ 9581317506 (A)

ముదిరాజ్/ కట్న ప్రసక్తి లేదు/ B.Tech, MBA/ C.Govt A.E (రైల్వే)/ 70,000/- PM/ 5'10" ఎత్తు/ 28 సం॥ల వరుడికి తగిన వధువు కావలెను. ✆ 9052296834 (A)

గౌడ/ M.Tech, IIT/ C.Govt Jr.ఇంజనీర్ (రైల్వే)/ 50,000/ PM/ 5'9" ఎత్తు/ 28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను ✆ 9703978131 (A)

Reddy/ BE (IEM) BIG Business/ V.Rich Family/ 28/6'/ ★ 29/5'11" ★ 27/6' ★ 31/5'9" ★ Cont: K.C.Reddy- Mar- Bureau- Hyd. Ph: 9849321309/ 9347807015 (A)

Reddy/ Very- Rich ★ MS/H1/USA ★ 27/5'9" ★ 25/6' ★ 30/5'10" ★ 28/5'8" ★ 30/5'7" ★ 34/5'10"/ ★ Contact: K.C.Reddy- Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015 (A)

Reddy/ PG- Doc- /DM/ 29/5'11"/ 80Cr ★ Gen.Med/ 27/5' 7 1/2/ 5Cr ★ Ortho/ 28/5'7"/ Cont: K.C.Reddy- Mar- Bureau- Hyd. Ph: 9849321309/ 9347807015 (A)

యాదవ: B.Tech/ C. Govt. లోకో పైలెట్/ రైల్వేస్/ 1 Lakh P/M, 6' ఎత్తు, 28 సం॥ల V.Fair వరునికి వధువు కావలెను. ✆ 9618007652. (A)

వడ్డెర: B.Tech/ Govt. Asst. ఇంజనీర్/ జన్‌కో/ 60,000/- PM, 5'11" ఎత్తు, 28 సం॥ల V.Fair వరునికి వధువు కావలెను. ✆ 9618007823. (A)

వాల్మీకి బోయ: CA/ చార్టర్డ్ అకౌంటెంట్/ 1,00,000/- PM, 5'10" ఎత్తు, 29 సం॥ల V.Fair వరునికి వధువు కావలెను. ✆ 9618007823. (A)

రజక: B.Tech/ C. Govt. సైంటిస్ట్/ DRDO/ 65,000/- PM, 5'10" ఎత్తు 28 సం॥ల V.Fair వరునికి వధువు కావలెను. ✆ 9618008271. (A)

వెలమ: M.Tech/ C. Govt. స్టేషన్ మాస్టర్/ రైల్వేస్/ 55,000/- PM, 5'10" ఎత్తు, 28 సం॥ల V. Fair వరునికి వధువు కావలెను. ✆ 9908222406. (A)

హిందుమాదిగ: B.Tech/ Govt. Asst. ఇంజనీర్/ R&B Dept./ 60,000/- PM, 5'10" ఎత్తు 28 సం॥ల V. Fair వరునికి వధువు కావలెను. ✆ 8008939651. (A)

బ్రాహ్మణ / 26 5'11" B.Tech / 10L ★ 28 B.Tech MBA SWE/ 21L ★ 31 B.Tech Govt ★ 25 B.Tech (IIT) MS (US) Wkg ★ 29 MBBS MS ★ 9494096081 (A)

విశ్వబ్రాహ్మణ, కట్నప్రసక్తిలేదు, 29, 5'9" MBA, Govt జాబ్ Hyd, 40,000/- PM, వరునికి తగిన సాంప్రదాయ కుటుంబపు వధువు కావలెను. ✆ 9030056547, 9676812525 (A).

కుమ్మరి / 33/5'.6"/B.Tech/H1/ USA వరునికి అందమైన కుమ్మరి డిగ్రీ చదివిన వధువు కావలెను. ✆ 95534 37422 (M)

కాపు 34 Years MS USA SWEనకు (Present India) మంచి విద్యార్హత కల వధువు కావలెను. SWE ప్రాధాన్యత, కుల పట్టింపు లేదు. 99852 71191 (I)

కమ్మ 35 5'11" Very Hand Some MBBS, MD, (Residency) 300k above 50 crores వరునకు తగిన వధువు కావలెను. ✆ 95422 44627 (I)

యాదవులకు ప్రత్యేకం. 30 5'10" MS USA 50కోట్లు. 30 5'10" B.Tech గ్రూప్-2 ఆఫీసర్‌లకు తగిన వధువు కావలెను. ✆ 98493 06274 (I)

రాజులు/ 29/ 5'10"/ B.Tech/ IIT/ SWE/ విప్రో Hyd. నెలకు 1 లక్ష జీతం గల వరుడుకు సాంప్రదాయమైన వధువు కావలెను. అర్జెంట్. Ph: 9912298156. (A)

CNB/ 47/ B.Com/ 5'10"/ Fair/ S. Govt. Job/ Own House/ Late Marriage, తగిన వధువు కావలెను. No Brokers. ✆ 9908506506 (Hyd). (A)

ముదిరాజ్/ కుల ప్రసక్తి లేదు/ 28/ 5'8"/ Fr./ M.Tech/ Sr. SWE/ Hyd/ TCS/ 50,000/- PM/ చాలా వెల్‌సెటిల్డ్ వరునికి/ సాంప్రదాయ కుటుంబపు వధువు కావలెను/ అర్జెంట్. ✆ 9966538381. (A)

ఆలోచన పెరిగితే ఆనందం సొంతం!



మాటకి మాట చేటు. రెండు చేతులూ కలిస్తేనే చప్పట్లు అని మరచిపోరాదు. ఆవిడో మాటంటే ఆయనో మాట అన్నాడనుకోండి.. ఇక రగడ మొదలు. భార్యమీద భర్తకి చిరాకు.. అడిగినప్పుడు కాఫీ ఇవ్వలేదని! భార్యకి భర్తమీద కోపం - కోరిన చీర తేలేదని!! అలాగే పిల్లలూ తమ కోరికలు నెరవేరలేదని. ఒకరినొకరు కొరకొరా చూసుకుంటూ.. అసహనం పెరిగితే తిట్టుకుంటూ అది పరాకాష్ఠకు చేరితే కొట్టుకుంటూ కుటుంబ వాతావరణాన్ని కలుషితం చేసుకుంటారు. అలాగని ఒకళ్లమీద ఒకళ్లకి కక్షలూ కార్పణ్యాలూ ఏమీ ఉండవు. ఒకింత ఆవేశం.. ఇంకొకింత ఆలోచనాలేమి, మరొకింత పరిస్థితుల ప్రభావమే తప్ప.

సాధారణంగా ఇంటింటి రామాయణంలో కనబడే దృశ్యాలే ఇవి. రామాయణంలో పిడకలవేటకి మనం ఎంత దోహదం చేస్తున్నాం అని కుటుంబ సభ్యులు ఎవరికివారు ప్రశ్నించుకుంటే సమస్య కొండెక్కినట్టే. అవతలివాళ్లు ఎలా ఉన్నా మనం నిశ్శబ్దాన్ని ఆశ్రయిద్దామనుకుంటే శాంతి స్థాపన జరిగినట్టే.

కుటుంబంలో శాంతిస్థాపనకు ఏంచేయాలి? మొదట అందరూ చేయాల్సింది తమలోని 'అహం' త్యాగం చేయడం. 'అంతా నేనే! నేను శాసిస్తాను.. మీరు పాటించండి' అనే ధోరణి విడనాడండి. నేను నుంచి మనం / మేము అన్న ఆలోచనకు రాగలిగితే అందరికీ మేలు. అవతలివాళ్లు రెచ్చగొడుతున్నా మౌనంగా ఉండండి. కుదిరితే చిరునవ్వులు చిలకరించండి. ప్రధానంగా గుర్తుంచుకోవాల్సింది ఏమంటే కుటుంబంలో మీకు ఇష్టంలేని వ్యక్తులు ఎవరూ లేరు. మీరెంతో ఇష్టపడి, కష్టపడి సంపాదించుకున్న మీ జీవితభాగస్వామి. మీరెంతో ఇష్టపడి కనిపెంచిన పిల్లలు. అందరూ మీకు ప్రీతిపాత్రులే. అలాంటప్పుడు వారేదైనా తప్పుచేసినా తప్పు మాటాడినా ఎందుకు క్షమించలేరు? అంచేత ప్రేమ, శాంతి మీ ఉచ్ఛ్వాస నిశ్వాసాలుగా మార్చుకోండి. పలకరింపుల్లో, చేతల్లో మీకు వారిపట్ల గల ప్రేమానురాగాల్ని ప్రదర్శించండి. మాటకన్నా తనువు మరింత బాగా భావవ్యక్తీకరణ చేస్తుంది. వెన్ను తట్టడం, దగ్గరకు తీసుకోవడం, గుండెకు హత్తుకోవడం, నుదుటిపై చుంబించడం వగైరాలతో మీ ఆప్యాయతను వ్యక్తం చేస్తూ ఉండండి. వారు పొరపాటు చేసినా ప్రేమగా, దయగా, ఉదారంగా ఉండాలి.. మొదట వారి పొరపాటును క్షమించండి. తర్వాత వీలుచూసుకుని వారు చేసిన తప్పువల్ల కుటుంబానికి ఎలా హాని కలుగుతుందో వివరించి చెప్పండి. ఎందుకంటే వారే మీకు తోడు.. మీరే వారికి తోడు. గొంతుపెంచి అరవడం, తిట్టడం, ముఖకవళికల ద్వారా ఏహ్యాభావం ప్రదర్శించడం వంటివి చాలా మంది చేస్తుంటారు. అవి చాలా తప్పు. అలాగే వారేది చెబుతున్నా శ్రద్ధగా వినండి.. ఇదంతా 'ఉత్త సోది' అని ముందే తీర్మానించుకుని పట్టనట్టు ఉండకండి. వారు ఏదైనా మాట్లాడబోతే ఫోన్ సాకుతో పక్కకు వెళ్లడమో లేదా నిర్లక్ష్యంగా చూడడమో తగదు. వారు చెప్పే విషయాన్ని వారి కోణం నుంచి అర్థంచేసుకోవడానికి ప్రయత్నించండి. వారు మంచి డ్రెస్ ధరిస్తే మెచ్చుకోండి. వారి విజయాల్ని అభినందించండి. పరాజయంపాలైతే ఓదార్చండి.. మరోసారి కచ్చితంగా నెగ్గుతావని ప్రోత్సహించండి. కలిసి భోజనం చేయడం, కలిసి సినిమా లేదా షికారుకు వెళ్లడం, కలిసి ఆటలాడడం ఇవన్నీ ప్రేమవ్యక్తీకరణలే. క్రమశిక్షణ పేరుతో అనవసరంగా బిగుసుకుపోయి కూర్చోడం, నవ్వితే నవరత్నాలు రాలిపోతాయేమోనని మూతిబిగించుకోవడం వంటివి ఈ కాలంలో చెల్లని కాసులని గుర్తించాలి. ఇబ్బందికర సమస్య వచ్చినప్పుడు అందరికీ ధైర్యం చెప్పి వారి భయాందోళనలను పటాపంచలు చేయండి. తేలిక వాతావరణం ఏర్పడేలా చూడండి. కాపురమన్నాక కలతలు సహజం. అయితే వాటిని అధిగమించడం, సానుకూల ఫలితం రాబట్టడమనేది కేవలం మన ఓర్పు నేర్పులపైనే ఆధారపడి ఉంటుందనేది అందరూ తెలుసుకోవాలి. నవదంపతులు ఈ విషయాలన్నీ మనసులో ఉంచుకోవాలి.

- ప్రణవి

మీకు తెలుసా?

సాధారణంగా లేటువయసులో వచ్చే చిత్తవైకల్యం ముప్పు వివాహితులకు తక్కువ అని ఇటీవలే తేల్చారు పరిశోధకులు. యూనివర్సిటీ కాలేజి, లండన్‌కు చెందిన ఈ పరిశోధకులు యూరోప్, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, ఆసియాలకు చెందిన ఎనిమిది లక్షలమందిపై పరిశోధనలు సాగించి ఈ నిర్ధారణకు వచ్చారట. పెళ్లయిన వారిలో కంటే ఒంటికాయ శొంటికొమ్ములా ఉండే వారికి ఈ ముప్పు నలభై రెండు శాతం ఎక్కువ అని వారు వెల్లడించారు.

ఈ కథనాలపై మీ అభిప్రాయాలు, సూచనలు **pelli@eenadu.net** కు మెయిల్ చేయండి.

SC డైవర్సీ/ కుల/ కట్న ప్రసక్తి లేని/ 36/ 5'8"/ Fr./ M.Tech/ P.hd/ వర్కింగ్ Hyd/ 1 లక్ష PM/ చాలా వెల్‌సెటిల్డ్ వరునికి తగిన వధువు కావలెను. అర్జెంట్ ✆ 9705844329. (A)

MBA చేసి బ్యాంక్ ఆఫ్ అమెరికా, హైదరాబాద్‌లో జీతం నెలకు 40,000 సంపాదిస్తున్న 29 సం॥రాల యాదవ వరునికి వధువు కావలెను. ఉద్యోగస్థులకు ప్రాధాన్యత. ✆ 99636 43146, తిరుపతి. (D)

Yadava 5.8/ 29, MD/ Radiology, Hyd. 9440831748 ★ 27/ 5'6", B.Tech Singapur/ Ongole 9440759945 ★ 29/ 6'0", B.Tech, Infosys/ Vijayawada/ 9441735157 (A)

కమ్మ 2వ పెళ్ళి 38yrs/ 5'10" M.Tech, SWE, 15లు॥P.A., 10Cr. ప్రాపర్టీ Share గల వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9618226996 (A)

విశ్వబ్రాహ్మణ (కట్నప్రసక్తిలేదు) 27, 5'10", B.Tech, SWE, Deloitte, 85,000/- pm అందమైన వెల్‌సెటిల్డ్ వరుడికి తగిన వధువు కావలెను. ✆ 9246151501 (A)

కాపు, కన్వర్టెడ్ క్రిస్టియన్, 29Y, 5'11", MS, USA సిటిజన్, 50 Cr, అమెరికన్ గౌ॥జాబ్. Any OC/BC కన్వర్టెడ్ USA/ఇండియా Dr's/Engg/MBA వధువు కావలెను. ✆ 9121010959 (A)

కమ్మ (కట్నప్రసక్తిలేదు) 27, 5'10", B.Tech, SWE, Tech Mahindra, 85,000/- pm, అందమైన వెల్‌సెటిల్డ్ వరుడికి తగిన వధువు కావలెను. ✆ 9246964555 (A)

గౌడ, 1990, B.Tech, MBA, Nestle కంపెనీ Hyd, 15 లక్షలు P/A ★ 1990, B.Tech, AE, గవర్నమెంట్ Hyd ★ 1992, M.Tech, SWE బెంగుళూరు వరులకు వధువులు. ✆ 9032310007 (A)

కాపు (కట్నప్రసక్తిలేదు) 27, 5'10", B.Tech, MS, SWE, USA, Infosys, 6 Lacs P/M. అందమైన వెల్‌సెటిల్డ్ వరుడికి తగిన వధువు కావలెను. ✆ 9246555529 (A)

కాపు, 42, 5'5", Diploma (Civil) GHMCలో కాంట్రాక్ట్ బేసిస్, కులపట్టింపులేని వరునికి 1వ, 2వ పెళ్లి వధువు కావలెను. Ph: 9391442434 (A)

గంగపుత్ర (బెస్త), కట్నప్రసక్తిలేదు, 27, 5'10", B.Tech, SWE, Infosys, 85,000/- pm, అందమైన వెల్‌సెటిల్డ్ వరుడికి తగిన వధువు కావలెను. ✆ 9246191907 (A)

కమ్మ ప్రత్యేకం/ 50 Cr పైగల / 25 to 37/ B.Tech MS/ MBA USA/ B.Tech, MBA బెంగుళూరు & Hyd బిజినెస్ ఫ్యామిలీ వరులకు వధువు కావలెను./ శారద 9849413031 (A)

USA లో ఉన్న 5 Lakh/PM వెల్‌సెటిల్డ్, డైవర్సీ, D.O.B:Dec-1976, 5'.6"/70 Kg, వరుడికి 30-36 సం॥గల కమ్మ, పిల్లలులేని USA/ ఇండియా చక్కని వధువు కావలెను. Cont:9490121120. (E)

రాజులు: Govt. ఉద్యోగం, 44 Y; 2వ పెళ్ళి, వెల్ సెటిల్డ్ వరుడునకు మంచిగుణం, సంప్రదాయం కలిగి, హౌస్‌వైఫ్‌గా స్థిరపడిన వధువు కావలెను. ✆ 96520 16569. (B)

బ్రాహ్మణ్ / 38/ 5'5"/ BA, HDFC బ్యాంక్ ఎంప్లాయి సం॥ 3 లక్షలు వరునికి డిగ్రీ చదివిన సాంప్రదాయమైన వధువు కావలెను. డైరెక్ట్ 9396260203 (A)

రెడ్డి, డైవర్సీ, 34, 5'9", డిగ్రీ, బిజినెస్, 2L PM వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ కలిగిన వరుడికి తగిన వధువు కావలెను. కుల పట్టింపులేదు. 7702274416/ 8790246602 (A)

రెడ్డి: 28Y/ 5'9"/ B.Tech (IT), MBA (VTU), S/W in Banglore/ 12 Lakhs P/A/ 10 Cr. above ఉన్న వరునికి తగిన వధువు కావలెను. 97041 88499 (D)

కమ్మ: 29Y/ 5'11"/ B.Tech (ECE) S/W in MNC, Hyd/ 18 Lakhs P/A/ 6 Cr. property ఉన్న వరునికి తగిన వధువు కావలెను. 97045 66499 (D)

పద్మశాలి: 29Y/ 5'8"/ B.Tech (CSE)/ S/W in IBM 1.5 Lakhs P/A/ well settled property ఉన్న వరునికి తగిన వధువు కావలెను. 93938 63645 (D)

కుల, కట్నపట్టింపులేదు. 5'7"/ 33 Yrs/ BCA, MCA ప్రైవేట్ జాబ్ @ Hyd లో గల వరునికి డిగ్రీ చదివిన అందమైన వధువు కావ॥ mrkiran2000@gmail.com ✆ 9550216901 (A)

బ్రాహ్మణ వధువు కావలెను. 50 లక్షలు ఆస్తి, నెలకు 20 వేల రూ.ఆదాయం, 29 సంవత్సరాల వరుడికి డైరెక్ట్. Cont: 97056 48072.(L)

కాపు: 27 5'9"/ B.Tech, IIT, MBA, IIM/ అసిస్టెంట్ మేనేజర్/ 24 Lakhs P.A గల వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9848971730 (A)

బ్రాహ్మణ నియోగి Age: 33, ఎత్తు: 5'4", BA, Pvt. Job, శాఖ పట్టింపులేదు. సాలరీ: 25,000/- PM, డైరెక్ట్ ✆ 6300832408, 9949491411 (A)

కమ్మ, 34, 5'5", MSc, SWE, Sal: 1L, జాబ్ పూణే, ఆస్తి 50L, కమ్మ, కాపు, రెడ్డి వధువు సంప్ర, ఇంటర్, డిగ్రీ, PG వధువు కావలెను. కట్నంలేదు. నో బ్రోకర్స్. 9246882324 (A)

బ్రాహ్మణ, 31, ఎత్తు: 5'6", సద్గురువు 6 Lacs/ Year గల వరుడుకు వధువు కావలెను. కట్నం, చదువు అవసరంలేదు. ఒంగోలు, AP ✆ 9948626489 (A)

Arya Vysya Doctor 59 Yrs, Working as Cons Doctor, Wanted suitable Bride (2nd Marriage) Preferably Doct, Age: 40 to 50, No Caste. Whatsapp only ✆ 9292300925 (A)

రజక MD (డాక్టర్) 5'.7" 28 సం॥ల వెరీ ఫెయిర్ వెల్‌సెటిల్డ్ వరునికి MBBS/ సమాన విద్యార్హత గల అందమైన వధువు కావలెను. డైరెక్ట్. ✆ 7658957962. (C)

57 సం॥ల బ్రాహ్మణ ద్రావిడ శాఖకు చెందిన, విశాఖలో ఉద్యోగం చేస్తున్న భార్య చనిపోయిన వ్యక్తికి 50 సం॥లు దాటిన బ్రాహ్మణ వధువు కావలెను. సంప్రదించుటకు: ✆ 9949024249. (C)

★ ★ ★

పద్మశాలి M.Sc., IT. జీతం 40వేలు, ఎత్తు 5.8 వరునికి కమ్మ, కాపు, నాయుడు, రెడ్డికి చెందిన IT కంపెనీల్లో ఉద్యోగం చేస్తున్న అందమైన వధువు కావలెను. ✆: 8247258157 (p).

రెడ్డి కులం, 2 కోట్ల ఆస్తి, బిజినెస్, 42 వయస్సు (సెకండ్ మ్యారేజ్) గల వరుడికి, రెడ్డి వధువు కావలెను. డైరెక్ట్ 9866114213.

బ్రాహ్మణ్స్ లేట్ మ్యారేజ్ 40 Yrs Hight 5'11" కాస్యపస గోత్రం బిజినెస్ వెల్‌సెటిల్డ్ 10th to Degree చదివిన వధువు కావలెను. No బ్రోకర్స్ డైరెక్ట్ ✆ 9573908795 (A)

బ్రాహ్మణ 27/ 5'10" B.Tech, M.S.(USA) H1-B ఉత్తర/ హరితస గోత్ర వరునకు US లో MS/ MBA చదువుతున్న / సెటిల్డ్ వధువు కావలెను. Email: kesarihk@gmail.com (A)

మాల హిందూ: A:28, Ht. 5'.9", B.Tech, A.E.E, Irrigation; A: 27, Ht. 5'.9", B.Tech, SBI Manager; A:28, Ht. 5'.8", MD, General Medicine, 78930 13265 (N).

బ్రాహ్మణ (38), 1 కోర్ ఆస్తి, నెలకు 40 వేల ఆదాయం గల పురోహితం చేసే వరుడుకి సాంప్రదాయక వధువు కావలెను. నో డౌరీ, నో బ్రోకర్స్. ✆ 81791 72272.

ముదిరాజ్ 1990/ 5'8", B.Tech/ సెంట్రల్ Govt. Job, బ్యాంక్ మేనేజర్, 50,000/- PM. అబ్బాయికి తగిన అందమైన అమ్మాయి కావలెను. 9666551031/ 8919357273. (A)

గౌడ్: 26/ 5'5"/ B.Tech, MS/ USA/ H1/ SWE ★ 36/ 5'10"/ B.Tech MS/ USA/ H1/ SWE ★ 24/ 5'4"/ CA/ ఆస్ట్రేలియా వరులకు అందమైన వధువులు కావలెను. ✆ 9490479371. (A)

2వ పెళ్లి మున్నూరు కాపు, 60Y, రిటైర్డ్ Govt. ఆఫీసర్, 30K, సొంత ఇల్లు ఏ బాదర, బందీలేని వ్యక్తికి వధువు కావలెను. కుల పట్టింపు లేదు. 9666405928. (A)

వధువు కావలెను. 38 పద్మశాలి Cast No Bar డైవర్స్ MBA Well Settled. 8.5 PA డైరెక్ట్ 9849046331. (A)

ముదిరాజ్/ విడోవర్/ 59Y/ 5'4"/ Hyd/ C. Govt. 40,000 PM any BC విడో/ డైవర్స్ డైరెక్ట్ కాంన్‌టాక్ట్ No Midiaters. ✆ 7989296888. (A)

బ్రాహ్మిన్ Late మ్యాచ్ 40/ 5'9" Fair PHD having Own Company @ Nacharam 75,000/- PM. వెల్‌సెటిల్డ్ తగిన వధువు కావలెను. 9581616774. (A)

Reddy 28yrs 6' MD Gen Med 1st in Germany Wanted MBBS/ BDS Intrested) to go to Germany. Direct ✆ 7799843021 sanjeevreddyram@gmail.com (A)

★ ★ ★

ముస్లిం 2వ పెళ్ళి 48 సం॥లు, ఎత్తు 5'.6", సివిల్ కాంట్రాక్టర్ మరియు హార్డ్‌వేర్ షాప్ గల వరునికి 40 సం॥లు పైబడిన వధువు కావలెను. కుల, మత పట్టింపు లేదు. (నో బ్రోకర్స్) డైరెక్ట్: 77024 94836 (F)

రెడ్డి మటాటి వరునికి 23-27 సం॥ మధ్య వయసు గల డిగ్రీ/ బి.టెక్ చేసి job చేయని మిర్యాలగూడ, కోదాడ ప్రాంత వధువు కావలెను. ✆ 96409 67300. డైరెక్ట్.

వరుడు కావలెను

Kapu 26 5'6" BE MS (Canada) ★ 23 5'4" B.E. MNC 19L PA ★ 26 5'4" MBBS MS (Gynic) ★ 27 5'5" B.E., MBA (IIM) 15Cr ★ 24 5'4" B.E.(Bits) MS 100k 5Cr ★ 8790017711 (A)

SC (క్రిస్టియన్) 26/5'3"/ MBBS/ MS/ గైనిక్ చేస్తున్న సెటిల్డ్ వధువుకి తగిన వరుడు కావలెను. 9494038701 (A)

ST (ఎరుకల) 27/ 5'4"/ MBBS/ MS/ గైనిక్ చేస్తున్న వధువుకి తగిన వరుడు కావలెను. సంప్ర: 8142540968 (A)

2వ పెళ్ళి /29/5'5"/ MDS స్పెషలిస్ట్, బెంగుళూరులో చేస్తున్న అందమైన మంచి ప్రాపర్టీ గల క్రిస్టియన్ వధువుకు తగిన మెడికల్ వరుడు కావలెను. 8125210356 (A)

ఆర్యవైశ్య/ 23/ 5'4"/ 18లక్షలు & 29/ 5'3"/ 16 లక్షలు/ రెండోపెళ్ళి/ 35/ 5'3"/ 45 లక్షలు & 43/ 5'2"/ 60 లక్షలు/ జి.సుప్రజాగుప్తా/ "మా సేవ" ✆ 9493163996 (A)

Kamma 37/ 5'5"/ MS USA Fair Greencard Seeks Kamma 1st Matches USA Groom Only Contact: 040-48520384/ 9848444371 (A)

Velama/ B.Tech/ 5'.6"/ 22/ CTS/ 1 Cr. ★ B.Tech/ 5'.7"/ 22/ TCS/ 2 Cr. ★ MBA/ 23/ ICICI/ 3 Cr. ★ MBBS/ 5'.4"/ 25/ 2 Cr. కస్తూరి మ్యారేజెస్, ✆ 81217 95786, 0866- 2438222. (B)

Mala/ B.Tech, IIT/ 5'.4"/ 24/ ONGC ★ B.Tech, IIT/ 5'.3"/ 25/ DRDO ★ B.Tech/ 5'.4"/ 25/ IOCL ★ B.Tech/ 5'.4"/ 24/ Infosis ★ కస్తూరి మ్యారేజెస్, ✆ 99632 32758, 0866- 2431721. (B)

Madiga/ B.Tech/ 5'.4"/ 25/ BSNL ★ B.Tech/ 5'.4"/ 25/ IOB ★ B.Tech/ 5'.3"/ 25/ Andhra Bank ★ B.Tech/ 5'.4"/ 23/ Wipro ★ కస్తూరి మ్యారేజెస్, ✆ 98482 17771, 0866- 2433788. (B)

Kapu/ CA/ 24/ MNC/ 12L PA/ 10 Cr. ★ B.Tech/ 5'.6"/ 26/ SBI/ 2 Cr. ★ B.Tech, NIT/ 5'.4"/ 23/ 9L PA/ 2 Cr. ★ BEMS/ 5'.4"/ 26/ 100K/ 2 Cr. కస్తూరి మ్యారేజెస్, ✆ 81217 95786. (B)

Vysya/ B.Tech/ 5'.3"/ 24/ Accenture ★ B.Tech, MBA, IIM/ 5'.3"/ 24/ 14L PA ★ B.Tech/ 5'.4"/ 23/ Infosis/ 1 Cr. ★ MBA/ 5'.5"/ 24/ 20 Cr. కస్తూరి మ్యారేజెస్, ✆ 99632 32758. (B)

Padmasali/ B.Tech/ 5'.4"/ 22/ IBM ★ B.Tech/ 5'.4"/ 24/ ICICI ★ B.Tech, MBA, IIM/ 5'.3"/ 25/ 18L PA ★ B.Tech/ 5'.4"/ 22/ Accenture. కస్తూరి మ్యారేజెస్, ✆ 98482 17771. (B)

ST లంబాడ: MBBS, PG/ 5'.6"/ 24Y/ V.Fair/ 10 Cr/ 70 వేల జీతంతో డాక్టర్‌గా చేస్తున్న వధువు కొరకు (అర్జెంట్)గా సంప్రదించండి: ✆ 81214 94810 ★ 81065 01199. (B)

విశ్వబ్రాహ్మణ 24 5'4" Fr B.Tech Asst. ఇంజనీర్ ఇరిగేషన్ Dept. 40,000/- PM సాంప్రదాయక కుటుంబపు వధువుకు వరుడు కావలెను. 9290022700 (A)

కాపు 24 5'4" V.Fr B.Tech SWE Accenture 40,000 PM సాంప్రదాయక కుటుంబానికి, చెందిన వధువుకు తగిన వరుడు కావలెను. 9866158793. (A)

2nd గౌడ్: 32/5'3"/ MBBS, MD/ Hyd. ★ 28/5'5"/ MBA, HR/ ఆర్టిస్ట్ ఇన్ పెయింటింగ్/ Hyd ★ 39/5'4"/MSc/ USA/ గ్రీన్‌కార్డ్ అమ్మాయిలకు వరులు కావలెను. ✆ 9490479371.(A)

కాపు 26Y 5'4", B.Tech Govt Asst Mng in IOB 50,000/- PM (2Cr ప్రాపర్టీ) వెల్‌సెటిల్డ్ అయిన వధువుకు వరుడు కావలెను. ✆ 8142220475 (A)

Kamma Beautiful 24 5'6" MS Oracle $ 90K 15Cr ★ 23 5'4" M.Tech TCS 35K ★ 24 5'5" BE MBA HCL Rich ✆ 9866971155 (A)

కమ్మ/ 24/ 5'4"/ B.Tech, MS/ Fair/ 50Cr. ప్రాపర్టి గల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. ✆ 8500864134 (A)

కాపు/ రెండోపెళ్లి/ CNB/ 29/ 5'2"/ B.Tech/ SWE/ 1 Lakh PM/ 40 లక్షల ఆస్తి/ గల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను ✆ 9703551199/ 9849324378 (A)

విశ్వబ్రాహ్మణ/ B.Tech/ C.Govt స్టెనోగ్రాఫర్ (రైల్వే)/ 28000/- 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 8886512010 (A)

రజక/ MBA/ Govt. Jr.Asst. (RWS)/ 25,000/- PM/ 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 9581317506 (A)

పద్మశాలి/ B.Tech/ C.Govt క్వాలిటి ఇన్స్‌పెక్టర్ (FCI)/ 28,000/- PM/ 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 7288048678 (A)

కాపు/ B.Tech/ Govt. Jr.Asst. (పంచాయితీరాజ్ Dept)/ 28,000/- PM/ 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 8886512010 (A)

యాదవ/ B.Tech/ IT/ C.Govt. Asst. మేనేజర్ (HPCL)/ 60,000/- PM/ 5'5" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9885055185 (A)

మున్నూరుకాపు/ B.Tech/ Govt. A.E. (ఇరిగేషన్ Dept)/ 35,000/- PM/ 5'5" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 9885050879 (A)

పద్మశాలి/ ఏకైక కుమార్తె/ 3 Cr. ఆస్తి/ B.Tech/ C.Govt క్యాషియర్ (కెనరా బ్యాంక్) 20,000/- PM/ 5'4" ఎత్తు/ 24 సం॥ అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 8886957298 (A)

కుమ్మరి/ B.Tech/ Govt ఇంజనీర్ (R&B) 20,000/- PM/ 5'5" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 9885299854 (A)

మాల/ B.Tech/ C.Govt ఇంజనీర్ (రెవెన్యూ Dept)/ 35,000/- PM/ 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9703794175 (A)

కాపు/ B.Tech/ C.Govt అకౌంటెంట్ (రిజర్వ్ బ్యాంక్)/ 22,000/- PM/ 5'5" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 8886957298 (A)

రెడ్డి/ ఏకైక కుమార్తె/ 5 Cr ఆస్తి/ B.Tech/ SWE/ 30,000/- PM/ 5'5" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 9985395014 (A)

మాదిగ/ B.Tech/ C.Govt బ్యాంక్ P.O (SBI)/ 60,000/- PM/ 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 9642459724 (A)

Reddy/ Royal/ Very Rich ★ B.Tech/ MBA/ 26/5'3" ★ 25/5'3" ★ 28/5'3" ★ 27/5'6" ★ Cont: K.C.Reddy- Mar- Bureau- B.hills, Hyd. Ph: 9849321309/ 9347807015 (A)

Reddy/ MS/ H1/USA/ Rich ★ 26/5'3" ★ 30Cr ★ 26/5' 3 1/2/ 40Cr ★ 26/5' 1/2"/ 25 Cr ★ 27/5'6"/ 50Cr ★ Cont: K.C.Reddy- Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015 (A)

Reddy/ V.Rich/ MBBS/ PG ★ 22/5'5"/ 30Cr ★ 26/5'4" ★ 26/5'7"/ 50Cr ★ 28/5'7"/ 50Cr ★ Cont. K.C.Reddy- Mar- Bureau- Hyd. Ph: 9849321309/ 9347807015 (A)

గౌడ: B.Tech/ Govt. గ్రూప్-I ఆఫీసర్/ ఆడిట్ Dept./ 65,000/- PM, 5'5" ఎత్తు, 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9618007918. (A)

గంగపుత్ర బెస్త: ఏకైక కుమార్తె M.Sc/ Agri/ Govt. ఆఫీసర్/ అగ్రికల్చర్ Dept./ 40,000/- PM, 5'4" ఎత్తు, 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9618007823. (A)

కుమ్మరి: B.Tech/ SWE/ 50,000/- PM, 5'4" ఎత్తు, 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9618008271. (A)

రజక: B.Sc/ Govt. RI/ రెవెన్యూ Dept./ 35,000/- PM, 5'4" ఎత్తు 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9618008271. (A)

పద్మశాలి: B.Tech/ C. Govt. Asst. మేనేజర్/ సిండికేట్ బ్యాంక్/ 50,000/- PM, 5'5" ఎత్తు, 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9908222406. (A)

క్రిష్టియన్ మాల: B.Sc/ Agri/ C. Govt. ఫీల్డ్ ఆఫీసర్/ కెనరా బ్యాంక్/ 38,000/- PM, 5'5" ఎత్తు, 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 8008939651. (A)

బ్రాహ్మణ 22 B.Com ★ 24 B.Tech 2L ★ 29 B.Tech MBA SWE ★ 26 5'3" MBA/ Wkg 27 B.Tech MS (US) ★ 60K ★ 25 MBBS MD ★ 8555024711 (A)

విశ్వబ్రాహ్మణ/ 26, 5'4" B.Tech, ECE, SWE, Hyd 30,000/-PM చాలా అందమైన వధువుకు తగిన B.Tech, MBA, MCA వరుడు కావలెను. ✆ 9676812525 (A).

కమ్మ/ సెకండ్ మ్యారేజ్ V.V.Urgent BE, MS/ 30Y, 5'5" 10 కోట్ల ఆస్తి, 130K జీతంతో "అమెరికా" లో జాబ్ చేస్తున్న వధువుకై సంప్రదించండి. ✆ 8465087084 (A).

బ్రాహ్మణ 23, 5'3", 8th ★ 24, 5'4" 6th వధువులకు వరులు కావలెను. ★ పూజారి అయినా Ok ★ బ్రాహ్మణులలో అన్నిశాఖలకై కట్నం ఇచ్చుకోలేని సం॥దాలు కలవు. ✆ 7674078296/ 8106446865 (A).

రెడ్డి 24/ 5'4"/ B.Tech, SWE, విప్రో Hyd నెలకు 50,000/- జీతం గల చాలా అందమైన ఫేర్ వధువుకు తగిన వరుడు కావలెను. (అర్జెంట్) 9059098156. (A)

కాపు 24/ 5'4"/ B.Tech/ SWE/ విప్రో, Hyd. నెలకు 50,000/- జీతం గల చాలా అందమైన ఫేర్ వధువుకు తగిన వరుడు కావలెను. (అర్జెంట్) 8978799956. (A)

యాదవ (కురుమ) డైవర్సీ/ఫెయిర్/37/5'/BA పిల్లలులేని వధువుకు 1&2వ మ్యాచ్ పిల్లలులేని FC/BC/బి.టెక్/PG వెల్‌సెటిల్డ్ అయిన హిందూ వరుడు కావలెను. డైరెక్ట్. ✆ 81439 12125 (I).

బ్రాహ్మణ, 24, 5'5", B.Tech, SWE, IBM, 8 L, P.A. వధువుకి వరుడు కావలెను. 73822 59832, 79010 12673 (D)

బలిజ – కాపు, 25, 5'4", B.Tech, SWE, TCS, 5 Cro. pro. వధువుకి వరుడు కావలెను. 0877- 2230289, 76610 24448 (D)

రెడ్డి/ 26సం॥/ 5'4" ఎత్తు/ B.Tech/ (IIT) MBA (IIM)/ V.Fair/ వెల్‌సెటిల్డ్ "వధువుకు" తగిన "వరుడు" కావలెను ✆ 9949877738 (A)

KAMMA 1st Late Marriage, 5'.3", B.Tech(ECE), V.Fair, C.Govt. Hyd. 18 L PA, Seeks Same Caste. 94931 32945 (Direct). profile2810@rediffmail.com (G)

CNB/ Hindu/ BC/ MBA Girl/ Fair/ UM WKG Profnl @ Hyd/ Seek - Similar/ Groom 38 - 46 yrs/ Settled/ UM/ Request to ✆ 7330952028/ 7330952038 (Direct) (A)

SC మాల, 23, 5'5", B.Tech, NIT ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీసర్, 35,000/- pm, వెల్‌సెటిల్డ్ వధువుకు అందమైన వరుడు కావలెను. ✆ 9533855373 (A)

SC మాదిగ, 23, 5'5", B.Tech, AEE, ఇరిగేషన్ Dept., 35,000/- pm, అందమైన వెల్‌సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. అర్జంటు. ✆ 9666148352 (A)

వెలమ 24/5'5"/ B.Tech/ SWE/ HCL 40,000/- PM V.Fair అందమైన వెల్‌సెటిల్డ్ వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 9246555529 (A)

కమ్మ/విడో కుల ధన ప్రసక్తిలేదు/ 14 కోట్ల ఆస్తి/ వయస్సు 33Y/ 5'6"/ Qly: PG, వెరీ ఫెయిర్ నెలకు 7 లక్షల సంపాదన గల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9515528286 (A)

చౌదరి/ డైవర్సీ/ 30Y/ 5'5"/ సోలార్ బిజినెస్/ 15 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. ✆ 8897900922 (A)

నాయుడు/ లేట్‌మ్యారేజ్/ 29Y/ 5'3"/ గ్రానైట్ బిజినెస్/ 15 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు కులపట్టింపులేని వరుడు కావలెను. ✆ 7659921467 (A)

రెడ్డి 24/ 5'5"/ B.Tech/ SWE/ Wipro 40,000/- PM 8 Cr ప్రాపర్టీ గల అందమైన వెల్‌సెటిల్డ్ వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 9246333320 (A)

కులపట్టింపులేదు బలిజ కాపు 47/ 5'4"/ 2nd మ్యాచ్/ MA BEd/ Govt టీచర్/ 75K (PM) అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. (ఇల్లరికం OK) ✆ 8897587959 (A)

కమ్మ/ 28Y/ 5'4" MBBS/ MD జనరల్ మెడిసిన్/ 20Cr ప్రాపర్టీ గల అందమైన వధువుకి MBBS/ MD/ MS & DM గల వరుడు కావలెను. ✆ 9966808059 (A)

కాపు, డైవర్సీ / 28Y/ 5'5" B.Com, 2Cr ఆస్తిగల/ వధువుకి వరుడు/ కావలెను/ కుల ప్రసక్తి లేదు. (జాబ్ or బిజినెస్) OK. 8978691424/ 040-48529711 (A)

కమ్మ ప్రత్యేకం: 50 Cr పైగల / 24/ 30/ B.Tech/ MS/ M.Tech, Ind/ USA అందమైన 2 వ పెళ్లి వధువులకు తగినస్థాయి వరుడు కావలెను./ శారద: 9849413031 (A)

ఓన్లీ దూదేకుల, ముస్లిమ్స్ (నూర్ బాషా) 25, 5'3" SWE, 23, 5'3" MBA 34, 5'3" SWE మరియు 25, 5'3" బ్యాంక్ జాబ్ చేయు వధువుకి సంప్ర: 9948820402/ 9652611687 (A)

కమ్మ డైవర్సీ 5'2" 33Y, CA 12 లక్షలు PA 1 Cr/ 5'3" 27Y, M.Tech, SWE, 4 Cr, గల వధువుకు ఉద్యోగం కల కమ్మ వరుడు కావలెను. 8977011098 (A)

కాపు, విడో 35, 5'5", గౌట్ జాబ్ 30K, రెంట్స్ 25K, 3Cr ఆస్తి గల ఒంటరి వధువుకు వరుడు కావలెను. ఆస్తి పట్టింపులేదు. ✆ 9666376030/ 9505437430 (A)

రెడ్డి, విడో 35, 5'6", సొంత బిజినెస్ 1LPM, రెంట్స్ 60K, 4Cr ఆస్తి వధువు కుమారుడు కావలెను. కుల, ఆస్తి పట్టింపులేదు. 8522011967/ 8522000858 (A)

పద్మశాలి, 24Y, 5'4", B.Tech, SWE 40K వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ కలిగిన వధువుకు తగిన వరుడు కావలెను. 9951022798/ 7702274416 (A)

బ్రాహ్మణ, 51 సం॥, 5'.3" Ht, ప్రావిడెంట్ ఆఫీసర్, విడో, పిల్లలులేరు, వైశ్యా 52 సం॥, 5'.3" Ht, గవర్నమెంట్ టీచర్, మహిళలకు వరుడు కావలెను. Ph: 7287968361. (E)

కమ్మ/ 42/ విడో/ 5'4"/ పంచాయితీరాజ్ డిపార్ట్‌మెంట్‌లో ఇంజనీర్ Govt జాబ్, సొంత ఇల్లు/ Lands 15 Cr ప్రాపర్టీగల భర్తను కోల్పోయిన వధువుకి కుల ప్రసక్తి లేని వరుడు కావ॥ ✆ 9951479981 (A)

బలిజ 45 సం॥, 5'.3" Ht, గెజిటెడ్ గవర్నమెంట్ హెడ్‌మాస్టర్, విడో, పిల్లలులేరు, సొంత ఇల్లు, 23 ఎకరాలు పొలం కల్గి గుండెపోటుతో భర్తను కోల్పోయిన మహిళకు వరుడు కావలెను. Ph: 7287968361. (E)

పద్మశాలి: 24/ 5'4"/ MBBS, MS గైనిక్ చేస్తున్న అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 7680962534 (A)

విడో కాపు 29, 5'.4" V.Fair MBA, APJENCO, 20 L (P.A) 3 Cr ప్రోపర్టీ వధువుకు కుల ప్రసక్తిలేని వరుడు కావలెను. ✆ 8885925522, 8885825522. (C)

కాపు 24 5'.6" V.Fair B.Tech, MNC Hyd, 9L P.A. 6 Cr. ప్రోపర్టీ ఉన్న అడపావాళ్ల అమ్మాయికి మంచి వరుడు కావలెను. ✆ 8886191249, 8885725522. (C)

Kapu Divorcee Lady 41, 5'5", Fair Good Looking Child (1 Boy 17 Yrs), any Caste, Preferred have Childrens, Financial settled Prsn need 9705428629 (A)

కాపు/ లేట్‌మ్యారేజ్/ 30Y/ 5'.5" ఫెయిర్/ B.Tech/ Hydలో సొంతవ్యాపారం 2 Lks P.M. కోట్ల ఆస్తిగల ఎవరూలేని ఒంటరి వధువుకు వరుడు కావలెను. కుల ఆస్తి ప్రసక్తిలేదు. ✆ 9848268449. (C)

కాపు/విడో/ 25 సం॥లు/ మంచి ప్రోపర్టీ కలిగి ప్రమాదంలో భర్తను మరియు పేరెంట్స్‌ను కోల్పోయిన అందమైన ఏకైక వధువుకు వరుడు కావలెను. (ఆస్తి, కుల ప్రసక్తిలేదు) మీ ఫోటో, Details Whatsapp చేయండి. 9121451851. (C)

★ ★ ★

యాదవ/ 32/ 5'1" MBA/ B.Ed Pvt. Job గల వధువుకి తగిన Pvt & Govt జాబ్ గల 36 సం॥ల వరుడు కావలెను. ✆ 9346976499/ 9701255668 (A)

మాదిగ క్రిస్టియన్: A:28, Ht. 5'.4", B.Tech, SWE 13 లక్షలు; A:28, Ht. 5'.4", B.Tech District Co-Operative Registrar,Group-I, 78930 13265 (N).

SC మాల క్రిస్టియన్ 1990 5'4" ఎత్తు B.Tech, TCSలో Job 80,000/-P.M గల అందమైన వధువుకు వరుడు కావలెను. Direct ✆ 7330952627 (A)

యాదవ, 30/ 5'2', MBA, B.Ed టీచర్, Fair, 2nd Match వధువుకి తగిన వరుడు కావలెను. డైరెక్ట్. ✆ 99855 41402, 93988 33583.

ముదిరాజ్ 1989 5'2" Govt. Employ 30,000/- PM గల అందమైన వెల్‌సెటిల్డ్ అమ్మాయికి తగిన అందమైన అబ్బాయి కావలెను. Ph: 9949919285. (A)

గౌడ్/ 27/ 5'2"/ B.Tech/ MBA 2 కోట్ల ఆస్తి గల Fair అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. గౌడ్ మ్యారేజ్ బ్యూరో ✆ 9440454842. (A)

ముదిరాజ్ 27 సం॥ 5'5" B.Tech IIT S/W/E IBM Salary-15 Lakhs P/A Well Settled వధువుకు వరుడు కావలెను. (No Brokers) ✆ 8897091964. (A)

★ ★ ★

వివాహ వేదిక

ఉచిత వివాహ సంబంధాల సమాచార వెబ్‌సైట్ jeelakarrabellam.com లో ఫ్రీగా రిజిస్టర్ చేసుకొని మీకు నచ్చిన సంబంధాల ఫోన్ నెంబర్లను ఫ్రీగా చూసుకోండి. ✆ 97016 59125.(I)

SC మాల దాసు (దాసరి), మిత్తై లేఐవార్ల కులాల 1వ, 2వ విడో డైవర్సీల వివాహాల కొరకు సంప్రదించండి. 95058 63120 (M).

కమ్మ పెళ్ళిసంబంధముల కొ॥ SWE, డాక్టర్స్, NRI's, 10, 100, 1,000 కోట్ల Match కొరకు సంప్రదించండి: VJA, ✆ 98665 21319. (B)

'పెళ్ళిపందిరి' ప్రకటనలు పాఠకులకు అనుకూలంగా వర్గీకరించి ప్రచురింపబడతాయి. ఈ విషయంలో ఎట్టి కంప్లయింట్లకు ఆస్కారం లేదు.

శెట్టిబలిజలకు మాత్రమే. తూర్పు + పశ్చిమ గోదావరి జిల్లాలవారు ఎక్కడ ఉన్నా సాఫ్ట్‌వేర్, గవర్నమెంట్ వధూవరులకై సంప్ర: మట్టపర్తి సత్యనారాయణ. ✆ 99121 05777, 98492 08013 (G).

Since 1989 శ్రీకన్యవివాహవేదిక, Hyd. అన్ని కులాల & కులాంతర 1వ, 2వ లేట్ మ్యారేజెస్ ఇండియా/ అబ్రాడ్ వేల్పుల బిక్షపతి. ✆ 27619998/ 9849027778 వాట్సప్ 9347009998 (A)

బ్రాహ్మణ వధువరుల సంబంధాలకు సంప్రదించండి. KVRRao-No Fees. 94905 26515, 90956 37062.

కులపట్టింపులేని వారికి 2వ, లేట్ సంబంధాలకు ప్రతి ఆదివారం 2PM-5PM పరిచయ వేదిక జరుగును. 1000 మంది వధూవరుల లిస్ట్ ఇవ్వబడును. కుదుర్చబడును. Hyd. ✆ 9440937900 (A)

జంధ్యాల మ్యారేజ్ బ్యూరో jandhyala.com, App, మ్యాగజైన్, Well Exp- Staff & వేల కొలది సం॥లు ఉన్న ఏకైక మ్యాట్రిమోని. 9494945172/3 fixwe.com (A)

బ్రాహ్మణ వధువు, వరుల సంబంధాలకై సంప్రదించండి. S.N.శర్మ Hyd ✆ 9248600342, 8019207503, brahmininformationmatri@gmail.com (A).

ఓన్లీ Govt ఎంప్లాయిస్ ★ పెన్షనర్స్ కొరకు అన్ని మతాల, కులాల 1వ, 2వ, లేట్ వీడో/ డైవర్సీలకై వివాహాలు & Govt ఎంప్లాయిస్ సంబంధాలు కొరకు వెరి ఫాస్ట్ సెటిల్‌కై ✆ 9000185415 (A).

P.Supriyareddy, Rich Reddy Boys & Girls India & Abroad Matches, All Emp/ Govt/ Pvt/ SWE/ Doc's/ Business/ Divorcees from all Regions. Contact: Srinagar Colony, Hyd. Ph: 040 23544820/ 23545762 Email: palletisupriyareddy@gmail.com (A)

కేవలం యాదవ, కుర్మ వివాహ సంబంధాలకై గోకుల్ మ్యారేజెస్, పద్మజాయాదవ్ www.gokulmarriage.com Hyd. 9440831748, Gunt. ✆ 9440759945, VSP. 9441735157. (A)

Whatsapp Your Photo & Biodata To 9347262769. We will send the Suitable Matches. www. pellisandadi.com. Estd.1991 (A)

సుజిత మ్యారేజ్‌బ్యూరో అన్నికులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా వ్యక్తిగత శ్రద్ధతో సర్వీస్‌చేస్తూ 1నెలలో సంబంధం కుదుర్చబడును స్త్రీ॥కు ఫ్రీ పు॥ సర్వీస్ ఛార్జ్ ✆ 7893688248 (A)

మూరు మనస్సు, రక్షణ, ప్రార్థన అనుభవము కలిగిన అన్ని కులముల వధూవరులకై వెంటనే సంప్రదించండి. ది కార్నర్ స్టోన్. ✆ 89777 70727, 83095 47432. (B)

సుజాత వెడ్డింగ్‌బెల్స్. అన్నికులాల వారికి మొదటి, రెండవ, డైవర్సీ, విడో సంబంధాలు కుదుర్చబడును. వివరాలకు సంప్ర॥ 9642364646, 9052364656 (A)

అన్నికులముల వారికి 1వ, 2వ, లేట్ వివాహ సంబంధాలు త్వరగా కుదుర్చబడును. అంబికా మ్యారేజ్‌బ్యూరో, ఉప్పల్, హైదరాబాద్. ✆ 9989397199, 8008169445 (A)

Specially Doct (3000 ప్రొఫైల్స్) MBBS/MS/MD/ MS/DM/ BDS/MDS & డా॥కి మాత్రమే 1వ, 2వ, లేటు దేశ/విదేశీ సంబంధాలు అన్ని కులములకు కుదుర్చబడును. ✆ 9963632698 (A)

ఓన్లీ కన్వర్టడ్ క్రిస్టియన్స్: OC & BCలు మాత్రమే. డాక్టర్స్/ సాఫ్ట్‌వేర్స్/ బిజినెస్ & All 1వ/ 2వ/ విడో దేశ/ విదేశీ సంబంధాలు ఫాస్ట్‌గా కుదుర్చబడును. ✆ 9959305599 (A)

అన్ని కులముల/ మతముల వారికి / 1 వ, 2వ, పెళ్లి సంబంధములు/ 10 రోజుల్లో/ చూడబడును/ 8919080864 9951618797 (A)

కమ్మ, మరియు అన్ని కులముల 1వ, 2వ, లేట్ దేశ, విదేశ, వివాహా సంబంధాల కొరకు సంప్రదించండి. 9849006361 (A)

అన్ని కులస్తులవారికి మరియు NRIలకి 30 రోజులలో తగిన పెళ్లి సంబంధములు చూడబడును. అధిక వివరాలకు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు. ✆ 91334 91337, 9133 77 78 79. (G)

మా వద్ద పెళ్లి సంబంధం కుదుర్చుకున్న ప్రతి జంటకు మంగళ సూత్రాలు మరియు మెట్టెలు కానుకగా ఇవ్వబడును. & 1వ, 2వ సంబంధాలు చూడబడును. శ్రీ గణేష్ మ్యారేజ్ బ్యూరో ✆ 7660971900 (A)

Kapunadupellipandiri.com కాపు కులస్థులకు ప్రత్యేకం. సాఫ్ట్‌వేర్, బ్యాంక్, డాక్టర్స్, వెల్‌సెటిల్డ్ కుటుంబాల అత్యధిక సంబంధాలు 18 సం॥ అనుభవం. ఫ్రీ-999/-. 9390557592

★ ★ ★

www.padmashaliindia.com since 1986 పద్మశాలీయుల పెళ్లి సంభందాలకై అత్యధిక ప్రొఫైల్స్ కలిగి, నామ మాత్రపు ఫీజుతో సేవలందిస్తున్న సంస్థ. వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ నారాయణగూడ, హైదరాబాద్. ఫోన్: 040- 24765557/8/9 (A)

శుభం గౌడ్స్ మ్యాట్రిమోని. గౌడ్స్ వధూవరులకై దేశ, విదేశ, 1వ, 2వ, డా॥ ఇంజనీర్, P.G., డిగ్రీ సం॥లకై సంప్ర॥ B.S. గౌడ్, హైదరాబాద్. ✆ 9246214511 (A)

ఓన్లీ మున్నూరుకాపు మ్యారేజ్ బ్యూరో, కరీంనగర్: డాక్టర్స్/ ఇంజనీర్స్/ NRI/ Govt. మీరు కోరిన పెళ్లి సంబంధాలకు సంప్ర: భ్రమరాంబ M.B. ✆: 99484 83542 (F)

కేవలం యాదవ, కురుమలకు మాత్రమే. మా వద్ద 1వ, 2వ, లేటు అన్ని రకముల సంబంధాలు కలవు. వైష్ణవి మ్యారేజ్ బ్యూరో, Hyd. ఫ్రీ రిజిస్ట్రేషన్ ✆ 9951817471. వాట్సప్: 7013435274. (A)

పద్మశాలి వధువు వరుల సంబంధాలకై padmashaliweddingbells.com లో ఫ్రీగా రిజిస్టర్ చేసుకోండి సర్వీసు ఫ్రీ. ✆ 8499930524 (A)

★ ★ ★

హాయ్
ఈనాడు
కరీంనగర్, ఆదివారం, ఫిబ్రవరి 25, 2018



తెలుగు కళామతల్లికి అలంకరించిన పూలదండలో ఓ పువ్వై నవ్వింది రకుల్‌ప్రీత్ సింగ్. అప్పుడు ఎవ్వరూ అనుకోలేదోమో ఆ నవ్వు సెలయేరై ఎంతో మందిని అలరిస్తుందని.., సునామీలా మారి దక్షిణాదిని ఏలే స్టార్ కథానాయిక అవుతుందని. 'వెంకట్రాది ఎక్స్‌ప్రెస్'తో యువతరం గుండెల్లోకి చాలా వేగంగా దూసుకువచ్చింది. అంతే వేగంగా స్టార్ హీరోల అందరితో నటించే అవకాశాల్ని అందిపుచ్చుకొంది. అందం... చలాకీతనంతో కుర్రకారు హృదయాలను ఆక్రమించిన రకుల్... బాలీవుడ్ వైపు అడుగులు వేసింది. ఇటీవలే విడుదలైన 'అయ్యారీ'లో ఆమె నటనకు మంచి గుర్తింపు లభించింది. ఎంత ఎదిగినా రకుల్ అంటే సింపుల్ అంటూ 'హాయ్'తో ముచ్చటించింది. చిన్ననాటి కబుర్లు, స్నేహితుల సంగతులు, ప్రేమ విషయాలు పంచుకుంది.

తెలుగు నేర్చుకోవడానికి ఓ మాత్ర వేసుకున్నా

జిమ్ అంటే ఇష్టం. నాకు దీని గురించి తెలుసు. మీరు రూ.పదికోట్లు ఇచ్చి నగల వ్యాపారం పెట్టమన్నా...వస్త్ర దుకాణం తెరవమన్నా నేను చేయలేను. నేను వేసుకొనే దుస్తుల గురించే నాకు అంతంతమాత్రంగా తెలుసు. ఫిట్‌నెస్ గురించి ఎంతో తెలుసుకున్నాను. ప్రపంచవ్యాప్తంగా ఫిట్‌నెస్‌కు సంబంధించిన అన్ని విషయాలపై అప్‌డేట్‌గా ఉంటాను. శరీరం ఫిట్‌గా ఉంటే మైండ్ బాగా పనిచేస్తుంది. బరువుతగ్గాలనో...మరింత నాజూగ్గా మారాలనో వ్యాయామాలు చేయను. రోజూ లేదా వారానికో ఐదు రోజులు వర్కవుట్స్ చేయాల్సిందే. గచ్చిబౌలిలో తొలి బ్రాంచ్ మొదలుపెట్టాను. తర్వాత కోకాపేట, విశాఖపట్టణంలోనూ పెట్టాను. అన్నింటికి మంచి స్పందన వస్తోంది.

సినిమా అంటే తెలియక...

పాకెట్ మనీ కోసం సినిమాల్లోకి రాలేదు కానీ మొదట్లో సినిమాల్ని సీరియస్‌గా తీసుకోలేదు. మిస్ ఇండియా తర్వాత సినిమా అవకాశం వస్తే 'ఆ డబ్బులతో కారు కొనుక్కోవచ్చు కదా..' అని ఒప్పుకొన్నాను. అంతేకానీ సినిమా అవకాశం ఎంత గొప్పదో తెలుసుకోలేకపోయాను. 'కొన్ని రోజులే చేస్తాను... ఎక్కువ రోజుల షూటింగ్ అంటే చదువుకి ఇబ్బంది అవుతుంది' అని చెప్పి కొన్ని పెద్ద సినిమా అవకాశాల్నీ వదులుకున్నాను.

● మీ బాల్యం సంగతులేంటి?

నా బాల్య జీవితం రెండేళ్లకు ఓ చోటకు మారుతూనే ఉంది. నాన్నకు ఆర్మీలో ఉద్యోగం కాబట్టి దేశమంతా తిరుగుతూనే ఉన్నాం. అందుచేత ప్రతిచోట స్నేహితులు ఉన్నారు. అప్పట్లో ఎంజాయ్‌మెంట్ అంటే గర్‌గర్ ఆడటం, స్నేహితులతో సినిమాలకు వెళ్లడం అనుకోలేదు. సాహసాలు చేయాలి. కొత్త ప్రదేశాలు చుట్టేస్తూ ఉండాలి. స్పోర్ట్స్ ఆడాలి..ఇవే నా సంతోషాలు. నా స్నేహితులంతా మిలటరీ కుటుంబంలోని వాళ్లే కాబట్టి. వాళ్లూ రెండేళ్లకు ఓ చోటకు మారుతూనే ఉన్నారు. అందరి లైఫ్ స్టైల్ ఒకేలా ఉండేది. ఆ పరిధిలోనే బాల్యాన్ని ఆస్వాదించాను.

● కాలేజీ రోజుల్లో ప్రేమాయణాలు ఏమైనా ఉన్నాయా?

అవకాశమే లేదు. చాలా తొందరగా సినిమాల్లోకి వచ్చేశాను. చదువుతుండగానే మోడలింగ్‌లోకి ప్రవేశించాను. అటువైపు అంతగా దృష్టిపెట్టలేదు.

● ఎవరైనా ఎప్పుడైనా ప్రేమిస్తున్నానని మీ వెంటపడ్డారా?

పడలేదు. నాకు ఒక్క ప్రేమలేఖ కూడా రాలేదు. 'ఏంటే మీకు వస్తున్నాయి కదా...నాకు ఎందుకు రావడం లేద'ని నా స్నేహితుల్ని అడిగేదాన్ని.

● స్టార్ హీరోయిన్ స్థాయికి ఎదిగిన మీకు ఒక్క ప్రేమలేఖ రాలేదంటే నమ్ముతారా?

అభిమానుల నుంచి చాలా వస్తాయి. 'మేడమ్ మీరంటే ఇష్టం..మిమ్మల్ని పెళ్లి చేసుకుంటాను' ఇలా చాలామంది చెప్పారు.

● మీ ఫ్రెండ్స్‌కు ప్రేమలేఖలు వస్తే ఏం చేసేవారు?

వాళ్ల ప్రేమకు సాయపడేదాన్ని.

● ఏ జంటనైనా కలిపారా?

నా ఐదుగురు స్నేహితుల్లో ఓ అమ్మాయి ప్రేమలో పడింది. ఇంట్లో వాళ్లు ఒప్పుకోకపోతే 'దిల్‌వాలే దుల్హనియా లేజాయేంగే..' రేంజ్‌లో వాళ్లను తీసుకుపోయి పెళ్లి చేయాలని ప్లాన్ చేశాం. చివరకు ఆ అమ్మాయి తల్లిదండ్రులు ఒప్పుకొన్నారు. తర్వాత కొన్ని రోజులకు 'ఇంతకంటే మంచి అబ్బాయిని మేం తీసుకురాలేం' అని ఆ అమ్మాయి తల్లిదండ్రులు నాతో చెప్పడం చాలా సంతోషంగా అనిపించింది.

● మీకూ ప్రేమించాలి అనిపించలేదా?

అనిపిస్తుంది. కానీ అవకాశం ఉండాలి కదా.. సరైన సమయానికి సరైనవాడు ఎప్పుడొస్తాడో. అమ్మకు చెబితే నీ పెళ్లి బాధ్యత మా మీద పెట్టొద్దు. నువ్వే చూసుకో అనేసింది. అంటే పనీ నేనే చేయాలి.. పెళ్లికొడుకుని నేనే వెతుక్కోవాలి.

● తెలుగు బాగా మాట్లాడేస్తున్నారు...నేర్చుకోవడానికి బాగా కష్టపడ్డారా?

లేదు... తెలుగు బాగా మాట్లాడే ఓ మాత్ర వేసుకున్నాను(నవ్వుతూ).

● ఆ మాత్ర ఎక్కడ దొరుకుతుందో తెలుగు రాని కథానాయికలకు చెప్పొచ్చు కదా?

అది రహస్యం. ఎలా చెప్పేస్తాను (నవ్వుతూ). నా స్నేహితులంతా హైదరాబాద్‌లోనే ఉంటారు. మేమంతా కూర్చొన్నప్పుడు జోకులు వేస్తే అర్థం కావాలి కదా.. నేనూ జోక్‌లు వెయ్యాలి కదా...అందుకే చకచకా నేర్చేసుకున్నాను. నా హిందీ గ్రూపులోనూ తెలుగులో పంచ్‌లు వస్తుంటాయి. వాటికి ఎలా సమాధానం చెప్పాలో అర్థం కాదు. అందుకే పంతంగా నేర్చుకున్నాను. ఇంకా నేర్చుకుంటున్నాను. సినిమా చేసేసి వెళ్లిపోకుండా హైదరాబాద్‌లోనే నివాసం ఉంటే.. నాయికలకు తెలుగు తొందరగా వస్తుందనేది నా అభిప్రాయం.

● మోడలింగ్ నుంచి వచ్చారు కదా... ఫ్యాషన్ రంగంలో ఇబ్బందులు ఎదురయ్యాయా?

నాకు అయితే రాలేదు. చిత్ర పరిశ్రమలోకి వచ్చే ముందు 'ఇక్కడ చెడ్డవాళ్లు చాలామంది ఉంటారు' అని చెప్పారు. నాకైతే ఈ రోజు వరకు అలాంటి వ్యక్తులు ఎదురుకాలేదు. మనం ఉండడాన్నే బట్టి ఎదుటివాళ్లు ఉంటారు.

● మీ తల్లిదండ్రుల నుంచి ఎలాంటి ప్రోత్సాహం ఉంటుంది?

మాటల్లో చెప్పలేనంత ప్రోత్సాహం లభిస్తుంది. కథల ఎంపికలో నిర్ణయం నాదే అయినా సినిమా కథ క్లుప్తంగా నాన్నతో చెబుతాను. నాన్న కూడా నన్ను చాలా ఆసక్తిగా గమనిస్తుంటారు. మొన్న ఆ కార్యక్రమంలో పింక్ డ్రెస్ వేసుకున్నావు బాగుంది.. తర్వాత ఓ రోజు బ్రౌన్ రంగు డ్రెస్ వేసుకున్నావు... అస్సలు బాగా లేదు...ఇంకెప్పుడు వేసుకోవద్దు' అంటారు.

ఎన్టీఆర్, రామ్‌చరణ్, రాజమౌళి కలయికలో రాబోతున్న చిత్రంలో మీరు నాయికయ్యే అవకాశాలున్నాయా?

ఏమో...తెలియదు. అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. రాజమౌళి నాకు ఇష్టమైన దర్శకుడు. ఆయన దర్శకత్వంలో నటించే అవకాశం వస్తుందంటే ఎందుకు కాదంటాను.

● సినిమాలకు సంబంధించి సలహాలు ఏమైనా ఇస్తారా?

నా సృజనాత్మక ఆలోచనలకు ఎప్పుడూ అడ్డురారు. నా ప్రతి సినిమా చూస్తారు. 'ఆ సీన్‌లో బాగా చేశావు...చాలా ఇంప్రూవ్ అయ్యావ్' అని చెబుతారు. నా విషయంలో నాన్నే పెద్ద విమర్శకుడు.

● సినిమాపై పెట్టుకొన్న అంచనాలు తారుమారైనప్పుడు ఆ ఫలితాన్ని ఎలా స్వీకరిస్తారు?

నేను అసలు అంచనాలే పెట్టుకోను. సినిమా హిట్ అయినా ఫ్లాఫ్ అయినా ఒకేలా తీసుకుంటాను. హిట్‌ను ఎలా సెలబ్రేట్ చేయాలో నాకు తెలియదు. 'హిట్ కొట్టారు కదా.. సెలబ్రేషన్స్ ఏంటి?' అని ఎవరైనా అడిగితే..హిట్ వస్తే కేక్ ఏమైనా కట్ చేయాలా అని అడుగుతాను. షారుఖ్‌ఖాన్ లాంటి స్టార్ హీరోకే ఎన్నో ఫ్లాఫ్‌లు వచ్చాయి. అంతమాత్రానికే ఆయన కెరీర్ ఇబ్బందుల్లో పడిందా?..ప్రేక్షకులు ఆయన సినిమాలు చూడటం మానేశారా..? లేదు కదా.. ఏ ఒక్కరి కారణంగానో సినిమా పోదు కదా. మన మీద మనకు నమ్మకం ఉంటే నిరాశలేకుండా ముందుకెళ్లిపోవడమే మంచిది. సినిమా పోయిందంటూ బాధపడే సమయాన్ని వేరే సినిమా కోసం ఉపయోగిస్తే ఆ పాత్రకైనా మరింత న్యాయం చేయగలుగుతాం. హిట్, ఫ్లాఫ్‌ల మధ్యే కెరీర్ అని నేను అనుకుంటే మాత్రం నటిగా నా ఎదుగుదల ఆగిపోయినట్టే.

● వ్యాపార రంగంలో మీకు స్ఫూర్తి ఎవరు?

ఎవ్వరూ లేరు. సినిమా విషయానికొస్తే కాజోల్ అంటే ఇష్టం. కెరీర్ దూసుకుపోతున్నప్పుడు పెళ్లి చేసుకొని పిల్లలు కని మళ్లీ సినిమాల్లోకి రావాలనుకుంటే ప్రేక్షకులు గొప్పగా స్వాగతించారు. ఇప్పుడు కాజోల్ నుంచి సినిమా వస్తుందంటే ప్రేక్షకులు ఎదురుచూస్తారు. నయనతార అంటే ఎంతో గౌరవం. ఆమె 'నేను సినిమాలు చేయను' అని చెప్పి మళ్లీ సినిమాల్లోకి వచ్చినా ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. పెళ్లయ్యాకా సమంత క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు. ఆమె చేతిలో నాలుగైదు సినిమాలు ఉన్నాయి.

● మీ సినీ ప్రయాణం సంతృప్తిగా అనిపిస్తోందా?

నాకు నచ్చినట్టే... నా ప్రయాణంలో ఎప్పుడూ వెనక్కి తిరిగిచూసుకోను. ముందుకే వెళతాను. ఇక సంతృప్తి అంటారా... ఇది చాలు అని సంతృప్తి పడితే కెరీర్ ఎదుగుదల అక్కడితో ఆగిపోతుంది. నాకు ఇంకా ఇంకా చేయాలని ఉంది. నటిగా సాధించాల్సింది చాలా ఉంది.

● నటిగా ఎంతశాతం విజయం సాధించానని అనుకుంటున్నారు?

వందశాతం నటి అంటే ఇలా ఉండాలనే కొలమానం ఏముంది. తెలుగులో మంచి పేరు తెచ్చుకుంటే తమిళంలో తెచ్చుకోవాలని ఉంటుంది. అక్కడా సత్తా చాటితే బాలీవుడ్‌లో జెండా ఎగరేయాలని అనిపిస్తుంది. ఇంకా కృషి చేస్తే ప్రపంచ నటి అయ్యే అవకాశం ఉంటుంది కదా అనిపిస్తుంది. అందుకే ఇంత శాతం విజయం సాధించాను అని లెక్కలు వేసుకోవడం మానేసి ఓ ఫైర్‌తో నటిస్తూనే ఉండాలి. ఆ తర్వాత మిగిలిన విషయాలు ఆ దేవుడు చూసుకుంటాడు.

● కొత్త కథానాయికలు వెండితెరపై సత్తా చాటుతున్నారు...మీ మధ్య పోటీ ఎలా ఉంది?

పోటీ ఉండటమే మంచిది. ఇతర నటులతో పోటీ అనే మాటే నాకు నచ్చదు. నాతో నాకే పోటీ. నా గత సినిమాకీ, ఇప్పటికీ బాగా నటించానా? తెలుగు బాగా నేర్చుకున్నానా? ఇంతకుముందు చేసినదానికంటే మంచి పాత్ర వచ్చిందా? ఇదే చూసుకుంటాను. నాలోని నటినే ఇంకా పరుగులు పెట్టిస్తాను. కొత్త కథానాయికలు ఎవరు బాగా చేసినా కచ్చితంగా అభినందిస్తాను. ఇది ఓ మంచి నటికి ఉండాల్సిన లక్షణం. చిత్ర పరిశ్రమకీ మంచిది.

● పదేళ్లుగా చిత్ర పరిశ్రమలో కొనసాగుతున్న కథానాయికల విజయ మంత్రం ఏంటనుకుంటున్నారు?

వాళ్ల విజయమంత్రం నాకు తెలియదు. నేను ఎవర్నీ అనుసరించను. నయనతార, అనుష్క లాంటి వాళ్లను స్ఫూర్తిగా తీసుకుంటాను. ఒంటిచేత్తో సినిమాకీ విజయాన్ని అందించే సత్తా ఆ ఇద్దరిలోనూ ఉంది. సినిమాలో హీరో ఉన్నా లేకున్నా వాళ్ల సినిమాను అంగీకరిస్తారు. సినిమా భారం మొత్తం భుజాలపై ఎత్తుకొని బాక్సాఫీసు వద్ద కాసులు కురిపించే సత్తా ఉన్న నాయికలు ఆ ఇద్దరూ. ఇంక నా పదేళ్ల భవిష్యత్తు ఎలా ఉంటుందో అనే ఆలోచన లేదు. ఏ రోజు సెట్‌లో ఏం చేయాలో ఆ రోజే ఆలోచిస్తాను. నా పని నేను సరిగ్గా చేసుకుంటా పోతే పదేళ్లైనా, పదిహేనేళ్లయినా కొనసాగొచ్చు.

● సినిమా షూటింగ్‌లతో కుటుంబ జీవితం కోల్పోతున్నట్లు అనిపిస్తుందా?

విదేశాలకు షూటింగ్‌కెళితే అమ్మ నాతోనే ఉంటుంది. హైదరాబాద్‌లో ఉంటే నెలకోసారి అమ్మానాన్న వచ్చి చూసి వెళుతుంటారు. వాళ్లతో రోజుకి నాలుగుసార్లు ఫోన్‌లో మాట్లాడుతుంటాను.

– సుధాకర్‌రెడ్డి మల్లిడి



తమ్ముడు కాదు స్నేహితుడు

నా తమ్ముడి పేరు అమన్. అక్కాతమ్ముళ్లలా కంటే స్నేహితుల్లా ఉంటాం. నాతో అన్ని విషయాలు పంచుకొంటాడు. కొన్నిసార్లు మరీ క్లోజ్‌ఫ్రెండ్‌లా వ్యక్తిగత విషయాలు చెప్పేస్తుంటాడు. ఓరే నేను మీ అక్కను రా..'అనగానే సరదాగా ఓ నవ్వు నవ్వేస్తాడు. భావజాలం విషయంలో ఇద్దరం ఒకటి కాదు. నాకు చదువంటే ఇష్టం. వాడు పాస్ కావడం గగనం అయిపోయేది.

పిసినారి అనేవారు

నా స్నేహితులు నన్ను చాలా పిసినారి అనేవారు. విచ్చలవిడిగా పార్టీలు, షాపింగ్ అంటూ ఖర్చు చేసేదాన్ని కాదు. నాకు డబ్బు విలువు తెలుసు. ఆర్మీలో ఉద్యోగం చేస్తూ నెల జీతంతో బతికే కుటుంబం నుంచి వచ్చాను. ఎప్పుడు..ఎక్కడ..ఎంత ఖర్చు పెట్టాలో అంతే చేస్తాను

లెక్కలతో ఆడుకునేదాన్ని

ఒకవేళ సినిమాల్లోకి రాకపోయినా నా కెరీర్ బాగానే ఉండేదేమో. ఇప్పుడున్న స్థాయి, పేరు ప్రతిష్ఠలు లేకపోవచ్చు కానీ కెరీర్ అయితే బాగానే ఉండేదని నా నమ్మకం. చక్కగా చదివేదాన్ని. ఆటలు బాగా ఆడేదాన్ని. చదువుతో పాటు సంగీతం, కరాటే, గుర్రపు స్వారీ, లాంగ్ టెన్నిస్, హార్మోనియం ఇలా చాలా నేర్చుకున్నాను. జాతీయ స్థాయిలో గోల్ఫ్ ఆడాను. ఎంబీఏ ఫైనాన్స్ చేశాను. నాకు లెక్కలంటే చాలా ఇష్టం. ఫజిల్స్‌తో ఆడుకునేదాన్ని

నిఖిల్‌ని చూస్తే పక్కింటి కుర్రాడో, కాలేజీలో ఎదురయ్యే స్నేహితుడో, మైదానంలో పలకరించే ఆటగాడిలానో కనిపిస్తాడు. భుజాన బ్యాగ్ వేసుకుంటే కాలేజీ విద్యార్థి అయిపోతాడు. కాస్త గెడ్డం పెంచితే... మాస్ లుక్‌లోకి మారిపోతాడు. గులాబీ చేతికిస్తే... అల్లరి ప్రేమికుడి అవతారం ఎత్తుతాడు. అందుకే.. నిఖిల్ కోసం రకరకాల కథలు తయారవుతుంటాయి. ప్రతీ కథలోనూ, ప్రతీ పాత్రలోనూ తనదైన మార్క్ చూపిస్తూనే ఉన్నాడు. ప్రస్తుతం 'కిరాక్ పార్టీ' పనుల్లో బిజీ బిజీగా ఉన్న నిఖిల్‌ని పలకరిస్తే బోలెడో కబుర్లు చెప్పాడు. ప్రేమ, పెళ్లి, సినిమాలు ఇలా అనేక అంశాలపై మనసు విప్పాడు.

■ 'కిరాక్ పార్టీ' సంగతులేంటి?

'హ్యాపీడేస్' తరవాత నేను చేసిన కాలేజీ కథ ఇది. అయితే రెండింటికీ అసలు సంబంధమే ఉండదు. యువతరానికి కాలేజీ జీవితాలు, అందులోని ప్రేమలు, విద్యార్థి రాజకీయాలు, నాయకత్వ లక్షణాలు.. ఇలా అన్నీ చర్చించాం. నాతో పాటుగా ఆరుగురు కుర్రాళ్లు ఈ సినిమాలో నటించారు. వాళ్లందరినీ భవిష్యత్తులో హీరోలుగా చూడొచ్చు.. అంత బాగా నటించారు. మార్చిలో ఈ సినిమా విడుదల అవుతుంది. వేసవికి చాలా సినిమాలు బరిలో దిగుతున్నాయి. అయితే ప్రతీ సినిమాకీ చోటు ఉంది. కాలేజీ విద్యార్థులందరినీ 'కిరాక్ పార్టీ' అలరిస్తుందని నా నమ్మకం.

నా పెళ్లి మూడుసార్లు చేశారు



■ యువతరం కథానాయకుల్లో ఎవరినైనా చూసి అసూయ పడ్డారా?

అలాంటిదేం లేవండీ. ఎందుకంటే రామ్‌చరణ్, బన్నీ, నాని, శర్వా, నరేష్.. మేమంతా చాలా సన్నిహితంగా ఉంటాం. ప్రతి ఒక్కరి విజయాన్ని మరొకరు ఆస్వాదిస్తాం. నేను రోజుకి కనీసం ఓ కథ వింటా. అన్ని సినిమాలూ నేనే చేయలేను కదా? ఏడాదికి మూడు సినిమాలు చేస్తే గొప్ప. మాలో మాకు ఎప్పుడూ పోటీ లేదు.. రాదు. 'శతమానం భవతి' చూసి.. శర్వా భలే ఛాన్స్ కొట్టేశాడే అనుకున్నా. నాకు నిజంగా అలాంటి కథలంటే చాలా ఇష్టం. మన కుటుంబ బంధాల్ని తెరపై చాలా అందంగా చూపించారు అందులో. శర్వా చాలా బాగా నటించాడు.

■ ఈ తరానికి రాజకీయాలపై ఎంత వరకూ అవగాహన ఉండాలి?

రాజకీయాల గురించి తెలుసుకోవడం చాలా అవసరం. మనకు ఎవరి వల్ల మేలు జరుగుతుంది? ఎవరొస్తే బతుకులు బాగుపడతాయి అని ఆలోచించాలి. పది మందికి చెప్పాలి. మన అభిమాన సినిమా వస్తే.. తొలి రోజు తొలి షో కోసం ఎంతగా ఎదురు చూస్తామో, ఎన్నికల సమయంలో ఓటు వేయడానికి అంతే ఉత్సాహం చూపించాలి.

■ సినిమా కాకుండా.. వేరే రంగం ఎంచుకోమంటే?

'నువ్వు నాకు నచ్చావ్'లో వెంకటేష్ డైలాగ్ గుర్తుంది కదా? 'ఐ ఏ ఎస్.. ఐ పీఎస్..' అంటూ కలరింగు ఇస్తారు. నేనూ అదే టైపు. నిజంగానే నేను బాగా చదివేవాడ్ని. సివిల్ సర్వీసెస్ అంటే ఇష్టం. ఒకవేళ సినిమాల్లోకి రాకపోయి ఉంటే.. ఆ రంగంలో స్థిరపడేవాడ్ని.

■ మిమ్మల్ని అభిమానం పేరుతో ఇబ్బంది పెట్టిన అమ్మాయి ఎవరైనా ఉన్నారా?

అమ్మాయిలు చాలా మంచివాళ్లు. అబ్బాయిలే వాళ్లని ఇబ్బంది పెడుతుంటారు. నాకెప్పుడూ ఏ అమ్మాయి వల్ల ఇబ్బందులు ఎదురు కాలేదు. అమ్మాయిలంతా బంగారాలే. కాకపోతే మనమే వాళ్లని సరిగా అర్థం చేసుకోవడం లేదు.

■ మీ జీవితాన్ని పంచుకోవాలంటే ఆ అమ్మాయిలో ఎలాంటి లక్షణాలుండాలి?

నా స్నేహితుల జాబితాలో అమ్మాయిలూ ఉన్నారు. అయితే వాళ్లని 'వీళ్లు అమ్మాయిలు' అనే దృష్టితో ఎప్పుడూ చూడలేదు. మాతో అంతలా కలిసిపోతారు. నన్ను అర్థం చేసుకొనే అమ్మాయి అయితే చాలు. అదొక్కటీ చాలా సమస్యల్ని పరిష్కరిస్తుంది. సినిమావాళ్ల జీవితాలు ఎలా ఉంటాయో తెలుసుకున్న అమ్మాయి అయితే బెటర్. ఎందుకంటే షూటింగుల పేరుతో వారాల తరబడి ఇంటి ముఖం చూడం. తెరపై హీరోయిన్‌తో కాస్త క్లోజ్‌గా ఉండాల్సివస్తుంది. అలాంటప్పుడు నన్ను అపార్థం చేసుకోకూడదు కదా..?

■ అలాంటి అమ్మాయిని చూసుకున్నారా... ఇంతకీ పెళ్లెప్పుడు?

మీడియా దయ వల్ల ఇప్పటికే మూడు సార్లు నాకు పెళ్లి జరిగిపోయింది (నవ్వుతూ). ఓ అమ్మాయిని కలిసి సరదాగా మాట్లాడితే.. 'నిశ్చితార్థం అయిపోయింది' అంటూ రాసేస్తున్నారు. నా పెళ్లి ఎప్పుడు చేసుకున్నా రహస్యంగా మాత్రం చేసుకోను కదా.. అందర్నీ పిలిచి ఘనంగానే చేసుకుంటా.

■ పెళ్లి ఎలా చేసుకోవాలన్న విషయంపై ప్రత్యేకమైన ఆలోచనలున్నాయా?

ఆ చాలా ఉన్నాయి.. (నవ్వుతూ). ఎక్కడో దూరంగా విదేశాల్లో పెళ్లి చేసుకోవాలన్న ఆలోచన లేదు గానీ... మనవాళ్లందరి మధ్య, అందరినీ పిలిచి.. చాలా ఘనంగా చేసుకోవాలని మాత్రం ఉంది.

■ సెట్లో కథానాయికలెవరినైనా ఏడిపించిన సందర్భాలున్నాయా?

అఖిల్ మంచి బాలుడు.... అని మా హీరోయిన్లు చెబుతుంటారు వినలేదా..? నిజంగానే మంచోడ్ని. సెట్లో ఏడిపించడాలు, అల్లరి చేయడాలూ ఉండవు. ఎందుకంటే తరువాతి సీన్ ఏమిటి? అనే టెన్షన్ నాలో ఎక్కువగా ఉంటుంది. కాకపోతే... 'ఎక్కడికి పోతావు చిన్నవాడా' టైమ్‌లో మాత్రం హెబ్బా పటేల్, నందితా శ్వేతలకు చిన్న పాటి క్లాస్ తీసుకోవాల్సివచ్చింది. వాళ్లు ప్రమోషన్లకు సరిగా వచ్చేవారు కాదు, వాళ్ల ఇబ్బందులేవో వాళ్లకు ఉండేవి. ఆ విషయం తెలిసి.. 'సినిమా ముఖ్యం.. మనం దాన్ని కాపాడుకోవాలి కదా' అంటూ కాస్త గట్టిగానే మాట్లాడా. ఆ తరవాత వాళ్లు ప్రమోషన్లలో చురుగ్గా పాల్గొన్నారు కూడా.

– మహమ్మద్ అన్వర్
ఫొటోలు: మధు

ఈనాడు సినిమా

రాజీ పడితే.. తేడా కొట్టేస్తుంది!


అనుష్క

'కథ నచ్చాలి.. పాత్ర బాగుండాలి..' ఇలా సినీ తారలు రకరకాల షరతులు పెడుతుంటారు. అగ్ర కథానాయికలకు ఇలాంటివి చాలా ఉంటాయి. అనుష్క అయితే 'నా పాత్ర ఒక్కటే కాదు.. అన్నీ బాగుండాలి' అంటోంది. ఇటీవల 'భాగమతి'తో తన ఖాతాలో మరో విజయాన్ని జమ చేసుకుంది అనుష్క. తను మాట్లాడుతూ "కథ, దర్శకుడు, నిర్మాత, కథానాయకుడు.. వీళ్లంతా ముఖ్యమే. అయిదు వేళ్లూ కలిస్తేనే పిడికిలి. అలా అన్నీ కలిసొస్తేనే మంచి చిత్రాలు సాధ్యం అవుతాయి. 'నా పాత్ర బాగుంటే చాలు' అనుకుంటే నా ఒక్కదానికే గుర్తింపు వస్తుందేమో. సినిమా ప్రేక్షకుల్లోకి వెళ్లాలంటే అన్ని విభాగాలూ కలసి పనిచేయాలి. మంచి కథకు మంచి నిర్మాత అవసరం. పేరున్న సంస్థల్లో పనిచేయడంలో గొప్ప సౌలభ్యం ఉంటుంది. ఆ చిత్రాన్ని వాళ్లు వేరే స్థాయిలో నిలబెడతారు. అయితే అలాంటి సందర్భాలు, అవకాశాలు చాలా అరుదుగా వస్తుంటాయి. కొన్ని సందర్భాల్లో రాజీ పడి పనిచేయాల్సివస్తుంది. అలాంటప్పుడు ఫలితాల్లోనూ తేడా కనిపిస్తుంది" అంది.

అంజలిగా మారిన ఎస్వీఆర్

అప్పటి ముచ్చట!


ఎస్వీ రంగారావు

'మాయా బజార్'లో ఘటోత్కచుడు మాయ శశి రేఖ రూపంలో నానా అల్లరీ చేయడం కథలో భాగం. అలా స్త్రీ, పురుష పాత్రలు పరస్పరం మారిన సందర్భాలు చాలా సినిమాల్లో ఉన్నాయి. కానీ పురుష పాత్ర ప్రధానంగా రాసుకున్న కథతో కొంతమేర చిత్రీకరణ పూర్తి చేసిన తర్వాత అది స్త్రీ పాత్రగా మారిన ఓ సందర్భం ఇది. కథలో ప్రధాన పాత్ర రామభక్తుడు. అనాథలైన ఓ తల్లికీ, ఆమె కుమార్తెకూ తన ఇంట ఆశ్రయం ఇస్తాడు. ఇరవయ్యేళ్ల పాటు కంటికి రెప్పలా కాపాడతాడు. చివరకు ఆ అమ్మాయికి పెళ్లి చేసే సమయానికి ఆ తల్లీ, కూతుళ్లు తన కుమారుడిని హత్య చేసిన దుర్మార్గుడి భార్యాబిడ్డలని తెలుస్తుంది. తీవ్రమైన ఘర్షణ నేపథ్యంలో ఆ రామభక్తుడు నిండు మనసుతో వారిని క్షమించి ఎప్పటిలాగే ఆదరిస్తాడు. ఇదీ ఇతివృత్తం. ఎస్వీ రంగారావు ప్రధాన పాత్రలో మొదటి షెడ్యూల్ పూర్తి అయింది. రెండో షెడ్యూల్ నాటికి ఎస్వీఆర్ మరణించడంతో చిత్రం ఆగిపోయే పరిస్థితి ఏర్పడింది. అప్పుడు దుక్కిపాటి మధుసూదనరావు, రచయిత గొల్లపూడి మారుతీరావు కలిసి చర్చించుకుని ఎస్వీఆర్ పాత్రను మహిళా పాత్రగా మార్చి అంజలీ దేవితో ఆ చిత్రాన్ని పూర్తి చేశారు. అదే 1975లో విడుదలైన లలితా మూవీస్ వారి 'చల్లని తల్లి' చిత్రం.

- శ్రీవత్స

ఛార్జీలు తగ్గించే వరకు సినిమాలివ్వం!

"వేల కోట్ల రూపాయలతో తెరకెక్కుతున్న ఆంగ్ల చిత్రాలకి ఉచితంగా డిజిటల్ సేవలు అందిస్తున్నారు. ప్రాంతీయ చిత్రాలకేమో ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ఛార్జీలు తగ్గించేవరకు డిజిటల్ సర్వీసు ప్రొవైడర్లకి సినిమా కంటెంట్ ఇచ్చే ప్రసక్తే లేదు. ఈ నిర్ణయానికి పరిశ్రమకి చెందిన అన్ని విభాగాలు మద్దతుగా నిలిచాయ"న్నారు తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి అధ్యక్షుడు జెమిని కిరణ్. శుక్రవారం బెంగళూరులో డిజిటల్ సర్వీసు ప్రొవైడర్లతో జరిపిన చర్చలు విఫలం కావడంతో, తదుపరి కార్యాచరణపై శనివారం హైదరాబాద్‌లోని తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి కార్యాలయంలో మండలి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రదర్శనకారులు, పంపిణీదారులు, నిర్మాతలు, స్టూడియో నిర్వాహకులు ఈ సమావేశానికి హాజరయ్యారు. మార్చి 2 నుంచి డిజిటల్ ప్రొవైడర్లకి సినిమా కంటెంట్‌ని ఇవ్వకూడదన్న నిర్ణయానికి అందరూ మద్దతు తెలిపారు. డిజటల్ ఛార్జీలు తగ్గించి సేవలు అందించేందుకు కొత్త సర్వీసు ప్రొవైడర్లు ముందుకొస్తే వాళ్ల ద్వారా సినిమాల్ని ప్రదర్శించే ప్రయత్నాల గురించి త్వరలోనే ఓ నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. పరిశ్రమ మంచి కోసమే చేస్తున్న పని కాబట్టి, కొన్ని రోజులు ఇబ్బందులు ఎదురైనప్పటికీ సహకారం అందించాలని జెమినీ కిరణ్ ఈ సందర్భంగా కోరారు. దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాలకి చెందిన చిత్ర పరిశ్రమలూ ఒక తాటిపైన నిలిచి మార్చి 2 నుంచి డిజిటల్ సర్వీసు ప్రొవైడర్లెవరికీ సినిమా కంటెంట్ ఇవ్వకూడదని నిర్ణయించినట్టు ఆయన తెలిపారు.

బంద్‌కి మద్దతు ఇస్తాం

"క్యూబ్, యుఎఫ్‌ఓ, పిఎక్స్‌డి డిజిటల్ ప్రొవైడర్ సంస్థలతో జరిపిన చర్చలు విఫలమైన నేపథ్యంలో ఆయా సంస్థలకి కంటెంట్ ఇవ్వరాదనీ, మార్చి 2 నుంచి థియేటర్లు బంద్ చేయాలని దక్షిణాది చిత్రపరిశ్రమలు తీసుకున్న నిర్ణయానికి మద్దతుని ప్రకటిస్తున్నామ"ని తెలంగాణ చలనచిత్ర వాణిజ్య మండలి అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ "గత పదేళ్ల నుంచి డిజిటల్ విధానంలోని అవకతవకలపై పోరాటం సాగిస్తూనే ఉన్నాం. నేను వారం రోజుల పాటు నిరాహారదీక్షను కూడా చేశా. ఇప్పటికి డిజిటల్ దోపిడీపై దక్షిణాది చిత్రపరిశ్రమలు పోరాటాన్ని సాగించడం సంతోషంగా ఉంది. ఐదేళ్లపాటు వర్చువల్ ప్రింట్ ఫీజలు వసూలు చేస్తామనీ, ఆ తర్వాత క్రమేపీ ఫీజలు తగ్గిస్తూ, కొన్నాళ్ల అనంతరం ఉచితంగానే సేవలు అందిస్తామంటూ ఆ సంస్థలు హామీలిచ్చాయి. అయితే వాటిని విస్మరించి ఛార్జీల్ని పెంచుతూ పోతున్నాయి. బాలీవుడ్‌లో ఈ దోపిడీ లేదు. ఇంగ్లిషు సినిమాలను ఉచితంగానే ప్రదర్శిస్తున్నాయి. అందుకే దక్షిణాది చిత్రపరిశ్రమలు సంఘటితమై నిరసనగా థియేటర్ల బంద్‌ను ప్రకటించాయి. వారానికి రెండు వేల రూపాయలకే డిజిటల్ సేవలను అందించేందుకు పలు కంపెనీలు సిద్ధంగా ఉన్నాయి. ఇలాంటి ప్రత్యామ్నాయ మార్గాల్ని ఇంకా అన్వేషించాల"న్నారు. తెలంగాణ చలనచిత్ర వాణిజ్య మండలి కార్యదర్శి సాయివెంకట్ మాట్లాడుతూ "ఈ డిజిటల్ పద్ధతి వల్ల రూ.ఏడెనిమిది లక్షలు ఎదురు ఖర్చు పెట్టి సినిమాని విడుదల చేయాల్సివస్తోంది. డిజిటల్ సేవలు ఉచితంగా అందుబాటులోకి వస్తే చిన్న సినిమాలు విడుదలకి నోచుకుంటాయ"న్నారు.


సాయివెంకట్, ప్రతాని రామకృష్ణ గౌడ్

బెర్తులు ఖాయం వేసవంతా వినోదం


నాగార్జున


రజనీకాంత్


మహేష్‌బాబు


రాంచరణ్


అల్లు అర్జున్

కొత్త సినిమాలకి తెలుగు సీమలో కొదవేం లేదు. ప్రతి శుక్రవారం ఒకట్రెండు కొత్త పోస్టర్లు దర్శనమిస్తూ థియేటర్లకి ఆహ్వానం పలుకుతూనే ఉంటాయి. కానీ అక్కడ ప్రముఖ తారల పోస్టరు కనిపించినప్పుడే అసలు సిసలు సందడి మొదలవుతుంటుంది. అభిమానులు ఆ ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తూ బాక్సాఫీసుని కళకళలాడిస్తుంటారు. స్టార్ కథానాయకుల చిత్రాలకున్న సత్తా అదే. ప్రతి వారం పక్కాగా అగ్ర కథానాయకుల చిత్రాలు తెరపైకి దూసుకొస్తుంటే ఆ సందడి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాలా? సినిమా భాషలో టాప్ లేచిపోవడం అంటే అదే, బాక్సులు బద్దలు కావడం అంటే అదే! ఇదంతా జరగాలంటే వేసవి రావాల్సిందే. చిత్రసీమకు అతి పెద్ద సీజన్ కాబట్టి వేసవిని లక్ష్యంగా చేసుకొని అగ్ర కథానాయకుల చిత్రాలు శరవేగంగా ముస్తాబవుతుంటాయి. ఈసారీ అదే తంతే. మార్చి, ఏప్రిల్, మే మాసాల్లో ప్రతివారం కనీసం ఓ కొత్త చిత్రం బాక్సాఫీసుని హోరెత్తించబోతోంది. అందులో అగ్ర కథానాయకులు నటించిన చిత్రాలే ఎక్కువగా ఉన్నాయి. అందుకే ఈ సీజన్‌పై పరిశ్రమ బోలెడన్ని ఆశలు పెట్టుకొంది!


నితిన్


నాని


కల్యాణ్ రామ్


బెల్లంకొండ శ్రీనివాస్

ఈసారి సంక్రాంతి తెలుగు చిత్రసీమని నిరాశపరిచింది. గతేడాది రూ.200 కోట్లు షేర్‌ని అందించి పరిశ్రమకి కొత్త ఉత్సాహాన్నిస్తే, ఈసారి మాత్రం నష్టాల్నే మిగిల్చింది. దాంతో పరిశ్రమ వర్గాల ఆశలన్నీ ఇప్పుడు కీలకమైన వేసవిపైనే. ఈ సీజన్‌లో వచ్చే సినిమాలు అంచనాలకి తగ్గట్టుగా ఆడితేనే పరిశ్రమ ఊపిరి తీసుకొంటుంది. రాబోయే చిత్రాలన్నీ సంచలనాలు నమోదు చేయడమే లక్ష్యం అన్నట్టుగా కనిపిస్తూ ప్రేక్షకుల్లోనూ, పరిశ్రమలోనూ అంచనాలు పెంచుతున్నాయి. మార్చి 16 నుంచే వేసవి సందడి షురూ కాబోతోంది. మూడు నెలల్లోనే రూ.450 కోట్లకి పైగా వ్యాపారం జరిగే అవకాశాలున్నాయని సినీ వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి.

మార్చి హంగామా

విద్యార్థుల చేతికి అప్పుడే హాల్‌టిక్కెట్లు అందాయి. పరీక్షా కేంద్రాల్ని చూసుకొనే పనిలో పడ్డారు. చిత్రసీమ రాసే పెద్ద పరీక్షకి మాత్రం టైమ్ టేబుల్ మొన్ననే పక్కాగా సిద్ధమైంది. మహేష్‌బాబు, అల్లు అర్జున్ చిత్రాల విడుదల తేదీలు ఖరారు కావడంతో ఏయే సినిమాలు ఎప్పుడు విడుదల కానున్నాయనే విషయంపై ఓ స్పష్టత వచ్చింది. ఇక టైమ్ టేబుల్ ప్రకారం సినిమాల్ని విడుదల చేయడమే మిగిలింది. మార్చి 16న నిఖిల్ కథానాయకుడిగా నటించిన 'కిరాక్ పార్టీ' విడుదల కాబోతోంది. కన్నడలో విజయవంతమైన 'కిరిక్‌పార్టీ'కి రీమేక్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. మార్చి 23న కల్యాణ్‌రామ్ 'ఎమ్.ఎల్.ఎ'గా వినోదాలు పంచబోతున్నారు. కొత్త దర్శకుడు ఉపేంద్రమాధవ్ తెరకెక్కించిన ఈ చిత్రం 'పటాస్' తరహాలో వినోదాన్ని పంచబోతోందని సమాచారం. మార్చి 30న 'రంగస్థలం 1985' విడుదలవుతోంది. స్టార్ దర్శకుడు సుకుమార్ దర్శకత్వంలో స్టార్ కథానాయకుడు రామ్‌చరణ్ నటించిన చిత్రం కావడంతో 'రంగస్థలం 1985'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అసలు సిసలు వేసవి సందడి ఈ చిత్రంతోనే మొదలయ్యే అవకాశాలున్నాయి. రామ్‌చరణ్, సమంత ఇప్పటివరకు కనిపించని ఓ కొత్త లుక్‌తో ఈ చిత్రంలో దర్శనమివ్వబోతున్నారు. 1985 నేపథ్యంలో ఓ పల్లెటూరి కథతో రూపొందుతున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. సంక్రాంతి చిత్రాల తర్వాత ఆ స్థాయి అంచనాలతో విడుదలవుతున్న తొలి చిత్రమిదే. అందుకే పరిశ్రమ వర్గాలు సైతం ఈ చిత్రం ఫలితం గురించి ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి.

మహేష్, రజనీ చిత్రాలు


సెలవులు మొదలైపోతాయి కాబట్టి ఏప్రిల్ మాసంలో ఎప్పుడూ కొత్త చిత్రాల జోరు కనిపిస్తుంటుంది. ఈసారి కూడా ఈ నెలలో పెద్దయెత్తున చిత్రాలు విడుదల కాబోతున్నాయి. ఏప్రిల్ 5న నితిన్ 'ఛల్ మోహన్ రంగ', 13న నాని 'కృష్ణార్జున యుద్ధం', 20న మహేష్‌బాబు 'భరత్ అనే నేను', 27న రజనీకాంత్ 'కాలా' విడుదలవుతున్నాయి. నితిన్, నాని ఇద్దరూ స్టార్ కథానాయకుల స్థాయిలో బాక్సాఫీసుని ప్రభావితం చేస్తుంటారు. త్రివిక్రమ్ కథతో, కృష్ణ చైతన్య దర్శకత్వంలో తెరకెక్కిన 'ఛల్ మోహన్ రంగ', మేర్లపాక గాంధీ దర్శకత్వంలో నాని ద్విపాత్రాభినయం చేసిన 'కృష్ణార్జున యుద్ధం' చిత్రాలపై మంచి అంచనాలున్నాయి. ఇక మహేష్ నటించిన 'భరత్ అనే నేను' గురించి అభిమానులు ఎదురు చూస్తున్నారు. 'శ్రీమంతుడు' కలయికలో తెరకెక్కిన చిత్రం కావడంతో సహజంగానే అభిమానులు రికార్డుల్ని కొత్తగా రాసుకోవడానికి సిద్ధమైపోతున్నారు. మహేష్ ఈ చిత్రంలో ముఖ్యమంత్రిగా సందడి చేయబోతున్నారు. రజనీకాంత్ '2.ఓ'తో ఈసారి వేసవి వినోదాలు పంచుతాడని ఆశించారంతా. కానీ ఆ చిత్రానికి సంబంధించిన నిర్మాణానంతర కార్యక్రమాలు కొలిక్కి రాకపోవడంతో 'కాలా' ముందుకొచ్చింది. రజనీతో 'కబాలి' తెరకెక్కించి, విజయాన్ని సొంతం చేసుకొన్న పా.రంజిత్ దర్శకత్వం వహించిన చిత్రమిది. రజనీ అల్లుడు ధనుష్ నిర్మించారు. ఇప్పటికే విడుదలైన 'కాలా' లుక్ గురించి చర్చ మొదలైంది. మార్చి 1న టీజర్‌ని విడుదల చేయబోతున్నారు. రజనీ చిత్రాలు తెలుగులో విశేషంగా ఆదరణ పొందుతుంటాయి. అందుకే రజనీ 'కాలా' గురించి తెలుగు బాక్సాఫీసు ఎదురు చూస్తోంది.

సినిమా సినిమానే.. క్రికెట్ క్రికెట్టే..

జూన్ అంటే వేసవి సీజన్ ముగిసినట్టుగా పరిగణిస్తుంటాయి పరిశ్రమ వర్గాలు. సెలవులు పూర్తవడంతో పాటు.. విద్యార్థులకి సంబంధించి అడ్మిషన్ల సందడి మొదలవుతుంది కాబట్టి ఇక ఆ నెలలో అగ్ర కథానాయకుల చిత్రాల హంగామా తక్కువ. వేసవి లక్ష్యంగా సిద్ధం చేసుకొన్న చిత్రాల్ని సాధ్యమైనంత వరకు మేలోనే విడుదల చేస్తుంటారు. ఈసారి కూడా మేలో బాక్సాఫీసు దగ్గర సందడి జోరుగా ఉంటుంది. మే 4న అల్లు అర్జున్ 'నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా' విడుదలవుతోంది. రచయిత వక్కంతం వంశీ దర్శకుడిగా పరిచయమవుతున్న చిత్రమిది. అల్లు అర్జున్ సైనికుడిగా కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై ఆసక్తిని పెంచేశాయి. మే 12న బెల్లంకొండ శ్రీనివాస్ కథానాయకుడిగా శ్రీవాస్ దర్శకత్వం వహించిన 'సాక్ష్యం' విడుదలవుతోంది. ప్రకృతి నేపథ్యంలో మాస్ అంశాలతో రూపొందుతున్న చిత్రమిది. మే 18న విజయ్ దేవరకొండ 'టాక్సీవాలా' విడుదలవుతోంది. గోపీచంద్ 'పంతం', నాగచైతన్య 'సవ్యసాచి'తో పాటు, నాగార్జున్ - రామ్‌గోపాల్ వర్మ కలయికలో రూపొందుతున్న చిత్రాలు మే చివరి వారంలోనే ప్రేక్షకుల ముందుకొచ్చేందుకు ముస్తాబవుతున్నాయి. ఇదివరకు వేసవి సినిమాలకి ఐపీయల్ గట్టిపోటీనిచ్చేది. ఐపీయల్ ఆరంభంలో థియేటర్లు వెలవెలబోయాయి కూడా. అయితే క్రమంగా ప్రేక్షకులు సినిమా సినిమానే, క్రికెట్ క్రికెట్టే అన్నట్టుగా రెండింటినీ చూడటం మొదలుపెట్టారు. దాంతో కొన్ని సీజన్లుగా సినిమాలపై ఐపీయల్ ప్రభావం పెద్దగా కనిపించడం లేదు. దాంతో ఏప్రిల్ 7న మొదలయ్యే ఐపీయల్ గురించి తెలుగు చిత్రసీమ పెద్దగా కంగారు పడటం లేదు. అయితే ఈసారి డిజిటల్ కంటెంట్ ప్రొవైడర్లకీ, నిర్మాతలకీ మధ్య తలెత్తిన వివాదం ఆందోళనకి గురిచేస్తోంది. డిజిటల్ కంటెంట్ ప్రొవైడర్లు వసూలు చేస్తున్న ఛార్జీలపై నిర్మాతలు నిరసన వ్యక్తం చేస్తూ మార్చి 2 నుంచి థియేటర్ల బంద్ తలపెట్టారు. అది వేసవి సినిమాల విడుదలపై ప్రభావం చూపుతుందేమో అనే ఆందోళన పరిశ్రమలో వ్యక్తమవుతోంది. అయితే వేసవి సీజన్ ప్రారంభం కావడానికి మరికాస్త సమయం ఉంది కాబట్టి ఆలోగా సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం కూడా కనిపిస్తోంది.

చేతిలోని బొమ్మను గట్టిగా నేలకేసి కొట్టి, విసురుగా గదిలోకి వెళ్లిపోయింది ఆరేళ్ల సుధ. లోపలికి వెళ్లి తలను గోడకేసి కొట్టుకోవడం ప్రారంభించింది. 'మంకు పట్టు, ఫోన్ తీసుకుంటేనే ఇంత కోపమా..' అంటూ తల్లి లోపలికి వెళ్లి, ఆ పాప వీపుపై మరో రెండు దెబ్బలు వేసింది.

ఎనిమిదేళ్ల విజయ్... చాలా గట్టిగా మాట్లాడతాడు. అల్లరి. మాట వినడు. చురుకే కానీ నిలకడ లేదు. చదువూ అంతంత మాత్రమే. ఏం చేస్తే మాట వింటాడో తెలియదు అంటుంది వాళ్లమ్మ.



మాట వినడంలేదా...
అందుకేనేమో!

వీళ్లనే కాదు... చిన్నవయసులోనే మంకుపట్టు, పేచీకోరు తత్వం.. వంటివన్నీ అతిగారం వల్లే అని తల్లిదండ్రులు అనుకుంటే... కాదు అటెన్షన్ డెఫిసిట్ హైపర్ యాక్టివిటీ డిజార్డర్ కావచ్చని చెబుతారు డాక్టర్లు. ఈతరం చిన్నారుల్లో ఎక్కువశాతం మందిలో ఈ సమస్య సర్వసాధారణం అంటున్నారు.

పైవి సాధారణంగా కనిపించే లక్షణాలు అయితే...

- స్కూలుకెళ్లే పిల్లలు చెప్పిన సమయానికి హోంవర్క్ చేయకపోవడం...
- దేనిమీదా ఏకాగ్రత లేకపోవడం, కుదురుగా ఉండకపోవడం...
- ఎదుటివాళ్లు చెప్పేది వినకపోవడం...
- అతి చురుకు... భరించలేని దుడుకుతనం... ఇవన్నీ ఆ లక్షణాలే.

పండగ వస్తోంది. దుస్తులు కొనడానికి గౌతమ్‌తో షాపింగ్‌కు వెళ్లింది వాణి. అక్కడ గౌతమ్ అల్లరి హద్దులు దాటిపోయింది. ఏ దుస్తులు చూపించినా ఓ వైపు వద్దని చెబుతూ, మరో వైపు వేరే పిల్లల వద్ద ఉన్న బొమ్మల్లాంటివి తనకూ కావాలంటూ వాడు చేస్తున్న మారాం చూస్తే వాణికేం చేయాలో తోచలేదు. కాసేపటికి కొంటావా లేదా అంటూ.. కిందపడి ఏడవడం మొదలుపెట్టాడు. తాము కోరుకున్నది వెంటనే దక్కకపోతే పిల్లలు ఈ రకంగా ప్రవర్తించడం కూడా వారిలో ఉన్న హైపర్ యాక్టివిటీ ప్రభావమే అంటున్నారు నిపుణులు. మరి కొందరు చిన్నారులయితే తల్లిదండ్రుల మాటకు ఎప్పుడూ వ్యతిరేకంగానే ప్రవర్తిస్తారు. చిన్నారుల్లో కనిపించే ఈ విపరీత ప్రవర్తనను నియంత్రించడం అనుకున్నంత సులువేం కాదు.

చురుకే కానీ...

ఈ చిన్నారులు సాధారణంగా చాలా తెలివైనవారే. అందులో సందేహం లేదు. కానీ ఇతర అంశాల్లో మాత్రమే వీరు చురుగ్గా ఉంటారు. చదువు విషయంలో ముఖ్యంగా తరగతి గదిలో కూర్చుని పాఠాలు వినడానికి మాత్రం ఆసక్తి చూపించరు. ఎందుకంటే వీరు ఆడే వీడియోగేమ్స్, ఇతర ఆటలు చాలా వేగంగా ఉంటాయి. దాంతో పోల్చుకుంటే ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు చాలా నెమ్మదిగా అనిపించి, పూర్తిగా అనాసక్తులవుతారు. ఏకాగ్రతను కోల్పోతారు.

తల్లిదండ్రులూ కారణమే...

నెలలు నిండకుండానే పుట్టడం, మెదడు అమరికలో లోపాలూ, జన్యుపరమైన సమస్యలూ, పోషకాహార లోపం వంటివి ఈ సమస్యకు దారితీస్తాయి. కొన్నిసార్లు ఇంటి వాతావరణం కూడా పిల్లల్లో ఈ సమస్యను పెంచుతుంది. తల్లిదండ్రులు ఉద్యోగులు కావడం... పిల్లలతో కలిసి గడిపే సమయం తక్కువైపోవడంతో వారు ఒంటరితనానికి గురి అవుతున్నారు. దాంతో తల్లిదండ్రులు ఇంట్లో ఉన్నప్పుడు దృష్టంతా తమపైనే ఉండాలనే ఉద్దేశంతోనూ అతిగా ప్రవర్తించే అవకాశాలు ఉన్నాయి. సమస్య ఉన్నా, కారణం ఏదయినా వీరిలో తెలివితేటలు మాత్రం ఎక్కువే. ఏ విషయాన్నైనా క్షణాల్లో పట్టేసేంత చురుగ్గా ఉంటారు. అన్నీ వేగంగానే చేస్తారు. అందుకే చేతిరాత కూడా బాగోదు. అలాగని వీరు అసమర్థులు కారు.

సాధారణంగా ఈ ప్రవర్తన మూడు స్థాయుల్లో ఉంటుంది. మొదటి రెండు దశల్లో తల్లిదండ్రుల చేయూతతోనే వారిలో మార్పు తీసుకురావచ్చు. సమస్య మూడో దశలో ఉంటే గనుక మానసిక వైద్య నిపుణుల దగ్గరకు తీసుకెళ్లడం మంచిది. ముఖ్యంగా బిహేవియరల్ థెరపీ ద్వారా మార్పు తెస్తారు.



ప్రణాళిక పెట్టాలి...

వాళ్ల జీవనవిధానంలోనే కాదు, కుటుంబపరంగానూ కొన్ని మార్పులు చేయడం కూడా అవసరమే.

- చిన్నారులకు సమయాన్ని కేటాయించాలి. వారి అభిప్రాయానికి విలువనివ్వాలి. వారు ఏం చెబుతున్నారో ప్రశాంతంగా వినాలి. వారికోసమే ఉన్నామనే విషయాన్ని చిన్నారులకు తరచూ తెలియజేయాలి. వీరితో కలిసి ఆడటం, కబుర్లు చెప్పడం, అనుక్షణం బిజీగా ఉంచడం వంటివి చేయడం వల్ల నెమ్మదిగా మార్పు కనిపిస్తుంది.
- కొందరు తల్లిదండ్రులు 'నీకు నలుగురిలో ఎలా ఉండాలో తెలియదు..' అంటూ వారిని బయటకు తీసుకెళ్లరు. కానీ అది పొరపాటు. దగ్గర్లోని పార్కులకూ, బంధువుల ఇళ్లకు తీసుకెళ్లాలి. నలుగురిలో ఎక్కువగా కలవనివ్వాలి. దానివల్ల ఎవరితో ఎలా ప్రవర్తించాలనేది వారే నెమ్మదిగా నేర్చుకుంటారు.
- వారిలో ఏకాగ్రత పెరిగేలా చెస్, మ్యాపింగ్, స్పెల్లింగ్ బీ, సుడోకు, పదబంధాలు పూర్తిచేయించడం, వర్డ్ గేమ్స్... వంటివి ఆడించాలి. వీటితో వారిలో నెమ్మదిగా ఏకాగ్రత పెరుగుతుంది. ఒకసారి ఏకాగ్రత పెరిగిందంటే చాలు, ఈ తరహా చిన్నారులు చదువులో ముందుంటారు.
- వాళ్ల దినచర్యకు ఓ పక్కా ప్రణాళిక ఉండాలి. నిద్ర లేవడం నుంచీ రాత్రి నిద్ర పోయేదాకా అన్నీ ఆ ప్రణాళిక ప్రకారం చేసేలా చూడాలి. అందులో హోంవర్క్ కూడా ఒకటి. కొన్నిరోజులు మీరు పక్కన ఉండి చేయిస్తే... క్రమంగా అలవాటు పడిపోతారు.
- పిల్లల ప్రవర్తనను బట్టి ఓ చార్టు పెట్టి మార్కులు లేదా స్టార్ ఇవ్వడం వల్లా వారిలో మార్పు వస్తుంది. అప్పుడప్పుడూ ఓ బహుమతి ఇస్తే... ఇంకా ఎలా మారాలా అని ఆలోచిస్తారు.
- వ్యాయామం కూడా తప్పనిసరే. రోజూ ఓ గంట ఆడనిచ్చేలా చూడటమే కాదు, నడకా, తాడాట వాళ్లకిష్టమైన క్రీడ నేర్పించినా మంచిదే. వారికో వ్యాపకం ఉంటుంది.



డా॥ పూర్ణిమ నాగరాజ
సైకియాట్రిస్ట్

ఆహారంలోనూ మార్పులు

ఈ చిన్నారులకు అందించే ఆహారం పట్ల శ్రద్ధ వహించాలి. తీపి, కెఫీన్ ఉండే పదార్థాలూ, శీతలపానీయాలు వంటివి తగ్గించాలి. జంక్‌ఫుడ్‌కి దూరంగా ఉంచాలి. పండ్లూ, కూరగాయలూ, ఇంట్లో వండిన పోషక పదార్థాలు ఎక్కువ తినిపించాలి. ఒమెగా త్రీ, సిక్స్ ఫ్యాటీ ఆమ్లాలు ఎక్కువగా అందించాలి.

చర్మానికో ఫేస్‌వాష్...

ప్రతి అమ్మాయి వాడే సౌందర్య ఉత్పత్తుల్లో ఫేస్‌వాష్ కూడా ఒకటి. అయితే మామూలుగా ఏదో ఒకటి కొనేసి వాడేద్దామని కాకుండా మన అవసరాన్నీ, సమస్యను బట్టి ఎంచుకోవాలి. అందులో ఉండే మూలకాలు చూసుకున్నాకే కొనాలి.

- **నిమ్మనూనె:** ఎండలో తిరగటం వల్ల చర్మం కమిలిపోయినప్పుడు నిమ్మనూనె ఉన్న ఫేస్‌వాష్‌తో ముఖం కడుక్కుంటే తాజాగా అనిపిస్తుంది. ముడతలూ, మొటిమలు లాంటి సమస్యల్ని కూడా ఇది తగ్గిస్తుంది. చర్మం పీహెచ్ స్థాయుల్ని నిలకడగా ఉంచుతుంది. చర్మం తొందరగా పొడిబారకుండా, జిడ్డుగా మారకుండా కాపాడుతుంది.
- **టీ ట్రీ నూనె:** ఈ మధ్య సౌందర్య ఉత్పత్తుల్లో దీన్ని ఎక్కువగా వాడుతున్నారు. మొటిమలున్న వారికి టీ ట్రీ నూనె ఉన్న ఫేస్‌వాష్ సరైన ఎంపిక. బయట వాతావరణంలో, కాలుష్యం ఎక్కువగా ఉన్నచోట పనిచేసే వారు దీనికి ప్రాధాన్యం ఇవ్వొచ్చు. చర్మంపై పేరుకున్న దుమ్మూ, మలినాలను ఇది తొందరగా తొలిగిస్తుంది.



- **పసుపు:** చర్మ సౌందర్యంలో దీని ప్రాధాన్యం ఎక్కువని మనకు తెలుసు. చర్మ ఛాయను మెరుగుపరచడంలో, మచ్చలు తగ్గించడంలో, మొటిమలు నివారించడంలో దీని పాత్ర అమోఘం. అందుకే తరచూ పసుపును ముఖానికి పూతలా వేసుకుంటారు. దాంతో పాటే ఫేస్‌వాష్‌లోనూ ఇది ఉండేలా చూసుకుంటే మంచి ఫలితాలు పొందొచ్చు.



- **కలబంద:** దీని ద్వారా చర్మానికి కావల్సిన తేమ అందుతుంది. చర్మాన్ని మృదువుగా ఉంచడంలో కూడా దీని పాత్ర కీలకం. కాస్త సున్నిత చర్మతత్వం ఉన్నవారికి దద్దుర్లు లాంటివి తరచూ వస్తాయి. అలాంటప్పుడు ఫేస్‌వాష్‌లో కలబంద ఉండేలా చూసుకుంటే మంచిది.



- **పండ్లు:** చర్మం తాజాగా, మంచి సువాసనతో ఉండాలంటే నారింజ, స్ట్రాబెర్రీ... ఇలా పండ్ల సుగుణాలున్న రకాన్ని ప్రయత్నించొచ్చు. పండ్లలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని శుభ్రపరుస్తాయి. దూర ప్రయాణాలు చేసినప్పుడూ, పని అలసటలో ఉన్నప్పుడు కూడా ఇలాంటి ఫేస్‌వాష్‌తో ముఖం కడుక్కుంటే వెంటనే తాజాగా అనిపిస్తుంది.

అయిదు రోజుల బిడ్డతో... అంత్యక్రియలకు

ఈనెల పదిహేనో తేదీన అసోంలో ఐఏఎఫ్ (ఇండియన్ ఎయిర్ ఫోర్స్)కు చెందిన మైక్రో లైట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రమాదవశాత్తూ కూలిపోయింది. ఈ ఘటనలో మేజర్ కుముద్ దోగ్రా భర్త వింగ్ కమాండర్ డి.వాట్స్ కూడా ఉన్నారు. ఈ పరిస్థితుల్లోనే పండంటి బిడ్డకూ జన్మనిచ్చింది కుముద్. అయితే ఈ బుధవారం తన భర్త అంత్యక్రియలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. తన భర్తకు నివాళులర్పించడానికి అయిదు రోజుల బిడ్డను ఎత్తుకుని ఆర్మీ యునిఫాంలో అక్కడికి వచ్చి మార్చ్‌లో కూడా పాల్గొన్నారామె. భర్త మరణాన్ని దిగమింగుకొని తన విధుల పట్ల చూపించిన నిబద్ధతకు అందరి ప్రశంసలూ అందుకున్నారు. సెల్యూట్ కుముద్ దోగ్రా!



జీన్స్‌కి బ్లవుజు నప్పుతుందా?

? నేను బీటెక్ సెకెండ్ ఇయర్ చదువుతున్నా. నాకు చీరలు కట్టుకోవడం అంటే ఇష్టం. అందుకే వేర్వేరు చీరల మీదకు ఉపయోగపడేలా రకరకాల మెడా, చేతుల డిజైన్లతో బ్లవుజులు కుట్టించుకున్నా. నా దగ్గర ప్రింటెడ్, సాదా వాటితో పాటు జర్దోసీ, సీక్వెన్‌తో ఉన్న ట్రెండీ బ్లవుజులు చాలానే ఉన్నాయి. ఇవి చీరలు మీదకు నప్పడం సాధారణమే. కానీ నేను ట్రెండీ లుక్ కోసం కాస్త ప్రయోగం చేయాలనుకుంటున్నా. వీటిని ఇతర దుస్తుల మీదకు ఏమైనా జత చేయొచ్చా?

– హసిత, హైదరాబాద్.

✔ మీ ఆలోచన బాగుంది. అయితే మీ దగ్గర ఉన్న బ్లవుజు సంప్రదాయంగా అంటే రౌండ్ నెక్, డీప్‌నెక్‌తో కుట్టించుకుంటే అవి చాలావరకూ చీరల మీదకే నప్పుతాయి. అలా కాకుండా కాస్త ఆధునికత మేళవించి బోట్‌నెక్, కాలర్‌నెక్ వంటి డిజైన్లతో క్రాప్ టాప్ తరహాలో కుట్టించుకుంటే వాటిని ధోతీ ప్యాంట్ల మీదకు జత చేసుకోవచ్చు. దానికి దుపట్టాను జత చేస్తే హాఫ్‌శారీ లుక్ వస్తుంది. అలానే మీరు ప్రయోగం చేయాలనుకుంటున్నారు కాబట్టి స్కర్టు మీదకు లేదా స్కర్ట్స్ డిజైనులో ఉండే పలాజోల మీదకు ఎంచుకున్నా కూడా బాగుంటుంది. వీటికి దుపట్టాను జత చేస్తే అచ్చం పరికిణీ ఓణీ కట్టుకున్నట్లుగా ఉంటుంది. అలానే జీన్స్, స్కర్ట్స్ మీదకు క్రాప్ టాప్‌లా కూడా వేసుకోవచ్చు.

డియర్ వసుంధర



ధన్యా గుత్తా
డిజైనర్

బంగారం వెండి

24న ముగింపు-క్రితం

తమిళనాడు (రూ. లలో)		
ఆర్నమెంట్ (గ్రా)	2,921	2,912
వెండి (గ్రా)	41.50	41.60



	హైదరాబాద్		విజయవాడ		ప్రొద్దుటూరు		రాజమండ్రి		విశాఖపట్నం	
బంగారం(24క్యా)	31,500	31,470	31,400	31,350	31,450	31,400	31,240	31,120	31,410	31,300
ఆర్నమెంట్	29,210	29,400	29,200	29,100	29,090	29,070	29,210	29,120	29,210	29,110
వెండి(కిలో)	39,500	39,700	39,700	39,700	39,600	39,700	38,900	39,000	39,900	39,900

నజరానా

కళ్లజోడుపై మరకలూ, సన్న గీతలు పడి మసగ్గా కనిపిస్తుంటే.. ఒక టిష్యూను వెనిగర్‌లో ముంచి తుడిచి చూడండి.

కండరాలకు కెటిల్‌బెల్

వ్యాయామం ముఖ్య ఉద్దేశం బరువు తగ్గడం, కండరాలు దృఢంగా మారడం... మొత్తానికి ఆరోగ్యంగా ఉండటమే. ఈసారి అందుబాటులో ఉండే కెటిల్ బెల్‌ను ఉపయోగించి వ్యాయామాలు చేద్దామా. దీనివల్ల కాళ్లు, ముఖ్యంగా తొడల కండరాలూ, చేతులు బలంగా మారతాయి. తక్కువ సమయంలో మొత్తం శరీరానికి వ్యాయామం అందుతుంది. పైగా దీన్ని ఎక్కడికయినా తీసుకెళ్లొచ్చు.



1. చిత్రంలో చూపిన విధంగా కెటిల్ బెల్‌ను రెండు చేతులతో పట్టుకుని నిటారుగా నిల్చోవాలి. కుడికాలిని కొంచెం వంచాలి. ఎడమకాలిని నెమ్మది నెమ్మదిగా చాపుతూ వెళ్లాలి. ఇలా చేసిన తరువాత చిన్న విరామం తీసుకోవాలి.



2. చిత్రంలో చూపించినట్లుగా నిల్చోవాలి. ఇప్పుడు ఎడమకాలిని నెమ్మదిగా వీలైనంత వరకు వెనక్కి చాపాలి. కుడికాలిని మోకాలి వరకు మడిచి కెటిల్ బెల్‌ను కుడి చేత్తో పట్టుకుని చేతిని కిందకు వంచే ప్రయత్నం చేయాలి. ఎడమచేతిని కుడి మోకాలిపై ఉంచాలి. ఇలా చేయడం వల్ల తొడ కండరాలు బలంగా మారతాయి. చేతుల దగ్గర కొవ్వు తగ్గి గట్టిగా మారుతుంది.




3. ఇంతకుముందున్న స్థితిలోనే ముందుకు వంగి... కెటిల్ బెల్‌తో సహా చేతిని నెమ్మదిగా పైకి లేపాలి. చిత్రంలో చూపిన విధంగా వెన్నును వంచాలి.



4. ఇప్పుడు నెమ్మదిగా ముందుకు వంగుతూ కుడి చేతిని పొట్టవరకు తీసుకురావాలి. ఎడమచేతిని ఎడమకాలిపై ఉంచాలి.

- ప్రతి వ్యాయామాన్ని కాళ్లూ, చేతులు మారుస్తూ చేయాలి. ఒక్కో వ్యాయామాన్ని ఎనిమిది సార్లు చేయాలి.
- విరామ సమయంలో అయిదారు సార్లు గాలి పీలుస్తూ, వదులుతూ ఉండాలి.
- మెడా, వెన్నునొప్పి ఉన్న వాళ్లు వీటిని ప్రయత్నించకూడదు.



డాక్టర్ మణిపవిత్ర
యోగా నిపుణురాలు

ఆహా!

.. ఏమి రుచి

ప్రపంచవ్యాప్తంగా 1,40,000 వరి రకాలుండగా... ఇందులో మనకు తెలిసినవి వేళ్లమీద లెక్కపెట్టగలిగే అన్ని మాత్రమే. వీటిని కాపాడుకునేందుకు 'సేవ్‌దిరైస్'ఉద్యమం ఊపందుకుంటోంది.

పూరి జగన్నాథునికి వండిన బియ్యంతో వండకుండా అన్న ప్రసాదాలు వండేవారట. ఇలా పన్నెండేళ్ల తర్వాత మాత్రమే వండిన బియ్యంతో మళ్లీ వండేవారు. దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు.. మన దగ్గర ఎన్నిరకాల వరి వంగడాలు ఉండేవో!

'నింగి నవ్వితే తొలకరి... మట్టి నవ్వితే పరమాన్నం'... మన మట్టి మనకి తెల్లని మల్లెపువ్వులాంటి బియ్యాన్ని మాత్రమే ఇచ్చిందనుకొంటే పొరపాటు. మన పళ్లెం హరివిల్లు వర్ణాలతో నిండిపోయేలా ఎరుపు, తెలుపు, పచ్చ అంటూ... వివిధ వర్ణాల్లో, వైవిధ్యమైన రుచులతో లెక్కలేనన్ని పోషకాలతో బోలెడు వరి రకాలని కానుకగా అందించింది.

పాకశాస్త్ర పండితులు వాటితో అద్భుతమైన అన్నరుచులు వండి వారుస్తూ వారెవ్వా అనిపిస్తున్నారు....

నింగిలో హరివిల్లు నేలపై వరివిల్లు



బియ్యం దుకాణానికి వెళ్తే... సన్నబియ్యం, దొడ్డు బియ్యం అని అడగడం తప్ప మనలో చాలామందికి బియ్యాల పేర్లుకానీ, వాటి రంగు.. పోషకాల గురించి కానీ అట్టే తెలియవు. అయితే ఈ మధ్యకాలంలో అధికబరువు, మధుమేహం వంటి అనారోగ్య కారణాలతో చాలామంది అతిగా చిత్రిక పట్టిన తెల్లని అన్నానికి బదులు పోషకాలు నిండుగా ఉండే ఇతరత్రా బియ్యాలవైపు మొగ్గుచూపుతున్నారు. కొర్రబియ్యం, బ్రౌన్‌రైస్ వంటివాటితోపాటు యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే నల్లబియ్యం, ఇనుము అధికంగా ఉండే ఎర్రబియ్యం, రోజ్‌మట్టా బియ్యం, పచ్చగా ఉండే జేడ్‌పెరల్ వంటి వాటివైపు మొగ్గు చూపుతున్నారు. హోటళ్లు మరో అడుగు ముందుకేసి.. ఈ రంగు బియ్యాలతో చక్కని రుచులు వండివారుస్తున్నాయి.

అమర్..అక్బర్..ఆంటోని

రకరకాల వంటకాలు చూసుంటారు కానీ.. 'అమర్ అక్బర్ ఆంటోని' వంటని ఎప్పుడైనా చూశారా? వినికూడా ఉండరు. హైదరాబాద్‌లోని టెర్రాసెన్ కేఫ్‌లో దొరుకుతుందీ వంటకం. పేరేంటి ఇలా విచిత్రంగా... అంటారా? మూడురకాల బియ్యంతో వండివార్చారు కాబట్టే దీనికాపేరు అంటున్నారు నిర్వాహకులు. అలాగే నల్ల బియ్యంతో చేసిన స్వీట్లని హోటళ్లలో ప్రత్యేకంగా అందిస్తున్నారు. కొర్రబియ్యంతో చేసిన అన్నం, మురుకులు... ఎర్రబియ్యంతో చేసే పుట్టు, చిరుతిళ్లకి డిమాండ్ పెరుగుతోంది. ముదురు రంగులో ఉండే బియ్యంలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటంతో పోషకాహార నిపుణులు కూడా వాటిని తినమనే చెబుతున్నారు.

నేరేడులో కంటే నల్లబియ్యంలో

నల్లబియ్యమా... అవి మనకి దొరుకుతాయా అనే అనుమానం వద్దు. మన దక్షిణాదిలో గోధుమ, ఎరుపు, నలుపు వర్ణాల్లోని బియ్యాలు పుష్కలంగా దొరుకుతాయి. రంగులో ఏముంది అనుకోవడానికి లేదు. తెల్లనిబియ్యంతో పోలిస్తే ముదురు రంగు బియ్యంలో పోషకాలు మెండు. ముదురు గోధుమవర్ణంలో ఉండే బియ్యంలో... వ్యాధి నిరోధకశక్తిని పెంచే బి6 అధికంగా ఉంటుంది. దీని లోగ్లైసిమిక్ ఇండెక్స్ కారణంగా నిదానంగా జీర్ణమై రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు ఒక్కసారిగా పెరగకుండా చూస్తుంది. నేరేడులో కంటే యాంతోసియానిన్లు ఇందులోనే అధికం. ఎరుపురంగు బియ్యంలో ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఎముక బలానికి మేలుచేస్తాయి. లేత పచ్చరంగులో ఉండే జేడ్‌పెరల్ బియ్యానికి చక్కని పరిమళంతోపాటూ పోషకాలూ ఎక్కువే.



నల్లబియ్యాన్ని ఆంగ్లంలో 'ఫర్‌బిడెన్' రైస్ అంటారు. ఈ బియ్యాన్ని అన్నంగా వండటానికంటే స్వీట్ల తయారీకి ఎక్కువగా ఉపయోగిస్తారు. తమిళనాడు ప్రాంతంలో ఈ నల్లబియ్యం పుష్కలంగా లభిస్తుంది. ఈ బియ్యంతో చేసే స్వీట్‌కి చెట్టినాడు స్వీట్ అని పేరు.



చెట్టినాడు మిఠాయి

కావల్సినవి: నల్ల బియ్యం- కప్పు, నీళ్లు- రెండున్నర కప్పులు, నెయ్యి- తగినంత, కొబ్బరి తురుము- కప్పు, పంచదార- తగినంత, యాలకులు- రెండు

తయారి: కుక్కర్‌లో కప్పుకి రెండున్నర కప్పుల నీళ్లు పోసి బియ్యాన్ని మెత్తగా ఉడికించుకోవాలి. గరిటెతో పప్పు మెదిపినట్టుగా మెదిపి... పంచదార వేసి బాగా కలపాలి. ఆపై కొబ్బరికోరు నెయ్యి వేసి కలియతిప్పాలి. దీనికి ఐస్‌క్రీం చక్కని కాంబినేషన్. సాధారణ వరిరకాలతో పోలిస్తే ఈ బియ్యంలో ఐరన్, విటమిన్ ఇ పుష్కలంగా ఉంటాయి. నల్లబియ్యం రక్తహీనతని తగ్గించడంతోపాటు, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.

జీరగసంబ దీన్నే సీరగసంబ అని కూడా అంటారు. జీలకర్రలా సన్నగా ఉండే బియ్యం అని అర్థం. మనం బిర్యాని కోసం బాస్మతి బియ్యాన్ని వాడినట్టుగా... కేరళ, తమిళనాడు ప్రాంతాల్లో ఈ బియ్యాన్ని వాడతారు. చాలా రుచిగా ఉంటుంది. దీనినే ఆంబూర్ బిర్యానీ అని, దిండిగల్ బిర్యాని అని, తలపాకట్టు బిర్యాని అని అంటారు.

దిండిగల్ బిర్యాని

ఈ బిర్యానికోసం.. నెయ్యి- రెండు చెంచాలు, నూనె- మూడు చెంచాలు, జీరాసంబా బియ్యం- రెండుకప్పులు, ఉల్లిపాయ- 1(ముక్కలు నిలువుగా తరిగినవి), పచ్చిమిర్చి- మూడు, అల్లంవెల్లుల్లి పేస్ట్- మూడు చెంచాలు, కారం- చెంచాన్నర, పసుపు- కొద్దిగా, కొత్తిమీర తరుగు- పావుకప్పు, పుదీనా- గుప్పెడు, కొబ్బరి పాలు-కప్పు, నీళ్లు- రెండు కప్పులు, ఉప్పు- తగినంత

చికెన్ మారినేషన్ కోసం : చికెన్- అరకిలో, పెరుగు- కప్పు, కారం- చెంచా, ఉప్పు- తగినంత, బిర్యానిమసాల- చెంచాన్నర(తాజాగా అప్పటికప్పుడు చేసుకుంటే మంచిది). ముందుగా చికెన్‌కి పెరుగు, కారం, ఉప్పు పట్టించి పక్కన పెట్టుకోవాలి.

బియ్యాన్ని అరగంట ముందే నానబెట్టుకోవాలి. ఒక కడాయిలో నూనె, నెయ్యి వేసుకుని అందులో ఉల్లిపాయ తరుగు, మిర్చి వేసి దోరగా వేయించుకోవాలి. దీనికి అల్లంవెల్లుల్లి పేస్ట్ కూడా వేసి పచ్చివాసన పోయేంతవరకూ వేయించుకోవాలి. ఇందులో పసుపు, కారం, మసాలాపొడి వేసి వేయించి.. దీనికి మారినేట్ చేసిన మాంసాన్ని కూడా వేసి రంగు మారేంతవరకూ ఉంచి మూతపెట్టేయాలి. సగం ఉడికిన తర్వాత దానిని కుక్కర్‌లోకి మార్చుకోవాలి. ఇప్పుడు ఒక కడాయిలో నెయ్యి వేసుకుని దానిలో బియ్యం వేసి బాగా వేయించాలి. ఇప్పుడు ఆ బియ్యాన్ని కూడా కుక్కర్‌లోకి మార్చుకుని కొబ్బరిపాలు, నీళ్లు పోసుకుని ఉప్పువేసి మూతపెట్టేయడమే. మూడు కూతలు వచ్చిన తర్వాత వేడివేడిగా ఆంబూర్ లేదా దిండిగల్ బిర్యాని రుచి చూడండి. అదరహో అనిపిస్తుంది.



రోస్‌మట్టా బియ్యం చూడ్డానికి లావుగా, దొడ్డుగా ఉంటాయి. రోస్‌మట్టా బియ్యాన్నే పాలక్కాడ్ బియ్యం అని కూడా అంటారు. రోస్‌మట్టా అన్నం తినేవారిలో టైప్-2 మధుమేహం అదుపులో ఉంటుందని అధ్యయనాలు చెబుతున్నాయి. గుండె నాళాల్లో ఆటంకాలు ఏర్పడకుండా ఉంటాయి. రోగనిరోధకశక్తిని పెంచే బి విటమిన్ లోపం తలెత్తదు.

రోస్‌మట్టా లెమన్ రైస్

కావల్సినవి: రోస్‌మట్టా అన్నం- రెండు కప్పులు, నిమ్మరసం- మూడు చెంచాలు, పల్లీలు- పావుకప్పు, సాంబార్ ఉల్లి(చిన్నవి)- రెండు(ఇష్టం ఉంటే), ఎండుమిరప- రెండు, పచ్చిమిర్చి- ఒకటి, పసుపు- కొద్దిగా, ఆవాలు, సెనగపప్పు, కరివేపాకు, మినపప్పు, ఇంగువ, నువ్వుల నూనె- చెంచా, నూనె- చెంచాన్నర, ఉప్పు- తగినంత

తయారీ: ఒక కడాయిలో కొద్దిగా నూనె వేసి తాలింపు గింజలు వేసి వేయించుకోవాలి. ఆపై ఉల్లిపాయలు ముక్కలు కూడా వేయాలి. పచ్చిమిర్చి, ఎండుమిర్చి, ఇంగువ, పసుపు, పల్లీలు వేసి వేయించుకోవాలి. దీనిలో ఉడికించి పెట్టుకున్న రోస్‌మట్టా లెమన్‌రైస్, ఉప్పు వేసి కలపాలి. చివరిగా నువ్వుల నూనె వేసుకుని కలియతిప్పుకోవాలి.



ప్ర & జ

గుడ్డు లేకుండా మయొనైజ్ ఇంట్లోనే!



మా పిల్లలకు మయొనైజ్ అంటే చాలాఇష్టం. చిప్స్, ఫ్రెంచ్‌ఫ్రైస్, బ్రెడ్‌లతో ఇష్టంగా తింటారు. దాన్ని ఇంట్లో కూడా గుడ్డు లేకుండా చేస్తారని విన్నాను నిజమేనా?

- శారద, సికింద్రాబాద్

బర్గర్‌లు, బ్రెడ్‌తోపాటు తినే మయొనైజ్‌ని మనం ఇంట్లోనే చేసుకోవచ్చు. చేయడం కూడా సులభమే. రెండు పచ్చసొనలకి, కప్పు వెజిటబుల్ ఆయిల్, ఉప్పు, రెండు చెంచాలు నిమ్మరసం, చెంచా వైట్‌వైన్ వెనిగర్ వేసుకుని చేస్తారు. మయొనైజ్‌ని సాధారణంగా వీటిని ఉపయోగించే చేస్తారు. దీని తయారి తెలుసుకున్న తర్వాత గుడ్డులేకుండా ఎలా చేస్తారో తెలుసుకుందాం. గుడ్డులోని తెల్లసొన లేకుండా పచ్చసొనని వేరుచేయాలి. దీనిని పచ్చిగుడ్డుతోనే చేస్తారు. దీని తయారికి పామాయిల్ కాకుండా సోయా, సన్‌ఫ్లవర్, ఆలివ్, ఇతర వెజిటబుల్ నూనెలు మంచివి. గుడ్లని ఫ్రిజ్‌లో ఉంచితే కనీసం గంటముందు తీసి బయటపెట్టాలి. గది ఉష్ణోగ్రతకు వచ్చిన తర్వాత పచ్చసొనని మాత్రమే తీసుకుని రెండు నిమిషాల పాటు బాగా బీట్ చేసుకుని ఇందులో రెండుచెంచాల వెనిగర్ కలుపుకోవాలి. చెంచాతో కాకుండా విస్క్ ఉంటుంది దాంతో కలిపితే బాగా కలుస్తుంది. ఉప్పు వేసి మళ్లీ ఒక అరనిమిషం పాటు విస్క్‌తో కలపండి. ఇప్పుడు కొద్దిగా నూనె కలుపుకుంటూ బీట్ చేసుకుంటూ వెళ్లాలి. మిక్సీలో కూడా చేసుకోవచ్చు. కానీ ఎక్కువ వేగంతో మిక్సీ తిప్పితే మయొనైజ్ నీళ్లలా అయిపోతుంది. అదే చేత్తో కలిపితే పది నిమిషాలు పడుతుంది.. చిక్కగా, చక్కగా ఉంటుంది. చివరిగా నిమ్మరసం కలిపితే సరి. బ్రెడ్‌మీద రాస్తే చక్కగా పరుచుకుంటే మీ మయొనైజ్ బాగున్నట్టు లెక్క.



కొవ్వులు, ప్రొటీన్లు కలిసిన ఎమల్సిఫికేషన్ వంటకం ఇది. కెలొరీలు కూడా ఎక్కువే. ఎదిగే పిల్లలకు మంచి ఆహారం. దీనిని బ్రెడ్, హాట్‌డాగ్స్, బర్గర్లు, సలాడ్స్, ఫ్రైంచ్‌ఫ్రైస్, సమోసాలు, చిప్స్‌తో కలిపి తినడానికి టమాటా సాస్‌కి ఇది చక్కని ప్రత్యామ్నాయం.

వెజ్ మయొనైజ్ తయారి

చాలామంది గుడ్డు ఉంటుంది కాబట్టి దీనిని తినడానికి ఇష్టపడరు. అలాంటి వారు గుడ్డు వాడని మయొనైజ్‌ని కూడా తయారుచేసుకోవచ్చు. ఇందుకోసం ఒక కప్పు నూనెకి, అరకప్పు ఫుల్‌క్రీం పాలు తీసుకోవాలి. అలాగే అరచెంచా పంచదార, తగినంత ఉప్పు, అరచెంచా ఆవపిండి, అరచెంచా మస్టర్డ్‌సాస్, అరచెంచా మిరియాల పొడి, చెంచా నిమ్మరసం, చెంచా వెనిగర్ వేసుకోవాలి.

వీటన్నింటిని ఇందాకటిలానే చేత్తోకానీ మిక్సీజార్‌లో వేయాలి. ఒకేసారి వేగంగా తిప్పకుండా మిక్సీ వేసి నెమ్మదిగా తిప్పుతూ వెళ్లాలి. పాలు, నూనె ఒకదానితో ఒకటి కలిసేంత వరకూ బీట్ చేయాలి. బయట కొంటే ఇది రేటు ఎక్కువ. ఇంట్లో చేసుకుంటే తక్కువ ధరకే వస్తుంది.

- శ్రీదేవి, హోటల్ మేనేజ్‌మెంట్ నిపుణురాలు

క్రేజీ రుచులు!

కప్పు కాఫీ... ఐదువేలు!



ఒక కప్పు కోపీలువాక్ కాఫీ ధర ఐదువేల రూపాయిలు. ధర వింటుంటే కళ్లు తిరుగుతున్నాయా!

కోపీలువాకా మజాకానా? ఇంతకీ ఈ కాఫీ ధర ఇలా వేలల్లో పలకడానికి కారణం.... చాలా తక్కువ మొత్తంలో ఈ కాఫీ పొడి తయారవ్వడమే. ఇండోనేషియా ప్రాంతంలో ఉండే సివెట్ క్యాట్... చూడ్డానికి పిల్లిలా ఉంటుంది. స్థానికంగా దొరికే కాఫీ గింజలని తిని విసర్జిస్తుంది. తర్వాత వాటిని సేకరించి, శుభ్రపరిచి దాంతో ఈ కాఫీ పొడిని తయారుచేస్తారు. ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరుగుతున్న ఈ కాఫీ పొడి తయారీ చాలా కష్టమైన పని. ఎందుకంటే సివెట్ క్యాట్ చాలా చిన్నజంతువు. వాటిని ఫోరమ్స్‌లో పెంచి... ఈ కాఫీపొడిని తయారుచేస్తున్నారు. అన్నట్టు కర్నాటకలో కూడా ఓ సంస్థ ఈ పిల్లులని పెంచి ఈ కోపీలువాక్ కాఫీ పొడిని తయారుచేస్తోంది.

సగం కోసిన వాటికి...

వంట పూర్తి చేయడం ఒకెత్తు. వంట చేయగా మిగిలిన పదార్థాలని చక్కబెట్టడం మరొకెత్తు. సగం కోసిన ఉల్లిపాయలు, బంగాళదుంపలు, పుచ్చకాయలు, నిమ్మకాయలని అలానే వదిలేస్తే దోమలు, ఈగలు, బొద్దింకలు చేరతాయి. వాటి బారిన పడకుండా సిలికాన్‌తో చేసిన ఈ ఫుడ్ హగ్గర్స్‌ని తొడిగి చూడండి. ఏ ఇబ్బంది ఉండదు. తిరిగి ఎంచక్కా వాడుకోవచ్చు.

అస్త్రం



పక్కాలోకల్

మీగడపాలు... మలైబన్ ప్రత్యేకం!



నీళ్లపాలు... రుచిపచీలేని పెరుగు గురించి మాత్రమే తెలిసిన మనకి కమ్మని మీగడ పాల రుచి తెలియాలన్నా, మలైలో ముంచిన తీయని బ్రెడ్ రుచి తెలియాలన్నా నాంపల్లిలోని సత్తయ్య పాల దుకాణాన్ని ఒకసారి పలకరించాల్సిందే! 60 సంవత్సరాలుగా ఏమాత్రం చెక్కుచెదరని పాలరుచి వెనుక దాగిన ఆ రహస్యం ఏంటో తెలుసుకుందాం...



నగరంలో అడుగడుగునా టీ దుకాణాలు, టిఫిన్ అమ్మే దుకాణాలు ఉంటాయి. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయేది కేవలం పాలు, పాల ఉత్పత్తులు మాత్రమే అమ్మే దుకాణం గురించి. ఇక్కడ అమ్మే చిక్కని పాలు తాగడానికి నాయకులు, అధికారులు కూడా క్యూ కడతారు. అదే ఈ పాల ప్రత్యేకం. ఈ పాలల్లో ఏమీ కలపకపోయినా ఆ రుచెలా అంటారా? 60 సంవత్సరాల క్రితం సత్తయ్య ఈ పాల దుకాణాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత ఈ దుకాణాన్ని ఆయన ఇద్దరు పిల్లలు నిర్వహిస్తున్నారు. 'ఈ రుచి వెనుక పెద్దగా రహస్యమేదీ లేదు. కల్తీలేని పాలు. నీళ్లు కలపకుండా.. కట్టెలు లేదా బొగ్గులమీద సన్నసెగపై ఉంచి పెద్ద ఇనుపబాండీలో ఈ పాలను కాస్తాం. పాలపై వచ్చే మీగడని వేరుచేసి బన్‌తో కలిపి ఇస్తాం. పాలుతాగేవారికి ఈ మీగడే ప్రత్యేకం' అంటున్నారు షాపు నిర్వహణ చూస్తున్న రామకృష్ణ. ఈ దుకాణంలో కాఫీ, టీలు దొరకవు. పాలు, మీగడ ఉంచిన మలైబ్రెడ్, ఘుమఘుమలాడే నెయ్యి, కమ్మని పెరుగు... వేసవిలో చల్లని, చిక్కని లస్సీ ఉంటాయి. . సొంత పాడి నుంచి సేకరించిన పాలు కావడం, బొగ్గులు, ఇనుపబాండీపై కాయడం వల్ల ఈ పాలకు ప్రత్యేకమైన రుచి ఉంటుంది. గ్లాసు పాల ధర పది రూపాయలు. మలైబన్ ధర రూ.30లు.

ఆంధ్రా బ్యాంక్
(భారత ప్రభుత్వ యాజమాన్యసంస్థ)
సర్కిల్ ఆఫీస్, తెలంగాణ : ఎస్‌ఆర్‌ఆర్ భవన్, హనుమకొండ, వరంగల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, ఇండియా. ఫోన్ నెం. 0870-2540588,
Email ID: cotgn@andhrabank.co.in

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 9(I) క్రింద ఇ-వేలం (ఆన్‌లైన్ వేలం) ద్వారా స్థిరాస్తుల అమ్మకం ప్రకటన

... EFT/RTGS/NEFT ... TDS @ 1% ... 194-IA ... PAN No. AABCA7375C ...

వరంగల్ జోన్

1\. రిజర్వు ధర: రూ. 3,96,00,000, ధరావత్తు: రూ. 39,60,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0000206 , A/c No. 02061029380121

2\. రిజర్వు ధర: రూ. 2,08,00,000, ధరావత్తు: రూ. 20,80,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0000206 , A/c No. 02061029380121

3\. రిజర్వు ధర: రూ. 2,22,00,000, ధరావత్తు: రూ. 22,20,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0000206 , A/c No. 02061029380121

4\. రిజర్వు ధర: రూ. 1,00,00,000, ధరావత్తు: రూ. 10,00,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0000206 , A/c No. 02061029380121

5\. రిజర్వు ధర: రూ. 2,27,00,000, ధరావత్తు: రూ. 22,70,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0000206 , A/c No. 02061029380121

6\. ...
రిజర్వు ధర: రూ. 2,27,00,000, ధరావత్తు: రూ. 22,70,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0000206 , A/c No. 02061029380121

7\. రిజర్వు ధర: రూ. 21,00,000, ధరావత్తు: రూ. 2,10,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0000206 , A/c No. 02061029380121

8\. రిజర్వు ధర: రూ. 65,00,000, ధరావత్తు: రూ. 6,50,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0000206 , A/c No. 02061029380121

9\. రిజర్వు ధర: రూ. 32,00,000, ధరావత్తు: రూ. 3,20,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0000206 , A/c No. 02061029380121

10\. రిజర్వు ధర: రూ. 14,00,000, ధరావత్తు: రూ. 1,40,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0000206 , A/c No. 02061029380121

11\. రిజర్వు ధర: రూ. 3,10,00,000, ధరావత్తు: రూ. 31,00,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0000206 , A/c No. 02061029380121

12\. రిజర్వు ధర: రూ. 2,22,00,000, ధరావత్తు: రూ. 22,20,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0000206 , A/c No. 02061029380121

13\. రిజర్వు ధర: రూ. 2,88,00,000, ధరావత్తు: రూ. 28,80,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0000206 , A/c No. 02061029380121

14\. ...
రిజర్వు ధర: రూ. 2,88,00,000, ధరావత్తు: రూ. 28,80,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0000206 , A/c No. 02061029380121

15\. రిజర్వు ధర: రూ. 14,16,860, ధరావత్తు: రూ. 1,41,686
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0002444 , A/c No. 24441029380121

16\. రిజర్వు ధర: రూ. 19,62,000, ధరావత్తు: రూ. 1,96,200
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0001385 , A/c No. 13851029380121

17\. రిజర్వు ధర: రూ. 19,22,400, ధరావత్తు: రూ. 1,92,240
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0001385 , A/c No. 13851029380121

18\. రిజర్వు ధర: రూ. 15,00,000/-, ధరావత్తు: రూ. 1,50,000/-
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0000311 , A/c No. 03111029380121

19\. రిజర్వు ధర: రూ. 45,50,000/-, ధరావత్తు: రూ. 4,55,000/-
రిజర్వు ధర: రూ. 48,00,000/-, ధరావత్తు: రూ. 4,80,000/-
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0000311 , A/c No. 03111029380121

20\. రిజర్వు ధర: రూ. 18,10,000/-
రిజర్వు ధర: రూ. 19,00,000/-, ధరావత్తు: రూ. 1,90,000/-
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0001382 , A/c No. 03821029380121

21\. రిజర్వు ధర: రూ. 4,26,00,000, ధరావత్తు: రూ. 42,60,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0000206 , A/c No. 02061029380121

కరీంనగర్ జోన్

1\. రిజర్వు ధర: రూ. 5,50,000, ధరావత్తు: రూ. 55,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0000258 , A/c No. 025811100003299

2\. రిజర్వు ధర: రూ. 15,50,000, ధరావత్తు: రూ. 1,55,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0000850 , A/c No. 085011100000991

3\. రిజర్వు ధర: రూ. 7,60,000, ధరావత్తు: రూ. 76,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0001123 , A/c No. 112311100002388

4\. రిజర్వు ధర: రూ. 4,75,000, ధరావత్తు: రూ. 47,500
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0000943 , A/c No. 094311100000593

5\. రిజర్వు ధర: రూ. 5,10,000, ధరావత్తు: రూ. 51,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0002049 , A/c No. 204911100001714

6\. రిజర్వు ధర: రూ. 13,46,000, ధరావత్తు: రూ. 1,34,600
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0002049 , A/c No. 204911100001714

7\. రిజర్వు ధర: రూ. 8,50,000, ధరావత్తు: రూ. 85,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0002049 , A/c No. 204911100001714

8\. రిజర్వు ధర: రూ. 6,60,000, ధరావత్తు: రూ. 66,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0002049 , A/c No. 204911100001714

9\. రిజర్వు ధర: రూ. 12,30,000, ధరావత్తు: రూ. 1,23,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0002215 , A/c No. 221511100002661

10\. రిజర్వు ధర: రూ. 20,00,000, ధరావత్తు: రూ. 2,00,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0002215 , A/c No. 221511100002661

11\. రిజర్వు ధర: రూ. 5,65,000, ధరావత్తు: రూ. 56,500
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0000157 , A/c No. 015711100002333

12\. రిజర్వు ధర: రూ. 27,62,000, ధరావత్తు: రూ. 2,76,200
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0001191 , A/c No. 119111100001042

13\. రిజర్వు ధర: రూ. 6,81,000, ధరావత్తు: రూ. 68,100
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0000785 , A/c No. 078511100000821

మహబూబ్‌నగర్ జోన్

1\. రిజర్వు ధర: రూ. 20,00,000, ధరావత్తు: రూ. 2,00,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0000334 , A/c No. 033411100001839

2\. రిజర్వు ధర: రూ. 5,50,000, ధరావత్తు: రూ. 55,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0001322 , A/c No. 132211100001963

3\. రిజర్వు ధర: రూ. 12,60,000, ధరావత్తు: రూ. 1,26,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0001943 , A/c No. 194311100002041

4\. రిజర్వు ధర: రూ. 87,21,000, ధరావత్తు: రూ. 8,72,100
రిజర్వు ధర: రూ. 30,00,000, ధరావత్తు: రూ. 3,00,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0002143 , A/c No. 214311100002175

5\. రిజర్వు ధర: రూ. 3,00,000, ధరావత్తు: రూ. 30,000
బ్యాంకు ఖాతా వివరాలు: IFSC: ANDB0000156 , A/c No. 015611100002476

6\. ...
రిజర్వు ధర: రూ. 30,84,000, ధరావత్తు: రూ. 3,08,400
రిజర్వు ధర: రూ. 7,96,000, ధరావత్తు: రూ. 79,600
రిజర్వు ధర: రూ. 7,01,000, ధరావత్తు: రూ. 70,100
రిజర్వు ధర: రూ. 3,26,000, ధరావత్తు: రూ. 32,600
రిజర్వు ధర: రూ. 4,84,000, ధరావత్తు: రూ. 48,400
రిజర్వు ధర: రూ. 8,88,000, ధరావత్తు: రూ. 88,800
రిజర్వు ధర: రూ. 2,95,000, ధరావత్తు: రూ. 29,500
రిజర్వు ధర: రూ. 8,75,000, ధరావత్తు: రూ. 87,500
రిజర్వు ధర: రూ. 2,65,000, ధరావత్తు: రూ. 26,500
రిజర్వు ధర: రూ. 3,26,000, ధరావత్తు: రూ. 32,600
రిజర్వు ధర: రూ. 5,89,000, ధరావత్తు: రూ. 58,900
రిజర్వు ధర: రూ. 1,84,000, ధరావత్తు: రూ. 18,400

(మిగతా 12వ పేజీలో)

మూడు జిల్లాల్లో తగ్గిన అటవీ విస్తీర్ణం

- ఖమ్మంలో 436 చ.కి.మీ.
- ఆదిలాబాద్‌లో 320 చ.కి.మీ.
- వాణిజ్యసాగు, చెట్ల నరికివేతే కారణమంటున్న అటవీశాఖ

ఈనాడు, హైదరాబాద్: అటవీ అభివృద్ధిలో తెలంగాణ దేశంలో ఐదో స్థానంలో నిలిచినప్పటికీ రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో గతంలో కంటే అడవుల విస్తీర్ణం క్షీణించింది. ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల్లో 756 చదరపు కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతం తగ్గింది. వీటితో పాటు వరంగల్ జిల్లాలోనూ తగ్గింది. కేంద్ర పర్యావరణ, అటవీశాఖ (ఫారెస్ట్ సర్వేఆఫ్ ఇండియా-ఎఫ్ఎస్ఐ) 2017 నివేదిక ప్రకారం తెలంగాణలో నికరంగా 565 చ.కి.మీ. మేర అటవీప్రాంతం పెరిగింది. ఇందులో ఏడు ఉమ్మడి జిల్లాల్లో పెరిగిన అటవీ విస్తీర్ణం 1395 చ.కి.మీ. ఉండగా ఉమ్మడి ఖమ్మం, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో 830 చ.కి.మీ. విస్తీర్ణం మేర అడవులు తరిగిపోయాయి. ఇందుకు వాణిజ్య పరంగా సాగుచేసే చెట్ల నరికివేత ప్రధాన కారణమని కేంద్ర అటవీశాఖ నివేదికలో అభిప్రాయపడింది. ప్రధానంగా రంగారెడ్డి, మహబూబ్‌నగర్, కరీంనగర్, నల్గొండ జిల్లాల్లో చెప్పుకోదగ్గ స్థాయిలో అటవీవిస్తీర్ణం పెరగడం వల్ల రాష్ట్రంలో అటవీవృద్ధి నమోదైంది. మొత్తంగా చూస్తే దట్టమైన, పాక్షిక అటవీప్రాంతం విస్తీర్ణం పెరగ్గా.. మధ్యస్థాయి అటవీప్రాంతం 2,602 చ.కి.మీ. తగ్గింది. జామాయిల్, సుబాబుల్ వంటి చెట్ల పెంపకం, వాటిని తొలగించడంతోపాటు అటవీప్రాంతాల్లో చెట్ల నరికివేత కూడా కారణాలని అటవీశాఖ వర్గాలు చెబుతున్నాయి.

సరిపోలని గణాంకాలు?

జామాయిల్ వంటి చెట్లను ఆరేడేళ్ల తర్వాత నరికి విక్రయిస్తారని.. వీటిని నరికేసిన సమయంలో ఈ సమాచారం తీసుకోవడం వల్ల వల్ల కొన్నిజిల్లాల్లో విస్తీర్ణం తగ్గినట్లుగా కన్పిస్తోందని ఓ ఉన్నతాధికారి 'ఈనాడు'తో పేర్కొన్నారు. 2016 జనవరి, ఫిబ్రవరి నాటికి తీసుకున్న సమాచారం ఆధారంగా ఎఫ్ఎస్ఐ ఈ నివేదిక రూపొందించిందని అటవీశాఖ వర్గాలు చెబుతున్నాయి. అటవీ విస్తీర్ణం ఎక్కడెక్కడ, ఎంతమేర తగ్గిందన్న కచ్చిత సమాచారాన్ని, పూర్తివివరాల్ని పంపాలని రాష్ట్ర అటవీశాఖ ఫారెస్ట్ సర్వేఆఫ్ ఇండియాను కోరినట్లు పేర్కొన్నాయి. "తెలంగాణ అటవీశాఖ వద్ద ఉన్న సమాచారంతో ఎఫ్ఎస్ఐ వివరాలు సరిపోలడం లేదు. రాష్ట్ర స్థాయిలో మేం ప్రతి ప్రాంతాన్నీ పరిశీలిస్తాం. ఎఫ్ఎస్ఐ శాంపిల్స్ తక్కువ" అని ఓ అధికారి తెలిపారు.

ఉమ్మడి జిల్లాలవారీగా అటవీవిస్తీర్ణం తగ్గుదల, పెరుగుదల (చ.కి.మీ.ల్లో)

జిల్లా	తగ్గుదల/పెరుగుదల
ఖమ్మం	-436
ఆదిలాబాద్	-320
వరంగల్	-74
రంగారెడ్డి	353
మహబూబ్‌నగర్	336
కరీంనగర్	271
నల్గొండ	247
మెదక్	160
నిజామాబాద్	17
హైదరాబాద్	11

వధువు ఘాతుకంతో గాయపడిన వరుడి మృతి

- నిందితులకు ఉరి వేయాలంటూ గ్రామస్థుల ఆందోళన

రఘునాథపల్లి, న్యూస్‌టుడే: జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కంచనపల్లిలో ఈ నెల 18న జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడిన వరుడు గొంగళ్ల యాకయ్య శనివారం ఉదయం మృతి చెందాడు. కంచనపల్లికి చెందిన యాకయ్యకు అదే మండలం మాదారం గ్రామానికి చెందిన అరుణతో ఈ నెల 21న వివాహం చేసేందుకు పెద్దలు నిశ్చయించారు. ఈ క్రమంలో వివాహం ఇష్టం లేని అరుణ తన పెదనాన్న కుమారుడు బాలస్వామితో కలిసి యాకయ్యను హత్య చేసేందుకు కుట్రపన్నింది. ఈ నెల 18న రాత్రి బాలస్వామి.. యాకయ్యపై పెట్రోలు పోసి నిప్పంటించడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. బాధితుడిని సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. దీంతో మృతుడి బంధువులు, కంచనపల్లి గ్రామస్థుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. నిందితులకు ఉరి వేయాలంటూ రఘునాథపల్లిలో హైదరాబాద్-వరంగల్ ప్రధాన రహదారిపై రెండు గంటలపాటు రాస్తారోకో చేశారు.

చెరువులకు రూ.93.18 కోట్లు మంజూరు

ఈనాడు, హైదరాబాద్: మిషన్ కాకతీయ నాలుగో దశ కింద ప్రభుత్వం 382 చెరువుల మరమ్మతులకు నిధులు విడుదల చేసింది. ఈ మేరకు శనివారం 34 ఉత్తర్వులను విడుదల చేసింది. రూ.93.18 కోట్లతో చేపట్టబోయే చెరువుల మరమ్మతు, ఇతర పనులతో దాదాపు 23,870 ఎకరాల విస్తీర్ణానికి సాగునీరు అందుతుందని ఉత్తర్వుల్లో పేర్కొంది.

రైతు సమన్వయ సమితుల్లో బీసీలకు అన్యాయం

రైతు సమన్వయ సమితుల్లో బీసీలకు అన్యాయం జరిగిందని, జనాభా దామాషాలో 54 శాతం స్థానాలకు బీసీలకు కేటాయించాల్సి ఉన్నా ప్రభుత్వం అతి తక్కువ స్థానాలను మాత్రమే ఇచ్చిందని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం పేర్కొంది. సీఎం జనాభా దామాషాలో రిజర్వేషన్ల గురించి మాట్లాడుతూ మరోవైపు బీసీలకు తగిన న్యాయం చేయడం లేదని సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. రాజ్యసభ స్థానాల్లో బీసీలకు రెండు సీట్లు ఇవ్వాలని కోరారు.

జాంబియాలో తెరాస శాఖ

ఆఫ్రికాఖండంలో తొలిసారిగా జాంబియాలో తెరాస శాఖ ఏర్పాటయింది. తెరాస ప్రవాస విభాగం కన్వీనర్ మహేశ్ బిగాల శనివారం దీన్ని ప్రారంభించారు. జాంబియాలో స్థిరపడిన తెలంగాణ వాసులు కేసీఆర్ విధానాలకు ఆకర్షితులై ముందుకొచ్చారని తెలిపారు.

రికార్డు స్థాయికి విద్యుత్తు వినియోగం

- శనివారం డిమాండ్ 10,002 మెగావాట్లు
- రెండు డిస్కంల సీఎండీలు వెల్లడి



మీడియాతో మాట్లాడుతున్న సీఎండీలు రఘుమారెడ్డి, గోపాల్‌రావు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర చరిత్రలో విద్యుత్తు డిమాండు రికార్డు స్థాయిలో శనివారం ఉదయం 7.44 గంటలకు 10,002 మెగావాట్లు నమోదైందని తెలంగాణ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం) సీఎండీ రఘుమారెడ్డి ప్రకటించారు. ఉత్తర డిస్కం సీఎండీ గోపాలరావు, సంచాలకులు శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డిలతో కలసి శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. వ్యవసాయ బోర్లకు నిరంతర(24గంటల) విద్యుత్తు సరఫరా ప్రారంభించి 50 రోజులైన తరవాత సరఫరాను సమీక్షించి వివరాలు వెల్లడిస్తున్నట్లు ఇద్దరు సీఎండీలు తెలిపారు. రఘుమారెడ్డి మాట్లాడుతూ.. దేశంలోనే తొలిసారి తెలంగాణ రాష్ట్రం మాత్రమే వ్యవసాయానికి త్రీఫేజ్ కరెంటును ఇస్తోందని, ఇటీవల దిల్లీలో కేంద్ర విద్యుత్తుశాఖ సమావేశానికి తాము వెళ్లినప్పుడు పలు రాష్ట్రాల డిస్కంల సీఎండీలు దీనిపై ఆసక్తిగా వివరాలు అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. ప్రతీరోజూ ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ విద్యుత్తు డిమాండు గరిష్ఠ స్థాయికి చేరుతోందని, తిరిగి రాత్రికల్లా 3 వేల మెగావాట్ల వరకూ తగ్గుతోందన్నారు. 2014 జూన్ 2 నాటికి గరిష్ఠ డిమాండును తీర్చడానికి 2700 మెగావాట్ల విద్యుత్ కొరత ఉండేదని, కోతలు అధికంగా ఉండేవని గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో రాష్ట్రం ఏర్పడిన ఆరునెలల్లోనే కోతలు పూర్తిగా ఆపివేసి సరఫరా మెరుగుపరిచామన్నారు. విద్యుత్తు సరఫరా వ్యవస్థ మెరుగుకు రూ.12,136 కోట్లతో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఇందుకోసం గ్రామీణ విద్యుద్ధీకరణ సంస్థ(ఆర్ఈసీ) నుంచి అప్పులు తీసుకున్నామని, వీటిపై 12 నుంచి 13 శాతం వడ్డీ వసూలు చేస్తున్న ఈ సంస్థ ఈ వడ్డీని 9.65 శాతానికి తగ్గించడానికి రెండు రోజుల క్రితమే అంగీకరించిందని, దీనివల్ల ఆర్థికభారం తగ్గుతుందన్నారు. రాజధాని నగరంలో ట్రిప్ వంటి సాంకేతిక కారణాల వల్ల సరఫరా నిలిచిపోతే వెంటనే తిరిగి ప్రారంభం కావడానికి 220 సబ్‌స్టేషన్లను అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. సేద్యానికి ఉచిత కరెంటు, ఎత్తిపోతల పథకాలకు భారీగా సరఫరాతో డిస్కంలు మునిగిపోతున్నాయని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని, రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు ఇస్తున్నందున తమకు ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. సేద్యానికి 24 గంటల కరెంటు కొనసాగించాలని అత్యధిక శాతం రైతులు అడుగుతున్నారని గోపాల్‌రావు చెప్పారు. న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏపీ స్థానికత ఉద్యోగుల విషయంలో నిర్ణయం తీసుకుంటామని వివరించారు.

ఫారం-సి
(ప్రకటన)

(చట్టంలోని సెక్షన్ 11 క్రింద దీనిలో 10 ఎ మినహాయింపు కలదు)
(నిబంధన 6/12 చూడండి)
తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూ.సే) శాఖ

జిల్లా కలెక్టర్ ఫైల్ నెం. G/3032/2017 — తేది. 22-02-2018
నెం. బి/15/2017 — తేది. 14-12-2017
గెజిట్ నెం. 36/2018 — తేది. 22.02.2018

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం, ఎల్లంకి గ్రామంలో విస్తీర్ణం ఎ. 34.15 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా ధర్మారెడ్డిపల్లి కాలువ నిమిత్తం సదరు భూసేకరణ ప్రకటన జారీచేయనైనది.

ప్రభుత్వము ఉత్తర్వుల నెం. 108, ఇరిగేషన్ శాఖ, (యల్.ఎ.ఆర్.అండ్ఆర్/ఎ2), తేది. 31.10.2017 ద్వారా ధర్మారెడ్డిపల్లి కాలువ నిమిత్తం భూసేకరణ, నష్టపరిహారం మరియు పునరావాస మరియు పునరుపాధి కల్పన, (పారదర్శకత మరియు న్యాయబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు) చట్టం-2013 లోని చాప్టర్-II (సామాజిక ప్రభావ అంచనా), చాప్టర్-III (ఆహారభద్రత పథకము) వర్తింపు నుండి మినహాయింపు ఇవ్వనైనది.

కావున, పైన తెలిపిన ప్రాజెక్ట్ నిర్మాణమునకు యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, ఎల్లంకి గ్రామంలో భూముల విస్తీర్ణం ఎ॥ 34.15 గుంటల నిర్దిష్ట కొలతలు, దిగువ వివరాలతో యున్న భూములు భూసేకరణ చేయుటకు ప్రతిపాదించనైనది.

గ్రామం: ఎల్లంకి — మండలం: రామన్నపేట — జిల్లా: యాదాద్రి-భువనగిరి

క్ర. సం.	సర్వే నెం.	హక్కు విధము	భూమి విధము	భూ సేకరణ చేయు విస్తీర్ణం ఎ.గుం.	భూమి పట్టేదారు/ అనుభవదారు/ ఆసక్తిదారు పేరు మరియు తండ్రి పేరు, చిరునామా	సరిహద్దులు (సర్వే నెం.) ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	నిర్మాణములు/ వృక్షములు మరియు ఇతరములు (సంఖ్య మరియు రకముతో (సహా)
1	2	3	4	5	6	7	8	9	10	11
1				0.05	నన్నూరి పాపిరెడ్డి తండ్రి గోపిరెడ్డి					---
2				0.05	నన్నూరి మల్లారెడ్డి తండ్రి లచ్చిరెడ్డి					---
3				0.03 1/2	కావలి మారయ్య తండ్రి నర్సింహ్మా					---
4				0.03 1/2	కావలి శంకరయ్య తండ్రి నర్సింహ్మా					---
5	538	పట్టా	ఖుష్కి	0.03 1/2	కావలి ఇద్దయ్య తండ్రి నర్సింహ్మా	605	538	గ్రామ సరిహద్దు	539	-----
6				0.03 1/2	గంగాదేవి నర్సింహ్మా తండ్రి పెద్ద రాములు					---
7				0.03 1/2	గంగాదేవి స్వామి తండ్రి పెద్ద రాములు					---
8				0.03 1/2	గంగాదేవి కిష్టయ్య తండ్రి పెద్ద రాములు					---
9				0.02 1/2	నన్నూరి మల్లారెడ్డి తండ్రి చంద్రారెడ్డి					---
10	539	పట్టా	ఖుష్కి	0.02 1/2	నన్నూరి మల్లారెడ్డి తండ్రి లచ్చిరెడ్డి	602	539	538	539	---
11				0.03	నన్నూరి బిక్షంరెడ్డి తండ్రి శివరాంరెడ్డి					---
12	600	పట్టా	ఖుష్కి	0.09	నన్నూరి వెంకటరెడ్డి తండ్రి బిక్షంరెడ్డి	607	600	605	601	---
13	602	పట్టా	ఖుష్కి	0.05	నన్నూరి మల్లారెడ్డి తండ్రి లచ్చిరెడ్డి	607	601	600	602	---
14	603	పట్టా	ఖుష్కి	0.04	నన్నూరి మణెమ్మ భర్త రాఘవరెడ్డి	600	602	605	603	---
15	604	పట్టా	ఖుష్కి	0.04	నన్నూరి వెంకటరెడ్డి తండ్రి బిక్షంరెడ్డి	607	603	605	603	---
16	605	పట్టా	ఖుష్కి	0.25 1/2	అమనగంటి అనంతరెడ్డి తండ్రి బొండారెడ్డి	605	538	605	602	---
17				0.25 1/2	అమనగంటి లింగారెడ్డి తండ్రి బొండారెడ్డి					---
18				0.13	నన్నూరి యాదిరెడ్డి తండ్రి వీరారెడ్డి					---
19				0.06	నన్నూరి రాంరెడ్డి తండ్రి వీరారెడ్డి					---
20	594	పట్టా	ఖుష్కి	0.37	నన్నూరి బుచ్చిరెడ్డి తండ్రి వెంకటరెడ్డి	594	594	607	595	---
21				0.02	నన్నూరి శ్రీనివాసరెడ్డి తండ్రి వెంకటరెడ్డి					---
22	595	పట్టా	ఖుష్కి	0.14	నన్నూరి సీతారాంరెడ్డి తండ్రి లింగారెడ్డి	592	595	594	595	---
23				0.04	నన్నూరి యాదిరెడ్డి తండ్రి వీరారెడ్డి					---
24				0.10	నన్నూరి యాదిరెడ్డి తండ్రి వీరారెడ్డి					
25	607	పట్టా	ఖుష్కి	0.07 1/2	నన్నూరి బుచ్చిరెడ్డి తండ్రి వెంకటరెడ్డి	607	604	607	594	---
26				0.07 1/2	నన్నూరి శ్రీనివాసరెడ్డి తండ్రి వెంకటరెడ్డి					
27	592	పట్టా	ఖుష్కి	1.01 1/4	నన్నూరి సంతోష్‌రెడ్డి తండ్రి బిక్షంరెడ్డి	587	595	593	592	---
28	593	పట్టా	ఖుష్కి	0.35	నన్నూరి ముత్తిరెడ్డి తండ్రి వీరారెడ్డి	583	595	593	592	---
29				0.08 1/2	ఆమనగంటి చంద్రయ్య తండ్రి రామస్వామి					---
30				0.08 1/2	ఆమనగంటి లింగయ్య తండ్రి రామస్వామి					---
31	583	సీలింగ్	ఖుష్కి	0.08 1/2	పెద్దగోని సత్తయ్య తండ్రి మల్లయ్య	583	583	611	584	---
32		పట్టా		0.08 1/2	పెద్దగోని శ్రీను తండ్రి పెద్ద మల్లయ్య					---
33				0.17	దూదేకుల వాలీసాహెబ్ తండ్రి అబ్దుల్‌నబీ					---
34				0.08	వరికుప్పల శంకరయ్య తండ్రి నరసింహ్మా					---
35	584	పట్టా	ఖుష్కి	0.33	గూడూరు జయపాల్‌రెడ్డి @ మహిపాల్‌రెడ్డి తండ్రి వీరారెడ్డి	584	592	583	584	---
36	611	పట్టా	ఖుష్కి	0.22	తాళ్ళపల్లి శ్రీలత భర్త మధుసూదన్‌రెడ్డి	616	583	611	583	---
37				0.04	నకిరేకంటి ఈశ్వరమ్మ భర్తరాములు					---
38				0.04	వడేపల్లి పార్వతమ్మ భర్త రాములు					---
39				0.03	కాకి ముత్తయ్య తండ్రి లక్ష్మయ్య					---
40				0.03	ఎర్రోళ్ళ ఉషయ్య తండ్రి మారయ్య					---
41				0.03	జింక రామక్క భర్త శివయ్య					---
42				0.03	బండ్ల మల్లయ్య తండ్రి రాజయ్య					---
43	582	పట్టా	ఖుష్కి	0.03	బండ్ల యాదయ్య తండ్రి రాజయ్య	626	583	616	582	---
44				0.03	బండ్ల రాములు తండ్రి రాజయ్య					---
45				0.03	జింక లింగమ్మ భర్త శివయ్య					---
46				0.02	కురుమ మీనమ్మ భర్త రాములు					---
47				0.03	జంపాల లక్ష్మయ్య తండ్రి ఎల్లయ్య					---
48				0.01	ఆర్ అండ్ బి రోడ్డు					---
49				0.02	ఇంగువకాశి జానకీరత్నమాల భర్త అనంతశాస్త్రి					---
50				0.02	ఇంగువకాశి అన్నపూర్ణ వీశాలక్షి భర్త రవికుమార్					---
51				0.03	కణతాల వెంకటరెడ్డి తండ్రి లక్ష్మి నర్సింహ్మారెడ్డి					---
52	616	పట్టా	ఖుష్కి	0.01	కూరెళ్ళ అంజయ్య తండ్రి మల్లయ్య	617	611	616	582	---
53				0.01	కూరెళ్ళ కుమార్‌స్వామి తండ్రి లింగయ్య					---
54				0.01	కూరెళ్ళ లలితమ్మ భర్త లింగయ్య					---
55				0.01	ఘంటోజు చక్రమ్మ భర్త ఆచారి					---
56				0.01	ఘంట ప్రతాప్‌రెడ్డి తండ్రి సీతరెడ్డి					---
57				0.01	ఆర్ అండ్ బి రోడ్డు					---
58				0.07 1/2	కణతల వెంకటరెడ్డి తండ్రి లక్ష్మి నర్సింహ్మారెడ్డి					---
59				0.01	గంట ప్రతాప్‌రెడ్డి తండ్రి సీతారెడ్డి					---
60	617	పట్టా	ఖుష్కి	0.01	ఇంగువకాశి జానకీరత్నమాల భర్త అనంతశాస్త్రి	618	616	617	582	---
61				0.01	ఇంగువకాశి అన్నపూర్ణ వీశాలక్షి భర్త రవికుమార్					---
62				0.01	కూరెళ్ళ అంజయ్య తండ్రి భాగ్యయ్య					
63				0.01	కూరెళ్ళ కుమార్‌స్వామి తండ్రి లింగయ్య					---
64				0.10	కణతల వెంకటరెడ్డి తండ్రి నర్సింహ్మారెడ్డి					---
65				0.01	కూరెళ్ళ మణెమ్మ భర్త నర్సయ్య					---
66				0.02	కూరెళ్ళ అంజయ్య తండ్రి భగయ్య					---
67	618	పట్టా	ఖుష్కి	0.02	కూరెళ్ళ లలితమ్మ భర్త లింగయ్య	625	617	618	582	---
68				0.03	ఘంటా ప్రతాప్‌రెడ్డి తండ్రి సీతారెడ్డి					---
69				0.02	ఘంటోజు చక్రమ్మ భర్త ఆచారి					---
70				0.02	కూరెళ్ళ అంజయ్య తండ్రి మల్లయ్య					---
71	625	పట్టా	ఖుష్కి	1.02	వరికుప్పల బాయమ్మ భర్త సాలయ్య	634	618	625	626 632	---
72	626	పట్టా	ఖుష్కి	0.23 1/2	వనం సత్తయ్య తండ్రి పర్వతాలు	632	582	618 625	626	---
73	634	పట్టా	ఖుష్కి	0.13	వరికుప్పల సీతారామరాజు తండ్రి సాలయ్య	633	625	634	631	---
74				0.13	వరికుప్పల వెంకటయ్య తండ్రి సీతయ్య					---
75				0.30	వనం నర్సింహ్మా తండ్రి పర్వతాలు					---
76	632	పట్టా	ఖుష్కి	0.30	వనం సత్తయ్య తండ్రి పర్వతాలు	633	632	634	631	---
77				0.12	గంజి శ్రీరాములు తండ్రి రఘుపతి					---
78				0.01	వరికుప్పల వెంకటయ్య తండ్రి సీతయ్య					---
79	633	పట్టా	ఖుష్కి	1.00	వరికుప్పల సాలయ్య తండ్రి సీతయ్య	633	632	634	631	---
80				0.05	వరికుప్పల శ్రీను తండ్రి చాలయ్య					---
81				0.10	మాదురి శ్రీనివాసరావు తండ్రి లచ్చయ్య					---
82	631	పట్టా	ఖుష్కి	0.05	జిట్టా లక్ష్మయ్య తండ్రి వీరయ్య	630	631	632,	629	---
83				0.05	కొండే మల్లమ్మ భర్త మల్లయ్య			633	630	---
84	629	పట్టా	ఖుష్కి	0.15	చలమళ్ళ మహేందర్‌రెడ్డి తండ్రి పెంటారెడ్డి	630	529	631, 630	గ్రామ సరిహద్దు	---
85				0.05	ఆమనగంటి గోపాల్ తండ్రి బిక్షపతి					---
86				1.00	ఆమనగంటి రాములు తండ్రి ఎల్లయ్య					---
87				0.05	ఆమనగంటి లింగయ్య తండ్రి చంద్రయ్య					---
88				0.05	ఆమనగంటి వెంకయ్య తండ్రి ఎల్లయ్య					---
89	630	పట్టా	ఖుష్కి	0.05	ఆమనగంటి పాపయ్య తండ్రి మారయ్య	630	631	623	629	---
90				0.05	ఆమనగంటి పిచ్చయ్య తండ్రి మారయ్య			633	630	---
91				0.05	ఆమనగంటి పెంటయ్య తండ్రి ముత్తయ్య					---
92				0.05	ఆమనగంటి నర్సయ్య తండ్రి ముత్తయ్య					---
93				0.05	ఆమనగంటి యాదయ్య తండ్రి బిక్షపతి					---
94	719	పట్టా	తరి	0.16 1/2	ఘట్టు పెద్ద బాల్‌రెడ్డి తండ్రి మల్లారెడ్డి	698	721	719	720	---
95	721	పట్టా	తరి	0.15	పాలగోని సాయిలు తండ్రి గురవయ్య	719	724	721	720	---
96				0.11	తాటిపాముల జెన్నయ్య తండ్రి నర్సింహ్మా					---
97	724	పట్టా	తరి	0.06 1/2	పాలగోని సత్తమ్మ భర్త సాయిలు	721	727	724	720	---
98	727	పట్టా	తరి	0.12	కొంగరి నీరంజన్ తండ్రి లింగయ్య	724	730	727	728	---
99				0.01	గంజి గంగయ్య తండ్రి సాంభయ్య					---
100				0.04	గంజి రంగయ్య తండ్రి సాంభయ్య					---
101				0.04 1/2	ఆవనగంటి యాదమ్మ భర్త బిక్షమయ్య					---
102	730	పట్టా	తరి	0.04	ఆవనగంటి బిక్షమయ్య తండ్రి లచ్చయ్య	727	738	730	730	---
103				0.09	కొంగరి నీరంజన్ తండ్రి లింగయ్య					---
104	739	పట్టా	తరి	0.08	మిర్యాల సత్తమ్మ భర్త యాదయ్య	730	741	739	739	---
105				0.17	కర్రే అంజమ్మ భర్త సాయిలు					---
106				0.08	చల్లామాల పెంటారెడ్డి తండ్రి పాపిరెడ్డి					---
107	741	ప్రభుత్వ	తరి	1.24	మడేలు దేవాలయము (ప్రభుత్వ భూమి, పడావ)	739	741	741	741	---
108	753	పట్టా	తరి	0.04 1/2	చల్లామల భాస్కర్‌రెడ్డి తండ్రి పెంటారెడ్డి	752	753	749	754	
109				0.04 1/2	చల్లామాల అండాలు, భర్త పెంటారెడ్డి					---
110	749	పట్టా	తరి	0.05	చల్లామల అండాలు భర్త పెంటారెడ్డి	752	749	748	753	
111				0.05	చల్లామాల భాస్కర్‌రెడ్డి తండ్రి పెంటారెడ్డి					---
112				0.06	వరికుప్పల కలమ్మ భర్త వెంకటరెడ్డి					---
113				0.06	వరికుప్పల కాశీరాం తండ్రి బుచ్చయ్య					---
114	752	పట్టా	తరి	0.06	వరికుప్పల ఎల్లయ్య తండ్రి బుచ్చయ్య	752	749	750	754	
115				0.05	వరికుప్పల లింగమ్మ భర్త బుచ్చయ్య					---
116				0.02 1/2	వరికుప్పల కలమ్మ భర్త వెంకటరెడ్డి					---
117				0.02 1/2	వరికుప్పల కాశీరాం తండ్రి బుచ్చయ్య			749		---
118	750	పట్టా	తరి	0.02 1/2	వరికుప్పల ఎల్లయ్య తండ్రి బుచ్చయ్య	750	749	748	752	
119				0.01 1/2	వరికుప్పల లింగమ్మ భర్త బుచ్చయ్య					---
120				0.12 1/2	తాటిపాముల మాధవి భర్త శేఖర్					---
121	748	పట్టా	తరి	0.03	ఆమనగంటి ముత్తయ్య తండ్రి నర్సింహ్మా	750	748	748	750	
122				0.04	ఆమనగంటి యాదయ్య తండ్రి రామస్వామి					---
123	747	పట్టా	తరి	0.01 1/2	వరికుప్పల కలమ్మ భర్త వెంకటేశం	746	747	747	747	---
124	698	ప్రభుత్వ	ఖుష్కి	0.15	పాలెం అండమ్మ భర్త సత్తయ్య	697	గ్రామ సరిహద్దు	698	గ్రామ సరిహద్దు	---
125	697	పట్టా	ఖుష్కి	1.11	గట్టు మల్లారెడ్డి తండ్రి భాస్కర్‌రెడ్డి	696	698	697	గ్రామ సరిహద్దు	---
126	696	పట్టా	ఖుష్కి	0.03	గట్టు మల్లారెడ్డి తండ్రి భాస్కర్‌రెడ్డి	696	697	696	19	---
127				0.05	తాటిపాముల వెంకటేశం తండ్రి నర్సింహ్మా					---
128	19	పట్టా	ఖుష్కి	0.05	తాటిపాముల లింగస్వామి తండ్రి నర్సింహ్మా	19	13	696	13	---
129				0.09	తాటిపాముల నర్సింహ్మా తండ్రి శివయ్య					
130				0.00 1/2	కర్రే వెంకటేశ్వర్లు తండ్రి రాములు					---
131				0.00 1/2	కర్రే లక్ష్మయ్య తండ్రి రాములు					---
132				0.08 1/2	కర్రే వెంకటేశ్వర్లు తండ్రి రాములు					---
133				0.08 1/2	కర్రే లక్ష్మమ్మ భర్త రాములు					---
134	17	పట్టా	ఖుష్కి	0.04 1/2	గంజి శ్రీరాములు తండ్రి బుచ్చయ్య	17	17	13	16	
135				0.04 1/2	తాళ్ళపల్లి మోహన్‌రావు తండ్రి రామారావు					---
136				0.10	సూదిరెడ్డి సత్తిరెడ్డి తండ్రి వెంకటరెడ్డి					---
137	15	పట్టా	ఖుష్కి	0.03	గంజి శ్రీనివాసులు తండ్రి బుచ్చయ్య	15	15	17	16	
138				0.03	తాళ్ళపల్లి మోహన్‌రావు తండ్రి రామారావు					---
139				0.03	కర్రే వెంకటేశం తండ్రి రాములు					
140	16	పట్టా	ఖుష్కి	0.04	గంజి శ్రీనివాసులు తండ్రి బుచ్చయ్య	17	14	17	16	---
141				0.04	తాళ్ళపల్లి మోహన్‌రావు తండ్రి రామారావు					
142	14	పట్టా	ఖుష్కి	0.00 1/2	కర్రే వెంకటేశం తండ్రి రాములు	16	14	15	16	---
143	18	పట్టా	ఖుష్కి	0.06	తాళ్ళపల్లి మోహన్‌రావు తండ్రి రామారావు	18	17	19	15	
144				1.07	తాళ్ళపల్లి చంద్రకళ భర్త మోహన్‌రావు					---
145				0.07 1/2	కర్రే వెంకటేశం తండ్రి రాములు					---
146				0.07 1/2	కట్టా బాలశివుడు తండ్రి నర్సింహ్మా					---
147				0.07 1/2	కట్టా భార్గవ్ తండ్రి లక్ష్మయ్య					---
148	22	పట్టా	ఖుష్కి	0.23	కంకల అంజయ్య తండ్రి బిక్షపతి	గ్రామ సరిహద్దు	27	28	28	---
149				0.04	కట్టా సంతోష్‌కుమార్ తండ్రి నర్సింహ్మా					---
150				0.11	కట్టా భాస్కర్ తండ్రి లక్ష్మయ్య					---
151				0.10	ఆమనగంటి కవిత భర్త మల్లేశ్					---
152	13	ప్రభుత్వ	ఖుష్కి	0.27	చెరువు శిఖం	13	13	16	గ్రామ సరిహద్దు	---
153				0.09	మన్నే మల్లేశ్ తండ్రి మారయ్య					---
154				0.02	కంకల పాండు తండ్రి అంజయ్య					---
155	24	పట్టా	ఖుష్కి	0.02	కంకల జంగయ్య తండ్రి అంజయ్య	23	17	18	24	---
156				0.01 1/4	బద్దం ధనలక్ష్మి భర్త రాజు					---
157	23	పట్టా	ఖుష్కి	0.05	కట్టా సంతోష్‌కుమార్ తండ్రి నర్సింహ్మా	గ్రామ సరిహద్దు	24	22	23	---
			మొత్తం	34.15						

ఈ ప్రకటన భూసేకరణ, నష్టపరిహారం మరియు పునరావాస మరియు పునరుపాధి కల్పన, (పారదర్శకత మరియు న్యాయబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు) చట్టం, 2013 (కేంద్ర చట్టం నెం. 30/2013)కు సవరించబడిన తెలంగాణ చట్టం భూసేకరణ, నష్ట పరిహారం మరియు పునరావాస మరియు పునరుపాధి కల్పన (సవరణ తెలంగాణ చట్టం-2016 (చట్టం 21/2017)లోని సెక్షన్ 11 (1)లో గల అంశాల ప్రకారము ఎవరికి సంబంధించిన వారికి చెందును.

సదరు భూములకు సంబంధించిన నక్షను జిల్లా కలెక్టరు, యాదాద్రి భువనగిరి గారి కార్యాలయము నందు ఉంచడమైనది. వాటిని ఏ పని దినములలో పనివేళలయందు తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ ప్రభుత్వము కలెక్టరు మరియు ప్రభుత్వ అదేశాల అనుసారము నియమించబడిన ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) మరియు అతను/ఆమె సిబ్బందిని, సదరు భూసేకరణ చేపట్టె భూమిని సర్వే చేసి భూమి మట్టము తెలిసికొనుటకు / భూమిని త్రవ్వటానికి, బోర్లు వేయడానికి, కేటాయించిన పనులను అమలు చేయుటకు, కావలసిన పనులకు నిర్వహించు నిమిత్తము ఇందుమూలముగా అధికారము ఇచ్చినారు. సదరు చట్టము సెక్షన్ 12లో పొందుపర్చినారు.

ప్రకటన ప్రచురించిన తేది నుంచి (కలెక్టరు గారి నుంచి) ముందస్తు అనుమతి లేకుండా సదరు భూములపై ఎవ్వరూ ఎలాంటి వ్యవహారాలు అనగా అమ్మకం/కొనుగోలు మొదలయినవి లేదా సదరు భూములపై ఎలాంటి తాకట్టు చేయడం లాంటి పనులు చేయరాదని సదరు చట్టములోని సెక్షన్ 11 (4) క్రింద తెలుపబడమైనది.

ఆసక్తి గల వ్యక్తుల నుంచి ఈ భూసేకరణ పై ఎలాంటి అభ్యంతరాలు మరియు అక్షేపణలు ఉన్నచో లేదా నష్టపరిహార సంప్రదింపుల ద్వారా పరిష్కారంలలో బాధితులన్నచో సదరు వ్యక్తులు ఈ ప్రకటన వెలువడిన తేది నుంచి 60 (అరవై దినములు) దినముల లోపల సంబంధిత జిల్లా కలెక్టర్/అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 15 క్రింద గల అంశాల ప్రకారం తమ అభ్యంతరాలను సమర్పించుకొనవచ్చును.

సం/- **ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే),** యాదాద్రి - భువనగిరి జిల్లా.
సం/- **సంయుక్త కలెక్టర్,** యాదాద్రి-భువనగిరి జిల్లా.
సం/- **జిల్లా కలెక్టర్,** యాదాద్రి-భువనగిరి



కార్యక్రమంలో మాట్లాడుతున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్

ఐఐటీల్లో పూర్వ ప్రమాణాలు లేవు

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ వ్యాఖ్య

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: ఐఐటీల్లో పూర్వ ప్రమాణాల్లేవని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ అభిప్రాయపడ్డారు. కృష్ణాజిల్లా పెదపారుపూడి మండలం వానపాముల వద్ద శనివారం విశ్వభారతి పాఠశాల స్వర్ణోత్సవ సభాకార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 50 ఏళ్ల కిందట 4 ఐఐటీలు ఉండేవని, అందులో సీటు సంపాదించడమంటే ఎంతో కష్టతరంగా ఉండేదన్నారు. నేడు 25 ఐఐటీలు ఏర్పాటైనా ప్రమాణాలు లేవన్నారు. కొత్తవి ఏర్పాటు చేసేకన్నా ఉన్న వాటిలో ఉన్నత ప్రమాణాలను పెంచేందుకు కృషి చేస్తే బాగుంటుందన్నారు. ఖరీదైనా ప్రైవేటు వైద్యసేవలు పొందేందుకే ప్రజలు ఇష్టపడుతున్నారనీ.. ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లడం లేదన్నారు. దీనికి కారణాలను కనుగొనాలన్నారు. స్వచ్ఛత, పరిశుభ్రత వ్యక్తిగత స్థాయి నుంచే ప్రారంభమైతే భారత్ కూడా విదేశాలకు ఏమాత్రం తీసిపోదన్నారు. కేంద్ర విజిలెన్స్ కమిషనర్ కొసరాజు వీరయ్యచౌదరి మాట్లాడుతూ.. మానవతా విలువలు, నైతిక విలువలను చిన్ననాటి నుంచే పిల్లల మనస్సుల్లో బీజాలు వేసేలా పాఠశాలలు వేదిక కావాలన్నారు. ఎంపీ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ.. కేవలం రాజకీయరంగమే చెడ్డది కాదని.. అన్ని వ్యవస్థల్లోనూ మంచి చెడు ఉంటాయన్నారు. మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ.. దేశాన్ని, పౌరులను నిత్యం సురక్షితంగా ఉంచేందుకు ప్రాణాలకు తెగించి పని చేస్తున్న సైనికులే నిజమైన హీరోలని కితాబిచ్చారు. విజ్ఞాన్ సంస్థల ఛైర్మన్ లావు రత్తయ్య మాట్లాడుతూ.. విద్యా సంస్థల్లో ప్రమాణాలు పడిపోతున్నాయని పేర్కొన్నారు. విశ్వభారతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు పొట్లూరి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ చిన్నారులే దైవాలుగా భావిస్తూ 50ఏళ్లపాటు విశ్వభారతి విద్యా సంస్థలను నిర్వహించగలిగానని.. విజయం సాధించాలనే తపనే ఈ విజయభావుటాకు కారణమని వివరించారు. తొలుత సంస్థ ఆవరణలో నూతనంగా నిర్మించిన వైజ్‌వుడ్స్ భవనం, వసతిగృహాలను ముఖ్యఅతిథులు ప్రారంభించి శిలాఫలకం ఆవిష్కరించారు. ఏఎన్నార్ కుమార్తె, సినీనిర్మాత అక్కినేని నాగసుశీల, సినీహీరో సుమంత్, హీరోయిన్ సుప్రియ, ఆప్కాబ్ ఛైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాతవాటికి సున్నమేస్తున్నారు

● కొత్తవిగా చూపించి నిధుల దోపిడీ ● మరుగుదొడ్ల నిర్మాణంలో మాయ
● నిధులు పంచుకుతింటున్న ఉద్యోగులు, స్థానిక నేతలు



■ వరంగల్ గ్రామీణ జిల్లా నర్సంపేట మండలంలోని పర్శునాయక్ తండాలోని ఒక ఇంటిలో పాత మరుగుదొడ్డి ఇది. కొత్తదని రికార్డుల్లో చూపించారు. విషయం వెలుగుచూడడంతో మరుగుదొడ్డికి సున్నంవేసి కొత్తగా కట్టుకొన్నట్లు చెప్పాలని క్షేత్ర స్థాయి సిబ్బందే యజమానికి సలహా ఇచ్చారు. అలా ఆ మరుగుదొడ్డికి సున్నమేశారు. ఈ మండలంలో ఒక్కో గ్రామంలో ఇలాంటివి పదుల సంఖ్యలో ఉన్నాయి.

■ కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని కొన్ని గ్రామాల్లో ఏడేళ్ల క్రితం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో నిర్మించిన మరుగుదొడ్లనే మళ్లీ ఇప్పుడు చూపించి నిధులు కాజేసినట్లు తెలిసింది. మరికొన్ని జిల్లాల్లోనూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి.

ఈనాడు - హైదరాబాద్

తెలంగాణలోని కొన్ని గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించుకొన్న వారికి సకాలంలో నిధులు అందకపోతుంటే.. మరికొన్ని గ్రామాల్లో అవినీతిపరులకు ఇష్టారాజ్యంగా నడుస్తోంది. ఎప్పుడో నిర్మించిన వాటిని కొత్తగా కట్టినట్లు చూపించి ఒక్కో మరుగుదొడ్డికి రూ.12 వేల చొప్పున కాజేస్తున్నారు. ఇందులో కొంత మరుగుదొడ్డి యజమానికి ఇచ్చి మిగిలినది అధికారులు, నాయకులు కలసి బొక్కేస్తున్నారు. పలుచోట్ల మరుగుదొడ్లు అత్యంత నాసిరకంగా, కొద్దిరోజుల్లోనే కూలిపోయేలా కనిపిస్తున్నాయి. నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి జిల్లాలను సంపూర్ణ ఆరుబయలు రహితం (ఓడీఎఫ్)గా తీర్చిదిద్దాలనే హడావుడిలో చాలాచోట్ల కలెక్టర్లు ఈ లొసుగులను పట్టించుకోవటం లేదు.

● వరంగల్ గ్రామీణ జిల్లా నర్సంపేట మండలంలోని నాగుర్లపల్లి, మాదన్నపేట, భానోజిపేట, దాసరిపల్లి తదితర గ్రామాల్లో పెద్ద సంఖ్యలో మరుగుదొడ్ల సొమ్ము దుర్వినియోగమయింది. క్షేత్రస్థాయి ఉద్యోగుల నుంచి మండల స్థాయి అధికారుల వరకు వాటాలు పంచుకొంటున్నారు.

స్థానిక నేతలే గుత్తేదార్లు

గ్రామాల వారీగా గల పారిశుద్ధ్య కమిటీలకే స్వచ్ఛభారత్ నిధులు ఇస్తుండటంతో దోపిడీ యథేచ్ఛగా సాగుతోంది. కమిటీల్లో ప్రతినిధులైన వార్డు సభ్యులే పలుచోట్ల గుత్తేదార్ల అవతారం ఎత్తి రెండు చేతులా సంపాదించుకుంటున్నారు. అప్పులు చేసి వ్యక్తిగతంగా మరుగుదొడ్డి నిర్మించుకొన్నవారికి అందని సొమ్ము.. ఈ గుత్తేదార్లకు సులువుగానే అందుతోంది.

● వరంగల్ జిల్లా సంగం మండలంలోని వెలిచర్ల తదితర గ్రామాల్లో గుత్తేదార్లు నిర్మాణాలు మొదలుపెట్టి మధ్యలో ఆపేశారు. లబ్ధిదారుల పేరిట వచ్చిన సొమ్మును కాజేసి నిర్మాణం పూర్తి చేయమని అడిగితే మొహం చాటేస్తున్నారు.

● కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్ మండలం మానిక్‌గూడలో భీంబాయి 2016లో మరుగుదొడ్డి నిర్మించుకున్నారు. ఇంతవరకూ ఆమెకు రూ.2వేలే అందాయి. కరీంనగర్ జిల్లా పందికుంటకు చెందిన కటకం పెదనారాయణకు అందాల్సిన సొమ్ముకూ రెక్కలొచ్చాయి.



గుత్తేదారు నిధులు మింగేయడంతో వరంగల్ జిల్లా గలిచర్లలో అసంపూర్తిగా నిలిచిపోయిన మరుగుదొడ్డి

'రెడీమేడ్' దోపిడీ

ప్రభుత్వ పాఠశాలల్లోనూ మరుగుదొడ్ల పేరుతో గుత్తేదార్లు నిధుల్ని దిగమింగుతున్నారు. స్థానికంగా దొరికే నల్ల ఇసుకను వాడడం, క్యూరింగ్ చేయకపోవడంతో నిర్మాణం పూర్తైన కొద్ది రోజులకే మరుగుదొడ్లు పనికిరాకుండా పోతున్నాయి.

● పాఠశాలల్లో తగిన స్థలాలు లేవనే పేరుతో తెచ్చిపెడుతున్న రెడీమేడ్ మరుగుదొడ్లలో అవినీతి మరీ ఎక్కువగా ఉంటోంది. మరుగుదొడ్డితో పాటు వాష్ రూం, మంచినీటి ట్యాంకు, పైపులైన్లకు కలిపి ఒక్కో రెడీమేడ్ యూనిట్‌కు గుత్తేదార్లకు ప్రభుత్వం రూ.75 వేల నుంచి రూ.1.25 లక్షల వరకు చెల్లిస్తోంది. కొమురంభీం జిల్లాలో 125 యూనిట్లు ఏర్పాటు చేస్తే ఒక్కటీ వినియోగంలో లేదు. సిమెంట్ దిమ్మలు ఏర్పాటు చేయకుండా నేలపై పెట్టేయటంతో కొద్ది రోజులకే పాడైపోతున్నాయి. నీటి సరఫరా ఏర్పాట్లు లేక విద్యార్థులు ఆరుబయలుకే వెళుతున్నారు.

● నిర్మల్ జిల్లా కుభీరు మండలంలోని సోమేశ్వర్‌నగర్, లింగి తదితర పాఠశాలల్లోని మరుగుదొడ్ల యూనిట్లూ ఇలాగే ఉన్నాయి.

మరుగుదొడ్లు లేకున్నా ఓడీఎఫ్‌గా ప్రకటన

నూరు శాతం మరుగుదొడ్లను నిర్మించామంటూ ఆరుబయలు రహితం (ఓడీఎఫ్)గా ప్రకటించిన గ్రామాల్లోనూ కొన్ని కుటుంబాలు కాలకృత్యాలకు బయటకు వెళుతున్నాయి. నీటి సదుపాయం లేక బయటికి వెళుతున్నవారు కొందరైతే అసలు మరుగుదొడ్డే లేనివారు మరికొందరు. వరంగల్ జిల్లాను ఓడీఎఫ్‌గా మార్చామంటూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిక పంపింది. ఈ జిల్లాలోని నర్సంపేట మండలంలో ఇటుకలపల్లిలో 25 శాతం ఇళ్లల్లో ఇప్పటికీ మరుగుదొడ్లు లేవు. మరుగుదొడ్డే లేనివారికి ఇంతవరకు మంజూరు ఇవ్వలేదు. మరి జిల్లా ఓడీఎఫ్‌గా ఎలా మారిందని అక్కడివారు ప్రశ్నిస్తున్నారు.



నిర్మల్ జిల్లా కుభీరు మండలంలోని ఓ పాఠశాలలో మూలనపడిన రెడీమేడ్ మరుగుదొడ్లు (అంతర్‌చిత్రంలో ఆ మరుగుదొడ్ల దుస్థితి)

కేంద్రానికి ఫిర్యాదులు

మరుగుదొడ్ల నిర్మాణాల్లో అక్రమాలపై తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖకు ఫిర్యాదులు వెళ్లాయి. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం కోడూరులో మరుగుదొడ్ల నిర్మాణంలో ఇనుప చువ్వలే వాడకపోవడంతో అవి కూలిపోతున్నాయని ఫిర్యాదు చేశారు. ఇతర రాష్ట్రాల నుంచీ ఫిర్యాదులు వస్తుండడంతో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ తాజాగా మార్గదర్శకాలు జారీ చేసింది.

మరుగుదొడ్ల నిర్మాణంలో అక్రమాలపై ఫిర్యాదుల నేపథ్యంలో త్వరలో సామాజిక తనిఖీలు చేపట్టాలని యోచిస్తున్నట్లు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ఇది జరిగితే అవకతవకలు వెలుగుచూసే అవకాశం ఉంది.

ఇవీ కొత్త మార్గదర్శకాలు

- ■ మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రణాళిక రూపకల్పన, అమలు, పర్యవేక్షణలోనూ లబ్ధిదారుల ప్రమేయం తప్పనిసరి.
- ■ అక్రమాలకు పాల్పడ్డవారిపైనా, తప్పుడు నివేదికలు పంపుతున్నవారిపైనా రాష్ట్రాలు కఠిన చర్యలు తీసుకోవాలి.
- ■ గ్రామంలో అందరికీ మరుగుదొడ్లు ఉన్నాయని, గ్రామస్థులు ఎవరూ ఆరుబయలుకు వెళ్లటం లేదని నిర్ధారించుకున్నాకే ఓడీఎఫ్‌గా ప్రకటించాలి.
- ■ ఓడీఎఫ్ తనిఖీలో సర్పంచిని జవాబుదారీగా చేయాలి.

రాష్ట్ర ప్రభుత్వం లెక్క ఇదీ..	ఓడీఎఫ్‌గా ప్రకటించినవి	ఓడీఫ్ గ్రామాలు	
	9 జిల్లాలు	4,744	గ్రామీణ కుటుంబాల్లో 81 శాతం మందికి మరుగుదొడ్లు అమరినట్లు చెబుతోంది.

సాగువ్యయం తగ్గిస్తే అధిక ఆదాయం

ఈనాడు, హైదరాబాద్: సాగు వ్యయం తగ్గించేలా వ్యవసాయాధికారులు రైతులకు సాయపడితే వారికి అధిక ఆదాయం వస్తుందని వ్యవసాయ కమిషనర్ ఎం.జగన్మోహన్ అన్నారు. శనివారం జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వ్యవసాయాధికారుల శిక్షణా తరగతుల ముగింపు సమావేశంలో మాట్లాడారు. వర్సిటీ ఆధ్వర్యంలో ఆగ్రానామిస్టులుగా శిక్షణ పొందిన వ్యవసాయాధికారులతో సీఎం నేరుగా సమావేశమయ్యే ఆలోచన ఉందన్నారు. వీసీ ప్రవీణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి 'పురుషోత్తమ్'గా ఎప్పుడు మారారు?

ప్రశ్నలు సంధించిన అనిశా

ఈనాడు, హైదరాబాద్: మీరు అవినీతి 'పురుషోత్తమ్'గా ఎప్పుడు మారారు? బీనామీలు ముగ్గురేనా? ఇంకా ఉన్నారా?... ప్రభుత్వ అధికారిగా విధులు నిర్వహిస్తూ అక్రమంగా ఆస్తులు ఎలా కూడబెట్టారు? అంటూ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న హెచ్‌ఎండీఏ ప్రణాళికా విభాగం అధికారి పురుషోత్తమ్ రెడ్డిని అవినీతి నిరోధక శాఖ (అనిశా) అధికారులు అడిగిన ప్రశ్నలివి. తొలిరోజు విచారణకు ఆయన సహకరించకపోవడంతో అక్రమాస్తులకు సంబంధించిన ఆధారాలన్నీ సేకరించి శనివారం వేర్వేరు కోణాల్లో ఆయన్ను ప్రశ్నించారు. విచారణకు సహకరించని నేపథ్యంలో ఆదివారం ఆయన ఇంట్లో తనిఖీలు చేపట్టనున్నారు. ఈ మేరకు మూడు ప్రత్యేక బృందాలను సిద్ధం చేశారు.

చరవాణుల్లో సంకేత సందేశాలు?: విల్లాలు, బహుళ అంతస్థుల భవనాలు, బంగారు, వజ్రాభరణాలతో పాటు పురుషోత్తమ్‌కి ఏవైనా ఆస్థులున్నాయా? అనే కోణంలో విచారిస్తున్నారు. ఈ క్రమంలోనే ఒక వ్యక్తి నుంచి కొంత సమాచారం సేకరించినట్టు తెలిసింది. పురుషోత్తమ్, ఆయన బినామీల చరవాణుల్లో కొన్ని సంకేత సందేశాలున్నాయని సమాచారం. ఈ సందేశాలన్నింటినీ క్రోడీకరించి ఇవి అవినీతి లావాదేవీలకు సంబంధించినవా? లేక ఇతర వ్యవహారాలవా? అని పరిశీలిస్తున్నారు. పురుషోత్తమ్ లొంగిపోయినా ఆయన భార్య అజ్ఞాతంలోనే ఉన్నారు. మరోవైపు ఆయన బినామీలు యాదవ్ రెడ్డి, నిశాంత్ రెడ్డిలు బెయిల్ కోసం దాఖలు చేసిన అభ్యర్థనను అనిశా ప్రత్యేక కోర్టు తిరస్కరించింది.

అందరికీ బోధన రుసుములు

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, వికలాంగ విద్యార్థులకు బోధన రుసుములు, ఉపకారవేతనాలు ఎప్పటికప్పుడు చెల్లించేందుకు సంక్షేమశాఖలు కసరత్తు చేస్తున్నాయి. 2017-18 విద్యాసంవత్సరానికి సంబంధించి చెల్లింపులు ఎస్సీ, ఎస్టీలకే పరిమితం చేయకుండా మిగతా వర్గాలకూ మార్చిలోగా ఫీజులు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. చివరి సంవత్సర విద్యార్థులకు ప్రాధాన్యం ఇస్తూనే...మిగతా వారికీ చెల్లింపులు చేయనుంది. ఈ మేరకు జిల్లా సంక్షేమశాఖ అధికారులు ఇప్పటి వరకు అందిన దరఖాస్తులకు సంబంధించి నివేదికలు రూపొందించి బిల్లులు సిద్ధం చేయాలని సూచించింది. జిల్లా అధికారులు త్వరగా పంపిస్తే వెంటనే మంజూరు చేయాలన్న ఆలోచనతో సంక్షేమాధికారులు ఉన్నారు. తద్వారా వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఎప్పటికప్పుడు ఇచ్చేందుకు వీలవుతుందని భావిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక అభివృద్ధి నిధి కింద, మిగతా వర్గాలకు ఆయా బడ్జెట్ నుంచి మంజూరు చేయనున్నారు. 2016-17 విద్యాసంవత్సరానికి అనుమతించిన డిమాండ్ రూ.2311కోట్లు ఉంటే...రూ.2104 కోట్లు మంజూరు చేశారు. వీటిలో రూ.1955 కోట్లు విద్యార్థుల ఖాతాల్లోకి వెళ్లాయి. 2017-18 విద్యాసంవత్సరానికి బోధన ఫీజులు, ఉపకారవేతనాల కోసం 13.33 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటివరకు పరిశీలన పూర్తయిన దరఖాస్తు డిమాండ్ రూ.1160కోట్లుగా తేలింది. ఆయా విద్యార్థులకు సంబంధించి జిల్లా సంక్షేమ అధికారులు మార్చిలోగా బిల్లులు సిద్ధం చేసి పంపించిన వెంటనే చెల్లింపులు మొదలు పెట్టాలని సంక్షేమశాఖలు ఆలోచిస్తున్నాయి. ప్రస్తుత 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించి సంక్షేమశాఖలు రూ.157కోట్లు విడుదల చేశాయి.

నిరుద్యోగులతో తెరాస వ్యతిరేక ఉద్యమం

● భాజపా నేత మురళీధర్‌రావు



అమీర్‌పేట, న్యూస్‌టుడే: నిరుద్యోగులు, విద్యార్థుల కలయికతో రాష్ట్రంలో తెరాస వ్యతిరేక ఉద్యమం మొదలు కాబోతోందని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్‌రావు పేర్కొన్నారు. లక్షా 12 వేల ఉద్యోగాలిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ నాలుగేళ్లు గడిచినా ఆ హామీని నెరవేర్చలేకపోయారని, రానున్న ఆరు నెలల్లో ఉద్యోగాలివ్వడం అసాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. నిరుద్యోగులను దగా చేసిన ప్రభుత్వం గద్దె దిగడం ఖాయమని విమర్శించారు. బీజేవైఎం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని అమీర్‌పేటలో శనివారం నిరుద్యోగుల యువ గర్జన సభను నిర్వహించారు. బీజేవైఎం నగర అధ్యక్షుడు ఎ.విజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథిగా హాజరైన మురళీధర్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో నడిచేది కమీషన్ల ప్రభుత్వమని దుయ్యబట్టారు. కేంద్రంలో ప్రధాని విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నారని, యువత స్వశక్తీకరణ కోసం వినూత్న పథకాల ద్వారా సాయం అందిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో మాత్రం ఇందుకు భిన్నంగా కుటుంబ పాలన కొనసాగుతోందని ఆరోపించారు. భాజపా రాష్ట్ర అధ్యక్షులు కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 5 వేల పాఠశాలలను విలీనం చేసి, ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయకుండా ప్రభుత్వం వ్యూహం అమలు చేసిందన్నారు. ఉద్యోగ హామీలపై అసెంబ్లీని స్తంభింపజేస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్సీ, భాజపా నగర అధ్యక్షులు రామ్‌చందర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్టుబడుల రాకకు కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. భాజపా క్రమశిక్షణ సంఘం రాష్ట్ర కన్వీనర్ బూర్గుల శ్యామ్‌సుందర్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు భరత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు బీజేవైఎం ఆధ్వర్యంలో అమీర్‌పేటలో ర్యాలీ నిర్వహించారు.

కందుల కొనుగోలుపై కేంద్రానివి మాటలే

● ప్రగతిని అడ్డుకోవడమే కాంగ్రెసోళ్ల పని
● రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు

నాగర్‌కర్నూల్, ఈనాడు డిజిటల్: కందుల కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం చెబుతున్న మాటలు చేతల్లో లేవని.. రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కంది రైతులకు మద్దతు ధర కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2.5 లక్షల మెట్రిక్ టన్నుల కందులు కొనుగోలు చేస్తే కేంద్రం మాత్రం 50 వేల మెట్రిక్ టన్నులే కొనుగోలు చేసి చేతులెత్తేసిందన్నారు. మన రాష్ట్రంలో మద్దతు ధర ఉన్నందునే కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌ల నుంచి కందులు ఇక్కడికి తెచ్చి విక్రయిస్తున్నారన్నారు. దీంతో మన అన్నదాతలు నష్ట పోతున్నారని చెప్పారు. శనివారం నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో చేపట్టిన వివిధ కార్యక్రమాల్లో మంత్రులు లక్ష్మారెడ్డి, జూపల్లి కృష్ణారావులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గడిచిన మూడున్నరేళ్ల పాలనలో రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గిడ్డంగులను నిర్మించామని వెల్లడించారు. రైతు పండించిన పంటలకు మద్దతుధర కల్పించి, వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ విధానమన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్నారన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు చేపడితే కాంగ్రెస్ నేతలు మాత్రం కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. వారు ఎంతసేపూ కుర్చీల కోసం కొట్లాడుకుంటున్నారే తప్ప.. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఏనాడైనా పాటుపడ్డారా అని ప్రశ్నించారు. పర్యటన ముగింపులో ఆర్డీఎస్‌లో భాగంగా నిర్మిస్తున్న తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం నిర్మాణాలను హరీశ్‌రావు పరిశీలించారు. ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, మర్రి జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



గిడ్డంగిని ప్రారంభించి మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు. చిత్రంలో ఎమ్మెల్యేలు బాలరాజు, జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్

కమనీయం.. యాదాద్రీశుడి పరిణయం

● హాజరైన మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, నాయిని నర్సింహారెడ్డి

ఈనాడు, నల్గొండ: భక్తులే పెళ్లి పెద్దలుగా లోక రక్షకుడైన యాదాద్రీశుడి కల్యాణం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. అర్చక, అధికార, నాయకగణం నిర్వహించిన ఈ ఉత్సవానికి అశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. యాదగిరిగుట్ట ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా అత్యంత కీలకమైన పరిణయోత్సవ పర్వంలో సర్వ జనుల సమక్షంలో మృగనరహరి లక్ష్మీసమేతుడయ్యారు. ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దంపతులు పాల్గొని శ్రీ స్వామి, అమ్మవార్లకు కల్యాణ (పట్టు) వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను అందజేశారు. ముందుగా వెల్లడించిన ప్రకారం గవర్నర్ నరసింహన్, సీఎం కేసీఆర్ రాకపోవడంతో దేవాదాయ శాఖ మంత్రి ప్రభుత్వ కానుకలను అందజేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) పక్షాన డాలర్ శేషాద్రి పట్టు వస్త్రాలను సమర్పించారు. హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి దంపతులూ పట్టు వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో విప్, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత, ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి, కలెక్టరు అనితా రామచంద్రన్, యాడా వైస్ ఛైర్మన్ కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బాలాలయంలో రెండోసారి

యాదాద్రి ప్రధాన ఆలయ పునర్‌నిర్మాణం దృష్ట్యా గతేడాది మాదిరిగానే ఈ సారీ స్వామి కల్యాణవైభవాన్ని అస్థాన పరంగా బాలాలయంలో శనివారం మధ్యాహ్నం నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం యాదగిరిగుట్ట పట్టణంలోని పాత జడ్పీ పాఠశాల ఆవరణలో భక్తజనుల మధ్య రాత్రి 9.43 గంటలకు మాంగళ్యధారణ జరిపారు.



కల్యాణంలో భాగంగా స్వామి అమ్మవార్లకు తలంబ్రాలు పోస్తున్న ప్రధాన అర్చకులు



కల్యాణోత్సవానికి హాజరైన భక్త జనం

ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయండి

● ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిలుపు

హైదరాబాద్, న్యూస్‌టుడే: ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నెల 26 నుంచి బస్సు యాత్ర ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆయన శనివారం ఫేస్‌బుక్, యూట్యూబ్‌ల ద్వారా పార్టీ కార్యకర్తలతో నేరుగా మాట్లాడారు. యాత్రలో విధిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తర్వాత కార్యకర్తలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. కరీంనగర్ జిల్లా మానకొండూరుకు చెందిన రైతు 24 గంటల విద్యుత్తుపై ఫిర్యాదు చేశారు. ఎస్సారెస్పీ నుంచి వరంగల్, హుజూరాబాద్‌కు నీటిని మళ్లిస్తున్నారని ఆరోపించారు. దీనిపై ఉత్తమ్ స్పందిస్తూ..తెరాస ప్రభుత్వం వాస్తవ దూరంగా పాలన కొనసాగిస్తుందన్నారు. రైతులు సార్వత్రిక ఎన్నికల్లో తెరాసకు ఓటేయవద్దని సూచించారు. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి రైతులు, పార్టీ కార్యకర్తలు ఉత్తమ్‌తో మాట్లాడారు.



ప్రజా చైతన్య యాత్రకు సిద్ధమైన బస్సు ఇదే

బస్సు యాత్ర పర్యవేక్షణకు కమిటీలు: ప్రజా చైతన్య బస్సు యాత్ర పర్యవేక్షణకుగానూ సలహా, నిర్వహణ, ఆర్థిక, మీడియా కమిటీలను ఏర్పాటు చేస్తూ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లు భట్టివిక్రమార్క ఛైర్మన్‌గా సలహా కమిటీనివేశారు. ఇందులో ఎంపీ నంది ఎల్లయ్య, ఎమ్మెల్యేలు గీతారెడ్డి, డీకే అరుణ, నేతలు వి.హనుమంతరావు, పొన్నాల లక్ష్మయ్య, సర్వే సత్యనారాయణ, అంజన్‌కుమార్ యాదవ్ సహా మొత్తం 18 మంది ఉన్నారు. నిర్వహణ కమిటీకి ఛైర్మన్‌గా మండలిలో విపక్షనేత షబ్బీర్‌అలీ, కో ఛైర్మన్‌గా మాజీ మంత్రి దానం నాగేందర్, కన్వీనర్‌గా మహేశ్వర్‌రెడ్డిలు వ్యవహరించనున్నారు. టీపీసీసీ కోశాధికారి గూడూరు నారాయణరెడ్డి ఛైర్మన్‌గా ఆర్థిక కమిటీ, మాజీ ఎంపీ మల్లురవి ఛైర్మన్‌గా మీడియా కమిటీని నియమించారు.

సిద్ధమైన ఓల్వో బస్సు: యాత్ర కోసం ఓల్వో బస్సును సిద్ధం చేశారు. దాని ముందు పైభాగంలో ఇరువైపులా రాహుల్‌గాంధీ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు. .మధ్యలో హస్తం గుర్తులను, కింది భాగంలో రెండు వైపులా నినాదాలు ముద్రించారు.

రైతు సమితులను తెరాస కార్యకర్తలతో నింపేశారు

తెదేపా నేత రావుల ఆరోపణ


ఈనాడు, హైదరాబాద్: రైతు సమన్వయ సమితులను తెరాస కార్యకర్తలతో ప్రభుత్వం నింపేసిందని తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖరరెడ్డి ఆరోపించారు. శనివారం ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని తెరాస కార్యకర్తలకు అప్పజెపుతున్నారని, విత్తనం దగ్గరి నుంచి పంట అమ్ముకునేదాకా తెరాస ముఖ్య నాయకులు, వారి అనుచరుల చేతుల్లో పెడుతున్నారని చెప్పారు. నామినేటెడ్ సభ్యులకు గంపగుత్తగా ఇన్ని అధికారాలను అప్పజెప్పడానికి కారణమేంటని, ఆత్మగౌరవంతో బతికే రైతులు తెరాస నేతల ముందు చేతులు కట్టుకునే పరిస్థితిని కల్పిస్తున్నారని ఆరోపించారు. తనకు పార్టీ మారాల్సిన అవసరం లేదన్నారు.

పోలింగ్ ఏజెంట్లుగా నేతలకు అవకాశముండదు

● పంచాయతీ ఎన్నికల్లో అమలు

ఈనాడు, హైదరాబాద్: వివిధ అధికారిక హోదా గల నేతలు పంచాయతీ ఎన్నికల్లో పోలింగ్, కౌంటింగ్ ఏజెంట్లుగా ఉందామంటే కుదరదు. వీరంతా ఏజెంట్ల అవతారమెత్తి అక్కడే తిష్ఠ వేస్తుండటం వల్ల అక్కడి సిబ్బంది తీవ్ర ఒత్తిడికి గురౌతున్నట్టు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం (టీఎస్‌ఈసీ) గుర్తించింది. దీంతో మంత్రి మొదలుకొని సర్పంచి వరకు అధికార హోదాల్లో ఉన్నవారెవరికీ ఎన్నికల అధికారుల అనుమతి లభించదు. ఇలా చేస్తేనే ఎన్నికలను సజావుగా నిర్వహించినట్లవుతుందని ఎన్నికల సంఘం భావిస్తోంది. ప్రభుత్వం వ్యక్తిగత భద్రతను కల్పించే ఎమ్మెల్యేలు, ఎంపీల వంటి ప్రజాప్రతినిధులను రానున్న పంచాయతీ ఎన్నికల్లో పోలింగ్, కౌంటింగ్ ఏజెంట్లుగా నియమించటాన్ని నిషేధించాలని టీఎస్‌ఈసీ ఇప్పటికే నిర్ణయించింది. భద్రత సిబ్బందిని దూరంగా పెట్టి లోపల ఉంటామన్నా వారిని అనుమతించబోమని ఉత్తర్వులు ఇచ్చింది. వీరితో పాటు మరింత మందిపై (వ్యక్తిగత భద్రత లేకున్నప్పటికీ) ఇటువంటి నిషేధాన్నే అమల్లోకి తేనుంది. టీఎస్‌ఈసీ కార్యదర్శి ఎం.అశోక్ కుమార్ తాజాగా వెలువరించిన ఉత్తర్వుల ప్రకారం.. ఏజెంట్లుగా పనిచేయకూడని ప్రతినిధుల వివరాలు ఇలా ఉన్నాయి..

- ■ కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్లు, మున్సిపల్, నగర పంచాయతీల ఛైర్‌పర్సన్లు.
- ■ జడ్పీ ఛైర్‌పర్సన్లు, మండలపరిషత్ అధ్యక్షులు, సర్పంచులు, జడ్పీ, మండలపరిషత్ సిట్టింగ్ సభ్యులు, జాతీయ, రాష్ట్ర, జిల్లా సహకార సంస్థలకు ఎన్నికైన ప్రతినిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు ఛైర్‌పర్సన్లుగా నియమితులైన నేతలు, ప్రభుత్వ ప్లీడర్లు, ఉద్యోగులు.




2015, జనవరి 1 - 2017 మార్చి 31 మధ్య దాదాపు 5200 మంది వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకుల అధికారులు ఆయా నేరాలపై శిక్షలకు గురయ్యారు. ఇదే కాలంలో ఒక్క పీఎన్‌బీ లోనే 182 మంది అధికారులు వివిధ మోసపూరిత బ్యాంకింగ్ లావాదేవీలకు పాల్పడినట్లు తెలుస్తోంది.

ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో బయటపడ్డ కేసుల్లో 95-97 శాతం రుణ లావాదేవీలకు సంబంధించినవే. 3-5 శాతం మాత్రమే నిర్వహణ పరమైన అంశాల్లో నమోదైన కేసులు.

ఈనాడు బిజినెస్ వారాంతం

ఎన్నాళ్లీ బాగోతాలు...!!


విజయ్ మాల్యా


నీరవ్ మోదీ


విక్రమ్ కొఠారీ

ఈనాడు వాణిజ్య విభాగం

ఎప్పుడో ఏడేళ్ల పైమాటే..

ముంబయిలో.. కేంద్ర నేరపరిశోధక సంస్థ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఓ కీలక విషయం చెప్పబోతున్నామంటూ..

విలేకరులంతా అక్కడ గుమిగూడారు..అందరిలోనూ ఒకటే ఆతృత..

సీబీఐ వాళ్లు ఏం చెబుతారా.. అని..

అంతలోనే ఓ అధికారి గొంతువిప్పారు.

ఎనిమిది మంది బ్యాంకు అధికారులను అరెస్టు చేశామంటూ బాంబు పేల్చారు.

వారిలో ఎల్‌ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ సీఈఓ సహా బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ అధికారులు కూడా ఉన్నారని వెల్లడించారు.

అదో కార్పొరేట్ కుంభకోణమని.. కొంతమంది బ్యాంకు అధికారులు మధ్యవర్తులతో కుమ్మక్కై ఏమాత్రం అర్హత లేని ఒక కార్పొరేట్ సంస్థకు స్థాయికి మించి రుణాలిచ్చినట్లు తమ దర్యాప్తులో వెల్లడైందని చెప్పుకొచ్చారు.

ఆ తర్వాత అప్పటి ఆర్థిక మంత్రి (ప్రణబ్ ముఖర్జీ) మాట్లాడుతూ.. ఎవరినీ ఉపేక్షించేది లేదని.. తగిన పకడ్బందీ చర్యలు తీసుకోవాలంటూ బ్యాంకులకు సూచించామని ఓ ప్రకటన కూడా చేశారు.

మెల్లగా సద్దుమణిగిపోయిందా సంఘటన.

ఆ తర్వాత దాని గతి ఏమయిందో.. సీబీఐ దర్యాప్తు ఏమయిందో.. తదనంతరం ఎలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయో.. ఎవరికీ తెలియలేదు..

పైపెచ్చు ఆ కుంభకోణం నుంచి బ్యాంకులు ఎలాంటి గుణపాఠం నేర్చుకోలేదనడానికి తాజాగా బయటపడిన నీరవ్ మోదీ ఉదంతమే ఓ పెద్ద ఉదాహరణ.

నీరవ్ చేసింది మామూలు మోసమేమీ కాదు.. రూ.11000 కోట్ల సొమ్ము. ఓరకంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ)ని లూటీ చేసినట్లే. బ్యాంకుల కుంభకోణాల్లో ఇది మొదటిది కాకపోవచ్చు కానీ, ఇదే చివరది కావాలని ఆశించడం అత్యాశ కాదేమో..

రోటోమాక్ అధిపతి రూ.3700 కోట్లకు మంచేసినా.. తాజాగా దిల్లీ వజ్రాల వ్యాపారి ఉదంతమైనా.. బ్యాంకుల పనితీరుపై ఎన్నో, ఎన్నెన్నో సందేహాలు రేకెత్తక మానవు.

చరిత్రను తిరగేస్తే.. బ్యాంకులను పలు సందర్భాల్లో ఎంతోమంది మోసపుచ్చిన సంఘటనలు కనిపిస్తాయి. సమస్య బయటకొచ్చినప్పుడు పెద్ద ఎత్తున రాద్ధాంతం చేస్తున్నామే తప్ప పకడ్బందీ చర్యలపై దృష్టి పెడుతున్న ఉదంతాలు లేవనే చెప్పవచ్చునేమో! కొన్నాళ్లపాటు దర్యాప్తు జరపడం, ఆ తర్వాత కొందర్ని గుర్తించి అరెస్టు చేయడం, ఆనక ఆ వ్యక్తులు బెయిల్ మీద బయటకొచ్చేయడం.. తర్వాత తీరిగ్గా విచారణలు సాగడం తప్ప సమస్యకు మూలాన్ని గుర్తించి ఆదిశగా ఆ దిశగా పరిష్కార యత్నాలు సాగడంలేదన్నది వాస్తవం. అదే జరిగితే ఎలాంటి కుంభకోణాలనైనా మొగ్గలోనే తుంచివేయడానికి ఆస్కారం ఉంటుందనడంలో ఏమాత్రం సందేహం లేదు.

బీజం అక్కడే

అవినీతి, ఆశ్రితపక్షపాతం, ప్రభుత్వ జోక్యాలు, రాజకీయ ప్రమేయాలు, బ్యాంకింగ్ వ్యవస్థలోని లోపాలు.. వెరసి కుంభకోణాలకు ప్రధాన సూత్రధారులు. బయటపడ్డ కుంభకోణాల్ని పరిశీలిస్తే.. దాదాపు అన్నిట్లోనూ కొన్ని విషయాలు సర్వ సాధారణంగా కనిపిస్తూ ఉంటాయి. రాజకీయ పలుకుబడి కలిగిన కార్పొరేట్ సంస్థలు భారీ స్థాయిలో రుణాలు తీసుకోవడం; వ్యవస్థలోని లోపాలను తమకు అనుకూలంగా మలచుకోవడం, సిబ్బందికి ముడుపుల ఎర చూపించడం. గత ప్రభుత్వాలు బ్యాంకింగ్ వ్యవస్థను తమ రాజకీయ అవసరాల కోసం వాడుకున్నాయనడం అవాస్తవం కాకపోవచ్చు. ఎందుకంటే 2000వ సంవత్సరం నుంచి బ్యాంకింగ్ విధానాల్లో గణనీయ మార్పులు చోటుచేసుకుంటూ వచ్చాయి. తక్కువ హామీ, తనఖాలు చూపించి భారీ మొత్తంలో రుణాలు పొందేలా 'పెద్ద'వాళ్లకు అనుకూలంగా ఉండేలా నిబంధనలు సరళీకృతమయ్యాయమే విమర్శలు ఉన్నాయి. విజయ్ మాల్యా వంటి వ్యక్తులు వాళ్లు చూపించిన హామీలకంటే పొందిన రుణాలే ఎక్కువ స్థాయిలో ఉండటం ఇందుకు నిదర్శనం. అసలు సమస్యల్లా ఒక రుణాన్ని మంజూరుచేసే సందర్భంలో ఆ సంస్థకు అంత రుణం ఇవ్వడం అవసరమా..? అంత రుణాన్ని భరాయించే శక్తి దానికి ఉందా..? తీర్చగల సామర్థ్యం ఉందా.. వంటి కనీస అంశాలను తుంగలో తొక్కుతున్న సందర్భాలు పలు కేసుల్లో కనిపిస్తున్నాయి.

తప్పుడు నిర్ణయాలు..

బ్యాంకుల మోసాల్ని పరిశీలిస్తే అవి జరగడానికి ప్రధాన కారణం తప్పుడు నిర్ణయాలేనని చెప్పక తప్పదు. ఎవరికి రుణం ఇవ్వాలో.. ఎవరికి ఇవ్వకూడదో.. అన్న విషయంలో బ్యాంకులకు విచక్షణ ఉంటుంది. అయితే గాడి తప్పితేనే అసలు ఇబ్బంది. కింగ్‌ఫిషర్ అధిపతి విజయ్ మాల్యా విషయంలో జరిగింది ఇదే. ఆయన విమానయాన సంస్థ ఆర్థిక పరిస్థితి బాగోలేదని బ్యాంకులకు తెలుసు. అప్పటికే ఇచ్చిన కొన్ని రుణాలు నిరర్థక ఆస్తులుగా మారిపోయిన విషయమూ వాటికి ఎరుకే. 2012, మార్చి నాటికి ఐరోపా, ఆసియా దేశాలకు సేవలను నిలిపివేసింది కింగ్‌ఫిషర్. అలాగే 20 విమానాలతో రోజుకు 340 ప్రాంతాలకు సేవలను నిర్వహిస్తున్న సంస్థ కాస్తా ఆ సంఖ్య 110-125కు తగ్గించేసింది. అదే ఏడాది అక్టోబరు కల్లా మొత్తం సర్వీసులనే ఆపేసింది. ఆతర్వాత ఎక్కడా పరిస్థితులు చక్కబడే అవకాశాలే కనిపించలేదు. కనుచూపుమేరలో సంస్థ కోలుకునే అవకాశాలూ లేకపోయాయి. బ్యాలెన్స్ షీటు బక్కచిక్కిపోయింది. 2013 మార్చి నాటికి రూ.16000 కోట్ల నష్టాల్లో కూరుకుపోయింది. 2011 ఆరంభంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) తో కూడిన బ్యాంకుల కన్సార్షియం కింగ్‌ఫిషర్‌కిచ్చిన రుణాల్లో రూ.1400 కోట్ల మొత్తాన్ని ఈక్విటీగా మార్చేసింది. అదికూడా 60 శాతం ఎక్కువ ధరకు. అంటే ఆ లావాదేవీ జరిగేనాటికి కింగ్ ఫిషర్ షేరు ధర రూ.40 స్థాయిలో ఉండగా... ఒక్కో షేరును రూ.64 పెట్టి కొనుగోలు చేశారు. రానురాను కింగ్‌ఫిషర్ పరిస్థితి దిగజారిపోయింది. 2015, సెప్టెంబరునాటికి (ఎక్స్ఛేంజీల్లో ట్రేడింగ్ నిలిచిపోయేనాటికి) ఈ కంపెనీ షేరు ధర కేవలం రూ.1.36 మాత్రమే. దీని ప్రకారం చూస్తే ఆ రూ.1400 కోట్లు కాస్తా ఇప్పుడు కేవలం రూ.30 కోట్లకు పడిపోయింది. ఎటూ షేర్ల ట్రేడింగ్ జరగట్లేదు కాబట్టి ఈ మొత్తం కూడా హుష్ కాకి అన్నమాటే. కానీ బ్యాంకులు మాత్రం మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. మాల్యా లండన్‌లో పోరాటం చేస్తుంటే.. ఎలాగైనా సరే మాకు రావాల్సిన మొత్తాన్ని రాబట్టుకుంటామంటూ చెబుతున్నాయి ఇక్కడి బ్యాంకులు.

రుణాలు ఓ ప్రహసనం

మనకు డబ్బులు అవసరమైనప్పుడు అప్పుకోసం బ్యాంకులను ఆశ్రయించడం సహజం. మనది చిన్న అప్పే కావచ్చు. అక్షరాలా అన్ని నిబంధనలూ పాటిస్తాం. ఇదే సూత్రం కార్పొరేట్లకూ వర్తిస్తుంది. ఇది అత్యంత సహజం. పెద్ద కంపెనీల మాటెలా ఉన్నా.. అప్పుడప్పుడే ఎదుగుతున్న చిన్నాచితకా సంస్థలకు .. నిధుల అవసరం ఉండి.. బయట ఎక్కువ రేట్లకు సమకూర్చుకోలేని పరిస్థితులు ఉన్నప్పుడు.. ఆయా సంస్థలు ఒక్కోసారి పక్కదారి పడుతూ ఉంటాయి. అంటే మధ్యేమార్గాన్ని అనుసరిస్తాయి. అటు బ్యాంకు అధికార్లకు, ఇటు తమకు తెలిసిన వ్యక్తుల ద్వారా తమ పని అయ్యేట్లు చూసుకోవడానికి ప్రయత్నిస్తూ ఉంటాయి. సరిగ్గా ఇలాంటి సందర్భాల్లోనే మోసాలకు అంకురార్పణ జరుగుతూ ఉంటుంది. అన్ని సందర్భాల్లోనూ ఇలా జరుగుతుందని చెప్పలేం కానీ.. మోసాలు జరిగేందుకు మాత్రం ఆస్కారం ఎక్కువగానే ఉంటుందన్నది వాస్తవం. దళారీ పాత్ర పోషించే వ్యక్తులు రంగంలోకి దిగి అటు బ్యాంకు సిబ్బందిని లొంగదీసుకుంటారు. వారికి ఎంతో కొంత ముడుపులు ముట్టజెప్పడం ద్వారా రుణ మంజూరీ సాఫీగా జరిగిపోయేలా చూస్తారు. ఈ ముడుపులు అనేవి కేవలం నగదు రూపంలోనే ఉండకపోవచ్చు... రుణం స్థాయిని బట్టి నగలు, ఫ్లాట్లు, ఇతరత్రా రూపాల్లో కూడా అవి చేతులు మారుతూ ఉంటాయి. భవిష్యత్తులో ఏ దర్యాప్తు సంస్థ అయినా రంగంలోకి దిగితే ఎలాంటి ఇబ్బందీ కలగకుండా తగిన జాగ్రత్తలు కూడా పాటిస్తూనే ఉంటారని తెలుస్తోంది. ఇలా తప్పుదారి పట్టే సిబ్బందిలో కొంతమంది రాజకీయ ప్రమేయంవల్లో, మొహమాటాల వల్లో, బంధుగణాల ఒత్తిళ్లవల్లో... ఇలాంటి పనులు చేస్తూ ఉంటారు. ఒకసారి అలవాటుగా మారిపోయాక వాటిని వదులుకోలేని క్రమంలో మోసాలు మరింత విజృంభిస్తూ ఉంటాయి. ప్రైవేటు రంగ బ్యాంకులతో పోలిస్తే ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వేతనాలు తక్కువ స్థాయిలో ఉండటం వల్ల లంచాలు, ముడుపులకు లొంగిపోయి మోసాలకు పాల్పడుతూ ఉండే సిబ్బంది కూడా ఉండటం ఒకింత ఆశ్చర్యం కలిగించే విషయమే.

ప్రశ్నలు అనేకం

ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం ప్రతి బ్యాంకూ రోజువారీ, వారం, పక్షం, నెల, త్రైమాసికం, అర్ధ సంవత్సరం, ఏడాది ప్రాతిపదికన తమ కార్యకలాపాలకు సంబంధించిన నివేదికలు ఒక నిర్ణీత ఫారం రూపంలో ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నివేదికలను సమగ్రంగా పరిశీలించే బాధ్యత ఆర్‌బీఐలోని పర్యవేక్షక విభాగానిది. మరి ఇలా అనునిత్యం సమర్పించే నివేదికలను మదింపు చేయక పోవడం ఆర్‌బీఐ తప్పిదమా..? లేకపోతే మోసానికి సంబంధించిన లావాదేవీలను కప్పిపుచ్చుతూ పీఎన్‌బీ నివేదికలను ఇచ్చేదా..? ఏళ్ల తరబడి జరుగుతున్న బాగోతాన్ని ఆర్‌బీఐ పసిగట్టలేకపోయిందా..? ఒక నియంత్రణ సంస్థగా ఆర్‌బీఐ విఫలమయిందా..? లేక ఆర్‌బీఐ కన్నుగప్పి ఇన్నాళ్లూ పీఎన్‌బీయే కథ నడిపించిందా.. అన్నవి ప్రధాన ప్రశ్నలే. పీఎన్‌బీయే ఇలా చేసినట్లయితే నీరవ్ వర్గానితో బ్యాంకు సిబ్బంది కుమ్మక్కయ్యారనడానికి ఇంతకుమించిన ఆధారాలు అక్కర్లేదు. అలాకాదంటే మాత్రం ఆర్‌బీఐ తన పాత్రను పునర్నిర్వచించుకోవాల్సిన పరిస్థితి ఉంటుందన్నది తోసిపుచ్చలేం. నీరవ్ మోసం కేసులో పీఎన్‌బీలో పనిచేసే 6-7 మంది దిగువ స్థాయి సిబ్బంది ప్రమేయం ఉందని సీబీఐ చెబుతోంది. ఇది నిజమేనా? అన్నది మరో సందేహం. ఎందుకంటే... ఏళ్లతరబడి గుట్టుచప్పుడు కాకుండా సాగిపోయిన కుంభకోణం తాలూకు మూలాలు పై అధికారులకు తెలియకుండా జరిగిపోయాయంటే నమ్మలేం కాబట్టి.

ఎక్కడో ఒకటో రెండో ఉదంతాలు తప్పిస్తే దేశంలోని అధికశాతం కార్పొరేట్ సంస్థలు తాము తీసుకున్న రుణాలను క్రమంతప్పకుండా చెల్లించేస్తున్నాయని, బ్యాంకులు కూడా అంతే దీటుగా పనిచేస్తున్నాయని అనుకోగలమా...? అదే యదార్థమైతే.. మరి బ్యాంకుల్లో పేరుకుపోతున్న నిరర్థక ఆస్తుల మాటేమిటి...? ఇవి ఎందుకిలా పెరిగిపోతున్నాయి? ఒక్క 2016-17లోనే రూ. 81000 కోట్ల నిరర్థక ఆస్తుల్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు రద్దు చేసిపడేశాయని గణాంకాలు చెబుతున్నాయి.

నిరర్థక ఆస్తుల భారాన్ని తట్టుకోలేక 1948-2008 మధ్య కాలంలో చిన్నాచితకా సహా దాదాపు 700 ప్రైవేటు బ్యాంకులు మాతబడ్డాయి. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో సమస్యలన్నిటికీ ఒక్క యాజమాన్యాన్నే తిట్టిపోస్తూ ఉండలేం. బ్యాంకులను మూసేయడమో, ముక్కలు ముక్కలు చేసి అమ్మేయడమో కూడా సమస్యకు పరిష్కారం కాదు. సమస్య మూలాలపై దృష్టి పెట్టాలి.

మంచి పాలన, తగిన నియంత్రణ విధానాలు, రుణాల రికవరీ విషయంలో కఠిన నిబంధలు, సమగ్ర ఆడిట్ విధానం.. వంటి కొన్ని పకడ్బందీ చర్యలు చేపడితే ప్రస్తుత సమస్యలకు భవిష్యత్తులో కొంతైనా విరుగుడు కనిపెట్టినట్లే. బ్లాక్‌చెయిన్ విధానం సమస్యకు పరిష్కారం చూపవచ్చన్నది నిపుణుల మాట. అంటే మొత్తం వ్యవస్థను వికేంద్రీకృతం చేయడం వల్ల అధికారం ఏ ఒక్కరి చేతుల్లోనో ఉండదు. ఏదైనా సంస్థకు ఒక రుణం మంజూరు చేయాల్సిన సందర్భంలో వివిధ దశల్లో ప్రతి అంశాన్ని సునిశితంగా పరిశీలించే అవకాశం ఉంటుంది ఈ విధానంలో. అందువల్ల ఏ ఒక్క స్థాయిలో తేడా జరిగినా.. మరోచోట దొరికిపోయే అవకాశం ఉంటుంది. దీనివల్ల పారదర్శకత పెరుగుతుంది. అయితే అన్ని బ్యాంకులు తమ కార్యకలాపాలను ఈ విధానంతో ముడిపెట్టడం కీలకమని వారు చెబుతున్నారు. చూద్దాం భవిష్యత్తులోనైనా ప్రస్తుత సమస్యలకు పరిష్కారం దొరికి బ్యాంకింగ్ రంగం కళకళలాడే రోజులు వస్తాయేమో...!



ఏడేళ్లుగా ఏం చేస్తున్నారు?

- పీఎన్‌బీలో మోసాన్ని ఎందుకు గుర్తించలేదు
- కనీసం ఒక్క సారైనా అప్రమత్తం చేయలేదు
- నియంత్రణ సంస్థలు, ఆడిటర్ల వైఫల్యంపై జైట్లీ ధ్వజం

దిల్లీ: రూ.11,400 కోట్ల మోసానికి పాల్పడుతుంటే దానిని కనిపెట్టడంలో ఆడిట్, నియంత్రణ సంస్థలు వైఫల్యం చెందడంపై కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాంకు యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని కూడా ఆయన తప్పుబట్టారు. మోసానికి పాల్పడ్డవారిని శిక్షించేందుకు అవసరమైతే చట్టాలను కఠినం చేస్తామని అన్నారు. వ్యాపారానుకూల దేశంగా తీర్చిదిద్దేందుకు ఓ వైపు ప్రభుత్వం చర్యలు, సంస్కరణలు చేపడుతుంటే, మరోవైపు బ్యాంకుల్లో చోటు చేసుకున్న వరుస కుంభకోణాలు ఆ ప్రయత్నానికి ఇబ్బందిని సృష్టిస్తున్నాయని ఎకనమిక్ టైమ్స్ నిర్వహించిన ప్రపంచ వ్యాపార సదస్సులో జైట్లీ అన్నారు. పీఎన్‌బీ కుంభకోణంపై ఆయన మాట్లాడటం ఈవారంలో ఇది రెండో సారి కావడం గమనార్హం. ఇంత భారీ మోసం జరుగుతుంటే కనీసం ఒక్కసారైనా అప్రమత్తం చేయకపోవడంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకా ఆయా విషయాలపై ఏమన్నారో ఆయన మాటల్లోనే.

ఆడిటింగ్: ఆడిటింగ్ వ్యవస్థలో ఎన్నో రకాల ఆడిట్‌లు ఉంటాయి. ఇవి ఎప్పటికప్పుడు జరుగుతూ ఉంటాయని మనం చెప్పుకుంటుంటాం. మరి ఇవి మోసాలను గుర్తించేందుకు జరుగుతున్నాయా? లేదంటే మొక్కుబడి తంతుగా జరిగిపోతున్నాయా? అనేదే అర్థం కావడం లేదు. ఏదేమైనా మీరు పూర్తి స్థాయిలో పర్యవేక్షించ లేకపోయారు. ఎవరు ఏవిధంగా పని చేశారో దర్యాప్తులో తేలుతుంది.

నియంత్రణ సంస్థలు: నియంత్రణ సంస్థలపై ఎంతో కీలక బాధ్యత ఉంది. వేటికైనా అంతిమంగా నియమ నిబంధనలను రూపొందించాల్సింది ఇవే. నియంత్రణ సంస్థలకు ఉండే డేగ కన్ను ఎప్పుడూ తెరుచుకునే ఉంటుంది. దురదృష్టకర విషయమేమిటంటే మన దేశంలో ఏ కుంభకోణం వెలుగు చూసినా ముందుగా వేలెత్తి చూపేది రాజకీయ పార్టీల వైపే. అంతేకాని నియంత్రణ సంస్థలను జవాబుదారీ చేయరు.

చట్టాలు కఠినం: మోసగాళ్లు ఎక్కడ దాగిఉన్నా తిరిగి రప్పించేందుకు చట్టాలను కఠినం చేస్తాం. ఇలాంటి వ్యక్తులపై చట్టాలు అనుమతించిన మేరకు ఏవిధమైన శిక్ష తీసుకునే వీలుందో అది విధిస్తాం.

వ్యాపారులు: కొంత మంది వ్యాపారుల్లో నైతిక విలువలు లోపించాయి. నైతికతతో వ్యాపారం చేసే అలవాటును పెంచుకోవాలనే విషయాన్ని వ్యాపారులు తెలుసుకోవాలి. నిబంధనలకు ఉల్లంఘిస్తే వ్యాపారపరంగా, వ్యక్తిగతంగా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందనే విషయాన్ని తప్పక గుర్తుంచుకోవాలి. ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయనే అడిగే ముందు వ్యాపారులు తమను తాము ప్రశ్నించుకోవాలి.

మొండి బకాయిలు: బ్యాంకుల మొండి బకాయిల్లో వ్యాపార వైఫల్యంతో రుణాన్ని చెల్లించలేకపోయిన వారి కంటే ఉద్దేశ పూర్వకంగా రుణాన్ని ఎగ్గొట్టిన వారే ఎక్కువ.

బ్యాంకుల ప్రైవేటీకరణ: ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరిస్తామంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదు. ప్రైవేటీకరణకు రాజకీయ ఏకాభిప్రాయం కుదరాలి. చట్టాలు సవరించాలి. మన దేశ రాజకీయ వ్యవస్థలో ఇది సాధ్యం కాని పని. ఎంతో సవాలుతో కూడిన నిర్ణయం.

ఏప్రిల్ 1 నుంచి
ఇ-వేబిల్లు తప్పనిసరి

- ఆర్థిక మంత్రుల బృందం నిర్ణయం

దిల్లీ: ఏప్రిల్ 1 నుంచి ఇ-వే బిల్లు విధానాన్ని అమలు చేయాల్సిందిగా రాష్ట్రాల ఆర్థిక మంత్రుల బృందం ప్రభుత్వానికి సిఫారసు చేసింది. సరకు రవాణా సమయంలో ఇ-వేబిల్లును తప్పనిసరిగా కలిగి ఉండాలని జీఎస్‌టీ చట్టంలో నిబంధన ఉంది. అయితే సంబంధిత నెట్‌వర్క్ వ్యవస్థ సిద్ధంగా లేకపోవడంతో దీని అమలును ప్రభుత్వం వాయిదా వేసుకుంటూ వస్తోంది. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి అమల్లోకి తెచ్చినప్పటికీ, సర్వర్‌లో సమస్య తలెత్తడంతో ఇ-వేబిల్లు విధాన అమలును నిలిపివేసింది. 'రూ.50,000 విలువకు మించి సరకును ఒక రాష్ట్రం నుంచి ఇంకో రాష్ట్రానికి రవాణా చేసేటప్పుడు ఇ-వేబిల్లు తప్పనిసరిగా కలిగి ఉండటాన్ని దశలవారీగా అమలు చేయాల'ని రాష్ట్రాల ఆర్థిక మంత్రుల బృందానికి నేతృత్వం వహిస్తున్న బిహార్ ఉపముఖ్యమంత్రి సుశీల్ కుమార్ మోదీ వెల్లడించారు. మార్చి 10న జరిగే జీఎస్‌టీ మండలి సమావేశంలో ఈ ప్రతిపాదనపై చర్చిస్తారని పేర్కొన్నారు. అలాగే రిటర్న్‌ల ప్రక్రియ సరళీకరణ ప్రక్రియపై విస్తృత సంప్రదింపులు జరిపినప్పటికీ ఏకాభిప్రాయం కుదరలేదని సుశీల్ తెలిపారు. ఇ-వేబిల్లుల విధానం అమల్లోకి వస్తే పన్ను ఎగవేతలు తగ్గడమే కాకుండా ప్రభుత్వానికి పన్నుల ఆదాయం 15-20 శాతం పెరిగే అవకాశం ఉంది.



కోడిగుడ్లు



24న ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్)

(100కు రూపాయలలో)

హైదరాబాద్	355	వరంగల్	357
చిల్లరగా (ఒక గుడ్డు)	4.15	విశాఖపట్నం	365
బెంగళూరు	385	చెన్నై	395
25వ తేదీకి		చిత్తూరు	388
విజయవాడ/గోదావరి	363	నమక్కల్	380

విదేశీ మారకపు రేట్లు

(థామస్ కుక్) (రూ.లలో)



కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
అమెరికా డాలరు	58.90	68.30
పౌండ్ స్టెర్లింగ్	82.26	95.42
యూరో	72.41	83.97
జపనీస్ యెన్/100	55.11	63.90
ఆస్ట్రేలియా డాలరు	46.20	53.47
సింగపూర్ డాలరు	44.62	52.87
థాయ్ బాత్/100	187.53	224.29
బహ్రెయిన్ దీనార్	159.51	182.79
కువైట్ దీనార్	178.41	222.32
ఒమన్ రియాల్	156.20	178.71
సౌదీ రియాల్	15.66	18.57
యూఏఈ దిర్హమ్	16.03	18.74
మలేషియా రింగిట్	14.72	18.10
చైనీస్ యువాన్	7.22	11.74

మోటో సీ, ఈ4 ఫోన్లపై రూ.2,000 నగదు వెనక్కి

- లెనోవో కే నోట్‌కు కూడా
- ఎయిర్‌టెల్ కొత్త పథకం



ముంబయి: వినియోగదార్లకు అతి తక్కువ ధరకే స్మార్ట్‌ఫోన్లను అందించే ఉద్దేశంతో 'మేరా పహలా స్మార్ట్‌ఫోన్' అనే కొత్త పథకాన్ని భారతీ ఎయిర్‌టెల్ తీసుకొచ్చింది. మోటోరాలా, లెనోవా భాగస్వామ్యంతో దీనిని అందుబాటులోకి తెచ్చింది. ఈ పథకంలో భాగంగా మోటోరోలాకు చెందిన మోటో సీ, మోటో ఈ4 ఫోన్లతో పాటు, లెనోవో కే8 నోటును రూ.2,000 క్యాష్ బ్యాక్‌తో (నగదు తిరిగి వెనక్కి) అందించనుంది. తద్వారా ఆ మేరకు ఈ ఫోన్ల ధరలు తగ్గినట్లు అవుతాయి. మోటో సీ అసలు ధర రూ.5,999 కాగా.. రూ.2,000 క్యాష్ బ్యాక్ ఇస్తుండటంతో రూ.3,999కే ఇది లభించినట్లు అవుతుంది. అదే విధంగా మోటో ఈ4, లెనోవో కే8ల ధరలకు ఇదే వర్తిస్తుంది. ఈ ఫోన్లన్నీ కూడా ఎయిర్‌టెల్ రూ.169 ప్రత్యేక రీఛార్జ్‌తో లభ్యమవుతాయి. ఈ రూ.169 రీఛార్జ్ కింద అపరిమిత కాల్స్ (లోకల్, ఎస్‌టీడీ), రోజుకు 1జీబీ 4జీ డేటా సదుపాయాన్ని పొందొచ్చు. రూ.2,000 క్యాష్ బ్యాక్ సదుపాయాన్ని వినియోగదారులు 36 నెలల్లో రెండు విడతల్లో పొందుతారు. తొలి 18 నెలల్లో రూ.3,500 విలువైన ఎయిర్‌టెల్ ప్రీపెయిడ్ రీఛార్జ్‌లు చేసుకుంటే రూ.500ను తిరిగి పొందొచ్చు. ఆ తర్వాతి 18 నెలల్లో మళ్లీ రూ.3,500 విలువైన రీఛార్జ్‌లు చేసుకుంటే మరో రూ.1,500 క్యాష్ బ్యాక్‌గా వస్తుంది.

ఇంటి రుణం.. భారం తగ్గాలంటే..

గృహరుణం.. ఒక వ్యక్తి జీవితంలో ఇదో అతి పెద్ద అప్పు. సొంతింటి కలను నిజం చేసుకోవాలని భావించేవారు.. ఈ అప్పుతో తమ లక్ష్యాన్ని సులభంగా తీర్చుకోవచ్చు. అయితే, ఈ దీర్ఘకాలిక రుణానికి నెల నెలా వాయిదాలను చెల్లించడం అన్ని వేళలా సులభమేమీ కాదు. అప్పు తీసుకునేప్పుడూ.. ఆ తర్వాత తీర్చే సమయంలోనూ రుణగ్రహీతలు కొన్ని జాగ్రత్తలు పాటించాల్సిందే.. అవేమిటో చూద్దామా!



క్రెడిట్ స్కోరును చూసుకోండి...

మీరు ఇప్పటికే తీసుకున్న అప్పులను ఎలా చెల్లించారో తెలిపేది క్రెడిట్ స్కోరు. ఈ స్కోరు 700కన్నా అధికంగా ఉన్నప్పుడు గృహరుణానికి ఏ ఇబ్బందీ ఉండదు. మంచి క్రెడిట్ స్కోరు ఉన్నప్పుడు సులభంగానే మీ రుణ మంజూరు ప్రక్రియ వేగంగానే సాగుతుంది. క్రెడిట్ స్కోరు రుణం మంజూరీలో కీలకమే కాకుండా.. ఏ బ్యాంకు/ఆర్థిక సంస్థ మీకు రుణం ఇచ్చేందుకు ముందుకు వస్తుందని నిర్ణయించడంలోనూ ప్రధాన పాత్ర పోషిస్తుంది. మంచి క్రెడిట్ స్కోరు ఉంటే.. బ్యాంకులు/ఆర్థిక సంస్థలు ఆకర్షణీయమైన వడ్డీ రేటుకు రుణాన్నిస్తాయి. అదే సమయంలో మీ ఆస్తి విలువలో 80-90శాతం వరకూ రుణం పొందేందుకు అవకాశం కల్పిస్తాయి. అందుకే, ముందుగా మీ క్రెడిట్ స్కోరును పరిశీలించుకోండి. ఏదైనా తప్పులు ఉంటే దిద్దుకోండి. తక్కువ క్రెడిట్ స్కోరు ఉన్నవారికి కాస్త అధిక వడ్డీకి రుణం అందుతుంది.

బేరమాడండి..

చాలామందికి తమ క్రెడిట్ నివేదికను చూపించి వడ్డీ రేట్ల విషయంలో బేరమాడొచ్చనే సంగతి తెలియదు. మంచి క్రెడిట్ స్కోరు ఉన్నప్పుడు బ్యాంకు అధికారులతో మీకు అందిస్తున్న వడ్డీ రేటు విషయంలో బేరమాడేందుకు అవకాశం ఉంటుంది. వడ్డీ రేటును తగ్గించడమో.. లేదా పరిశీలనా రుసుములు రద్దు చేయడమో చేయాల్సిందిగా కోరవచ్చు. దీనివల్ల మీపై అదనపు భారం లేకుండా ఉంటుంది.

తక్కువ వడ్డీకి ఎక్కడ..

ఇప్పటికే మీ పొదుపు ఖాతా ఉన్న బ్యాంకు నుంచే ఇంటి రుణం తీసుకోవాలని అనుకోవద్దు. దీనికన్నా.. ఇతర బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తక్కువ వడ్డీ రేటుకు రుణాలు అందిస్తున్నాయా చూసుకోవాలి. ముందుగా వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయి? మీకు అవసరమైన మొత్తం రుణం లభిస్తుందా లేదా అనే విషయాల కోసం కొంత ముందస్తు సన్నద్ధత తప్పనిసరిగా అవసరం. మీకు ఇప్పటికే ఇంటి రుణం తీసుకొని ఉంటే.. ఏదైనా బ్యాంకు దీనికన్నా తక్కువ వడ్డీకే రుణం ఇస్తుందా పరిశీలించండి. వీలైనంత వరకూ ఎక్కడ తక్కువ వడ్డీకి రుణం దొరుకుతుందో చూసుకోండి. దీని వల్ల మీకు కొంత భారం తగ్గినా.. ఉపయోగమే కదా.. ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే.. ముందస్తు చెల్లింపులు చేస్తే.. ఎలాంటి అదనపు రుసుములు వసూలు చేయవు బ్యాంకులు.

అధికంగా చెల్లించండి

రుణం తీసుకున్న తొలినాళ్లలో వీలైనంత వరకూ ఎక్కువ ఈఎంఐని చెల్లించేందుకు సిద్ధంగా ఉండండి. ఎందుకంటే.. రుణం తీసుకున్న తర్వాత వాయిదాలు చెల్లిస్తున్నప్పుడు తొలినాళ్లలో వాయిదాలోని అధిక మొత్తం వడ్డీకిందకే వెళ్తుంది. దీనివల్ల మీకు అదనపు భారమే.. దీన్ని నివారించాలంటే.. మొదటి నెలల్లో కాస్త అధిక మొత్తంలో వాయిదాలు చెల్లించాలి. ఇక్కడ మరో విషయం.. ఎప్పుడైనా సరే.. బ్యాంకులు రుణ మొత్తంలో రుణగ్రహీతలు 15-20శాతం వరకూ ముందస్తు చెల్లింపు చేయాల్సిందిగా కోరుతుంటాయి. వీలైనంత మొత్తాన్ని మీరు చెల్లించి, మిగతాదే రుణం తీసుకోండి. మీరు ఎక్కువ డౌన్ పేమెంట్ చెల్లిస్తుంటే.. బ్యాంకులు కూడా మీకు రుణం ఇవ్వడానికి ఎంతో ఆసక్తి చూపిస్తాయి. కొన్నిసార్లు తక్కువ వడ్డీకి రుణం ఇచ్చేందుకు కూడా సిద్ధం కావచ్చు.

వీలైనంత ఎక్కువగా..

రుణ వ్యవధి కొనసాగుతున్నప్పుడు వీలైనప్పుడు కొంత మొత్తాన్ని అసలులో చెల్లించాలి. దీనివల్ల రుణం తొందరగా తీరేందుకు అవకాశం ఉంటుంది. ఏడాదికోసారి వచ్చే బోనస్‌లాంటివి ఇందుకు ఉపయోగించుకోవచ్చు. దీనివల్ల వడ్డీ భారం గణనీయంగా తగ్గుతుంది. పైగా అసలు మొత్తం తగ్గడంతో రుణం తొందరగా తీరేందుకు అవకాశం ఉంటుంది. మీరు ఎంత మొత్తం ఎక్కువగా కడితే.. అంత భారం తొందరగా తగ్గించుకోవచ్చు. గృహరుణ భారం తగ్గించుకోవాలంటే.. ముందుగా మన రుణ నిర్వహణ, పెట్టుబడుల ప్రణాళిక కచ్చితంగా ఉండాలి. అనుకోకుండా వచ్చిన డబ్బును రుణ చెల్లింపులకు వాడటం వల్ల వడ్డీ భారం తగ్గుతుంది..


– డియో శంకట్ త్రిపాఠీ,
ఎండీ, సీఈఓ, ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్.

వద్దంటే.. అప్పు.. కాస్త జాగ్రత్త!

అత్యవసరాల్లో డబ్బు అవసరం వస్తే.. ఆ కష్టం అంతాఇంతా కాదు.. ఇప్పుడు ఏ అవసరం అయినా.. అప్పు సులభంగానే దొరుకుతుంది. అయితే, రుణం ఏదైనా తీసుకునే ముందు తగిన నిర్ణయం ఎలా తీసుకోవాలి?

అప్పు తీసుకుంటే అసలుతో పాటు దానికి వడ్డీ కూడా చెల్లించాలి. ఆదాయం సరిపోతుందిలే అని ప్రతి అవసరానికీ అప్పు తీసుకుంటూ వెళ్తే..నెలవారీ వాయిదాల చెల్లింపులకు ఇబ్బంది రావచ్చు... కాబట్టి,

- అవసరం ఏమిటన్నది ముందుగా తెలుసుకోవాలి.. దానికి ఎంత అప్పు కావాలో అంతే తీసుకోండి. బ్యాంకులు ఇస్తున్నాయి కదా అని ఎక్కువ తీసుకుంటే.. తర్వాత నెలవారీ వాయిదాలు భారం కావచ్చు. దీంతోపాటు ఎక్కువ వడ్డీ, అనేక రుసుములూ భరించాలి.
- ఏ బ్యాంకు ఏ తరహా రుణాలు అందిస్తున్నది తెలుసుకునేందుకు ఇప్పుడు ఆన్‌లైన్‌లో ఎన్నో అవకాశాలు వచ్చాయి. వాటిని ఉపయోగించుకోండి.
- ఉద్యోగం కోల్పోవడంలాంటివి జరిగినప్పుడు వచ్చే ఆదాయ వనరులు ఆగిపోవచ్చు. ఇలాంటప్పుడు ఆదాయం లేకపోగా. . వాయిదాలు చెల్లించాల్సిన భారం ఉంటుంది. అందుకే, ఇలాంటి ఆర్థిక సంక్షోభాలు తలెత్తినప్పుడు ఏం చేయాలన్నది ముందే ఆలోచించుకోవాలి.
- రుణం తీసుకునేప్పుడు దానికి సంబంధించిన అన్ని నియమ నిబంధనలు పూర్తిగా అర్థం చేసుకోండి. చాలామందికి అప్పు తీసుకున్న తర్వాతే రుసుము ఎంత విధించారో అర్థం అవుతుంది.
- హామీ ఉన్న రుణాలకంటే.. హామీ లేని రుణాలపై వడ్డీ ఎక్కువగా ఉంటుంది. ఈ విషయాన్ని మర్చిపోకూడదు.
- రుణ వాయిదాలను క్రమం తప్పకుండా చెల్లించాలి. లేకపోతే బ్యాంకులు అపరాధ రుసుములాంటివి వసూలు చేస్తాయి. దీని వల్ల మీ జేబుకు భారమే కాకుండా.. రుణ చరిత్ర, క్రెడిట్ స్కోరుపై కూడా ప్రభావం పడుతుంది.
- ముందస్తు చెల్లింపు చేసినప్పుడు ఏదైనా రుసుములు విధిస్తున్నారా.. ఇదీ కీలకమే. ఏదైనా అనుకోని డబ్బులు అందినప్పుడు వెంటనే ఆ అప్పును తీర్చడానికి ప్రయత్నిస్తే.. ఎలాంటి రుసుములు లేకపోతేనే మేలు.
- ఒకవేళ మీరు రున వాయిదాలు చెల్లించలేని పరిస్థితి ఉంటే.. రుణ సంస్థల నుంచి తప్పించుకు తిరగడం మంచిది కాదు. దానికన్నా మీ పరిస్థితిని వివరిస్తూ.. బ్యాంకులను సంప్రదించడం ఉత్తమం. మీరు తిరిగి వాయిదాలు చెల్లించడం ప్రారంభించేదాకా కాస్త సమయం ఇవ్వాలని అడగండి. బ్యాంకే మీకు సరైన మార్గం చూపిస్తుంది.



ఏం చేయాలి..

ఆదాయం తగ్గి, వాయిదాలు చెల్లించలేనప్పుడు.

- వ్యవధి పెంచుకోండి: వీలును బట్టి రుణ వ్యవధిని పెంచుకోవడానికి ప్రయత్నించండి. దీనివల్ల నెలసరి వాయిదాల భారం తగ్గుతుంది.
- వాయిదా వేయండి: స్వల్పకాలిక ఆర్థిక సంక్షోభం తలెత్తినప్పుడు.. రుణ వాయిదాల చెల్లింపును తాత్కాలికంగా వాయిదా వేసుకునే అవకాశం కల్పిస్తాయి బ్యాంకులు. ఆ అవకాశాన్ని ఇవ్వాల్సిందిగా కోరండి. ఆర్థికంగా మెరుగైనప్పుడు వ్యక్తిగత రుణం వాయిదాలు చెల్లించవచ్చు.
- కొత్త రుణం తీసుకోవడం ద్వారా: ఇప్పుడు చాలా బ్యాంకులు రుణాన్ని మార్చుకోవాల్సిందిగా కోరుతూ ఫోన్లు చేస్తూనే ఉన్నాయి. మీ పాత రుణాన్ని మార్చుకొని, కొత్త రుణం తీసుకునేందుకు ఏదైనా వీలుందా చూసుకోండి. కొత్త అప్పు తీసుకున్నప్పుడు కాస్త అధిక మొత్తం కూడా వచ్చేందుకు అవకాశం ఉంటుంది. ఇలాంటప్పుడు ఏదైనా అత్యవసరానికి దాన్ని వాడుకునేందుకు అవకాశం ఉంది.

ఎప్పుడైనా సరే.. రుణం తీసుకోవడానికి అవసరమే ప్రాతిపదిక కావాలి.. అప్పు ఇస్తున్నారు కదా అని అవసరం గుర్తుకు రాకూడదు. ఈ విషయాన్ని గుర్తించుకున్నప్పుడే.. ఆర్థికంగా ఇబ్బందుల్లేకుండా.. మన డబ్బుతో మనం హాయిగా ఉండొచ్చు.

పదవీ విరమణ కోసం.. సిద్ధం ఇలా!

ఉద్యోగం.. వ్యాపారం చేస్తూ.. నేను బాగుండాలి.. నా వాళ్లు బాగుండాలి అని నిరంతరం ఆలోచిస్తూనే ఉంటాం.. చాలా మంది ఇదంతా ఇప్పటి గురించే అనుకుంటారు.. ముందుగా ఎదురయ్యే ఆర్థిక ఇబ్బందుల గురించి పట్టించుకునేవారు కొందరే. ఎంత మీ కుటుంబం కోసం కష్టపడుతున్నా.. కొన్నిసార్లు మీ స్వార్థం మీరూ కొంత చూసుకోవాల్సిన అవసరం ఉంది. కాబట్టి, అందరికీ కనీస పదవీ విరమణ ప్రణాళిక తప్పనిసరి అవసరం.

ద్రవ్యోల్బణ ఒత్తిడిని తట్టుకుంటే.. విశ్రాంత జీవితం ప్రశాంతంగా సాగించాలంటే.. ఈ రోజుల్లో.. ఎంత కష్టమో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.. ప్రస్తుతం రూ.15వేలు సరిపోతే.. 10 ఏళ్లనాటికి రూ.35వేలు కావాలని అంచనా. అంటే.. మన ఆదాయం పెరగకున్నా.. ఖర్చులు మాత్రం భారీగానే పెరుగుతుంటాయి. పైగా రానున్న రోజుల్లో ఇవి ఎలా ఉంటాయో తెలియదు. మనకు వచ్చే ఆదాయంకన్నా ఖర్చులే వేగంగా పెరుగుతాయన్నమాట. ఫలితంగా పదవీ విరమణ తర్వాత కూడా ఇలాంటి ప్రస్తుత స్థాయిలోనే జీవితం కొనసాగించాలంటే.. కొంచెం కష్టమే కావచ్చు.

పదవీ విరమణ ప్రణాళిక ఇప్పుడు ఎంతో కీలకమైన అంశం. అయితే, దీనిలో కొన్ని కచ్చితమైన అంశాలను పాటించాలి. మీ ఆర్థిక లక్ష్యాలేమిటి? ఎంత వరకూ నష్టభయాన్ని తట్టుకోగలరు. .ద్రవ్యోల్బణ శాతం ఎంత? తదితర వివరాలను పరిగణనలోనికి తీసుకోవాలి. పదవీ విరమణ చేసిన తర్వాత మీరేం చేయాలని చూస్తున్నారు.. ఇవీ ముఖ్యమే. ఒక్కో ఆర్తిక లక్ష్యానికి ఒక్కో విధమైన ప్రణాళిక అవసరం. మీ లక్ష్యాన్ని గుర్తించాకే దానికి అనువైన ఆలోచన చేయాలి.

పెట్టుబడులు పెట్టేందుకు మార్కెట్లో ఎన్నో రకాల అవకాశాలున్నాయి. ఈక్విటీలు, బీమా పాలసీలు.. మ్యూచువల్ ఫండ్లు. . పీపీఎఫ్‌లు.. జాతీయ పింఛను పథకం (ఎన్‌పీఎస్) ఇందులో కొన్ని ముఖ్యమైనవి. ఇందులో ఏదో ఒకటి అని కాకుండా.. మిశ్రమ పెట్టుబడులు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే.. మీరు ఆశించిన ఫలితాలు పొందగలరు.

పింఛను పథకాలున్నాయి కదా...

ప్రస్తుతం బీమా కంపెనీలు, మ్యూచువల్ ఫండ్లు.. పింఛను పథకాలను అందిస్తున్నాయి. ఇవి దీర్ఘకాలిక పథకాలు. మీ లక్ష్యం. సమయం, నష్టభయాన్ని బట్టి వీటిలో సరిపోయే పథకాన్ని ఎంచుకోవచ్చు. బీమా కంపెనీలు అందించే పింఛను పథకాల్లో వ్యవధి తీరాక 30శాతం వరకూ సొమ్మును ఏకమొత్తంగా చెల్లిస్తారు. మిగతా సొమ్మును యాన్యుటీ పథకాల్లోకి మళ్లిస్తారు. ఒకేసారి వచ్చిన మొత్తంతో మీ అవసరాలను తీర్చుకోవచ్చు. ఆ తర్వాత క్రమం తప్పకుండా వచ్చే సొమ్ము మీ రోజువారీ ఖర్చులకు ఉపయోగపడుతుంది.



ఆరోగ్య బీమా: పదవీ విరమణ తర్వాత అనారోగ్యం వస్తే.. అయ్యే ఖర్చులను దృష్టిలో పెట్టుకొని.. ముందు నుంచే ఆరోగ్య బీమాపై దృష్టి పెట్టాలి. ఆర్థిక ప్రణాళికలో ఇది తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలి. లేకపోతే.. వయసు పెరిగిన తర్వాత పాలసీ మనం అనుకున్నట్లుగా రాకపోవచ్చు. దీన్ని నివారించాలంటే.. ముందునుంచే ఆరోగ్య పాలసీని తీసుకోవడం ఉత్తమం. ముందుగానే తీసుకుంటే. . తర్వాత ఏ ఆరోగ్య ఇబ్బంది వచ్చినా.. పాలసీ ఎలాంటి అభ్యంతరాలూ చెప్పదు.

ఎండోమెంట్ పాలసీలతో : పొదుపు చేయడానికీ, బీమాకూ అవకాశం కల్పించే ఎండోమెంట్ పాలసీలు.. పదవీ విరమణ ప్రణాళికల్లోనూ ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఇవి దీర్ఘకాలం కొనసాగే పథకాలు. మీరు క్రమం తప్పకుండా ప్రీమియం చెల్లించి, వ్యవధి తీరిన తర్వాత మీ పాలసీ విలువకు తోడు, బోనస్, ఇతర ప్రయోజనాల్లాంటివి పొందవచ్చు. మీ పదవీ విరమణ సమయాన్ని దృష్టిలో పెట్టుకొని, వరుసగా రెండుమూడేళ్లపాటు వ్యవధి తీరేలా నాలుగైదు ఎండోమెంట్ పాలసీలను తీసుకోవచ్చు. అయితే, వీటికి ప్రీమియం కాస్త అధికంగా ఉంటుంది. కాబట్టి, ఆలోచించి నిర్ణయం తీసుకోండి.

- వీటితోపాటు పీపీఎఫ్‌ను కూడా దీర్ఘకాలిక పెట్టుబడి పథకంగా పరిగణించవచ్చు. ఇది పూర్తిగా సురక్షితమైన పథకం. జాతీయ పింఛను పథకం (ఎన్‌పీఎస్)ను కూడా పరిశీలించవచ్చు.
- చిన్న వయసు నుంచీ మదుపు చేయాలనుకునే వారు ఈక్విటీలను ఆశ్రయించవచ్చు. అయితే, వయసు పెరుగుతున్న కొద్దీ ఈక్విటీల్లో పెట్టుబడిని తగ్గించాల్సిన అవసరం ఉంటుంది.

పదవీ విరమణ తర్వాత కాస్త అధిక రాబడి రావాలంటే.. నష్టభయం ఉన్న ఈక్విటీలను ఆశ్రయించాలి. తక్కువ రాబడి వచ్చినా ఇబ్బంది లేదు అనుకుంటే.. డెట్ పథకాలపై దృష్టి పెట్టాలి.

నెలకు రూ.3వేలతో.. కోటి!





◆ మాకు నాలుగేళ్ల పాప ఉంది. తన పేరుమీద ఏదైనా పెట్టుబడి పథకాన్ని ప్రారంభించాలని ఆలోచన. నెలకు రూ.5వేలు కేటాయించగలను. అలాగే, స్వల్పకాలిక అవసరాల కోసం రెండు మూడేళ్ల పాటు ఎక్కడైనా మదుపు చేయాలి అనుకుంటున్నా. నా పెట్టుబడి ప్రణాళిక ఎలా ఉంటే బాగుంటుంది? - భరణి

◆ మీ కుటుంబం ఆర్థికంగా మీపై ఆధారపడి ఉంది కాబట్టి, వాళ్ల భవిష్యత్తు అవసరాలు మీరు కాపాడాల్సిన బాధ్యత ఉంది. కాబట్టి, మీరు సరిపడే మొత్తానికి జీవిత బీమా తీసుకోవాల్సిన అవసరం ఉంది. దురదృష్టవశాత్తూ ఏదైనా జరిగినా.. మీ కుటుంబానికి ఆర్థికంగా ఏ ఇబ్బందీ రాకుండా ఇది కాపాడుతుంది. వార్షిక ఆదాయానికి 10-12 రెట్ల వరకూ టర్మ్ బీమా పాలసీని, రెండు కంపెనీల నుంచి తీసుకోండి. దీంతో పాటు, వ్యక్తిగత ప్రమాద బీమా, డిజేబిలిటీ ఇన్సూరెన్స్ కూడా తీసుకోండి. మీ పాప చదువుకు ఇంటర్మీడియట్ తర్వాతే ఎక్కువ ఖర్చు అవుతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని, విద్యా ద్రవ్యోల్బణం కన్నా అధికంగా రాబడి వచ్చేలా చూసుకోండి. దీనికి మ్యూచువల్ ఫండ్లు సరైన పెట్టుబడి. దీని కోసం ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఫ్రంట్ లైన్ ఈక్విటీ ఫండ్, మిరే అసెట్ ఇండియా ఆపర్చునిటీస్ ఫండ్, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఫోకస్డ్ బ్లూ చిప్ ఫండ్‌లను పరిశీలించవచ్చు. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో కనీసం 5-6 ఏళ్ల సమయం ఉన్నప్పుడే పెట్టుబడి పెట్టాలి. స్వల్పకాలిక అవసరాలకు ఎటువంటి నష్టభయం ఉన్న పథకాల్లో మదుపు చేయకూడదు. దీనికోసం డెట్ ఫండ్లను పరిశీలించవచ్చు. ఫ్రాంక్లిన్ ఇండియా షార్ట్ టర్మ్ ఇన్‌కం ఫండ్, యూటీఐ ఇన్‌కం ఆపర్చునిటీస్ ఫండ్లను పరిశీలించవచ్చు.

◆ నా దగ్గర రూ.5 లక్షలు ఉన్నాయి. ఈ మొత్తాన్ని నేను మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేయాలని ఆలోచిస్తున్నాను. 3–5 ఏళ్ల కాలంలో మార్కెట్లు ఎప్పుడు బాగుంటే అప్పుడు బయటకు వచ్చేద్దామని అనుకుంటున్నా. నేను ఆదాయ పన్ను పరిధిలోకి రాను. సురక్షితంగా ఉంటూ, మంచి రాబడి వచ్చే పథకాలేమైనా ఉన్నాయా? – అమర ప్రసాద్

◆ మీరు ఆదాయం పన్ను పరిధిలోకి రానంటున్నారు... మీ వార్షికాదాయం రూ.2,50,000 కన్నా ఎక్కువగా ఉంటే.. ఆదాయం పన్ను నిబంధనల మేరకు పన్ను చెల్లించాల్సిన అవసరం ఉంటుంది. దీంతోపాటు ఆదాయపు పన్ను రిటర్నులు కూడా దాఖలు చేయాలి. రూ.2లక్షల కన్నా ఎక్కువ ఒకేసారి మదుపు చేస్తే ఆదాయపు పన్ను శాఖకు తెలుస్తుంది. సురక్షితంగా ఉంటూ.. మంచి రాబడినివ్వాలనుకోవడం సాధ్యం కాదు. సురక్షితమైన పెట్టుబడుల్లో 6-7శాతం వరకూ మాత్రమే రాబడి రావచ్చు. మీకు అధిక రాబడి రావాలంటే.. కాస్త నష్టభయం ఉన్న పథకాల్లో మదుపు చేయాలి. మీరు 3-5 ఏళ్ల సమయంలోపు ఉంటే.. సురక్షిత పథకాలనే ఎంచుకోవాలి. మార్కెట్ ఎప్పుడు బాగుంటే అప్పుడు బయటకు రావడం అనేది వాస్తవంగా సాధ్యమయ్యేది కాదు. మీరు పెట్టుబడి పెట్టేది లక్ష్యాలకు అనుగుణంగా ఉండాలి తప్ప.. మార్కెట్ పనితీరుపై ఆధారపడి ఉండకూడదు. మీ లక్ష్యాలు చేరుకునే 3 ఏళ్ల ముందునుంచీ నష్టభయం ఉన్న పథకాల నుంచి బయటకు వచ్చి, సురక్షిత పథకాల్లోకి మళ్లించాల్సిన అవసరం ఉంటుంది. ఫ్రాంక్లిన్ ఇండియా ప్రైమా ప్లస్ ఫండ్, ఎల్‌అండ్‌టీ ఈక్విటీ ఫండ్, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ అడ్వాంటేజ్ ఫండ్‌లను ఎంచుకోవచ్చు. ఇవి కేవలం సలహా మాత్రమే. మీ పెట్టుబడి నిర్ణయానికి 'సిరి' ఏమాత్రం బాధ్యత వహించదు. ముఖ్యమైన విషయం ఏమిటంటే.. మీకు దగ్గరగా ఉన్న ఆర్థిక సలహాలు తీసుకొని, వాటిని పాటించడం మేలు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒకేసారి ఈక్విటీ ఫండ్లలో పెట్టుబడులు పెట్టడంకన్నా.. ముందు లిక్విడ్ ఫండ్లలో మదుపు చేసి, వచ్చే 9నెలల కాలంలో ఎస్‌టీపీ ద్వారా ఈక్విటీ ఫండ్లలోకి మళ్లించాలి. ఏడాదికోసారి మీ పెట్టుబడులను తప్పనిసరిగా సమీక్షించుకోవాలి.


తుమ్మ బాల్‌రాజ్
సర్టిఫైడ్ ఫైనాన్షియల్ ప్లానర్

◆ రూ.20 లక్షల గృహరుణం తీసుకున్నాను. ఇంకా 13ఏళ్ల వ్యవధి ఉంది. ఈఎంఐని మరో రూ.10వేలు పెంచి, రుణాన్ని తొందరగా పూర్తి చేయడం సరైన ఆలోచనేనా.. లేదా ఆ మొత్తాన్ని సిప్ చేయడం మంచిదా? - దేవేందర్

◆ ప్రస్తుత ఆదాయపు పన్ను నిబంధనల మేరకు గృహరుణం వడ్డీపై రూ.2లక్షల వరకూ మినహాయింపు వర్తిస్తుంది. మీకు రూ.20లక్షలపైన వడ్డీ దాదాపు రూ.1,70,000 వరకూ వచ్చే అవకాశం ఉంది. మీరు 20 లేదా 30 శాతం శ్లాబులో ఉంటే ఈఎంఐను పెంచుకోకండి. ఆ మొత్తాన్ని మీరు ఎస్ఐపీ ద్వారా పెట్టుబడి పెట్టుకోండి. పెద్ద మొత్తంలో డబ్బు జమైన తర్వాత, ఒకేసారి ఆ మొత్తాన్ని అసలుకు జమ చేసి, రుణ భారం తగ్గించుకోవచ్చు. ఇలా చేయడం వల్ల వచ్చే 6-7 ఏళ్లలో అప్పు మొత్తం తీరిపోతుంది.

◆ నేను చిరుద్యోగిని. నా వయసు 26. మరో 30ఏళ్ల తర్వాత నా దగ్గర రూ.కోటి ఉండాలని నా కోరిక. ఇది సాధ్యమేనా? నెలకు రూ.3వేల చొప్పున పెట్టుబడి పెట్టగలను. నేను ఏం చేయాలి? -గణేశ్

◆ మీరు చిరుద్యోగి అయినప్పటికీ.. 30 ఏళ్లలో రూ.కోటి జమ చేయాలనే ఆలోచన అభినందనీయం. ఇది అసాధ్యమైన విషయం ఏమీ కాదు. నెలకు రూ.3,500లను సగటున 12శాతం రాబడి వచ్చేలా పెట్టుబడి పెట్టుకుంటే.. రూ.1,01,35,972 అయ్యే అవకాశం ఉంది. ఆదాయం పెరిగినప్పుడు మీ పెట్టుబడి మొత్తాన్ని కూడా పెంచండి. దీనికి ఈక్విటీ బ్యాలెన్స్‌డ్ ఫండ్లను ఎంచుకోండి.. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ బ్యాలెన్స్‌డ్ ఫండ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాలెన్స్‌డ్ ఫండ్లను పరిశీలించవచ్చు. మీ దగ్గరలో ఉన్న మ్యూచువల్ ఫండ్ సలహాదారు లేదా బ్యాంకు, స్టాక్ బ్రోకింగ్ సంస్థలను సంప్రదించండి.

మహిళా సాధికారతకు చేయూత

- చెన్నైలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఉద్ఘాటన
- 'అమ్మ స్కూటర్' పథకం ప్రారంభం

ఈనాడు డిజిటల్, చెన్నై: మహిళలు అన్నివిధాలుగా అభివృద్ధి సాధించి వారి కుటుంబాల సంక్షేమంలో కీలక పాత్ర పోషించాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. చెన్నైలో శనివారం 'అమ్మ స్కూటర్' పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐదుగురు మహిళలకు వాహన తాళాలు, రిజిస్ట్రేషన్ పత్రాలను అందించారు. అనంతరం మోదీ మాట్లాడారు. తమిళంలో తన ప్రసంగాన్ని మొదలుపెట్టారు. తమిళనాడు రాష్ట్రానికి, తమిళ భాషకు, వారసత్వానికి శిరస్సు వచ్చి ప్రణామం చేస్తున్నానని ప్రజల కరతాళ ధ్వనుల మధ్య పేర్కొన్నారు. మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం చేయూత ఇస్తోందని చెప్పారు. అందులో భాగంగా అనేక పథకాలను తీసుకొచ్చామన్నారు. జయలలిత 70వ జయంతి సందర్భంగా మహిళలకు రాయితీ ధరతో ద్విచక్రవాహనం అందించే 'అమ్మ స్కూటర్' పథకం ప్రారంభంతో లబ్ధిదారుల ఆనందాన్ని చూసి ఆమె ఎక్కడున్నా సంతోషపడతారన్నారు. రాష్ట్రంలో 70 లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా ప్రధాని ప్రారంభించారు. ఈ రెండు కార్యక్రమాల ద్వారా ఏకకాలంలో మహిళల సాధికారత, ప్రకృతి రక్షణ సాధ్యమవుతుందని మోదీ పేర్కొన్నారు. మహిళలు చదువుకోవడానికి ప్రభుత్వాలు సహకారం అందిస్తే కుటుంబంలోని సభ్యులంతా విద్యావంతులైనట్లేనని తెలిపారు. శనివారం రాత్రి రాజ్‌భవన్‌లో బస చేసిన ప్రధానమంత్రి.. ఆదివారం ఉదయం పుదుచ్చేరికి బయలుదేరి వెళ్లనున్నారు. ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ ఉన్నప్పుడు పుదుచ్చేరిలోని ప్రజావేదికపై ప్రసంగించారు. ఆ తర్వాత దాదాపు ఇన్నేళ్లకు ప్రధాని హోదాలో నరేంద్ర మోదీ అక్కడ ప్రసంగించనున్నారు.



లబ్ధిదారుకు వాహన తాళం నమూనాను అందజేస్తున్న ప్రధాని మోదీ

అభివృద్ధి కార్యక్రమాలకు మోదీ ప్రారంభోత్సవం

దమణ్: కేంద్ర పాలిత ప్రాంతమైన దమణ్, దీవ్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా రూ.వెయ్యి కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. అహ్మదాబాద్ నుంచి దీవ్ పట్టణానికి ఒక విమాన సర్వీసుకూ శ్రీకారం చుట్టారు. ప్రాంతీయ సంధానత కోసం కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 'ఉడాన్' పథకం కింద ఎయిర్ ఒడిశా.. ఈ విమాన సర్వీసును నిర్వహిస్తోంది. దమణ్, దీవ్‌లను సంధానించే హెలికాప్టర్ సేవనూ ప్రధాని ప్రారంభించారు. వైమానిక సంధానత వల్ల పర్యాటక రంగానికి ఊతం లభిస్తుందని ఆయన తెలిపారు. సోమనాథ్ ఆలయాన్ని, గిర్ అడవిని సందర్శించాలనుకునేవారు ఇప్పుడు దీవ్ నుంచి వెళ్లవచ్చని చెప్పారు.

సౌందర్య చికిత్సా ఉచితమే

ఉచితం.. ఉచితం.. ఉచితం.. ఉచితాలకు చిరునామాగా మారిన తమిళనాడు సర్కారు మరో అడుగు ముందుకేసింది. టీవీలు, ల్యాప్‌టాప్‌లు, సైకిళ్ల సరసన మరో విలువైన ఉచితాన్ని చేర్చింది. ఇదేదో పొట్ట నింపేదో లేక పూట గడిపేదో అనుకుంటే పొరపాటే. ఇది "అంతకు మించి" జాబితాలో చేరే సౌందర్య చికిత్స. అదీ పేద మహిళలకు మాత్రమే. ఈ మాట విన్నది నిజమే.. ఈ సారి రొమ్ము పునరాకృతి శస్త్రచికిత్సను ఉచితంగా చేస్తామంటూ తమిళనాడు ఆరోగ్య శాఖ ప్రకటించింది. అంతేకాదు చకాచకా "ఉచిత సౌందర్య శస్త్ర చికిత్స విభాగాన్ని" స్టాన్లీ ప్రభుత్వ వైద్య కళాశాల ఆవరణలో ఆవిష్కరించింది. దీని ద్వారా రొమ్ము ఇంప్లాంట్లు, రొమ్ము పునరాకృతి చికిత్సలను పేదలకు చేరువచేస్తామని తెలిపింది.

మీకు తెలియకుండా డబ్బులెలా పోయాయ్?

- ప్రధానికి రాహుల్ ప్రశ్న

అథాని (కర్ణాటక), దిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) కుంభకోణంలో అసలు మీకు తెలియకుండా డబ్బులెలా దారిమళ్లాయో చెప్పాలని ప్రధాని మోదీని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. ఈ కుంభకోణం కళంకితుల్ని విడిచిపెట్టబోమనీ, కఠినంగా శిక్షస్తామన్న మోదీ వ్యాఖ్యలను ఆయన తేలిగ్గా కొట్టిపారేశారు. "అసలు మీరు చర్యలు తీసుకుంటారా! మీ ప్రభుత్వానికి తెలియకుండానే బ్యాంకుల నుంచి నీరవ్ రూ.22 వేల కోట్లను ఎలా ఎత్తుకుపోయారో చెప్పండి ముందు" అని ఆయన డిమాండ్ చేశారు. శనివారం టికోటాలో చేపట్టిన మహిళా ర్యాలీని ఉద్దేశించి రాహుల్‌గాంధీ ప్రసంగించారు. "రాఫెల్ యుద్ధవిమాన కొనుగోలు విషయంలో మౌనమెందుకో? లలిత్ మోదీ, విజయ్ మాల్యాలు లండన్‌లోనే ఇంకా ఎందుకు నక్కి ఉన్నారో మోదీజీ చెప్పాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

బసవేశ్వర సూక్తులతో విమర్శలు: ప్రధానిపై విమర్శలను గుప్పించేందుకు... ఉత్తర కర్ణాటకలో ప్రాబల్యమున్న వీరశైవ సామాజికవర్గానికి చెందిన 12వ శతాబ్దపు సంఘ సంస్కర్త బసవేశ్వర సూక్తులను రాహుల్ సంధించారు. "దొంగిలించకు; హింసించకు; అబద్ధం ఆడకు; నీ గురించి గొప్పలు చెప్పుకోకు; విద్వేషాన్ని రగిలించకు అని బసవేశ్వరులు చెప్పారు. ఇక్కడేమో భాజపా ముఖ్యమంత్రి అభ్యర్థి యడ్యూరప్ప జైలుకెళ్లి వచ్చారు. మరో నలుగురు మంత్రులదీ అదే చరిత్ర! కానీ, భాజపా అధ్యక్షుడు అమిత్‌షా కుమారుడు జయ్‌షాకు చెందిన వ్యాపారాలు మాత్రం మూడు నెలల్లోనే రూ.50 వేల నుంచి అమాంతం రూ.80 కోట్లకు ఎగబాకాయి. మోదీజీ మాత్రం దీనిపై ఏం మాట్లాడరు" అని రాహుల్ అన్నారు.



శనివారం కర్ణాటకలోని విజయపురలో ఓ కొట్టులో తేనీరు తాగేందుకు వచ్చిన రాహుల్‌గాంధీ

పేలిన పెళ్లి బహుమతి

- నవ వరుడితో పాటు వృద్ధురాలు మృతి
- చికిత్స పొందుతున్న వధువు

భువనేశ్వర్ అర్బన్, న్యూస్‌టుడే: పచ్చని తోరణాలు వాడకముందే.. కాళ్ల పారాణి ఆరకముందే.. మృత్యువు నవ దంపతులను వేరుచేసింది. పెళ్లి కానుకలను తెరుస్తుండగా.. అందులో అమర్చిన బాంబు పేలి నవ వరుడితో పాటు వృద్ధురాలు మృతి చెందగా.. వధువు తీవ్రంగా గాయపడింది. ఒడిశాలోని బొలంగీర్ జిల్లా పాట్నాగఢ్ పట్టణంలోని బ్రహ్మపుర వీధికి చెందిన సౌమ్యశేఖర్(35)కు ఈనెల 18న బౌద్ధ్‌కు చెందిన రీమా సాహుతో వివాహం జరిపించారు. శుక్రవారం వధువరులతో పాటు నాన్నమ్మ జెమామణి మాత్రమే ఇంట్లో ఉన్నారు. మధ్యాహ్నం ద్విచక్రవాహనంపై ఇద్దరు యువకులు వచ్చి రాయ్‌పూర్ నుంచి కొరియర్ వచ్చిందని ఒక పార్శిల్‌ను సౌమ్యశేఖర్‌కు ఇచ్చి వెళ్లారు. ఎవరో తమ పెళ్లికి బహుమతి పంపించారని భావించిన ఆయన ఆ పార్శిల్ పట్టుకొని వంటగదిలో ఉన్న రీమాసాహు వద్దకు వెళ్లి గిఫ్ట్ ప్యాకెట్‌ను విప్పాడు. పెద్ద శబ్దంతో పేలుడు సంభవించడంతో రీమా, సౌమ్యశేఖర్, ఆ పక్కనే వృద్ధురాలు జెమామణిలు చెల్లాచెదురుగా పడిపోయారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించగా.. జెమామణి మృతి చెందింది. దంపతుల పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో సౌమ్యశేఖర్‌ను రవుర్కెలా ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. రిమా సాహును కటక్ పెద్దాసుపత్రికి మెరుగైన చికిత్స కోసం తరలించారు. సౌమ్యశేఖర్‌కు వచ్చిన పార్శిల్ రాయ్‌పూర్ నుంచి వచ్చినట్లు శనివారం పోలీసులు తెలిపారు. ఎవరు? ఎందుకు పార్శిల్ బాంబును పంపించారనే అంశంపై దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.



పాట్నాగఢ్‌లో జరిగిన రిసెప్షన్‌లో సౌమ్యశేఖర్, రీమాలు(పాత చిత్రం)

బిహార్‌లో పాఠశాల వెలుపల వాహనం వీరంగం

- 9 మంది విద్యార్థుల దుర్మరణం
- 24 మందికి గాయాలు

ముజఫర్‌పూర్: బిహార్‌లో దారుణం చోటుచేసుకుంది. పాఠశాలలో తరగతులు పూర్తయ్యాక ఆనందంగా ఇళ్లకు బయలుదేరిన చిన్నారులను వాహన రూపంలో వచ్చిన మృత్యువు బలితీసుకుంది. వేగంగా దూసుకొచ్చిన బొలెరో వాహనం ఢీకొట్టడంతో 9 మంది చిన్నారులు దుర్మరణం పాలయ్యారు. మరో 24 మంది గాయపడ్డారు. ముజఫర్‌పూర్ శివార్లలో మైనాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని అహియాపూర్-ఝపాహా వద్ద ధర్మ్‌పూర్ మాధ్యమిక పాఠశాల వెలుపల శనివారం మధ్యాహ్నం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. తరగతులు ముగిసిన అనంతరం విద్యార్థులు ఇళ్లకు బయలుదేరగా.. వేగంగా వచ్చిన వాహనం నియంత్రణ కోల్పోయి పాఠశాల వెలుపల వారిని ఢీకొట్టిందని జిల్లా ఎస్పీ వివేక్ కుమార్ తెలిపారు. అనంతరం పాఠశాల ప్రహరీని ఢీకొని ఆగిపోయిందని చెప్పారు. చోదకుడు అక్కడి నుంచి పారిపోయాడని వివరించారు. గాయపడ్డ చిన్నారులకు శ్రీకృష్ణ వైద్య కళాశాల-ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నామని వెల్లడించారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉందని పేర్కొన్నారు. ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు.. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని ధ్వంసం చేశారు.

మద్యం మత్తులో పామునే కరిచాడు

మొరీనా: మద్యం మత్తులో ఓ రైతు ఏకంగా పామునే కరిచాడు. అనంతరం అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. మధ్యప్రదేశ్‌లోని పచార్ గ్రామానికి చెందిన రైతు జలీమ్ సింగ్ కుశ్వాహ శుక్రవారం రాత్రి తన పొలంలో నల్లని పామును చూశారు. మద్యం మత్తులో దాన్ని నోటితో కరిచి హతమార్చాడు. తర్వాత అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. చికిత్స అనంతరం అతను సురక్షితంగా ఇంటికి వెళ్లినట్టు వైద్యులు తెలిపారు

'రస'వత్తర పోటీ!

రసగుల్లా భౌగోళిక గుర్తింపునకు తాజాగా దరఖాస్తు చేసిన ఒడిశా

భువనేశ్వర్: ఇంటర్నెట్‌లో రసగుల్లా అని టైప్ చేయగానే మా రాష్ట్రమే కనపడాలని పశ్చిమ్‌బంగ, ఒడిశాలు ఎప్పట్నుంచో పోటీ పడుతున్నాయి. పశ్చిమ్‌బంగ గత నవంబరులోనే ఈ గుర్తింపును సాధించగా... ఒడిశా తాజాగా దరఖాస్తు పెట్టుకుంది. చెన్నైలోని భౌగోలిక గుర్తింపు (జీఐ) సంస్థ నుంచి 'బంగలార్ రసగుల్లా' పేరున పశ్చిమబంగ గత నవంబరులోనే గుర్తింపు పొందింది. దీంతో ఒడిశా ప్రజల్లో ఆగ్రహం పెల్లుబికింది. విషయం ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ వరకూ వెళ్లింది. ఒడిశా రసగుల్లాకు జీఐ గుర్తింపు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు. 'ఒడిశారా రసగుల్లా' పేరున సంబంధిత అధీకృత సంస్థకు దరఖాస్తు చేసినట్టు పరిశ్రమలశాఖ అధికారులు తెలిపారు. ఒడిశాలో ప్రసిద్ధి గాంచిన జగన్నాథస్వామికి భక్తులు రసగుల్లాను అర్పించడం 12వ శతాబ్దం నుంచే ఆనవాయితీగా వస్తోంది. 'దండి రామాయణం' అనే 16వ శతాబ్దంనాటి పురాణకావ్యంలోనూ రసగుల్లా ప్రస్తావన ఉంది. ఈ వివరాలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం జీఐ దరఖాస్తులో పేర్కొంది.

టోకరా వేసిన మూడేళ్లకు ఫిర్యాదు

- ఓబీసీకి రూ. 389.85 కోట్ల రుణాన్ని ఎగవేసిన మరో వజ్రాల సంస్థ

దిల్లీ: బ్యాంకుల వద్ద రుణాలు తీసుకుని అవకతవకలకు పాల్పడిన కేసులు ఒకొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా రెండు కేసులు బయటపడ్డాయి. దొంగలు పడ్డ ఆరు నెలలకు.. చందంగా ఓరియంటల్ బ్యాంకు ఆఫ్ కామర్స్ (ఓబీసీ)కి టోకరా వేసిన ఒక వజ్రాల ఎగుమతి కంపెనీపై సీబీఐ గురువారం కేసు నమోదు చేసింది. తమ బ్యాంకు నుంచి దిల్లీకి చెందిన ద్వారకా దాస్ సేఠ్ ఇంటర్నేషనల్ ప్రైవేటు లిమిటెడ్ రూ.389.85 కోట్ల రుణం తీసుకుని అవకతవకలకు పాల్పడినట్లు ఓరియంటల్ బ్యాంకు ఆఫ్ కామర్స్ (ఓబీసీ) ఆరు నెలల క్రితమే ఫిర్యాదు చేసింది. దీనిపై సీబీఐ ఇప్పుడు స్పందించి ఆ కంపెనీతో పాటు కంపెనీ డైరెక్టర్లు సభ్యా సేఠ్, రీటా సేఠ్, కృష్ణ కుమార్ సింగ్, రవి సింగ్, మరో కంపెనీ అయిన ద్వారకా దాస్ సేఠ్ సెజ్ ఇన్‌కార్పొరేషన్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. 2007 నుంచి 2012 వరకు ఈ వజ్రాల ఎగుమతి సంస్థ. . లెటర్స్ ఆఫ్ క్రెడిట్(ఎల్ఓసీ) సహా వివిధ రుణసౌకర్యాలను ఉపయోగించుకుని ఆభరణాల ఎగుమతులు, దిగుమతుల కోసమని రూ.389 కోట్ల వరకు తీసుకుంది. కానీ తిరిగి చెల్లించలేదు. ఎల్ఓసీలను ఉపయోగించి అనుమానిత లావాదేవీలకు పాల్పడినట్లు బ్యాంకు కనుగొంది. ఈ రుణాన్ని విదేశాల్లోని అనుమానిత కంపెనీల ద్వారా దారి మళ్లించి, మళ్లీ భారత్‌కు రప్పించుకున్నట్లు బ్యాంకు పరిశీలనలో తేలింది. తమను మోసం చేయడానికి సభ్యాసేఠ్.. పెద్ద ప్రణాళికే వేసినట్లు బ్యాంకు తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ సంస్థ తీసుకున్న రుణం 2014లో నిరర్థక ఆస్తులుగా మారాయి. బ్యాంకు మాత్రం ఆ కంపెనీ బోర్డు తిప్పేసి దాని యజమాని దేశం నుంచి పరారయిన తర్వాత కానీ కళ్లు తెరవలేదు. గత ఏడాది ఆగస్టు 16న ఫిర్యాదు చేసింది. దేశంలో ఉన్న డైరెక్టర్లు, కంపెనీ భాగస్వాములను సీబీఐ వెదికే పనిలో ఉంది. మరో కేసులో దిల్లీకి చెందిన వ్యాపారవేత్త అమిత్‌సింగ్లా, ఇతరులు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర నుంచి ఫోర్జరీ చేసిన పత్రాలతో రుణం తీసుకున్నారు. ఆ రుణాన్ని దుర్వినియోగం చేశారు. ఈ వ్యవహారంపై బుధవారం సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. అమిత్ సింగ్లా తీసుకున్న రుణం 2013లో నిరర్థక ఆస్తుల కింద మారాయి. పూచీకత్తు కింద పెట్టిన ఆస్తిని కూడా బ్యాంకు విక్రయించింది. దిల్లీలోని చాందినీ చౌక్‌లో నిందితుడి ఆస్తి విలువ రూ.31లక్షలు మాత్రమే కాగా టెక్ మాక్ అనే మదింపు సంస్థ.. రుణాల మంజూరు సమయంలో రూ.4.95 కోట్లుగా పేర్కొంది. ఆ సంస్థను బ్యాంకు మదింపుదారుల ప్యానెల్ నుంచి తొలగించారు.

అదే రోజున పంజాబ్ నేషనల్ బ్యాంకు, బార్మర్ శాఖకు చెందిన సీనియర్ మేనేజర్ ఇందర్ చంద్ చందావత్‌పై సీబీఐ కేసు నమోదు చేసింది. ఆయన తన అధికారిక హోదాను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలు ఎదురొంటున్నారు. బ్యాంకును 2011లో రూ.2కోట్ల వరకు మోసం చేశారని బ్యాంకు ఫిర్యాదులో పేర్కొంది.

నీరవ్ మోదీ, ఛోక్సీ పాస్‌పోర్టుల రద్దు

- నీరవ్‌మోదీకి చెందిన రూ.523 కోట్ల స్థిరాస్తులను జప్తు చేసిన ఈడీ
- పీఎన్‌బీ ఉన్నతాధికారులను ప్రశ్నించిన సీబీఐ

దిల్లీ, ముంబయి: పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ) కుంభకోణం కేసులో సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)లు దర్యాప్తు ప్రక్రియను ముమ్మరం చేస్తున్నాయి. ఈడీ.. ఈ కేసులో తొలిసారి భారీ ఎత్తున నిందితుల స్థిరాస్తులను జప్తు చేసింది. ప్రధాన నిందితులైన నీరవ్‌మోదీ, మెహుల్ ఛోక్సీల పాస్‌పోర్టులను ప్రభుత్వం రద్దు చేసింది. ఈడీ సూచన ప్రకారం.. విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ తొలుత వారి పాస్‌పోర్టుల చెల్లుబాటును నాలుగు వారాల పాటు నిలిపివేసింది.

సీబీఐ తొలిసారి పీఎన్‌బీ ఉన్నతాధికారులను ప్రశ్నించింది. పీఎన్‌బీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ సునిల్ మెహతా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.వి.బ్రహ్మాజి రావును శనివారం సీబీఐ ప్రశ్నించింది. వారిని నిందితులుగా భావించలేదని, నేరాన్ని ఎలా కనుగొన్నారు, ఇతర కార్యకలాపాల అంశాలు, వాటిని ఉల్లంఘించిన తీరును తెలుసుకోవడంపైనే దృష్టి పెట్టామని దర్యాప్తు అధికారులు చెప్పారు. ఇప్పటివరకు అరెస్టు చేసిన 12 మంది నిందితులను కూడా ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. బ్యాంకు వెబ్‌సైట్ ప్రకారం బ్రహ్మాజి రావు... ఇంటిగ్రేటెడ్ రిస్క్ మేనేజ్‌మెంట్ డివిజన్, క్రెడిట్(ఆపరేషన్స్), రూ.50 కోట్లకు పైబడిన ఖాతాల పర్యవేక్షణ, స్టాక్ ఆడిట్, పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీస్, రుణాల అవకతవకలపై తీసుకున్న చర్యలు తదితర అంశాలకు పర్యవేక్షక అధికారిగా ఉన్నారు. ఆయన తన బ్యాంకింగ్ కెరియర్‌ను విజయ బ్యాంకులో 1982లో ప్రొబేషనరీ ఆఫీసర్‌గా ప్రారంభించారు. మెహతా.. తన బ్యాంకింగ్ కెరియర్‌ను అలహాబాద్ బ్యాంకులో వ్యవసాయ క్షేత్రస్థాయి అధికారిగా ప్రారంభించారు.

21 స్థిరాస్తుల జప్తు: నీరవ్‌మోదీ, ఆయన గ్రూప్‌నకు చెందిన రూ.523కోట్లకు పైగా విలువ చేసే 21 స్థిరాస్తులను ఈడీ శనివారం జప్తు చేసింది. ఈ ఆస్తుల్లో 6 నివాస ఆస్తులు, పది కార్యాలయ ఆవరణలు, పుణెలో రెండు ఫ్లాట్లు, ఒక సౌర విద్యుత్తు ప్లాంటు, అలిబాగ్‌లో ఒక ఫార్మ్‌హౌస్, అహ్మద్‌నగర్ జిల్లాలోని కర్జత్‌లో 135 ఎకరాల భూమి ఉన్నాయని ఈడీ తెలిపింది. ఈ నెల 14న అక్రమ నగదు చలామణి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన తర్వాత స్థిరాస్తుల జప్తునకు సంబంధించి ఇదే తొలి పెద్ద చర్య. ఈడీ ఇప్పటికే వజ్రాలు, ఆభరణాలు, షేర్లు, బ్యాంకు డిపాజిట్లు, విలువైన కార్లు జప్తు చేసుకుంది. తాజా జప్తుతో ఈడీ జప్తు చేసిన మొత్తం ఆస్తుల విలువ రూ.6,393 కోట్లకు చేరింది. నీరవ్‌మోదీకి సంబంధించిన వివిధ ప్రదేశాల్లో దిగుమతి చేసుకున్న పదివేల గడియారాలను కూడా ఈడీ స్వాధీనం చేసుకుంది.

వేరే ఉద్యోగాలు చూస్కోండి: ఛోక్సీ లేఖ

ముంబయి: పంజాబ్ నేషనల్ బ్యాంకు(పీఎన్‌బీ)కు తన మేనల్లుడు నీరవ్ మోదీతో కలిసి వేల కోట్ల రూపాయల కుచ్చుటోపీ పెట్టిన వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీ మనదేశంలోని తన సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు తాజాగా లేఖ రాశారు. వేరే ఉద్యోగాలు చూసుకోవాలని వారికి సూచించారు. ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు ఏమైనా ఉంటే.. పరిస్థితులు సద్దుమణిగిన అనంతరం తప్పక చెల్లిస్తానని హామీ ఇచ్చారు.

ఐటీకి వివరణ ఇచ్చిన అభిషేక్ సింఘ్వీ సతీమణి

దిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ)కి కుచ్చుటోపీ పెట్టిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ దుకాణాల నుంచి ఆభరణాల కొనుగోలుపై.. ఆదాయపు పన్ను (ఐటీ) విభాగానికి కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీ సతీమణి అనిత సింఘ్వీ వివరణ ఇచ్చారు. అనిత తరపున ప్రతినిధి శుక్రవారమే స్పందన తెలియజేసినట్లు ఐటీ విభాగం వర్గాలు తెలిపాయి. ఆభరణాల కొనుగోలులో ఎంత మొత్తం నగదు రూపంలో చెల్లించారు? ఎంత మొత్తానికి చెక్ ఇచ్చారు? ఎంత విలువైన ఆభరణాలు కొన్నారు? లాంటి ప్రశ్నలను ఆమెకు అధికారులు సంధించినట్లు తెలుస్తోంది.

గీతాంజలి జెమ్స్ ఖాతాలు స్తంభింపజేసిన అధికారులు: మరోవైపు పీఎన్‌బీ కుంభకోణం, రొటోమాక్ పెన్స్ సంస్థల అక్రమాలపై విచారణను ఐటీ శాఖ పరుగులు పెట్టిస్తోంది. తాజాగా గీతాంజలి జెమ్స్ గ్రూప్‌నకు చెందిన 144 బ్యాంకు ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లను స్తంభింపజేసింది. వీటిలో మొత్తంగా రూ.20.26 కోట్లు వరకూ ఉన్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రొటోమాక్ సంస్థకు చెందిన డజను బ్యాంకు ఖాతాలనూ స్తంభింపజేసింది. సంస్థ అధిపతి విక్రమ్ కొఠారీ పన్నుల ఎగవేతకు సంబంధించి ఆరు కేసులను కోర్టులో నమోదుచేయనున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. సంస్థకు సంబంధించి 14 బ్యాంకు ఖాతాలు, నాలుగు స్థిరాస్తులను ఇప్పటికే జప్తు చేసినట్లు పేర్కొన్నాయి.

కొఠారికి 11 రోజుల రిమాండ్

లఖ్‌నవూ: రోటామాక్ కలాల తయారీ సంస్థ అధిపతి విక్రమ్ కొఠారి, ఆయన తనయుడు రాహుల్ కొఠారిలకు సీబీఐ న్యాయస్థానం 11 రోజుల రిమాండు విధించింది. వీరు ఏడు బ్యాంకులకు రూ.3,695 కోట్ల మేర టోకరా వేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. వీరిని ప్రత్యేక న్యాయమూర్తి ఎంపీ చౌధరి ఎదుట సీబీఐ అధికారులు శనివారం ప్రవేశపెట్టారు. దీంతో విచారణను కొనసాగించేందుకు 11 రోజులు అదుపులోకి తీసుకోవాలని చౌధరి సూచించారు. ఈ కేసులో విక్రమ్ కొఠారి సతీమణి సాధనా కొఠారి కూడా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

'గ్రే లిస్ట్'ను తప్పించుకున్న పాక్

ఎఫ్ఏటీఎఫ్‌లో రెండోసారి ఓటింగ్‌తో ఊరట

ఇస్లామాబాద్: ఉగ్రవాదులకు ఆర్థిక సాయం అందకుండా చర్యలు చేపట్టడంలో విఫలమైన పాకిస్థాన్.. అంతర్జాతీయ ఆర్థిక కార్యదళం (ఎఫ్ఏటీఎఫ్) రూపొందించిన 'గ్రే లిస్ట్'లో చేరే ప్రమాదాన్ని తృటిలో తప్పించుకుంది. పరిస్థితిని చక్కదిద్దడానికి ఆ దేశానికి జూన్ వరకూ గడువిస్తూ సంస్థ ఒక నిర్ణయం తీసుకుంది.

ముష్కర మూకలకు నిధులు అందకుండా చూడటం, మనీ లాండరింగ్‌ను కట్టడి చేయడంలో విఫలమైన దేశాలను ఈ జాబితాలో ఉంచుతారు. ఎఫ్ఏటీఎఫ్ శుక్రవారం జారీ చేసిన జాబితాలో 'వ్యూహాత్మక లోపాలు' కలిగిన శ్రీలంక, ఇరాక్, సిరియా, యెమన్, ట్యునీషియా సహా 9 దేశాల పేర్లను ప్రస్తావించింది. అందులో పాకిస్థాన్ పేరు లేదు. దీనిపై పాకిస్థాన్ హోం మంత్రి అహ్సాన్ ఇక్బాల్ మాట్లాడుతూ.. 'గ్రే లిస్ట్'లో పాక్‌ను చేర్చే అంశంపై ఎఫ్ఏటీఎఫ్ జూన్‌లో నిర్ణయం తీసుకుంటుందని వివరించారు. ఐదు రోజులపాటు పారిస్‌లో జరిగిన సంస్థ సమావేశం చివర్లో.. అసాధారణంగా రెండోసారి ఓటింగ్ నిర్వహించి, తమకు మూడు నెలల గడువివ్వాలన్న నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. రెండురోజుల కిందట తెచ్చిన మొదటి తీర్మానం తొలుత వీగిపోవడం పాక్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అయితే అమెరికా తన పలుకుబడిని ఉపయోగించి, రెండోసారి ఓటింగ్ కోరిందని పాక్ హోంమంత్రి తెలిపారు. లోపాలను సరిదిద్దడానికి పాక్, ఎఫ్ఏటీఎఫ్‌లు ఒక కార్యాచరణను రూపొందిస్తాయని ఎఫ్ఏటీఎఫ్‌లో పాక్ బృందానికి నాయకత్వం వహించిన మిఫ్తా ఇస్మాయిల్ తెలిపారు. దీన్ని జూన్‌లో ఏకాభిప్రాయం ద్వారా ఆమోదానికి సంస్థ ముందు పెడతామని చెప్పారు. ఆ తర్వాత దాని అమలు మొదలవుతుందని వివరించారు. కార్యాచరణ ప్రణాళికపై ఏకాభిప్రాయాన్ని సాధించడంలో విఫలమైతే అది పాకిస్థాన్‌ను 'బ్లాక్ లిస్ట్'లో చేర్చే పరిస్థితికి దారితీయవచ్చన్నారు. ప్రస్తుతం ఆ జాబితాలో ఇరాన్, ఉత్తర కొరియా మాత్రమే ఉన్నాయని చెప్పారు. పాకిస్థాన్‌ను గ్రే లిస్ట్‌లో చేర్చాలని అమెరికా, బ్రిటన్‌లు ప్రతిపాదించాయని ఇస్మాయిల్ తెలిపారు. దానికి ఫ్రాన్స్, జర్మనీ మద్దతిచ్చాయన్నారు.

సుప్రీంలో పదవీ విరమణల వరస!

ఈ ఏడాదిలో ఏడుగురు జడ్జీలకు విధుల నుంచి విశ్రాంతి

దిల్లీ: తగినంత మంది న్యాయమూర్తుల్లేక ఉక్కిరిబిక్కిరి అవుతున్న సుప్రీంకోర్టులో సమస్య మరింత జటిలం కానుంది. ఇప్పటికే ఆరుగురు న్యాయమూర్తులు తక్కువ ఉండగా... ఈ ఏడాదిలో మరో ఏడుగురు జడ్జిలు పదవీ విరమణ పొందనున్నారు! మార్చి 1న జస్టిస్ అమితవ రాయ్; మే 4న జస్టిస్ రాజేశ్ అగర్వాల్; జూన్ 22న జస్టిస్ చలమేశ్వర్; జులై 6న జస్టిస్ ఆదర్శ్ గోయెల్; అక్టోబరు 2న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్ర; నవంబరు 29న జస్టిస్ కురియన్ జోసెఫ్, డిసెంబరు 30న జస్టిస్ మదన్ బి లోకుర్‌లు పదవీ విరమణ పొందనున్నారు. వరుసపెట్టి పదవీ విరమణలు ఉండటంతో- న్యాయమూర్తులుగా కొత్తవారిని ప్రతిపాదించే విషయమై కొలీజియంపై ఒత్తిడి పెరుగుతోంది. ఇప్పటికే సీనియర్ న్యాయవాది ఇందు మల్హోత్రా, ఉత్తరాఖండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కేఎం జోసెఫ్‌లను సుప్రీం న్యాయమూర్తులుగా నియమించాలని కొలీజియం ప్రతిపాదించింది. దీనిపై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదు.

'పోక్సో' చట్ట ఫలితాలను సమీక్షించాలి

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లోకుర్

దిల్లీ: లైంగిక వేధింపుల నుంచి బాలలకు రక్షణ కల్పన (పోక్సో) చట్టం సాఫల్యతను సమీక్షించాల్సిన అవసరముందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మదన్ బి లోకుర్ అభిప్రాయపడ్డారు. ఈ చట్టం కింద ఏర్పాటైన న్యాయస్థానాలకు వనరులను సక్రమంగా అందించి, వాటి కార్యకలాపాలను బలోపేతం చేయాల్సి ఉందన్నారు. హాక్ బాలల హక్కుల కేంద్రం; బాలల న్యాయ కేంద్రం అనే స్వచ్ఛంద సంస్థలు శనివారమిక్కడ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జస్టిస్ లోకుర్ మాట్లాడారు. "పోక్సో చట్టం వచ్చి ఆరేళ్లు అవుతున్నందున.. దాని ఫలితాలను సమీక్షించాల్సి ఉంది. దీని కింద ఏర్పాటైన న్యాయస్థానాలు ఇతరత్రా కేసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. ఇది సరికాదు. ఈ కోర్టుల్లో ప్రతివాదులు చిన్నారులకు సంబంధించిన న్యాయాంశాల్లో ఆరితేరి ఉంటున్నారు. ప్రభుత్వ న్యాయవాదులకు మాత్రం ఆ పటిమ కొరవడుతోంది. ఈ వ్యత్యాసాన్ని పూరించాల్సిన అవసరముంది. బాధిత చిన్నారులకు పరిహారంతో పాటు.. మంచి చదువు, మెరుగైన జీవితం అందించాలి" అని జస్టిస్ లోకుర్ అన్నారు.

భిన్నత్వమే విజయానికి కీలకం: కెనడా ప్రధాని

దిల్లీ: సమాజ దృఢత్వానికి, విజయానికి.. భిన్నత్వమే కీలకమని కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో పేర్కొన్నారు. మహిళలకు సాధికారత కల్పించడం ద్వారా వాణిజ్య, రాజకీయ రంగాల్లో పురోగతిని సాధించొచ్చని తెలిపారు. ఐరాస 'యంగ్ చేంజ్‌మేకర్స్ సదస్సు'లో ఆయన మాట్లాడారు. పర్యావరణాన్ని పరిరక్షించకుండా బలమైన ఆర్థిక వ్యవస్థ నిర్మాణం సాధ్యం కాదని చెప్పారు. ఈ ఏడాది జూన్‌లో కెనడాలో జరిగే జీ-7 సమావేశంలో స్త్రీ, పురుష సమానత్వం, సముద్రాలు, ప్లాస్టిక్ వంటి అంశాలపై చర్చ ఉంటుందన్నారు. బిట్‌కాయిన్‌లలో పెట్టుబడి పెడతారా? అన్న ప్రశ్నకు దానితో నేను ఏకీభవించనన్నారు. తాను స్త్రీవాదినని చెబుతూ.. తన క్యాబినెట్‌లో మహిళలు 50 శాతం మేర ఉన్నారని పేర్కొన్నారు.

ఫ్రాన్స్‌లో కీచక పర్వం

ప్రతి 10 మంది మహిళల్లో ఒకరి కంటే ఎక్కువమందిపై అత్యాచారం జరిగినట్లు వెల్లడి

పారిస్: ఫ్రాన్స్‌లో చోటుచేసుకుంటున్న కీచక పర్వాన్ని తాజా అధ్యయనమొకటి బయటపెట్టింది. ప్రతి పది మంది ఫ్రెంచి మహిళల్లో ఒకరి కంటే ఎక్కువ మంది కనీసం ఒక్కసారైనా అత్యాచారానికి గురవుతున్నట్లు వెల్లడించింది. బాధితుల్లో సగం మంది 19 ఏళ్లలోపువారేనని తెలిపింది. 'జాన్ జారెస్' అనే సంస్థ ఫ్రాన్స్‌లో 2,167 మంది మహిళలపై తాజా అధ్యయనాన్ని నిర్వహించింది. వారిలో 12 శాతం మంది అత్యాచారానికి గురైనట్లు తెలిపారని నివేదికలో వెల్లడించింది. ఐదు శాతం మహిళలు ఒకటి కంటే ఎక్కువసార్లు ఈ దురాగతం బారినపడ్డట్లు నివేదించింది. తమ భాగస్వామి చేతిలోనే అత్యాచారానికి గురైనట్లు 31 శాతం మంది, తెలిసిన వ్యక్తులు మానభంగం చేసినట్లు 19 శాతం మంది, గుర్తుతెలియని వ్యక్తుల చేతుల్లో అత్యాచారం బారినపడ్డట్లు 17 శాతం మంది తెలిపారని పేర్కొంది. మొత్తం బాధితుల్లో సగం మంది 19 ఏళ్లలోపువారేనని(ఘటనా సమయంలో).. వారిలో 42 శాతం మంది ఇళ్లలోనే అత్యాచారానికి గురయ్యారని వివరించింది. ఈ నెల 6-16 మధ్య ఆన్‌లైన్‌లో తాము తాజా అధ్యయనాన్ని నిర్వహించామని తెలిపింది.

భారత్, చైనాలే కారణం: పారిస్ ఒప్పందంపై ట్రంప్

వాషింగ్టన్: పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగాలన్న తమ నిర్ణయానికి భారత్, చైనాలే కారణమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వ్యాఖ్యానించారు. ఆ ఒప్పందం పక్షపాతపూరితంగా ఉందని దుయ్యబట్టారు. పారిస్ ఒప్పందం నుంచి అమెరికా వైదొలుగుతున్నట్లు ట్రంప్ గత ఏడాది జూన్‌లో ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా కన్జర్వేటివ్ రాజకీయ కార్యాచరణ కమిటీని ఉద్దేశించి ప్రసంగిస్తూ.. "పారిస్ ఒప్పందాన్ని పక్కనపడేశాం. అది మనకు పెద్ద నష్టదాయకంగా మారేది. మన వద్ద భారీగా చమురు, గ్యాస్, బొగ్గు నిల్వలు ఉన్నాయి. వాటిని వాడొద్దని పారిస్ ఒప్పందం చెబుతోంది. దీనివల్ల మిగతా దేశాలతో మన పోటీతత్వం దెబ్బతింటుంది. అలా జరగబోదని నేను చెప్పా. చైనా విషయానికొస్తే.. వారి ఒప్పందం 2030 వరకూ ప్రారంభం కాదు. మన ఒప్పందం మాత్రం తక్షణమే ఆరంభమవుతుంది. రష్యాకు మినహాయింపులు ఇచ్చారు. భారత్ వంటి పెద్ద దేశాలకు మనం చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. భారత్, చైనాలను అభివృద్ధి చెందుతున్న దేశాలని చెబుతున్నారు. అమెరికా మాత్రం అభివృద్ధి చెందిన దేశమంటున్నారు. అందువల్ల మనం డబ్బు కట్టాలని చెబుతున్నారు" అని ట్రంప్ పేర్కొన్నారు.

అఫ్గాన్‌లో ఆత్మాహుతి దాడులు: 23 మంది బలి

కాబూల్: కల్లోలిత అఫ్గానిస్థాన్‌లో వేర్వేరు చోట్ల జరిగిన ఆత్మాహుతి దాడులలో 23 మంది బలయ్యారు. పశ్చిమ ప్రావిన్స్ ఫరాలోని సైనిక స్థావరంపై శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఇవి మొదలయ్యాయి.

7 రోజుల్లో సిరియాలో 500 మంది మృత్యువాత

బీరుట్: సిరియాలో తిరుగుబాటుదారుల అధీనంలోని తూర్పు ఘౌటాలో వారం రోజులుగా జరుగుతున్న వైమానిక దాడులు, కాల్పుల్లో 500 మంది పౌరులు మృత్యువాతపడ్డారని 'సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్' అనే పర్యవేక్షక సంస్థ శనివారం వెల్లడించింది. మృతుల్లో 121 మంది చిన్నారులున్నారని తెలిపింది.

అరుణాచల్‌లో అంతుచిక్కని వస్తువు లభ్యం

ఈటానగర్: అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే జిల్లాలో చైనా భాషతో కూడిన అంతుచిక్కని వస్తువు కనిపించడంతో కలకలం రేగింది. రేపారి గ్రామంలోని ఓ చెట్టుపై స్థానికులు బుధవారం దాన్ని గుర్తించారు. వెంటనే అధికారులకు సమాచారం అందించడంతో వారు దాన్ని స్వాధీనం చేసుకున్నారు. చైనా భాషలో ఏదో రాసి ఉన్న వస్త్రం వంటి పదార్థంలో పాక్షికంగా కాలిన తెల్లటి పెట్టె కనిపించిందని అధికారులు వెల్లడించారు. పెట్టెలో నల్లటి పరికరం ఉందని.. అది బహుశా బ్యాటరీ కావొచ్చని పేర్కొన్నారు. తీగలతో అనుసంధానించిన చూర్ణ పదార్థమూ పెట్టెలో ఉందని తెలిపారు. ఆ వస్తువు ఏమిటో తేల్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.

కాల్పుల విరమణను ఉల్లంఘించిన పాక్

శ్రీనగర్, ఇస్లామాబాద్: పాకిస్థాన్ బలగాలు మరోసారి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించాయి. జమ్ముకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ (ఎల్‌వోసీ) వెంబడి ఉరీ సెక్టార్‌లో శనివారం కాల్పులు జరిపాయి. మరోవైపు నౌషేరా సెక్టార్‌లోని గ్రామాలపైనా మోర్టార్ల వర్షం కురిపించాయి. వీటికి దీటుగా బదులిచ్చేందుకు భారత్ సైన్యం కూడా కాల్పులు జరిపినట్లు సైన్యాధికారి ఒకరు తెలిపారు.

డార్విన్ సిద్ధాంతంపై మంత్రి వాదనలో ఏం తప్పుంది?

పుణె: ప్రముఖ శాస్త్రవేత్త చార్లెస్ డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని విమర్శిస్తూ కేంద్ర మంత్రి సత్యపాల్ సింగ్ చేసిన వ్యాఖ్యలపై ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఎడ్యుకేషన్, రీసెర్చ్(ఐఐఎస్ఈఆర్) సెమిస్టర్ పరీక్షల్లో ప్రశ్న వచ్చింది. విద్యార్థుల తార్కిక ఆలోచనా తీరును పరీక్షించేందుకే ఈ ప్రశ్నను సంధించినట్లు ఐఐఎస్ఈఆర్ డీన్ సంజీవ్ గాలాండే తెలిపారు. 'పాఠాలను బట్టీపట్టి రాసే ప్రశ్నలు అడగడం మా ఉద్దేశం కాదు. విద్యార్థులు తార్కికంగా ఆలోచించాలి. ఈ విధానానికి అనుగుణంగానే ప్రశ్న ఉంది'అని ఆయన చెప్పారు. మంత్రి వాదనలో ఏం తప్పుందో చెప్పాలనే ప్రశ్నించామని, ఆయన వ్యాఖ్యలపై చర్చను ప్రారంభించాలని తాము అనుకోవట్లేదనీ సంజీవ్ వివరణ ఇచ్చారు.

ఆలోచనల్లో 'భవిష్యత్తు సాంకేతికత'

- వ్యాపార కోణానికీ ఇదే ఆయుధం
- 'ఈనాడు'తో వివిధ దేశాల ప్రతినిధులు

ఈనాడు, విశాఖపట్నం: భవిష్యత్తును కచ్చితంగా అంచనా వేసి వ్యాపార ధోరణిని అందిపుచ్చుకోవడంలోనే అసలైన ప్రగతి సాధ్యమవుతుందని వ్యాపారవేత్తలు, ప్రముఖులు చెబుతున్నారు. ఆ దిశగానే పరిశోధనలు చేస్తున్నారు. యావత్‌ప్రపంచం ఇప్పుడు భవిష్యత్తు సాంకేతికత బాట పట్టింది. ఈ-కార్లు, ప్రత్యామ్నాయ ఇంధనాలు, తీరని సమస్యలకు పరిష్కారాలు.. ఇలా పలుకోణాల్లో పరిశోధనలు చేసి వ్యాపారాభివృద్ధికి పరుగులు తీస్తున్నారు. సీఐఐ భాగస్వామ్య సదస్సుకు వచ్చిన పలుదేశాల ప్రతినిధులతో 'ఈనాడు' మాట్లాడింది.

పైకప్పు సోలారు ఓ విప్లవం



మేం విద్యుత్తు ఆవిష్కరణల దిశగా పరిశోధనలు చేస్తున్నాం. ఆస్ట్రేలియా ప్రభుత్వ విధానాలు ఇందుకు అనుకూలంగా ఉన్నాయి. పశ్చిమ ఆస్ట్రేలియాలో పైకప్పు సోలారు ఏర్పాటు ఓవిప్లవంలా ముందుకెళుతోంది. తక్కువ ధరలకే సోలారు ప్యానల్‌ల తయారీ ఇందులో వ్యాపార కోణమైతే.. ప్రభుత్వాలకు తక్కువ ధరకే విద్యుత్తు అందుతోంది. ప్రస్తుతం మేం బొగ్గు, పెట్రోలు, డీజిలుకు ప్రత్యామ్నాయాల దిశగా వెళ్తున్నాం. ఈ అంశాలపై ఆంధ్రప్రదేశ్‌తో కలిసి పనిచేయడానికి వచ్చాం. **–బెన్ హామిల్టన్, విలేజ్ ఎనర్జీ సంస్థ, ఆస్ట్రేలియా**

సాంస్కృతిక పర్యాటకం.. కొత్త అవకాశాలు



ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్, ట్రేడింగ్ రంగాలవైపు జపాన్ కీలకంగా దృష్టి పెట్టింది. వ్యాపార దృక్కోణాన్నీ అదే దిశగా కేంద్రీకరించి పరుగులు తీస్తోంది. జపాన్ కంపెనీలు భారత్‌కు వచ్చేందుకు మేం సహకరిస్తున్నాం. ఇక్కడ ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తున్నారు. ప్రస్తుతం జపాన్‌లో కొత్త సంస్కృతితో వ్యాపార దృక్కోణాన్ని ఆవిష్కరిస్తున్నారు. అదేమిటంటే.. పర్యాటకం, సంస్కృతిని మరింతగా మిళితం చేసి కొత్తగా ప్రపంచానికి చూపించడం. ఇప్పటికే జపాన్ ఆర్థికంగా బలమైన దేశం. పర్యాటకాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లగలిగితే మరింత బలోపేతమవుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి కంపెనీలకు అవకాశం ఇచ్చేందుకు సంప్రదింపులు జరుగుతున్నాయి.
–రికా సకాయ్, డైరెక్టర్, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్, జపాన్

ఈ-మొబిలిటీలో స్వీయ పరిశోధనలు



వాణిజ్యంలో కొత్తదనం కోసం జర్మనీ యువత ఉత్సాహంగా ఉంది. వారు విశ్వవిద్యాలయాలను సంప్రదిస్తూ సలహాలు తీసుకుంటున్నారు. వారిని ప్రోత్సహించాలని మేం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చాం. దానికి తగ్గట్లే ప్రభుత్వం ఆలోచనలు చేసింది. ఇప్పుడు ఈ-మొబిలిటీ మీద ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నాం. బీఎండబ్ల్యూ ఈ-కార్స్‌ను ఉత్పత్తి చేయాలన్న దిశగా ప్రణాళిక రూపొందిస్తోంది. స్టార్టప్‌లూ ఇలాగే ఆలోచిస్తున్నాయి. బ్లాక్‌చైన్ వైపు ఆసక్తి చూపుతున్నారు. భవిష్యత్తు కొత్త ఆవిష్కరణలదేనని మా యువత తెలుసుకుంది. వారు స్వయంగా పరిశోధనలు చేస్తున్నారు. ఏపీలానే జర్మనీలో కూడా ఈ-గవర్నెన్స్ విధానం మొదలు కాబోతోంది.
–ప్రొఫెసర్ టోబియస్ డౌత్, ఫ్రాన్‌హోఫర్ సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ మేనేజ్‌మెంట్, జర్మనీ

తొలిరోజు రూ.41 వేల కోట్ల ఒప్పందాలు

(విశాఖ నుంచి ఈనాడు ప్రత్యేక ప్రతినిధి)

విశాఖలో భాగస్వామ్య సదస్సు ఘనంగా ప్రారంభమైంది. మొదటిరోజు సుమారు రూ.41 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి వివిధ సంస్థలతో రాష్ట్రప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. మూడు రోజులపాటు జరిగే భాగస్వామ్య సదస్సును ముఖ్య అతిథిగా హాజరైన ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు శనివారం ప్రారంభించారు. కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ, భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ)తో కలసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న సదస్సు ప్రారంభోత్సవం మధ్యాహ్నం 3 గంటలకు జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి సురేష్ ప్రభు, కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజు, అదానీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ గౌతమ్ అదానీ, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, సీసీఐ అధ్యక్షురాలు శోభన కామినేని పాల్గొన్నారు. దేశవిదేశాలకు చెందిన వాణిజ్య, పారిశ్రామిక ప్రముఖులు, వివిధ దేశాల విదేశాంగశాఖ అధికారులు, రాష్ట్ర మంత్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. హార్బర్‌పార్కులోని ఏపీ ఐఐసీ గ్రౌండ్స్‌లో జరుగుతున్న భాగస్వామ్య సదస్సు ప్రాంగణానికి ముఖ్యమంత్రి ఉదయం 11.30 గంటలకే చేరుకున్నారు. వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులతో ఆయన ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. తొలిరోజు ప్రధాన సదస్సు 'నవ భారతాన్ని ప్రపంచశ్రేణి సంస్థలతో అనుసంధానించే వ్యూహరచన' అన్న అంశంపై జరిగింది. సాయంత్రం 'సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్' అంశంపై జరిగిన ప్లీనరీ సదస్సులో రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలపై చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.



భాగస్వామ్య సదస్సు ప్రధాన వేదికపై 'ఆంధ్రప్రదేశ్ లీడింగ్ ద ట్రాన్స్‌ఫర్మేషన్' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రులు సురేష్ ప్రభు, అశోక్‌గజపతిరాజు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. చిత్రంలో గౌతమ్ ఆదానీ, శోభా కామినేని తదితరులు

తొలి రోజు భాగస్వామ్య సదస్సులో రూ.500 కోట్లు, అంతకు పైగా పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు చేసుకున్న సంస్థలు, పెట్టుబడుల ప్రతిపాదనల వివరాలు

సంస్థ పేరు	పెట్టుబడి (రూ.కోట్లలో)	ఉపాధి	ప్రాజెక్టు
అనాస్ ఇంటర్నేషనల్ (ఇటలీ)	7000	-----	అమరావతి ఐఆర్ఆర్, ఇతర మౌలిక వసతులు
మైత్రా మొబిలిటీ	7000	14,000	ఎలక్ట్రిక్ వాహనాలు
సినర్జీ క్యాస్టింగ్స్	1,020	2,400	అల్యూమినియం అల్లాయ్ వీల్స్
ఎంఆర్ఎల్ టైర్స్	550	2,500	టైర్ల తయారీ
జేబీఎం గ్రూప్	2,650	16,700	ఎలక్ట్రికల్ మొబిలిటీ, సోలార్‌పవర్, ఆటోకాంపోనెంట్స్
సన్ మొబిలిటీ	1,670	2,220	ఇంటరాపరబుల్, ఈవీ ఛార్జింగ్ తదితరాలు
ఈఈఎస్ఎల్	3,730	15,000	ఈ-వాహనాలు, స్మార్ట్‌మీటర్లు, సోలార్‌ప్లాంట్లు తదితరాలు
అంజలీ లాజిస్టిక్ ప్రైవేట్ లిమిటెడ్	550	450	రిసార్ట్‌లు
ఎస్సెల్ గ్రూప్	500	550	అడ్వెంచర్ పార్క్
ఫ్రంట్‌లైన్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్	500	1500	కన్వెన్షన్ సెంటర్
ఎల్ఈపీఎల్ గ్రూప్	500	1000	5స్టార్, మాల్
శ్రీసురాస్ ఇంపెక్స్ ప్రై లిమిటెడ్	500	7000	భైరవలంక మెగా టూరిజం పార్క్
గోల్డ్‌ఫిష్ అడోబ్	2000	300	గోల్ఫ్ కోర్సు
అదానీ పోర్ట్సు అండ్ సెజ్ లిమిటెడ్	4000	1000	భావనపాడు పోర్టు
లులు షాపింగ్‌మాల్ ప్రైవేట్ లిమిటెడ్	1500	3000	విశాఖ కన్వెన్షన్‌సెంటర్

రాజధానిలో ప్రాంతంలో రూ.7 వేల కోట్ల పెట్టుబడులు

రాజధాని అమరావతి, విజయవాడ నగరాల చుట్టూ నిర్మించే అంతర్ వలయ రహదారి (ఐఆర్ఆర్), రాజధాని ప్రాంతంలోని ఇతర మౌలిక వసతుల ప్రాజెక్టుల్లో రూ.7 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఇటలీకి చెందిన అనాస్ ఇంటర్నేషనల్ ఎస్.పి.ఎ. సంస్థ ఒప్పందం చేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో అనాస్ సంస్థకు చెందిన నికొలా చైరా, సీఆర్‌డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్ ఒప్పందంపై సంతకాలు చేశారు. ప్రారంభ సదస్సు వేదికపైనే రూ.5700 కోట్ల పెట్టుబడులకు సంబంధించి భారత ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్ సంఘం, ఆటోమోటివ్ కాంపొనెంట్స్ మాన్యుఫ్యాక్చరర్స్ సంఘంతో ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి బోర్డు(ఏపీఈడీబీ) ఒప్పందం చేసుకుంది. ఆ సంస్థ ప్రతినిధులు, ఏపీఈడీబీ సీఈఓ జాస్తి కృష్ణకిశోర్ ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు.

మొత్తం 80 ఒప్పందాలు

మొదటిరోజు సుమారు రూ.41 వేల కోట్ల విలువైన 80 ఒప్పందాలు జరిగాయి. వీటివల్ల లక్ష మందికి పైగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. తొలిరోజు ఆటోమొబైల్ రంగంలో రూ.15,224 కోట్లు, పర్యాటక రంగంలో రూ.7,807 కోట్లు, మౌలిక వసతుల రంగంలో సుమారు రూ.12500 కోట్లు, పారిశ్రామిక రంగంలో సుమారు రూ.5645 కోట్ల ఒప్పందాలు జరిగాయి. శ్రీకాకుళం జిల్లా భావనపాడులో రూ.4 వేల కోట్లతో పోర్టు నిర్మాణానికి అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్ సంస్థ ఒప్పందం చేసుకుంది. ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో మైత్రా మొబిలిటీ సంస్థ రూ.7 వేల కోట్లతో, సినర్జీ కాస్టింగ్స్ సంస్థ రూ.1,020 కోట్లతో, ఎలక్ట్రికల్ మొబిలిటీ, సౌరవిద్యుత్, ఆటో కాంపొనెంట్స్ రంగాల్లో జేబీఎం గ్రూపు రూ.2,650 కోట్లు, సన్ మొబిలిటీ సంస్థ రూ.1,670 కోట్లుతో ఒప్పందాలు చేసుకున్నాయి. తొలిరోజు ఎస్సెల్ గ్రూపు, మహేంద్ర హాలీడేస్ అండ్ రిసార్ట్స్ ఇండియా, ఐసీ నావల్ ఆర్కిటెక్ట్స్, గ్రాసెమ్ ఇండస్ట్రీస్ వంటి ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు జరిగాయి. గోల్డ్‌ఫిష్ ఎడోబ్ సంస్థ రూ.2 వేల కోట్లతో గోల్ఫ్‌కోర్స్ ఏర్పాటుకు ఎంఓయూ చేసుకుంది.

అమెరికాలో ఆంధ్రప్రదేశ్ కార్యాలయం


భాగస్వామ్య సదస్సులో భాగంగా లులు, షరాఫ్ గ్రూప్, షార్జా ఇస్లామిక్ బ్యాంక్ వంటి యూఏఈ వ్యాపార సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ద్వైపాక్షిక చర్చలు జరిపారు. "మీకు సాదర స్వాగతం పలుకుతున్నాం. యూఏఈకి మొదటి నుంచి మారాష్ట్రంతో సత్సంబంధాలున్నాయి. లులు, బీఆర్‌షెట్టి సంస్థలు ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నాయి" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. లాజిస్టిక్స్, ఆహారశుద్ధి, చమురు శుద్ధికేంద్రాలు, పునరుత్పాదక ఇంధనం, వైమానిక రంగాల్లో పెట్టుబడులకు ఆ సంస్థలు ఆసక్తి కనబరిచాయి. లాజిస్టిక్స్ రంగంలో రాష్ట్రంలో విస్తృతావకాశాలు ఉన్నాయని వారికి ముఖ్యమంత్రి వివరించారు. వచ్చేఏడాది తాము నిర్వహించే ఎక్స్‌పోలో ఇండియన్ పెవిలియన్ విభాగాన్ని వినియోగించుకోవాలని దుబాయి వరల్డ్ ఎక్స్‌పో ప్రతినిధులు ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్‌ను అనుకూల ప్రాంతంగా తీర్చిదిద్దుతున్నందుకు సీఎంను యూఏఈ రాయబారి అహ్మద్ ఎ.ఆర్.అల్‌బన్నా అభినందనలు తెలిపారు. అమెరికా-ఇండియా బిజినెస్ కౌన్సిల్ సంస్థ ప్రతినిధులు మిరాన్ బ్రిలియంట్ సారథ్యంలో ముఖ్యమంత్రిని కలిశారు. ఐబీఎం, ఐటీసీ ఇన్ఫోటెక్, జీఎంఆర్, సైక్రమెట్ వంటి సంస్థల ప్రతినిధులు బృందంలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐటీరంగం పురోభివృద్ధి తనకు సంతోషం కలిగించిందని బ్రిలియంట్ తెలిపారు. అమెరికాలో ఆంధ్రప్రదేశ్ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించేందుకు ఒక అంతర్జాతీయ అడ్వైజరీ బోర్డు ఏర్పాటుకు తాను కృషిచేస్తానన్నారు. రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలపై అమెరికా సంస్థలకు అవగాహన కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ కార్యాలయం తోడ్పడుతుందన్నారు. అలాంటి లక్ష్యంతోనే తాము ఆర్థికాభివృద్ధి బోర్డు ఏర్పాటు చేశామని, దేశంలో అలాంటి సంస్థ మరే రాష్ట్రంలోనూ లేదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

రూ.3లక్షలతో.. త్రిచక్ర అంబులెన్స్!



ఈనాడు, విశాఖపట్నం: అత్యవసర పరిస్థితుల్లో ట్రాఫిక్ చిక్కులను అధిగమిస్తూ అవసరార్థులను సకాలంలో ఆసుపత్రులకు తరలించేందుకు అనువుగా విజయవాడ కరెన్సీనగర్‌కు చెందిన మొక్కపాటి హనుమంతరావు మూడు చక్రాల మినీ 'గోల్డెన్ అవర్ అంబులెన్సు'ను రూపొందించారు. ద్విచక్ర వాహనానికి అనుసంధానంగా దీనికి రూపమిచ్చారు. విశాఖ వేదికగా జరుగుతున్న భాగస్వామ్య సదస్సుకు హాజరైన ఆయన ఈ వాహన విశేషాలను పారిశ్రామికవేత్తలకు వివరించారు. వీటి తయారీ పరిశ్రమ ఏర్పాటుకు ముందుకొస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లోని ఇరుకు దారుల్లోనూ సునాయాసంగా వెళ్లేలా దీనికి రూపకల్పన చేశారు అధిక సామర్థ్యంగల ఇంజిన్, రోగికి అనువుగా ఉండేలా నాలుగు రకాల ప్రత్యేక అమరికలతో సీటు ఏర్పాటు చేశారు. వాహనం, రోగి ఎక్కడున్నారో తెలుసుకునేలా జీపీఎస్ సౌకర్యం కల్పించినట్లు హనుమంతరావు వివరించారు. నిర్మాణానికి రూ.3లక్షల వరకు ఖర్చవుతుందన్నారు.

కథారచయిత మునిపల్లె రాజు కన్నుమూత



హైదరాబాద్, న్యూస్‌టుడే: అభ్యుదయవాది, తాత్వికుడైన ప్రముఖ కథారచయిత మునిపల్లె రాజు(93) కన్నుమూశారు. రెండేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం తెల్లవారుజామున హైదరాబాద్‌లోని తన నివాసంలో మరణించారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. తెలుగు సాహితీ లోకంలో మునిపల్లె రాజు లేని లోటు పూడ్చలేనిదని కవులు, రచయితలు, అభ్యుదయవాదులు పేర్కొన్నారు. 1925 మార్చి 16న గుంటూరు జిల్లాలో గరికపాడులో జన్మించిన ఆయన తెనాలిలో బాల్య జీవితం గడిపారు. స్వగ్రామమైన మునిపల్లెలో తెలుగు పండితులు జమ్మలమడక రామమూర్తి తెలుగు ఉచ్చారణ పట్ల ఆకర్షితులయ్యారు. దాంతో సాహిత్యంపైన మమకారం పెంచుకుని విద్యార్థి దశ నుంచే రచన వ్యాసంగాన్ని ప్రారంభించారు. 1943 నుంచి 1983 వరకు రక్షణ శాఖలో పని చేశారు. సోషల్ రియాలిటీ, సోషల్ ఫిలాసఫీ.. మానవ జీవితాలను శాసించే సూత్రాల వరకు అన్ని ప్రక్రియలను ఆయన రచించిన కథల్లో ప్రతిభావంతంగా ప్రయోగించి మెప్పించి గొప్ప కథారచయితగా ఎదిగారు. 'జర్నలిజంలో సృజనరాగాలు' ఆయన రచనే. రాజు రాసిన 'పూజారి' నవల ఆధారంగా 'పూజాఫలం' చిత్రాన్ని నిర్మించారు. సాహితీ కృషి గుర్తింపుగా నూతలపాటి గంగాధరం సాహితీ సత్కారం, జ్యేష్ఠ లిటరరీ ట్రస్టు పురస్కారంతో పాటు కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారం ఆయనను వరించాయి.

26, 27 తేదీల్లో జాతీయ ఈ-పరిపాలన సదస్సు

ఈనాడు, హైదరాబాద్: జాతీయ ఈ-పరిపాలన సదస్సును ఈ నెల 26, 27 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు కేంద్ర పరిపాలన సంస్కరణల విభాగ అదనపు కార్యదర్శి వసుధామిశ్రా తెలిపారు. కేంద్ర పరిపాలన, ఐటీశాఖ, తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించనున్న ఈ సదస్సు హెచ్ఐసీసీలో జరుగుతుందని పేర్కొన్నారు. శనివారమిక్కడ తెలంగాణ సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి శాలినీమిశ్రాతో కలిసి విలేకరులతో మాట్లాడారు. సదస్సును కేంద్ర శాస్త్ర సాంకేతిక సహాయ మంత్రి వైఎస్‌చౌదరి, పరిశ్రమలశాఖ సహాయ మంత్రి సీఆర్ చౌదరితో పాటు తెలంగాణ ఐటీశాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభిస్తారన్నారు. 'సాంకేతికత ద్వారా అభివృద్ధి' అనే నినాదంతో సదస్సు జరుగుతుందని... ఇందులో 5 ఉపఅంశాలపై ప్లీనరీ సదస్సులు ఉంటాయని తెలిపారు. సదస్సుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలకు చెందిన దాదాపు 1000 మంది అధికారులు, ప్రతినిధులు హాజరవుతారని వివరించారు. ముగింపు సమావేశానికి అంతరిక్ష, అణుశక్తిశాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ హాజరవుతారని చెప్పారు.

కళాశాలల బయట హాస్టళ్లకు అనుమతులు తప్పనిసరి!

ఈనాడు, హైదరాబాద్: కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు అనుబంధంగా నడుస్తున్న హాస్టళ్లకు కూడా అనుమతి తప్పనిసరి చేయాలని తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు యోచిస్తోంది. కళాశాలల ప్రాంగణంలో ఉన్న హాస్టళ్లకు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలని ఇటీవల ఇంటర్ బోర్డు సూచించింది. పలు కళాశాలలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నాయి. అయితే కళాశాలలకు అనుబంధంగా వాటికి సమీపంలో దాదాపు 500 వరకు హాస్టళ్లు ఉన్నాయి. అనుమతులు తప్పనిసరి చేయాలంటే మొదట వాటికి నియమ నిబంధనలు రూపొందించాలి. నేషనల్ బిల్డింగ్ కోడ్, శిశు సంక్షేమ శాఖ నిబంధనల్లో కొంత వ్యత్యాసం ఉంది. ఈ రెండింటిలో దేన్ని ప్రాతిపదికగా తీసుకోవాలన్నది ఇంటర్ బోర్డుకు ఉన్న సందేహం. నిబంధనలపై స్పష్టత ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, అక్కడి నుంచి ఆమోదం రాగానే అనుమతుల ప్రక్రియ ప్రారంభిస్తామని ఇంటర్ బోర్డు కార్యదర్శి అశోక్ తెలిపారు.

మలేసియాలో తెలుగు అకాడమీ నూతన భవనం ప్రారంభం

ఈనాడు, హైదరాబాద్: మలేసియా రాజధాని కౌలాలంపూర్ సమీపంలోని రావంగ్ సేలంగర్‌లో తెలుగు అకాడమీ భవనాన్ని శనివారం ప్రారంభించారు. మలేసియా ప్రధాని కార్యాలయంలోని భారతీయ వ్యవహారాల సంచాలకుడు దాతుక్ రాజేంద్రన్, ఎన్ఎల్ఎఫ్‌సీఎస్ ఛైర్మన్ కేఆర్ సోమసుందరం, మలేసియాలోని భారతీయ హై కమిషనర్ రాజీవ్ అఖిర్, మలేసియా తెలుగు అకాడమీ ప్రతినిధులు, మహారాష్ట్ర తెలుగు సమాఖ్య అధ్యక్షుడు కోడూరు శ్రీనివాస్ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. తెలుగు అకాడమీ భవనానికి మలేసియా ప్రభుత్వం 2016లో 2.5 ఎకరాల స్థలాన్ని ఇచ్చింది. 2016 మార్చిలో శంకుస్థాపన చేయగా, ఇప్పటికీ నిర్మాణం పూర్తయింది.

'అసలు'కే ఎసరు!

- పంటల బీమాలో గోల్‌మాల్
- రైతులకు పరిహారం చెల్లింపులు ఆపేసిన బీమా కంపెనీలు
- రెండుసార్లు ప్రీమియం చెల్లించడమే కారణమని వెల్లడి
- విచారణ చేస్తున్న వ్యవసాయశాఖ

ఈనాడు, హైదరాబాద్: పంటల బీమా పథకాల అమలులో అక్రమాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు పరిహారం పంపిణీని ప్రైవేటు బీమా కంపెనీలు నిలిపివేయడంతో బాధిత రైతులు లబోదిబోమంటున్నారు.

గతేడాది(2016-17) యాసంగి(రబీ) సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంటలకు కలిపి 2.67 లక్షల మంది రైతులు రూ.25 కోట్లకుపైగా ప్రీమియం చెల్లించగా.. పంటలు నష్టపోయిన రైతులు 14 వేల మంది మాత్రమేనని బీమా కంపెనీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదించాయి. వీరికి రూ.12 కోట్ల వరకూ పరిహారం ఇవ్వాల్సి ఉంటుందని తెలిపాయి. ఈ సొమ్ము కూడా ఇప్పటివరకు పంపిణీకి నోచుకోకపోవడంతో వ్యవసాయ శాఖ దీనిపై ఆరా తీసింది. 'ప్రీమియం చెల్లింపులో అనేక పొరపాట్లు జరిగి ఉన్నాయని, గద్వాల జిల్లాల్లో ఒక్కో రైతు పేరుతో రెండు సార్లు ప్రీమియం చెల్లించి ఉన్నారని, అందుకే పరిహారం చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందని' కంపెనీలు చెప్పడంతో దీనిపై విచారణకు ఆ శాఖ సన్నద్ధమైంది.

రెండుసార్లు చెల్లింపులతో సమస్య

సాధారణంగా బ్యాంకుల నుంచి పంటరుణం తీసుకునే సమయంలోనే ఆయా రైతులకు సంబంధించిన ప్రీమియం తాలుకూ సొమ్మును బ్యాంకులు మినహాయించుకుని బీమా కంపెనీలకు జమచేస్తాయి. ఎవరికి వారూ సొంతంగానూ ప్రీమియం చెల్లించే వీలుండటంతో..గడువు తేదీలోపు బ్యాంకుల నుంచి రుణం పొందలేని రైతులు.. నేరుగా ఆ సొమ్ముకు డీడీ తీసి బీమా కంపెనీల సిబ్బంది లేదా వ్యవసాయాధికారులకు ఇచ్చారు. అటు తర్వాత పంట రుణం మంజూరు చేసిన బ్యాంకులు మరోసారి ప్రీమియం సొమ్మును జమచేయడం వల్ల ఆయా పేర్ల రెండుసార్లు నమోదయినట్లు సమాచారం. ఈ పరిణామాలతో బీమా పరిహారం చెల్లింపుల్లో గందరగోళం నెలకొనగా..'ఇది తేలేవరకూ పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం పంపిణీ చేసేది లేదని కంపెనీలు భీష్మిస్తున్నాయి.

డీడీల్లో మరో మోసం....


పంటల బీమా పథకం కింద 2012లో రైతుల నుంచి వసూలుచేసిన ప్రీమియం సొమ్మును నిర్ణీత గడువులోగా జాతీయ వ్యవసాయ బీమా కంపెనీ(ఏఐసీ)లకు చెల్లించలేదు. గడువు తీరిన తరవాత వచ్చిన డీడీలను ఆ కంపెనీ వ్యవసాయాధికారులకు తిప్పి పంపేసింది. వాటిని వెంటనే రైతులకు అప్పగించాల్సి ఉంది. అందుకు భిన్నంగా వాటిని తమ వద్దనే ఉంచేసుకున్న కొందరు వ్యవసాయాధికారులు ఇటీవల ఆ తాలూకా సొమ్మును సొంత ఖాతాల్లో వేసుకున్నారు. నాగర్‌కర్నూలు జిల్లాకు చెందిన ఓ రైతు తనకు పరిహారం ఎందుకు రాలేదని ఆరా తీస్తే ఈ అవినీతి బయటపడింది. వ్యవసాయాధికారులు, బ్యాంకు సిబ్బంది కుమ్మక్కయి రైతుల సొమ్మును తినేశారని ప్రాథమికంగా గుర్తించిన వ్యవసాయశాఖ ఏఐసీ నుంచి వివరాలు సేకరించింది. దీనిపైనా విచారణ ప్రారంభించింది.

అనుమానాలెన్నో

పంటలు నష్టపోయిన ప్రాంతాల్లో పరిహారానికి ఎంపికైన రైతుల జాబితాలోని కొందరి పేర్లతో రెండుసార్లు ప్రీమియం జమయినట్లు బీమా కంపెనీలు చెబుతున్నాయి. నిజానికి ప్రీమియం కట్టిన 2.67 లక్షల మందిలో కేవలం 5.24 శాతం(14 వేల మంది) మంది మాత్రమే పరిహారానికి ఎంపికయ్యారు. మరి మిగతా 95 శాతం మందిలో ఎవరైనా రెండుసార్లు ప్రీమియం చెల్లించారా? లేదా? అన్నది ఆ కంపెనీలు తేల్చడం లేదు. దీన్నిబట్టి పరిహారం పంపిణీకి ఎగనామం పెట్టే ఉద్దేశంతో బీమా కంపెనీలే ఇలాంటి గందరగోళానికి తెరతీశాయా? అన్న అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా పరిహారానికి ఎంపిరైన రైతులు, గ్రామాల వివరాలు అధికారికంగా వెల్లడించకపోవడమూ ఈ అనుమానాలకు బలమిస్తోంది.

బ్యాంకుల ప్రైవేటీకరణకు అంతర్జాతీయ పైరవీ

- అత్యధిక శాతం ప్రజలకు అంగీకారయోగ్యం కాదు
- నిరర్ధక ఆస్తుల పాపం కార్పొరేట్‌దే
- ప్రభుత్వం విమర్శలను సహించలేకపోతోంది
- కేంద్ర మాజీ మంత్రి చిదంబరం



ఈనాడు, హైదరాబాద్: బ్యాంకుల ప్రైవేటీకరణకు అంతర్జాతీయ స్థాయిలో పైరవీ జరుగుతోందనడంలో సందేహం లేదనీ, ఇది అత్యధిక శాతం ప్రజలకు అంగీకార యోగ్యం కాదని కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి చిదంబరం పేర్కొన్నారు. బ్యాంకుల్లో నిరర్ధక ఆస్తులు పెరుగుతున్నమాట వాస్తవమేనన్నారు. అయితే బ్యాంకింగ్ రంగం నిలబడేందుకు 90 శాతం రుణాల చెల్లింపు సక్రమంగానే జరుగుతోందన్నారు. 10 శాతం నిరర్ధక ఆస్తుల పాపం కూడా కార్పొరేట్‌దేనని చెప్పారు. శనివారం విద్యారణ్య పాఠశాలలో మంథన్ సంస్థ నిర్వహించిన సామాజిక చర్చా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిదంబరం పలు అంశాలపై మాట్లాడటంతోపాటు పలువురు అడిగిన ప్రశ్నలకు కుండబద్దలు కొట్టినట్లు సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా బ్యాంకులన్నింటినీ ప్రైవేటీకరణ చేయడానికి పైరవీ జరుగుతుందన్న మాట వాస్తవమేనన్నారు. రుణాలు ఎక్కువగా నిరర్ధక ఆస్తులుగానే ఉంటాయనీ, ఎందుకంటే అవి రీసైక్లింగ్ జరుగుతుంటాయనీ, ఇది వ్యవస్థాపరమైన లోపమన్నారు. గ్రామీణ భారతంలో అప్పు ఉండటం అవమానంగా భావిస్తారని, లాల్‌బహదూర్ శాస్త్రి కుటుంబం రూ.5 వేలు తిరిగి చెల్లించడమే అందుకు ఉదాహరణ అని పేర్కొన్నారు. భారత్ అభివృద్ధి చెందుతున్నా పేదరికం తగ్గడం లేదన్నారు. ఇద్దరు బాలల్లో ఒకరికి రక్తహీనత ఉందనీ, అయిదుగురిలో ఒకరికి పోషకాహారం అందడం లేదన్నారు. ఇవన్నీ మన ప్రజా పంపిణీ వ్యవస్థ, ఆహార భద్రత చట్టం పని తీరుకు నిదర్శనమన్నారు. గ్రామీణంలో విద్య సక్రమంగా లేదని, 5వ తరగతి విద్యార్థి రెండో తరగతి పుస్తకం చదవలేరని, కనీసం సమయం కూడా చెప్పలేరని, 8వ తరగతి విద్యార్థి చిన్న భాగహారం లెక్క కూడా చేయలేరన్నారు. ఆర్థిక సర్వేలో వ్యవసాయ-వ్యవసాయేతర రంగాలకు సమతుల్యత లేకపోవడంతో రైతు మరింత పేదగా మారుతున్నారన్నారు. ప్రభుత్వాలు ఏవైనా పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు, రైతులకు, యువతకు లబ్ధి చేకూర్చడంలో, సామాజిక సంక్షేమంలో విఫలమైందన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుండగా మొదటిసారి భారత ఆర్థికాభివృద్ధి తగ్గిందని.. తాము 2016లోనే గుర్తించినా, ప్రభుత్వం 2017 వరకు గుర్తించలేదన్నారు. మేధావుల వాదనను వినడానికి ప్రభుత్వం ఆసక్తి చూపకపోవడమే దీనికి కారణమన్నారు. ప్రభుత్వం విమర్శలను సహించలేకపోతోందన్నారు.

నోట్ల రద్దుతో సాధించిందేమిటి

నోట్ల రద్దుతో ప్రభుత్వం సాధించిందేమీ లేదని చిదంబరం స్పష్టం చేశారు. 6 వారాలపాటు 30 కోట్ల మంది రోజువారీ వేతనంతో జీవించే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారనీ, 5 వారాలపాటు 11 కోట్ల మంది ప్రజలు ఏటీఎంలు, బ్యాంకుల ముందు వరసల్లో ఉన్నారన్నారు. ఇది నల్లధనం, అవినీతి, నకిలీ కరెన్సీలను ఏమాత్రం తగ్గించలేదన్నారు. జీఎస్టీని కాంగ్రెస్ ప్రభుత్వం రెండుసార్లు ప్రవేశపెట్టి విఫలమైందనీ, ప్రస్తుతం తాము మద్దతిస్తూ పారదర్శకంగా అమలు చేయాలని సూచించామన్నారు. ఇప్పటికీ జీఎస్టీ ఎవరికీ అర్థం కావడం లేదనీ, రకరకాల పన్నులు వసూలు చేస్తున్నారనీ, పంపిణీలో వివాదాలు ఎక్కువవుతున్నాయని పేర్కొన్నారు.

జనాన్ని తరలించడానికే కులం

కులం అన్నింటికీ ఉపయోగపడదనీ, జనాన్ని తరలించడానికే ఉపయోగపడుతుందని చిదంబరం అభిప్రాయపడ్డారు. రాజకీయేతర ఉద్యమాలు రాజకీయాలను శాసిస్తాయన్నారు. రాజకీయేతర వ్యక్తులు రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తారని అభిప్రాయపడ్డారు. యువత తమ అభిప్రాయాలను రాత పూర్వకంగాకానీ, చర్చలతోగానీ వ్యక్తీకరించాల్సిన అవసరం ఉందన్నారు. నాలుగేళ్ల క్రితం అరవింద్ సుబ్రమణియన్ ఆర్థిక సర్వేలో విద్య, వైద్యం, వ్యవసాయం, ఉద్యోగ రంగాల్లో ప్రభుత్వం సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉందని పేర్కొన్నారని, 4 ఏళ్ల తరువాత కూడా పరిస్థితిలో మార్పు రాలేదన్నారు. ప్రభుత్వం స్వచ్ఛభారత్, జనధన్, దీన్‌దయాళ్ విద్యుదీకరణ వంటి మంచి కార్యక్రమాలను ప్రవేశపెట్టిందనీ, అయితే వాటి అమలు సక్రమంగా జరగలేదన్నారు. ఎన్నికైన మంత్రులు, అధికార యంత్రాంగంతో పథకాలు విజయవంతం కావనీ, సమర్థులైన మేనేజర్లు ఉన్నపుడే ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు.

200 ఇంజినీరింగ్ కళాశాలలకు షోకాజ్ నోటీసులు

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని సుమారు 200 ఇంజినీరింగ్ కళాశాలలకు అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) షోకాజ్ నోటీసులు జారీ చేయడం సంచలనం రేపింది. కళాశాలలకు సంబంధించిన అన్ని పత్రాలను తీసుకొని హైదరాబాద్‌లోని తమ ప్రాంతీయ కార్యాలయానికి హాజరుకావాలని ఆదేశించింది. ఓ గ్రూపు విద్యాసంస్థల యజమాని ఒకరు రాష్ట్రంలోని కళాశాలల్లో వసతులు, నిబంధనలు ఉల్లంఘిస్తున్న తీరుపై కొద్ది రోజుల క్రితం ఏఐసీటీఈకి ఫిర్యాదు చేశారు. స్థలం, భవనం, అంతస్తు ప్రణాళికలు, అగ్నిమాపక వ్యవస్థ తదితర అంశాలకు సంబంధించిన ధ్రువపత్రాలతో పరిశీలన కమిటీ ఎదుట తనిఖీలకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. దీనిపై కళాశాలల యాజమాన్యాల సంఘం ప్రతినిధులు స్పందిస్తూ.. తమ వివరణ తీసుకోకుండా ఒకేసారి షోకాజు నోటీసులు ఇచ్చి ఎలా హాజరుకమ్మంటారని ప్రశ్నించినట్లు సమాచారం. ఈ క్రమంలో ధ్రువపత్రాల తనిఖీని ఏఐసీటీఈ తాత్కాలికంగా పెండింగ్‌లో పెట్టినట్లు సంఘం ప్రతినిధి ఒకరు తెలిపారు.

రిజర్వేషన్ 10 శాతానికి పెంచేలా దిశానిర్దేశం చేయండి

గవర్నర్‌ను కోరిన తెలంగాణ గిరిజన ఐకాస

హైదరాబాద్, న్యూస్‌టుడే: గిరిజన రిజర్వేషన్‌ను పది శాతానికి పెంచేలా ప్రభుత్వానికి దిశానిర్దేశం చేయాలని కోరుతూ తెలంగాణ గిరిజన ఐకాస ప్రతినిధులు శనివారం గవర్నర్ నరసింహన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆరున్నర శాతం నుంచి పది శాతానికి గిరిజన రిజర్వేషన్లు పెంచడంతోపాటు..గిరిజన తెగల మధ్య కొంత కాలంగా నెలకొన్న విభేదాల పరిష్కారానికీ కృషి చేయాలని విన్నవించారు. మాజీ ఎంపీ రవీంద్రనాయక్, గిరిజన ఐకాస నాయకులు సూర్యానాయక్, శంకర్‌నాయక్, గణేష్‌నాయక్ తదితరులు గవర్నర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

చాంపియన్



టీ20 సిరీసూ భారత్‌దే

అమ్మాయిలు అదరహో

కేప్‌టౌన్

గత ఏడాది వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శనతో రన్నరప్‌గా నిలిచిన భారత మహిళల క్రికెట్ జట్టు.. ఆ తర్వాత జరిగిన తొలి సిరీస్‌లోనూ అదరగొట్టింది. దక్షిణాఫ్రికా పర్యటనను మరో సిరీస్ విజయంతో ముగించింది. వన్డే సిరీస్‌ను 2-1తో గెలిచిన భారత్.. టీ20ల్లో మరింత మెరుగైన ప్రదర్శన చేసి 3-1తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. మహిళల క్రికెట్లో దక్షిణాఫ్రికా గడ్డపై రెండు సిరీస్‌లు గెలిచిన తొలి జట్టు టీమ్‌ఇండియానే. ఐదు మ్యాచ్‌ల సిరీస్ ఫలితాన్ని తేల్చిన చివరి టీ20లో భారత్ 54 పరుగుల తేడాతో ఆతిథ్య జట్టును మట్టి కరిపించింది. శనివారం మొదట భారత్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేయగా.. ఛేదనలో దక్షిణాఫ్రికా 18 ఓవర్లలో 118 పరుగులకే కుప్పకూలింది. టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన భారత్.. ఓపెనర్ స్మృతి మంధాన (13) వికెట్‌ను త్వరగానే కోల్పోయింది. అయితే జట్టు అత్యంత సీనియర్ మిథాలీ రాజ్ (62; 50 బంతుల్లో 8×4, 3×6), అత్యంత పిన్న వయస్కురాలు జెనీమా రోడ్రిగెజ్ (44; 34 బంతుల్లో 3×4, 2×6) చెలరేగి ఆడి జట్టును తిరుగులేని స్థితికి చేర్చారు. భీకర ఫామ్‌ను కొనసాగించిన మిథాలీ.. జెనీమాతో కలిసి రెండో వికెట్‌కు 98 పరుగులు జోడించింది. వీళ్లిద్దరూ స్వల్ప వ్యవధిలో వెనుదిరిగినప్పటికీ.. చివర్లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (27; 17 బంతుల్లో 1×4, 2×6) మెరుపులు మెరిపించడంతో భారత్ భారీ స్కోరు సాధించింది. అనంతరం దక్షిణాఫ్రికా ఏ దశలోనూ లక్ష్యాన్ని ఛేదించేలా కనిపించలేదు. పేసర్లు శిఖా పాండే (3/16), రుమేలీ ధర్ (3/26).. స్పిన్నర్ రాజేశ్వరి గైక్వాడ్ (3/26)ల ధాటికి క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. ట్రైయన్ (25), కాప్ (27) మినహా జట్టులో ఎవరూ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేదు. సిరీస్‌లో తొలి రెండు, చివరి మ్యాచ్‌లను భారత్ గెలిచింది. మూడో టీ20లో దక్షిణాఫ్రికా నెగ్గగా.. నాలుగో మ్యాచ్ వర్షం వల్ల రద్దయింది. సిరీస్‌లో అదరగొట్టిన మిథాలీ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్', 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డులు రెంటినీ సొంతం చేసుకుంది.

చరిత్ర సృష్టించిన అరుణ

ప్రపంచకప్‌లో పతకం గెలిచిన తొలి భారత జిమ్నాస్ట్‌గా రికార్డు



మెల్‌బోర్న్

తెలుగమ్మాయి బుడ్డా అరుణ రెడ్డి చరిత్ర సృష్టించింది. జిమ్నాస్టిక్స్ ప్రపంచకప్‌లో వ్యక్తిగత పతకం సాధించిన తొలి భారత జిమ్నాస్ట్‌గా ఆమె రికార్డులకెక్కింది. మెల్‌బోర్న్‌లో జరుగుతున్న ప్రపంచకప్‌లో అరుణ.. మహిళల వాల్ట్ ఈవెంట్లో కాంస్యం సాధించింది. ఆమె 13.649 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. అరుణ త్రుటిలో రజతం కోల్పోయింది. స్వల్ప తేడాతో ఎమిలీ (ఆస్ట్రేలియా) రజతం సాధించింది. ఆమె 13.699 పాయింట్లు సాధించింది. కిస్లెఫ్ (స్లోవేనియా) 13.8 పాయింట్లతో స్వర్ణం గెలుచుకుంది. హైదరాబాద్‌కు చెందిన అరుణకు ఇదే తొలి అంతర్జాతీయ పతకం కూడా. ఆమె 2013లో ప్రపంచ ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్, 2014లో కామన్వెల్త్, ఆసియా క్రీడలు.. 2017 ఆసియా జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పోటీ పడింది కానీ.. పతకం సాధించలేకపోయింది. 2016 రియో ఒలింపిక్స్‌లో త్రుటిలో కాంస్యానికి చేరువగా వెళ్లిన దీపా కర్మాకర్ సైతం ఆసియా ఛాంపియన్‌షిప్, కామన్వెల్త్ క్రీడల్లో పతకాలు సాధించింది కానీ ప్రపంచకప్‌లో పతకం గెలవలేదు. అరుదైన ఘనత సాధించిన అరుణను చూసి గర్విస్తున్నామని భారత జిమ్నాస్టిక్స్ సమాఖ్య కార్యదర్శి శాంతికుమార్ సింగ్ అన్నాడు. జిమ్నాస్టిక్స్‌లో ప్రపంచ ఛాంపియన్‌షిప్ తర్వాత ప్రపంచ కప్ రెండో ఉత్తమ టోర్నీ. ఒకే ఏడాదిలో ఎక్కువ సంఖ్యలో ప్రపంచకప్ టోర్నీలను నిర్వహిస్తారు. మెల్‌బోర్న్‌లో జరుగుతున్న ప్రస్తుత ప్రపంచకప్ జిమ్నాస్టిక్స్‌లో 16 దేశాలకు చెందిన అథ్లెట్లు పోటీపడుతున్నారు.



సఫారీ గడ్డపై సగర్వంగా..

ఆరంభం ఎలా ఉంటేనేమి.. ముగింపులో మాత్రం మనోళ్లదే పైచేయి. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దక్షిణాఫ్రికా గడ్డపై ఒకటికి రెండు ఫార్మాట్లలో సిరీస్ చేజిక్కించుకుని సగర్వంగా పర్యటనకు ముగింపు పలికింది భారత క్రికెట్ జట్టు. హోరాహోరీగా సాగిన టెస్టు సిరీస్‌లో 1-2తో ఓడిన టీమ్‌ఇండియా.. పరిమిత ఓవర్ల క్రికెట్ సిరీస్‌ల్లో ఆతిథ్య జట్టుకు గట్టి పంచ్‌లే ఇచ్చింది. వన్డే సిరీస్ 5-1తో సొంతం చేసుకున్న భారత్.. టీ20 సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకుంది. శనివారం నిర్ణయాత్మక మూడో టీ20లో టీమ్‌ఇండియా 7 పరుగుల తేడాతో నెగ్గింది. సులువుగా భారత్ సొంతమయ్యేలా కనిపించిన ఈ మ్యాచ్ చివర్లో ఉత్కంఠ రేపినా.. అంతిమంగా విజయం టీమ్‌ఇండియానే వరించింది.

- టీ20 సిరీస్ కూడా భారత్‌దే
- చివరి మ్యాచ్‌లో విజయం
- పర్యటనలో మనదే పైచేయి
- రెండు సిరీస్‌లతో స్వదేశానికి

కేప్‌టౌన్

ఓటమితో మొదలైన పర్యటనను విజయంతో ముగించింది టీమ్‌ఇండియా. శనివారం ఉత్కంఠభరితంగా సాగిన చివరి టీ20లో భారత్ నెగ్గి, సిరీస్ చేజిక్కించుకుంది. మొదట ఓపెనర్ శిఖర్ ధావన్ (47; 40 బంతుల్లో 3×4), 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' సురేశ్ రైనా (43; 27 బంతుల్లో 5×4, 1×6) ధాటిగా ఆడటంతో టీమ్‌ఇండియా 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది. అనంతరం దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 6 వికెట్లకు 165 పరుగులు చేసింది. డుమిని (55; 41 బంతుల్లో 2×4, 3×6) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడగా.. అరంగేట్ర ఆటగాడు జాంకర్ (49; 24 బంతుల్లో 5×4, 2×6) సంచలన ఇన్నింగ్స్‌తో భారత్‌లో గుబులు రేపాడు. కోహ్లి వెన్ను నొప్పితో ఈ మ్యాచ్‌కు దూరం కావడంతో రోహిత్ పగ్గాలు చేపట్టాడు. భువనేశ్వర్ 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'గా ఎంపికయ్యాడు.

ఆఖర్లో ఉత్కంఠ: ఛేదనలో దక్షిణాఫ్రికాకు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓపెనర్ హెండ్రిక్స్ (7)ను భువనేశ్వర్ మూడో ఓవర్లోనే ఔట్ చేశాడు. రెండో వికెట్ కోసం భారత్ పదో ఓవర్ వరకు ఎదురు చూడాల్సి వచ్చినప్పటికీ.. పరుగులు కట్టడి చేయడంలో బౌలర్లు విజయవంతమయ్యారు. ఈ మ్యాచ్‌కు ఓపెనర్ అవతారమెత్తిన మిల్లర్ (24)ను పార్ట్‌టైమ్ స్పిన్నర్ రైనా ఔట్ చేసే సమయానికి స్కోరు 45 పరుగులే. ఐతే తర్వాతి ఓవర్ నుంచి డుమినిజోరు పెంచడంతో స్కోరు బోర్డులో కదలిక వచ్చింది. ఐతే ప్రమాదకర క్లాసన్ (7) ఔటవడంతో మ్యాచ్ భారత్ వైపు మొగ్గింది. ఆ తర్వాత డుమిని పోరాటం కొనసాగించినప్పటికీ.. 16వ ఓవర్లో అతడిని శార్దూల్ ఔట్ చేయడం, తర్వాతి ఓవర్లో మోరిస్ (4) కూడా వెనుదిరగడంతో దక్షిణాఫ్రికాకు అవకాశం లేనట్లే కనిపించింది. 17 ఓవర్లకు స్కోరు 120/5. మూడు ఓవర్లలో 53 పరుగులు చేయడం అసాధ్యమే అనుకుంటుండగా.. జాంకర్ అనూహ్యంగా చెలరేగిపోయాడు. శార్దూల్ వేసిన 18వ ఓవర్లో ఒక సిక్సర్, మూడు ఫోర్లు బాది గెలుపు సమీకరణాన్ని 12 బంతుల్లో 35గా మార్చాడు. బుమ్రా వేసిన 19వ ఓవర్లో 16 పరుగులు రావడంతో ఉత్కంఠ పెరిగింది. ఐతే చివరి ఓవర్లో భువనేశ్వర్ కట్టుదిట్టంగా బంతులేసి భారత్‌ను గెలిపించాడు. 3 బంతుల్లో 12 పరుగులు అవసరమైనపుడు తర్వాతి రెండు బంతులకు 4 పరుగులే ఇచ్చిన భువి.. చివరి బంతికి జాంకర్‌ను ఔట్ చేశాడు.

మెరిసిన ధావన్, రైనా: 13 ఓవర్లకు 111/2. ఒక దశలో భారత్ స్కోరిది. అప్పటికి ఊపుమీదున్న ధావన్ అర్ధశతకం దిశగా సాగుతుంటే..

గత మ్యాచ్‌లో మెరుపు ఇన్నింగ్స్ ఆడిన మనీష్ పాండే కూడా కుదురుకున్నాడు. ఇంకా పాండ్య, ధోని, దినేశ్ కార్తీక్ రావాల్సి ఉండటంతో దీంతో స్కోరు 190కి చేరువగా వెళ్తుందేమో అనిపించింది. ఐతే ఆ తర్వాత భారత్ తడబడింది. వరుసగా వికెట్లు కోల్పోయింది. సిరీస్‌లో చక్కటి ప్రదర్శన చేస్తున్న డాలా పాండేను ఔట్ చేయగా.. ధావన్ రనౌటవడంతో ఇన్నింగ్స్ గతి తప్పింది. తర్వాత భారత్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోతూనే వచ్చింది. అయితే పాండే (21), ధోని (12), దినేశ్ కార్తీక్ కొన్ని షాట్లు ఆడటంతో స్కోరు వేగం మరీ పడిపోలేదు. స్కోరు 170 దాటింది. అంతకుముందు తాత్కాలిక కెప్టెన్ రోహిత్ (11) రెండు ఫోర్లు కొట్టి ఊపుమీద కనిపించాడు కానీ.. డాలా బంతికి వికెట్ల ముందు దొరికిపోయాడు. అయితే ఫామ్‌లో ఉన్న ధావన్‌కు రైనా జత కలవడంతో భారత్‌కు ఇబ్బంది లేకపోయింది. ఇద్దరూ ధాటిగా ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు.



ధావన్ (47)

భారత్ ఇన్నింగ్స్: రోహిత్ ఎల్బీ (బి) డాలా 11; ధావన్ రనౌట్ 47; రైనా (సి) బెహార్డీన్ (బి) శంసి 43; పాండే (సి) మిల్లర్ (బి) డాలా 13; పాండ్య (సి) క్లాసన్ (బి) మోరిస్ 21; ధోని (సి) మిల్లర్ (బి) డాలా 12; దినేశ్ కార్తీక్ ఎల్బీ (బి) మోరిస్ 13; అక్షర్ పటేల్ నాటౌట్ 1; భువనేశ్వర్ నాటౌట్ 3; ఎక్స్‌ట్రాలు 8 **మొత్తం:** (20 ఓవర్లలో 7 వికెట్లకు) **172; వికెట్ల పతనం:** 1-14, 2-79, 3-111, 4-126, 5-151, 6-163, 7-168; **బౌలింగ్:** మోరిస్ 4-0-43-2; డాలా 4-0-35-3; డుమిని 3-0-22-0; ఫెలుక్వాయో 3-0-26-0; శంసి 4-0-31-1; ఫాంగిసో 2-0-13-0

దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్: హెండ్రిక్స్ (సి) ధావన్ (బి) భువనేశ్వర్ 7; మిల్లర్ (సి) అక్షర్‌పటేల్ (బి) రైనా 24; డుమిని (సి) రోహిత్ (బి) శార్దూల్ 55; క్లాసన్ (సి) భువనేశ్వర్ (బి) పాండ్య 7; జాంకర్ (సి) రోహిత్ (బి) భువనేశ్వర్ 49; మోరిస్ (బి) బుమ్రా 4; బెహార్డీన్ నాటౌట్ 15; ఎక్స్‌ట్రాలు 4; **మొత్తం:** (20 ఓవర్లలో 6 వికెట్లకు) **165; వికెట్ల పతనం:** 1-10, 2-45, 3-79, 4-109, 5-114, 6-165; **బౌలింగ్:** భువనేశ్వర్ 4-0-24-2; బుమ్రా 4-0-39-1; శార్దూల్ ఠాకూర్ 4-0-35-1; పాండ్య 4-0-22-1; రైనా 3-0-27-1; అక్షర్‌పటేల్ 1-0-16-0

రోహిత్ సారథ్యంలో..!



దిల్లీ: శ్రీలంకలో జరిగే ముక్కోణపు టీ20 సిరీస్‌లో భారత జట్టు రోహిత్ శర్మ సారథ్యంలో బరిలో దిగే అవకాశముంది. కెప్టెన్ కోహ్లి సహా ప్రస్తుత జట్టులోని ఐదుగురు క్రికెటర్లకు సెలెక్టర్లు విశ్రాంతి ఇవ్వనున్నట్లు సమాచారం. ఆదివారం జట్టును ఎంపిక చేయనున్నారు. వెన్ను నొప్పి కారణంగా కోహ్లి దక్షిణాఫ్రికాతో ఆఖరి టీ20కి దూరమయ్యాడు. ఐపీఎల్ తర్వాత భారత జట్టు కీలక సిరీస్‌లు ఆడనున్న నేపథ్యంలో కోహ్లి సిరీస్‌కు దూరం కానున్నాడని క్రికెట్ వర్గాలు తెలిపాయి. ధోని, భువనేశ్వర్ కుమార్, బుమ్రా, పాండ్యలకు విశ్రాంతినిచ్చి కుర్రాళ్లను జట్టులోకి ఎంపిక చేసే వీలుంది.

ఫైనల్లో వికాస్, అమిత్



వికాస్

సోఫియా (బల్గేరియా): స్ట్రాంజా స్మారక బాక్సింగ్ టోర్నమెంట్లో వికాస్ క్రిషన్ (75 కేజీలు), అమిత్ ఫంగాల్ (49 కేజీలు) ఫైనల్లో ప్రవేశించారు. సెమీస్‌లో వికాస్.. టాంగ్‌లాతియా (చైనా)ను ఓడించాడు. మరోవైపు సొయిన్ ఆర్టిష్ (రష్యా)ను చిత్తు చేసిన అమిత్ స్వర్ణ పోరుకు సిద్ధమయ్యాడు. సీమ పునియా (81 కేజీలపైన) కూడా ఫైనల్ చేరింది. సెమీస్‌లో ఆమె.. నికొలొవా (బల్గేరియా)ను ఓడించింది.

రాజస్థాన్ కెప్టెన్‌గా స్మిత్



ముంబయి: ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా స్టీవెన్ స్మిత్ ఎంపికయ్యాడు. రెండేళ్ల నిషేధం అనంతరం రాజస్థాన్ ఐపీఎల్‌లో పునరాగమనం చేసిన సంగతి తెలిసిందే. 2014, 15 సీజన్లలో స్మిత్ రాయల్స్ జట్టులో ఆడాడు. గత ఐపీఎల్‌లో అతను రైజింగ్ పుణె సూపర్‌జెయింట్ జట్టుకు సారథ్యం వహించి జట్టును ఫైనల్ చేర్చాడు.

నాన్న కోసం..

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఎంతో మంది సాధన చేస్తూ ఉంటారు... వారిలో రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా ఎదిగేది కొంతమందే. జాతీయ స్థాయికి వెళ్లేది ఇంకా తక్కువ! మరి అంతర్జాతీయ స్థాయి! ఈ కేటగిరీ మరీ తక్కువ! అన్ని వసతులు ఉండీ.. కష్టాలేమీ లేకున్నా అందరూ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా రాణించలేరు. అలాంటిది ఒకవైపు నాన్నను కోల్పోయి.. మరోవైపు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నా.. అన్ని కష్టాలనూ అధిగమించి ఛాంపియనైంది బుడ్డా అరుణారెడ్డి. జిమ్నాస్టిక్స్ ప్రపంచకప్‌లో ఆమె గెలిచిన కాంస్యం వెనుక ఎంతో కష్టముంది.

ఈనాడు క్రీడావిభాగం



చిన్నప్పటి నుంచి చలాకీగా ఉండే అరుణ మొదట కరాటే నేర్చుకుంది. కానీ జిమ్నాస్టిక్స్ అయితేనే సరైన క్రీడ అని భావించిన ఆమె తండ్రి నారాయణరెడ్డి ఎనిమిదేళ్ల అరుణను ఎల్బీ స్టేడియంలో కోచ్ బ్రిజ్ కిశోర్ దగ్గర చేర్పించారు. మిగిలిన పిల్లల కన్నా ఎంతో చురుగ్గా ఉంటూ.. చెప్పింది వెంటనే పట్టేస్తూ ఈ ఆటలో వేగంగా మెలుకువలు సంపాదించింది అరుణ. నాన్నతో పాటు రోజూ రెండు గంటలు ప్రయాణిస్తూ శిక్షణకు వచ్చేది. ఎల్బీ స్టేడియంతో పాటు క్రీడా పాఠశాల్లో జరిగే శిబిరాలకు కూడా వెళ్లి ఆటను మరింత మెరుగుపరుచుకుంది. టేబుల్ వాల్ట్ విభాగంలో కుదురుకున్న ఆమె.. రాష్ట్ర స్థాయి టోర్నీల్లో సత్తా చాటింది. 2005లో మహారాష్ట్రలో జరిగిన జాతీయ సబ్ జూనియర్ పోటీల్లో టేబుల్ వాల్ట్‌లో స్వర్ణం గెలిచిన అరుణ ఆ తర్వాత వెనుదిరిగి చూసుకోలేదు. జాతీయ సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో ఆమె స్వర్ణాల పంట పండించింది. జాతీయ స్థాయిలో 40పైగా పసిడి పతకాలు ఆమె ఖాతాలో ఉన్నాయి. ఒకవైపు ఆట కొనసాగిస్తూనే మరోవైపు యూసుఫ్‌గూడలోని సెయింట్‌మేరీస్‌లో బీకాం చదివింది అరుణ. ప్రాక్టీస్ నుంచి వచ్చాక ఆమె అక్క పావనియే ఆమెకు చదువు చెప్పేది.

నాన్న మరణంతో..: 2010 కామన్వెల్త్ క్రీడల్లోనూ అరుణకు పాల్గొనే అవకాశం వచ్చింది. కానీ అప్పటికి ఆమె వయసు 14 ఏళ్లే కావడంతో భారత జట్టులో చోటు దక్కలేదు. ఐతే 2012లో నాన్న మరణించడంతో అరుణ మానసికంగా కుంగిపోయింది. కొన్ని నెలల పాటు జిమ్నాస్టిక్స్‌కు దూరమైంది. ఈ స్థితిలో అక్క, బావ అండగా నిలువడంతో మళ్లీ ఆటలోకి వచ్చింది. అంతర్జాతీయ టోర్నీల్లో సత్తా చాటాలనుకున్న నాన్న కలను నెరవేర్చడం కోసం సాధన మొదలుపెట్టింది. నాన్న లేడన్న బాధ వేధిస్తున్నా ఆమె శిక్షణను మాత్రం ఎక్కడా ఆపలేదు. 2014 కామన్వెల్త్ క్రీడల్లో పాల్గొన్న ఆమె వాల్ట్‌లో 14వ స్థానంలో నిలిచింది. ఆసియా క్రీడల్లో కాస్త మెరుగ్గా 9వ స్థానం సాధించింది. 18 ఏళ్ల వయసులో ఉదయ్‌పుర్‌లో జరిగిన జాతీయ జిమ్నాస్టిక్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం గెలిచి ఈ ఘనత సాధించిన తొలి తెలుగమ్మాయిగా నిలిచింది. జాతీయ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం గెలిచిన తర్వాత అరుణ టాప్ పథకానికి ఎంపికైంది. దీంతో ఆమెకు తాను కెరీర్ ఆగిపోదన్న ధైర్యం వచ్చింది.

కామన్వెల్త్, ఆసియా క్రీడలే లక్ష్యం..: అరుణ దిల్లీ సాయ్ శిబిరంలో ఉంటూ ఇందిరాగాంధీ స్టేడియంలో సాధన చేసేది. ఉజ్బెకిస్థాన్‌లోనూ రెండు నెలలు శిక్షణ పొందింది. టాప్ పథకం నుంచి డబ్బులు రావడం ఆలస్యం కావడంతో విదేశీ టోర్నీల్లో పాల్గొనడం కోసం ఆర్థికంగా ఇబ్బంది పడింది. ఈ స్థితిలో గ్రీన్‌కో గ్రూప్ స్పాన్సర్‌షిప్ ఇచ్చింది. గతేడాది కెనడాలోని మాంట్రియల్‌లో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో 26వ స్థానంలోని ఆమె.. థాయ్‌లాండ్‌లో జరిగిన సీనియర్ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో ఆరో స్థానంలో సాధించి ఆత్మవిశ్వాసాన్ని కూడగట్టుకుంది. మెల్‌బోర్న్ ప్రపంచకప్‌లో కాంస్యం గెలిచి సత్తా చాటిన ఆమెకు ఒలింపిక్స్‌లో పతకం సాధించడం కల. దీప కర్మాకర్ మాదిరే కష్టమైన విన్యాసాలు చేయడానికి ఇష్టపడే అరుణ.. ప్రపంచకప్‌లో వాల్ట్‌లో అలాంటి విన్యాసాలతోనే మార్కులు కొట్టేసింది. కామన్వెల్త్ క్రీడల్లో సత్తా చాటడమే ఆమె లక్ష్యం.

విజయ్ హజారె ఫైనల్లో కర్ణాటక

దిల్లీ: అఖిల భారత విజయ్ హజారె వన్డే టోర్నీలో కర్ణాటక ఫైనల్లో అడుగుపెట్టింది. శనివారం సెమీస్‌లో కర్ణాటక 9 వికెట్ల తేడాతో మహారాష్ట్రను చిత్తు చేసింది. మయాంక్ అగర్వాల్ (81; 86 బంతుల్లో 8×4, 1×6), కరుణ్ నాయర్ (70 నాటౌట్; 90 బంతుల్లో 10×4) సత్తా చాటడంతో కర్ణాటక 30.3 ఓవర్లలోనే 161 పరుగుల లక్ష్యాన్ని అలవోకగా ఛేదించింది. గౌతమ్ (3/26), కృష్ణ (2/26) ధాటికి మొదట బ్యాటింగ్ చేసిన మహారాష్ట్ర 44.3 ఓవర్లలో కేవలం 160 పరుగులకే ఆలౌటైంది. ఆ జట్టులో శ్రీకాంత్ ముండే (50), షఫీ షేక్ (42) మినహా మిగతా బ్యాట్స్‌మన్ చేతులెత్తేశారు. విజయ్ హజారె వన్డే టోర్నీ ఒక సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా మయాంక్ (633 పరుగులు) రికార్డు సృష్టించాడు. ఆదివారం జరిగే సెమీస్‌లో ఆంధ్ర.. సౌరాష్ట్రను ఢీకొననుంది.

ఆస్ట్రియా ఓపెన్ కశ్యప్‌దే

బాసెల్/వియన్నా: హైదరాబాదీ స్టార్ షట్లర్ పారుపల్లి కశ్యప్ ఆస్ట్రియా ఓపెన్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. ఫైనల్లో కశ్యప్ 23-21, 21-14తో వీచీమ్ (మలేసియా)ను చిత్తు చేశాడు. మరోవైపు బాసెల్‌లో జరుగుతున్న స్విస్ ఓపెన్ టోర్నీలో యువ షట్లర్ సమీర్ వర్మ తుదిపోరుకు దూసుకెళ్లాడు. సెమీస్‌లో సమీర్ వర్మ 21-14, 11-21, 21-12తో కంతాపోన్ వాంగ్‌చారోన్ (థాయ్‌లాండ్)ను ఓడించాడు.

Editor: Ramoji Rao, Printed and Published by him on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Private Limited, and printed at Eenadu Press, Alugunoor, Karimnagar - 505 527, Telangana. Cell: 99590 21802, 99590 21803 RNI No. 52793/92, Regd. No. G/RN/KAR/48/2018-20 Eenadu, Karimnagar. Air surcharge extra. Mumbai, Kolkata, Goa. Re.1-00, Portblair Rs.10.00